సాహితీ గత వారంరోజుల్లో విడుదలైన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
8-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 248, పేజీలు : 10+6 వెల : 6.50

తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు 5లో
విశాఖ కోసం ఉద్యమిస్తాం: మంత్రి ధర్మాన 6లో



## బెలారస్ పౌరహక్కుల నేత, రష్యా, ఉక్రెయిన్ సంస్థలకు
# నోబెల్ 'శాంతి'



**ఓస్లో :** ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతికి పౌరహక్కుల కోసం కృషి చేస్తోన్న ఓ వ్యక్తితోపాటు రెండు సంస్థలను ఎంపిక చేశారు. బెలారస్‌కు చెందిన మానవ హక్కుల న్యాయవాది అలెస్ బియాలియాత్‌స్కీతోపాటు రష్యా, ఉక్రెయిన్లకు చెందిన మానవ హక్కుల సంస్థలు 'మెమోరియల్', 'సెంటర్ ఫర్ సివిల్ లిబర్టీస్'ను సంయుక్తంగా ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నోబెల్ కమిటీ ప్రకటించింది. 'ఈ బహుమతికి ఎంపికైనవారు వారివారి దేశాల్లో పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అధికారపక్షాన్ని విమర్శించే హక్కుతోపాటు పౌరుల ప్రాథమిక హక్కుల కోసం ఏళ్లుగా పోరాడుతున్నారు. హక్కుల ఉల్లంఘనలు, అధి ≫2



## 'సుప్రీం' తదుపరి సిజె
# జస్టిస్ చంద్రచూడ్?
### నవంబర్ 8న లలిత్ పదవీ విరమణ

**న్యూఢిల్లీ:** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డివై చంద్రచూడ్ బాధ్యతలు చేపట్టే అవకాశమున్నది. ప్రస్తుతం సిజెఐగా ఉన్న జస్టిస్ యుయు లలిత్ నవంబర్ 8న పదవీ విరమణ చేయనున్నారు. సీనియార్టీ ప్రాతిపదికన తదుపరి సిజెఐని ప్రస్తుత సిజెఐ సిఫారసు చేయడం ఆనవాయితీగా వస్తోంది. సుప్రీం కోర్టులో జస్టిస్ లలిత్ తర్వాత సీనియార్టీ ఉన్న న్యాయ ≫2



శ్రీశైలం జలాశయం 1-5 గేట్ల నుంచి విడుదల అవుతున్న నీరు

# శ్రీశైలం జలాశయానికి భారీ వరద
## ఐదు గేట్లు ఎత్తివేసి నీటి విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబరు 7,ప్రభాతవార్త:** శ్రీశైలం గంగమ్మ చెంత జలధారలతో నాగార్జునుడి చెంతకు కృష్ణమ్మ పరవళ్లు త్రోక్కుతు ముందుకు సాగిపోతుంది. వాగులు,వంకలను సైతం కలుపుకుంటూ పరుగులిడుతుంది.ఈ జలసవ్వడులను అశ్వాదిస్తూ సందర్శకులు మంత్రముగ్దులవుతున్నారు.శ్రీశైలం జలాశయంకు ఎగువ నుండి అత్యాదిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో జలశయం ఇంజనీర్లు దిగువకు నీటిని సాగనంపుతున్నారు. అదే విధంగా శ్రీశైలం డ్యాం నుండి ఎగిసిపడుతున్న అందాలను చూసేందుకు పర్యాటకుల రద్దీ పెరుగుతుంది.ఈ నేపథ్యంలోనే శ్రీశైలం 5 రేడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి ≫2

# భారీ వర్షాలతో అతలాకుతలం

● పొంగిపొర్లుతున్న నదులు, వాగులు ● వివిధ ప్రాంతాల్లో నలుగురి మృతి ● హెచ్చరికలు జారీ చేసిన విపత్తు నివారణ సంస్థ

**అమరావతి, అక్టోబరు 7, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్:** బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలుప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తున్నాయి.ప్రకాశంజిల్లాలో రెండురోజుల్లో రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదు అయ్యింది. గుంటూరు, ప్రకాశంజిల్లాల్లో పలు ప్రాంతాలు నీటమునిగాయి. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో వర్షాల కారణంగా ≫2

# వచ్చే మార్చిలోగా రోడ్లకు కొత్తకళ



## పట్టణాల్లో మరమ్మతులు, కొత్తదారుల నిర్మాణం
## ప్రతి నియోజకవర్గంలో జగనన్న స్మార్ట్‌టౌన్ షిప్
## విజయవాడ వద్ద కృష్ణానది రిటైనింగ్ వాల్‌బండ్‌పై ఉద్యానవనాలు: సీఎం జగన్

**విజయవాడ.అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని పుర, నగరపాలకల సంస్థల పరిధిలోని రహదారులన్నింటికి అత్యవసరంగా మరమ్మత్తులు చేపట్టాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ప్రతి పట్టణంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత దారులను గమనించి ఎక్కడెక్కడ మరమ్మత్తులు జరపాలి, విస్తరించాలి,కొత్తవి నిర్మించాలనే అంశంపై ప్రణాళికను రూపొందించుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు.ఎట్టి పరిస్దితుల్లో వచ్చే ఏడాది మార్చి31 నాటికి ఈ పనులన్ని పూర్తి కావాలన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం కురుసున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని వాననీరు పారుదల వ్యవస్దపై దృష్టి పెట్టాలన్నారు.విజయవాడ,విశాఖ నగరాల అభివృద్ధి ప్రణాళికాబద్దంగా జరగాలన్నారు.విజయవాడలో కృష్ణానది ముంపు రాకుండా యుద్ద ప్రాతిపదికన రిటైనింగ్‌వాల్ నిర్మించామన్నారు.గోడకు ఇరువైపుల మురుగునీరు చేరకుండా చర్యలను తీసుకోవాలన్నారు. రిటైనింగ్‌వాల్ బండ్‌ను చెట్లు,విద్యుత్తు దీపాలతో ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు.ప్లాస్టిక్‌ను ప్రభుత్వం నిషేధించినందున,క్లాత్ వైపు దృష్టి మళ్లించడానికి ఆర్థిక వనరుల సమకూర్చుకు నేందుకు తోడుగా నిలవాలన్నారు,జగనన్న స్మార్ట్ టౌన్ షిప్పులపై దృష్టిపెట్టాలన్నారు. నియోజకవర్గానికి ఒక టౌన్‌షిప్పు ఉండే విధంగా చర్యలుండాలన్నారు. పట్టణాభివృద్ధి,పురపాలక శాఖలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. పరిశుభ్రత,వేస్ట్ మేనేజ్‌మెంట్,ప్లాస్టిక్ నిషేదం,ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం.జగనన్న స్మార్ట్‌టౌన్ షిప్పులు,అర్బన్ క్లినిక్‌లు,టిడ్కో ఇళ్ళ నిర్మాణం,వాటికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహించారు. విజయవాడ నగరం నుంచి విమానాశ్రయాని వెళ్ళే దారికి ఇరువైపుల సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.అంబేద్కర్ పార్కుకువెళ్ళే రోడ్లన్నింటిని అందంగా తీర్చిదిద్దాలన్నారు.వీటి తరువాత విశాఖపట్టణంలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.త్వరగా టిడ్కోఇళ్ళను పూర్తి చేయాలని సీఎం జగన్ ఈ సమావేశంలో అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల విషయంలో ఎంత మాత్రం అశ్రద్ద పనికిరాదన్నారు.వర్షాల అనంతరం దారుల పరిస్దితిని సమీక్షించుకోవాలన్నారు.పనుల విషయంలో జ్యాపం చోటు చేసుకోకూడదన్నారు.ప్రతి మున్సిపాలిటీలోను వేస్ట్ ప్రాసెసింగ్ ప్రక్రియలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.గార్బేజ్ స్టేషన్లు కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కొకుండా చర్యలు తీసుకో వాలన్నారు.తమ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడేళ్ళలో టిడ్కో ఇళ్ళ కోసం రూ.4500లకు పైగా ఖర్చుచేసినట్లు అధికారుల నివేదికను అనుసరించి సీఎం జగన్ తెలిపారు,కనీసంగా మరో రూ.6వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.రోడ్లు,మంచినీరు,మురుగునీటి శుద్దివంటి కనీస సదుపాయాలు లేకుండా టిడ్కోఇళ్ళు గతంలో ప్లాన్ చేసారన్నారు.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిపై దృష్టి పెట్టిందన్నారు.పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు, మురుగునీటి శుద్ది వంటి కనీస సదుపాయాలను ఏర్పాటు చేస్తోందన్నారు.ఇవి లేక పోతే టిడ్కో ఇళ్ళున్న కాలనీలు మళ్ళీ మురికి వాడలుగా మారుతాయన్నారు. మంచి జీవన ప్రమాణాలు అందించే దిశగా మనం ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు.మంచిజీవన ప్రమాణాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థల్లో రోడ్ల అభివృద్దిని కీలకంశంగా తీసుకోవాలన్నారు.16762 రోడ్లుకు సంబంధించి 4396.65 కిలో మీటర్లు మేరకు రోడ్లు నిర్మాణం కోసం రూ.1826.22 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు. ఎయిర్ పోర్టుల నుంచి నగరాలకు వెళ్లేరోడ్లను అందంగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు.విజయవాడ(గన్నవరం)నుంచి విజయవాడ నగరంలోకి వచ్చే రోడ్డును,భోగాపురం విమానాశ్రయంనుంచి విశాఖ పట్టణం నగరంలోకి వెళ్లే రహదారులు అందంగా తీర్చిదిద్దాలన్నారు. ≫2

# ఏడుకొండలు కిటకిట

### పెరటాసి నెలతో లక్షపైగా భక్తులు

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసం, మూడవశనివారం కావడంతో ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం 1.30లక్షల మందికిపైగా భక్తులు తిరుమలకు చేరుకున్నారు. గురువారం నుంచి పెరిగిన అనూహ్య భక్తులరద్దీతో శుక్రవారం ఉదయం నుంచి కొండ కిటకిటలాడుతోంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు సుమారు ఐదుకిలోమీటర్లు ఆలయం వెలుపలకు చేరాయి. లైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ ≫2

# కాణిపాకం ఇఒపై బదలీ వేటు

### ఇన్‌ఛార్జి ఇఒగా రాణా ప్రతాప్

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** కాణిపాకం ఇఒపై బదిలీ వేటుపడింది. అభిషేకం టిక్కెట్లు ధరలను నిర్దేశిత రేటు కన్నా దాదాపు కొన్ని రేట్లు అధికంగా రూ.5000లకు పెంచాలని కాణిపాకం ఇన్‌ఛార్జిఇఒ హోదాలో సురేష్‌బాబు ఉత్తర్వులుజారీ చేసారు. దీనిపై భక్తులనుంచి అభ్యంతరాలు వెల్లడయ్యాయి. దేవాదాయశాఖ ఈ విషయంపై తీవ్రంగా స్పందించింది.శాఖాపరమైన అనుమతిలేకుండా సురేష్‌బాబు వ్యక్తిగత నిర్ణయాలతో తప్పుడు నిర్ణయం తీసుకున్నారని అభియోగించింది.ఆయన ఇన్ చార్జీ ఈవో బాధ్యతలనుంచి తప్పించింది. కాణిపాకం ఇన్‌చారి ఈవోగా ≫2



SHOWROOMS: ANDHRA PRADESH: SRIKAKULAM: RENAULT Srikakulam Mob: +91 8448481380. VISAKHAPATNAM: RENAULT Visakhapatnam Mob: +91 8527240397.
SAATCHI & SAATCHI



శ్రీవారి ధ్వజస్తంభం వద్ద ప్రణమిల్లుతున్న హైకోర్టు సిజె జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర

## శ్రీవారి అభిషేకసేవలో హైకోర్టు సిజె జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర

**తిరుమల,అక్టోబర్ 7(ప్రభాతవార్తప్రతినిధి):** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో శుక్రవారం తెల్లవారుజామున హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర కుటుంబంతో కలసి పాల్గొన్నారు. తెల్లవారుజామున ఆలయం వద్దకు చేరుకున్న జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర కుటుంబసభ్యులకు టిటిడి ఇఒ. ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన మిశ్ర కుటుంబం అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని వెంకన్న మూలవిరాట్టు అభిషేకసేవలో పాల్గొన్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ. ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ. రమేష్‌బాబు, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు బహూకరించారు.

# నోబెల్ 'శాంతి'

>>కార దుర్వినియోగం, యుద్ధ నేరాల నమోదులో అద్భుత పనితీరు కనబర్చారు. శాంతి, ప్రజాస్వామ్యాలతో కూడిన పౌర సమాజ ప్రాధాన్యాన్ని వారు చాటుతున్నారని' అని నోబెల్ కమిటీ పేర్కొన్నది. బెలారస్‌కు చెందిన అలెస్ బియాలియాట్స్కీ 1980ల్లో తన దేశంలో ప్రజాస్వామ్య ఉద్యమాన్ని ప్రారంభించిన వారిలో ఒకరు. ప్రజాస్వామ్యం,శాంతియుత అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశారు. 2021 జులై నుంచి జైల్లో ఉన్నారు. మానవ హక్కుల సంస్థ 'మెమోరియల్'..రష్యాలో రాజకీయ అణచివేత,మానవ హక్కుల ఉల్లంఘనలపై సమాచారాన్ని నమోదు చేస్తోంది. కీవ్‌లోని సివిల్ లిబర్టీస్ సెంటర్..ఉక్రెయిన్‌లో మానవ హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేస్తోంది. ఉక్రెయిన్‌ను పూర్తిస్థాయి ప్రజాస్వామ్య దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. ఉక్రెయిన్‌పై ఆ రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతుండగా, అవే దేశాల్లో మానవ హక్కులు, పౌర, ప్రజాస్వామిక హక్కుల కోసం పని చేస్తున్న సంస్థలను నోబెల్ శాంతి బహుమతికి ఎంపిక చేయడం గమనార్హం. గతేడాది ఈ పురస్కారం.. భావ వ్యక్తీకరణ, స్వేచ్ఛ కోసం కృషి చేసిన జర్నలిస్టులు మరియారెస్సా(ఫిలిప్పీన్స్), దిమిత్రి మురాతోవ్(రష్యా)లకు దక్కింది. వరుసగా ప్రకటిస్తూ వస్తున్న నోబెల్ పురస్కారాల్లో చివరిది ఆర్థికశాస్త్రం. ఈ విభాగంలో నోబెల్ గ్రహీతల పేర్లు ఈ నెల 10న వెల్లడి కానున్నాయి. ఒక్కో విభాగంలో ఎంపికైన నోబెల్ విజేతలకు 10 లక్షల స్వీడిష్ క్రోనర్లు(దాదాపు 9 లక్షల డాలర్లు.. సుమారు 7 కోట్ల రూపాయలు) బహుమతిగా ఇవ్వనున్నారు. అయితే, ఓ విభాగంలో ఒకరికన్నా ఎక్కువమంది ఎంపికైనప్పుడు ఆ మొత్తాన్ని వారికి పంచి ఇవ్వనున్నట్లు గమనార్హం. ఎంపికైన విజేతలందరికీ ఈ ఏడాది డిసెంబర్ 10న బహుమతి మొత్తాలను అందజేస్తారు.

# జస్టిస్ చంద్రచూడ్?

>>మూర్తి చంద్రచూడే. దాంతో, ఆయన పేరును కేంద్ర ప్రభుత్వానికి జస్టిస్ లలిత్ సూచిస్తారని భావిస్తున్నారు. కొత్త సిజెఐ ఎంపిక కోసం కేంద్రం ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్(ఎంఒపి) కింద కేంద్ర న్యాయశాఖ తదుపరి సిజెఐని ప్రతిపాదించాలంటూ జస్టిస్ లలిత్‌కు లేఖ రాసింది. ఇంతకు ముందు సిజెఐగా ఉన్న జస్టిస్ ఎన్‌వి రమణ కూడా సీనియార్టీ సంప్రదాయానికి అనుగుణంగా జస్టిస్ లలిత్ పేరును కేంద్రానికి సిఫారసు చేయడం గమనార్హం. పదవీలో ఉన్న సిజెఐ తాను రిటైర్ కాకముందే తదుపరి సిజెఐని సిఫారస్ చేయడం ఆనవాయితీగా వస్తోంది. సీనియార్టీ ప్రకారం డివై చంద్రచూడ్ భారత 50వ సిజెఐ అయ్యే అవకాశాలున్నాయి.



శుక్రవారం ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అఖిల భారత వైశ్ మహాసమ్మేళన్‌లో యుపి డిప్యూటీ సిఎం బ్రిజేష్ పాఠక్, సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీని ఘనంగా సన్మానించిన దృశ్యం

# వైశ్ సమాజం ఒకే బాటలో నడవాలి

## అఖిల భారత వైశ్ మహాసమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డా. గిరీష్ కుమార్ సంఘీ

### సమ్మేళన్ నిర్ణయాలను ప్రభుత్వం అమలు చేస్తుంది: యుపి ఉపముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్

**ప్రయాగ్‌రాజ్, అక్టోబర్ 7,ప్రభాతవార్త:** వైశ్ సమాజం వివిధ ఉపకులాలుగా చల్లాచదురుగా ఉన్నందున తమ వర్గాన్ని ఒకే మార్గంలో నడిపించేందుకు అఖిలభారత వైశ్ మహా సమ్మేళన్ సంస్థ ఆవిర్భవించిందని సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ అన్నారు. ఈమేరకు శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో "అఖిల భారత వైశ్ మహాసమ్మేళన్ " జాతీయ, రాష్ట్ర ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైశ్ వర్గాన్ని ఏకం చేసేందుకు సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్ మాట్లాడుతూ వైశ్ సామాజిక వర్గానికి తమ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భద్రత కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో వైశ్ వర్గానికి వ్యతిరేకంగా కొన్ని సంఘటనలు జరిగాయని, పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశం, రాష్ట్రం పురోగతిలో వైశ్ సామాజికవర్గం పాత్ర కీలకమన్నారు. ఈసామాజిక వర్గం సామాజిక సేవల్లో అవిశ్రాంతంగా సేవలందిస్తుందని కొనియాడారు. డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీని తన సోదరుడిగా అభివర్ణించిన ఉపముఖ్యమంత్రి పాఠక్..తాను రాజ్యసభ సభ్యుడిగా ఉన్నప్పుడు గిరీష్‌కుమార్ సంఘీ మార్గ దర్శకత్వంలో నడుచుకున్నట్లు గుర్తుచేశారు. రెండురోజుల పాటు జరిగే ఈసమావేశంలో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ, రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ హల్వాసియా నుంచి ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా రాష్ట్రంలో అమలు చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

ఈసభకు అధ్యక్షత వహించిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ హల్వాసియా మాట్లాడుతూ వైశ్ సమాజం రాజకీయంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాలకంటే వైశ్ సమాజం ప్రభుత్వానికి ఎక్కువ పన్నులు చెల్లిస్తుందని అన్నారు. సమాజంలో వైశ్‌లకు రాజకీయ భాగస్వామ్యం గరిష్టంగా ఉండాలన్నారు.

అఖిలభారత వైశ్ సమ్మేళన్ జాతీయ ప్రధాన కార్యదర్శి, హర్యానా మాజీ ఎమ్మెల్యే ఉమేష్ అగర్వాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రంగాల్లో ఉన్న వైశ్ సమాజాన్ని ఏకం చేయాలని ఉద్ఘాటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సంజయ్‌గుప్త, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శైలేంద్ర అగ్రహారి మాట్లాడుతూ ఈనెల 9న ఉదయం 10గంటలకు ఎర్త్ గార్డెన్ సివిల్‌లైన్‌కు అత్యధిక సంఖ్యలో చేరుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు శ్రీరామ్ అగర్వాల్, కార్యవర్గ సభ్యులు లాలూ మిట్టల్, వికాస్ గుప్త, డివిజనల్ ఇంచార్జ్ రాజేష్‌కుమార్, కేసర్వాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గుప్త, అంకిత్ వైష్, బిబిఎల్ జారి, నగర ప్రధాన కార్యదర్శి ప్రమీల్ కేసర్వాణి, అన్ను కేశర్వాణి, అమన్ కేశ్వర్‌వాణి, రామచంద్ర గుప్త, కౌన్సిలర్ కిరణ్ జైస్వాల్, ఆరతి గుప్త, ప్రమోద్ కేశర్వాణి గుప్త, వికాస్ గుప్త, సుదాన్షు జైస్వాల్ , అమిత్ గుప్త, రోష్ని అగర్వాల్, సోని గుప్త, రాహుల్ అగర్వాల్, ఇ.సంజయ్‌గుప్త, గోవింద్ అగ్రహారి, వినయ్ అగ్రహారిలతో పాటు వందలాదిమంది హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యక్రమ సనమ్వయ కర్త విదుప్ అగ్వహారి అతిధులకు పూలమాల వేసి జ్ఞాపికలను అందజేశారు.

# వచ్చే మార్చిలోగా రోడ్లకు కొత్తకళ

>>మురుగునీటి జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.శుద్ధి చేసిన తరువాతనే అవి కాల్వల్లోకి,నదుల్లోకి చేరాలన్నారు.ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక పెట్టాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఇప్పటి వరకు చేపట్టిన పనులు, ఎక్కడెక్కడ మురుగునీటి శుద్ధి సదుపాయాలు ఉన్నాయి,లేనిది గమనించాలన్నారు. అక్కడ మురుగునీటి శుద్ధి కేంద్రాలను పెట్టాలన్నారు.ఇందుకు సంబంధించి పూర్తి స్థాయి కార్యచరణతో తనకు నివేదికను సమర్పించాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు.విజయవాడ నగరంలోని కాల్వ గట్టులపై ఉద్యానాల ఏర్పాటు కీలక కావాలన్నారు.వీటిని పర్యాటకులను విశేషంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గమనించి,ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు.ఇప్పటి వరకు విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణకు సంబంధించిన సమగ్రనివేదికను తనకు అందివ్వాలన్నారు. నగరాలు, పట్టణాల్లో నిర్మాణంలో వున్న ఫ్లైవోవర్లును,ఆర్వోబిలను సత్వరమే పూర్తి చేయాలన్నారు.అనుమతులు మంజూరైన చోట వెంటనే నిర్మాణాలను ప్రారం భించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ళు కేటాయిస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో స్మార్ట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. నగరపంచాయతీ, పురపాలక,నగరపాలక పరిపాలనా వ్యవస్థల్లో ప్రజలకు సదుపాయం కల్పిం చేందు కోసమేప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకుని వస్తోందన్నారు. మహిళా స్వయం శక్తి సంఘాలతో నడుస్తున్న మహిళా మార్ట్‌లు విజయవంతమైన ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. ఇప్పటికే ఆరు మార్ట్‌లు పనిచేస్తున్నట్లు తెలిపారు.జూలై నెల్లో వీలైనన్ని మహిళా మార్ట్‌లను నెలకొల్పాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.సమగ్రమైన పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలి పారు.ప్రతి పట్టణం,నగరం పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్నారు..పురపాలక,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి య ర్రా శ్రీలక్ష్మి, కార్యనిర్వాహక కమిషనర్ ప్రవీణ్‌కుమార్, ఏపీ టిడ్కో ఎండీ సిహెచ్ శ్రీధర్, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండీ సంపత్‌కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఏడుకొండలు కిటకిట

>> సర్వదర్శనం కోసం 30గంటలు సమయం కేటాయించగా సాయంత్రానికి మరింతగా భక్తులు పెరగడంతో 48గంటలు సర్వదర్శనానికి కేటాయిస్తున్నారు. వెలుపల తిరుమలకు దూరంగా క్యూలైన్లలో భక్తులు చలికి వణుకుతూ కనీసం కాఫీ, అన్నప్రసాదాలు, మంచినీరుకోసం అవస్థలు పడుతున్నారు. పెరటాసి మాసం ఆపై దసరా సెలవులు తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటున్నారు. కలియుగవైకుంఠం భక్తజనసంద్రంగా మారింది. శుక్రవారం సాయంత్రం వరకు 60వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# కాణిపాకం ఇఒపై బదలీ వేటు

>> కర్నూలు డిసికి రాణా ప్రతాప్‌కి అదనపు బాధ్యతలను అప్పగించింది.ఆ మేరకు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయ శాఖ కమిషనర్ ఇప్పటికే బదిలీ అయిన ఈవో సురేష్ సంజాయిషీ నోటీసు ఇచ్చారు.కాణిపాకంలో అభిషేకం టిక్కెటు ధరని పెంచడానికి ప్రజాభిప్రాయం పేరుతో జారీ చేసిన ఉత్తర్వులపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. టిక్కెట్లు ధరని పెంచడం లేదంటూ ఇప్పటికే దేవాదాయశాఖ స్పష్టమైన ప్రకటన చేసిందని ఆయన తెలిపారు. సురేష్‌బాబును రాజమండ్రి ఆర్జెసీగా బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. రూ.700లు నుంచి ఏకంగా రూ.5000లకు అభిషేకం టిక్కెట్ ధరను ఈవో సురేష్ తనకు తాను నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు.ఆయనపై శాఖపరమైన విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:07/10/22

DAY - SINGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 764934
2nd Prize Rs.7000/- 74779
3rd Prize Rs.3500/-
05845 11147 32232 36759 50316
65918 76316 76387 86013 94451
4th Prize Rs.200/-
0703 0937 2301 2598 2979 3584 5493
5881 6608 6862
5th Prize Rs.100/-
0818 2268 4522 4809 5984 6018 6545
7640 7686 8728
6th Prize Rs.50/-
0149 1221 2345 4221 5741 7440 9187
0311 1319 2488 4392 5991 7544 9199
0327 1548 2615 4510 6208 7716 9417
0415 1692 2663 4597 6283 7882 9487
0507 1741 2723 4631 6349 7999 9569
0713 1781 3003 4769 6425 8116 9578
0715 1801 3356 4783 6502 8200 9648
0747 1818 3419 4791 6621 8360 9789
0753 1925 3445 4860 6661 8487 9806
0756 1949 3581 5146 6740 8605 9984
0786 1963 3583 5306 6753 8878
0809 2006 3586 5389 6990 8912
0901 2116 3922 5519 7066 9002
0931 2118 4134 5677 7128 9039
1170 2162 4151 5708 7160 9068

DAY - KUIL SERIES Dr No:155
1st Prize Rs.100000/- 638821
2nd Prize Rs.7000/- 62574
3rd Prize Rs.3500/-
04619 10319 12106 16718 24884
37995 42683 55406 65416 71239
4th Prize Rs.200/-
0000 0549 1468 2414 2576 6273 6950
7159 8442 9678
5th Prize Rs.100/-
1159 2609 2645 3282 3457 4216 4737
5637 7038 8721
6th Prize Rs.50/-
0031 1683 3919 5420 6861 8366 9323
0046 1719 4039 5495 6886 8472 9374
0282 1886 4078 5548 7014 8498 9415
0322 1981 4095 5588 7112 8586 9488
0368 2325 4173 5777 7166 8632 9621
0409 2627 4465 5817 7178 8704 9719
0554 2633 4583 5848 7240 8720 9780
0557 3021 4612 5884 7338 8778 9848
0669 3201 4622 5939 7369 8814 9856
0821 3230 4629 5949 7386 8937 9968
0829 3344 4724 6046 7704 8956
0976 3554 4762 6555 7871 8988
1318 3714 4766 6626 8191 9073
1444 3737 5005 6787 8324 9128
1470 3886 5174 6834 8325 9140

**ROSA DEER GOLD FRIDAY**
DrawDate on:07/10/22

DAY - ROSA SERIES Dr No:155
1st Prize Rs.100000/- 974173
2nd Prize Rs.7000/- 24485
3rd Prize Rs.3500/-
12614 15839 20436 21878 32964
41206 47211 48610 66713 68197
4th Prize Rs.200/-
2527 3394 3575 4319 4701 7246 7557
8344 9063 9608
5th Prize Rs.100/-
0679 0805 0840 2872 2956 5867 5987
7499 8180 9613
6th Prize Rs.50/-
0018 1450 2579 3877 5241 6943 8807
0119 1494 2599 4125 5253 7088 8812
0212 1517 2656 4156 5257 7224 8910
0218 1670 2748 4163 5360 7303 8943
0246 1685 2817 4176 5625 7356 9226
0303 1702 2832 4295 5686 7476 9406
0468 1785 2984 4405 5691 7561 9492
0496 1810 2985 4437 5760 7584 9531
0506 1976 3069 4537 6128 7661 9627
0581 1995 3308 4670 6221 7944 9868
0628 2068 3485 4746 6414 7980
0697 2075 3548 4805 6499 8067
0758 2113 3714 4825 6644 8134
1127 2177 3775 5157 6661 8298
1307 2431 3826 5226 6782 8445

DAY - DEER SERIES Dr No:155
1st Prize Rs.100000/- 189247
2nd Prize Rs.7000/- 78869
3rd Prize Rs.3500/-
05493 08595 20525 27976 43760
44006 45007 69778 87990 97550
4th Prize Rs.200/-
0083 0986 1170 3086 4863 6059 6356
7685 8850 9542
5th Prize Rs.100/-
1332 2230 3232 6046 6193 6737 7063
7390 8338 9061
6th Prize Rs.50/-
0103 1620 2752 4037 5756 7489 8874
0175 1622 2765 4323 6058 7522 8975
0412 1679 2787 4349 6078 7622 9361
0509 1697 3036 4376 6155 7887 9402
0569 2163 3044 4481 6211 7890 9675
0745 2213 3194 4690 6395 7933 9679
0779 2265 3277 4736 6767 8039 9744
0805 2323 3328 4751 6859 8072 9784
0934 2347 3330 4862 6906 8359 9807
1125 2380 3416 5076 6955 8377 9908
1157 2428 3531 5105 6958 8623
1386 2466 3646 5170 7035 8657
1435 2572 3681 5520 7279 8716
1571 2668 3887 5627 7309 8830
1590 2672 4022 5641 7386 8860

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:07/10/22

DAY - THANGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 895796
2nd Prize Rs.7000/- 26508
3rd Prize Rs.3500/-
13381 21423 23168 25237 29671
35732 59897 68118 74426 76593
4th Prize Rs.200/-
0523 2002 2332 2853 6009 7836 8323
9285 9458 9834
5th Prize Rs.100/-
1083 2321 3384 4497 4711 5228 7665
8158 9188 9608
6th Prize Rs.50/-
0110 2421 3531 4807 6299 8082 9376
0127 2432 3561 4843 6302 8109 9539
0406 2538 3572 4892 6382 8177 9569
0427 2610 3677 5002 6446 8212 9575
0651 2634 3717 5193 6525 8529 9621
0672 2672 3793 5419 6636 8653 9691
0748 2677 3905 5446 6745 8765 9735
0818 2710 3927 5579 6800 8906 9747
0977 2815 4183 5763 6825 9083 9968
1737 2888 4248 5816 6863 9142 9992
1969 2994 4292 5907 6888 9166
2179 3024 4354 6088 7538 9221
2203 3166 4449 6169 7616 9237
2265 3212 4560 6185 7891 9242
2322 3294 4595 6229 8008 9286

DAY - VAIRAM SERIES Dr No:14
1st Prize Rs.50000/- 485359
2nd Prize Rs.7000/- 46511
3rd Prize Rs.3500/-
01980 05093 12783 18866 58095
58645 67980 81152 85886 89837
4th Prize Rs.200/-
0333 2245 2323 4398 5215 5237 6673
8164 9057 9571
5th Prize Rs.100/-
0310 0452 2006 2753 2886 3692 5388
5934 9502 9999
6th Prize Rs.50/-
0278 1798 3123 4437 5513 7045 8905
0325 1843 3264 4440 5636 7532 9069
0427 1866 3332 4458 5818 7579 9112
0587 2053 3531 4549 5882 7592 9166
0640 2129 3587 4609 5939 7618 9174
0715 2265 3776 4662 6263 7761 9274
0845 2306 3965 4778 6578 7806 9304
1082 2429 3970 4781 6601 8106 9353
1199 2464 4159 4941 6610 8189 9655
1332 2719 4160 5099 6668 8360 9925
1350 2776 4215 5143 6669 8376
1434 2804 4239 5161 6681 8421
1641 2824 4327 5292 6870 8634
1723 2882 4390 5317 6922 8815
1788 2883 4416 5405 6946 8871

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:07/10/22

DAY - NALLANERAM SERIES Dr No:155
1st Prize Rs.50000/- 623948
2nd Prize Rs.7000/- 90053
3rd Prize Rs.3500/-
04351 06615 15886 29337 44551
47176 53552 87855 90983 97316
4th Prize Rs.200/-
1276 2187 2857 3223 4727 6579 8432
9114 9314 9518
5th Prize Rs.100/-
0329 1448 1983 4002 4591 4677 6305
6318 7971 9813
6th Prize Rs.50/-
0095 1545 3408 4868 6479 8022 9362
0377 1824 3491 4917 6533 8067 9456
0489 1840 3799 4959 6690 8131 9510
0579 1845 3846 5005 7066 8216 9539
0668 1972 3872 5026 7089 8459 9541
0799 2007 4113 5049 7102 8501 9568
0907 2043 4265 5213 7320 8517 9572
1107 2072 4298 5390 7451 8612 9577
1336 2192 4397 5394 7456 8719 9724
1423 2456 4415 5485 7515 8783 9973
1426 2552 4474 5839 7545 8845
1438 2696 4485 5945 7550 8952
1512 2736 4765 5966 7632 8981
1541 3115 4768 6152 7717 8997
1543 3269 4808 6333 7972 9108

DAY - MANI SERIES Dr No:14
1st Prize Rs.50000/- 845723
2nd Prize Rs.7000/- 14470
3rd Prize Rs.3500/-
24257 27987 31951 42693 51129
53443 54116 92337 98458 99423
4th Prize Rs.200/-
0496 1235 3030 3348 3515 4698 6219
6878 7653 9178
5th Prize Rs.100/-
2323 2414 2558 3509 3569 4899 6323
7175 7247 8483
6th Prize Rs.50/-
0029 1586 3116 4300 5781 7934 8904
0114 1643 3162 4527 5858 7954 8938
0350 1775 3274 5086 5979 8144 9035
0374 1857 3311 5169 6089 8299 9047
0379 1867 3478 5246 6144 8309 9193
0474 1883 3510 5252 6321 8438 9301
0480 2143 3708 5381 6634 8447 9387
0582 2213 3722 5397 7176 8474 9655
0691 2365 3739 5450 7269 8557 9787
0772 2384 3748 5477 7331 8586 9799
1116 2527 3824 5599 7433 8593
1193 2795 3979 5613 7554 8615
1197 2884 3988 5650 7601 8633
1373 2885 4090 5739 7677 8658
1422 2948 4285 5750 7787 8858

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:07/10/22

DAY - KUMARAN SERIES Dr No:155
1st Prize Rs.50000/- 469151
2nd Prize Rs.7000/- 67258
3rd Prize Rs.3500/-
12978 21785 26995 36826 42063
46832 76154 77409 80270 81156
4th Prize Rs.200/-
0253 1887 1925 4222 5347 6883 7114
7559 8062 8638
5th Prize Rs.100/-
0025 0384 0391 2613 3249 5550 5793
7200 8161 9671
6th Prize Rs.50/-
0002 1417 4241 5696 6786 8412 9327
0011 1449 4261 5719 7137 8514 9435
0258 2126 4283 5735 7325 8555 9439
0314 2266 4408 5795 7481 8560 9446
0440 2427 4645 5814 7500 8597 9574
0446 3012 4808 5926 7574 8734 9709
0638 3340 5111 5995 7650 8764 9778
0657 3389 5124 6225 7895 8803 9840
0744 3445 5184 6254 7929 8837 9868
0761 3514 5205 6294 7987 8877 9891
1047 3530 5307 6393 8006 8918
1161 3744 5351 6439 8069 8967
1205 3836 5402 6453 8121 8982
1343 3972 5585 6523 8278 9132
1407 4112 5618 6666 8287 9145

DAY - VISHNU SERIES Dr No:155
1st Prize Rs.50000/- 336438
2nd Prize Rs.7000/- 52922
3rd Prize Rs.3500/-
07450 14124 32870 34573 52723
59837 64086 68591 80451 84521
4th Prize Rs.200/-
0326 1344 1893 2091 3257 4433 8175
8677 8889 9533
5th Prize Rs.100/-
0290 3239 3309 3507 5477 5575 6929
7136 7322 8515
6th Prize Rs.50/-
0072 1654 2467 3505 5281 6761 8422
0086 1682 2524 3570 5291 6780 8493
0150 1703 2601 3677 5700 6970 8605
0202 1722 2627 3685 5824 7289 8669
0207 1749 2817 3769 6126 7347 8670
0394 1793 2826 3841 6197 7669 9013
0620 1988 2874 3979 6221 7697 9150
0907 2031 2941 4037 6333 7745 9154
0935 2068 3011 4271 6461 7747 9419
0952 2088 3025 4411 6490 7940 9995
1230 2194 3135 4738 6596 7967
1412 2199 3200 4815 6613 8159
1453 2263 3244 4995 6640 8226
1539 2439 3355 5050 6648 8372
1614 2455 3475 5263 6697 8389

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:07/10/22

SWARNALAXMI SERIES Dr No:155
1st Prize Rs.50000/- 728961
2nd Prize Rs.7000/- 74886
3rd Prize Rs.3500/-
17806 28252 39447 41711 52238
52990 63874 74506 85568 96830
4th Prize Rs.200/-
0843 1757 2127 3333 3422 5177 5566
5641 9019 9972
5th Prize Rs.100/-
1474 2160 2198 2898 3104 3533 3735
4545 8268 8955
6th Prize Rs.50/-
0062 1337 2408 4151 5758 7400 8762
0087 1360 2434 4324 5842 7658 8890
0119 1366 2649 4381 5916 7672 8939
0280 1435 3163 4562 5921 7873 8943
0285 1654 3277 4805 5965 7956 8991
0413 1670 3308 4929 6072 7981 9050
0611 1754 3362 5080 6146 8002 9326
0618 1940 3392 5171 6346 8038 9361
0818 1991 3421 5256 6357 8088 9558
0836 2178 3670 5485 6397 8139 9947
0967 2231 3695 5494 6873 8201
1023 2236 3765 5551 6912 8248
1108 2246 3991 5631 6939 8399
1139 2258 4007 5735 6942 8413
1207 2398 4029 5747 6955 8599

DAY - LION SERIES Dr No:14
1st Prize Rs.50000/- 262660
2nd Prize Rs.7000/- 49168
3rd Prize Rs.3500/-
16213 16970 27126 38263 49642
51781 62501 73768 84631 95570
4th Prize Rs.200/-
1168 1307 1850 1860 2049 5371 5378
5727 9046 9553
5th Prize Rs.100/-
0832 1225 1554 2098 2761 3147 6439
8309 8457 9480
6th Prize Rs.50/-
0031 1756 4010 5005 6654 7608 9436
0044 1835 4051 5077 6655 7732 9479
0063 1896 4068 5160 6669 7755 9498
0065 2079 4072 5183 6705 7853 9526
0079 2229 4093 5288 6750 8028 9544
0312 2399 4099 5292 6827 8182 9729
0453 2609 4107 5463 6903 8226 9776
0494 2759 4222 5621 6987 8517 9794
0902 3121 4232 5892 6999 8707 9935
0967 3530 4371 5943 7004 8788 9943
0988 3557 4490 6101 7141 8799
1083 3816 4494 6259 7408 8851
1265 3841 4527 6494 7410 8874
1300 3878 4818 6576 7529 9253
1653 3918 4849 6637 7549 9315



# మాగుంట సుధాకర్‌రెడ్డి కన్నుమూత

**ఒంగోలు టౌన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** ప్రముఖ వ్యాపారవేత్త, సేవాతత్పరులు మాగుంట సుధాకర్‌రెడ్డి శుక్ర వారం చెన్నైలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. సుబ్బరామన్న రాజకీయరంగ ప్రవేశం నుండి అంటిపెట్టుకుని మాగుంట కుటుంబం ఎదుగుదలకు దోహదపడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. సుబ్బరామన్న మరణానంతరం మాగుంట పార్వతమ్మ, మాగుంట శ్రీనివాసులరెడ్డిలకు చేదోడు వాదోడుగా నిలిచి మాగుంట కుటుంబప్రతిష్టను ఇనుమడింప చేశారు. సుధాకర్‌రెడ్డి పార్థివదేహానికి పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, మాగుంట రాఘవరెడ్డి, కుటుంబ సభ్యులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. **ఎంపి కార్యాలయంలో...** స్థానిక రామ్‌నగర్‌లోని ఎంపి కార్యాలయంలో మాగుంట సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి అయినా బత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, గొర్రెపాటి శ్రీనివాసరావు, ఆత్మకూరి బ్రహ్మయ్య, పసుపులేటి శ్రీనివాసరావు, ఇంద్రసేనారెడ్డి, కృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, నరసింహారావు, మాగుంట అబి. మానులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# భారీవర్షాలతో అతలాకుతలం

>> నలుగురు మృతి చెందారు. పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. చెరువులకు గండ్లు పడటంతో నీరు చేలల్లో చేరి పంటలు దెబ్బతిన్నాయి. వివిధ ప్రాజెక్టల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు వదలడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరో రెండు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచించారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో అత్యధికంగా 14.40 సెంటీమీటర్ల వర్షపాతం కురిసింది. కనిగిరి మండలం ఏపీ మోడల్ స్కూలు ప్రాంతంలో 14.27 సెంటీమీటర్లు, పొదిలి మండలం అన్నవరంలో 13.05 సెంటీమీటర్లు, ఒంగోలు మండలం ఏరేజర్ల ప్రాంతంలో 13 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు అయ్యింది. కంభం చెరువు పూర్తిగా నిండిపోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీసత్యసాయి జిల్లా బత్తులపల్లిలో 72 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బాపట్ల జిల్లాలో సుమారు 13 సెంటీమీటర్ల వర్షం కురిసింది. వర్షాల కారణంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నలుగురు మృతి చెందారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లిలో మిరపనాట్లు వేస్తున్న కూలీ చంద్రశేఖర్ (42) పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందాడు, మరో వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ప్రకాశం జిల్లా కురిచేడు మండటం బయ్యవరంలో పొలం పనులు చేసుకుంటున్న వి.ఆంజనేయులు(60), దర్శి మండలంలోని ఉయ్యాలవాడలో నాదెండ్ల రాణెమ్మ (35), శ్రీకాకుళం జిల్లా పలాస మండలం కేదారిపురం వద్ద శంకరరావు (27)లు మృతి చెందారు. శ్రీకాకుళం జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో మద్దిలేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. భీమవరం, పెసరవాయి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కుందూ నీటి మట్టం గరిష్టస్థాయి చేరుకుంది. కర్నూలులోని సుంకేశుల ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండింది. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ రెడు గేట్లు ఎత్తివేసి మూడు వేల క్యూసెక్కుల నీటిని దిగువకు దులుతున్నారు. ఒంగోలు, కనిగిరి, పొదిలి పట్టణాల్లో పలు కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. కొంగువారి గూడెం ఎర్రకాలువ ప్రాజెక్ట్‌లోకి 3,723 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా 2,716 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీకాకుళంలో భారీ వర్షాలతో నాగావళి, వంశధార, బహుదా నదులు పొంగి పొర్లుతున్నాయి. వజ్రపుకొత్తూరు, పొంబదూరు మండలాల్లో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది.

# శ్రీశైలం జలాశయానికి భారీ వరద

>> ఇంజినీర్లు స్పిల్‌వే గుండా 1,39,915 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 45,763 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 42,070 క్యూసెక్కుల నీరు,హంద్రి నుండి 117 క్యూసెక్కుల నీరు మొత్తం 87,950 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తిస్థాయినీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్‌కు శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.8450 టియంసిలుగా నమోదు అయింది.అదేవిధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణ రాష్ట్రాం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అధికారులు విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తూ అనంతరం దిగువకు 35,315 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదేవిధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తూ 30,664 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. కాగా వచ్చి చేరుతున్న వరద నీటిని అంచనా వేస్తూ జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల సంఖ్యను పెంచే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

**8-10-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, కార్తి హస్త
చతుర్దశి రా.12-57; పూర్వాభాద్ర సా.05-25
వర్జ్యం రా.2-46 ల 04-19
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృషభం:** ఆదాయానికి మించిన ఖర్చులు ఉంటాయి, సమన్వయం పాటించండి.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కర్కాటకం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. చర్చలు వాయిదా.

**సింహం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. వాహన ప్రాప్తి.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి.

**తుల:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. విలువైన ఆభరణాలు కొనుగోలు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**ధనుస్సు:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మకరం:** గృహ రుణాలు తీరుస్తారు. చిరు వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** ఎదురు చూస్తున్న శుభ వర్తమానం అందుకుంటారు.వాహన యోగం.

**మీనం:** ప్రారంభించిన పనులు పూర్తి. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# విఐపి బ్రేక్ దర్శన సమయం మార్పు!

## ప్రయోగాత్మక కార్యాచరణకు టిటిడి సిద్ధం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడం, ఆ తొమ్మిదిరోజులు సామాన్య భక్తులకు ప్రాధాన్యతనివ్వడం సానుకూలంగా జరగడంతో తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం రానున్న నాలుగైదు రోజుల్లోనే కార్యాచరణ సిద్ధంచేసి అమలుచేయడానికి ఆలోచనచేస్తున్నారు. ఇప్పటికే ఉదయం వేళ వారంలో మూడు,నాలుగురోజులు వేర్వేరు సమయాల్లో ఈ విఐపి బ్రేక్ దర్శనాలు అమలవుతుండటం, బ్రేక్ దర్శనాలు కోసం వస్తున్న భక్తులు ఒకటి,రెండు రోజులు తిరుమలలోనే ఉంటుండటం కారణంగా గదుల కొరత ఇబ్బందిగా మారినట్లు టిటిడికి సమాచారం. అంతేగాక సిఫార్సు లేఖలతో వచ్చిన భక్తులు కూడా ముందురోజు విఐపి బ్రేక్ దర్శనాలు చేసుకుని మళ్ళీ మరుసటిరోజు కూడా దేవదేవుడు ఏడుకొండలవాడిని ఏదో ఒకసేవలో పాల్గొని వీక్షిస్తుండటంతో చాలా వరకు వసతి విషయంలో సమస్యగా మారింది. దీంతో విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పు చేస్తే ప్రముఖులు, విఐపిల సిఫార్సు లేఖలపై వస్తున్న భక్తులు దర్శన సమయానికి కొండకు చేరుకుని,దర్శనానంతరం తిరుగుప్రయాణం కావడానికి సులభంగా ఉంటుందని టిటిడి పాలకమండలి, అధికార వర్గాల ఆలోచన. వారంలో శని,ఆది,



సోమవారాల్లో ఉదయం 5.30గంటలకు, 6.30 గంటలకు విఐపి బ్రేక్ దర్శనాలు సమయం ఉంటుంది. మిగిలిన మంగళ, బుధ,గురు, శుక్రవారాల్లో ఉదయం 7.30,8.30గంటలు ఇలా వేర్వేరు సమయాలు అమలవుతున్నాయి. దీనివల్ల బ్రేక్ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు గోవిందుని దర్శనం చేసుకుని ఆలయం బయటకు వచ్చేలోపు ఉదయం 11గంటల సమయం పడుతోంది. దీనివల్ల గదులు ఖాళీ జరగడం ఆలస్యమవుతోంది. సామాన్యభక్తులు అశేషసంఖ్యలో తిరుమలకు వస్తుండటంతో గదుల కొరత ఎదురవుతోంది. తిరుమలకొండపై గదులు 7వేల వరకు ఉండటం, రోజువారీగా సామాన్యభక్తులు 80వేలమంది వరకు కొండకు వస్తుండటంతో వసతి కొరత తలెత్తుతోంది. అంతేగాక విఐపిల పేరుతో గదులు చాలావరకు ముందుగానే బుక్‌చేసుకుంటున్నారు. దీన్ని కొంత వరకు నివారించడానికి విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని ఉదయం వేళ 5.30-6.30 గంటలకు బదులు ప్రతిరోజూ విఐపి బ్రేక్ దర్శనాల వేళలను ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్ణయిస్తే మంచిదని పాలకమండలి అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇందుకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు కూడా ముగియడంతో ప్రయోగాత్మకంగా అమలుచేయాలని చూస్తున్నారు. ఆదివారం తిరుమలలో డయల్ యువర్ ఇఒ కార్యక్రమం ఉండటంతో ఆ రోజు ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే తిరుమలలో గదుల కొరత కారణంగా భక్తులు తిరుపతిలోనే బసచేయాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఇదీ ప్రయోగాత్మక అమలు చేపడితే టిటిడికి ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలను అధిగమించి పూర్తిస్థాయిలో ఆచరణలోకి తీసుకువచ్చేందుకు కూడా సిద్ధమయ్యారు. ప్రస్తుతం తిరుమలలో ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాల సమయం కూడా ఈ సమయంలోనే అమలుచేయనున్నారు. ఇదిలా ఉండగా తిరుమలలో వసతికి సంబంధించి గదుల కేటాయింపు,విచారణ కార్యాలయాలు కూడా వసతికల్పన విభాగాన్ని తిరుపతికి తరలించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇవన్నీ కూడా సామాన్యభక్తులకు కొండపై సంతృప్తికర దర్శనం చేయించడంలో భాగమేనని టిటిడి వర్గాల సమాచారం.అంతేగాక బ్రహ్మోత్సవాల సమయంలో పూర్తిగా సర్వదర్శనాలు అమలుచేసి సామాన్య భక్తులకు సంతృప్తిగా ఎక్కువమందికి వెంకన్న దర్శనం చేయించడంతో టిటిడి ఉత్సాహంతో ఉంది. తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాలకు ప్రస్తుతం వారంలో వేర్వేరు సమయాలు అమలవుతుండటంతో సామాన్యభక్తుల సర్వదర్శనాల సమయం మరింత ఆలస్యమవుతోంది. గంటలుగంటలు కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో వేచివుండే సామాన్యభక్తులు శ్రీవారి దర్శనం ముగించేలోపు మరీ అసహనం చెందుతున్నారు. ఈ సమయాలను పూర్తిగా సామాన్యభక్తులకు కేటాయించడం మంచిదనే అభిప్రాయంతో టిటిడి ఉంది.



భారీ వర్షంలోనూ వెనకడుగు వేయని అమరావతి రైతులు

## ఎన్ని అడ్డంకులు ఎదురైనా మహాపాదయాత్ర ఆగదు

### రైతుల ప్రోత్సాహం మరువలేనిది: మహాపాదయాత్ర కమిటీ సభ్యుడు పువ్వాడ గణేష్

**సచివాలయం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలన్న లక్ష్యంతో రాజధాని రైతులు తలపెట్టిన మహాపాదయాత్ర ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆగేది లేదని మహాపాదయాత్ర కమిటీ సభ్యుడు పువ్వాడ గణేష్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలను లెక్కచేయకుండా సహకరిస్తున్న తాడేపల్లిగూడెం, తణుకు రైతులకు రుణపడి ఉంటామని తెలిపారు. రోజుకు 5వేల మందికి అల్పాహారం, ఆహారం సిద్ధం చేస్తూ పాదయాత్రలో పాల్గొన్న వారికి ఎలాంటి అనారోగ్యం కలగకుండా చర్యలు తీసుకుంటూ మినరల్ వాటర్ అందిస్తున్నామని తెలిపారు. అమ్మవారి ఉత్సవాలు, భారీ వర్షాలు కారణంగా రోజు పదివేలమంది పాల్గొంటున్న మహాపాదయాత్రలో ఐదువేల మంది రైతులు పాల్గొంటున్నారని తెలిపారు. గత 25 రోజులుగా కొనసాగుతున్న పాదయాత్రలో వారంలో ఒక్కరోజు మాత్రమే విశ్రాంతి ఇస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఇప్పటివరకు 600 మందికి పైగా ప్రారంభం నుంచి పాదయాత్రలో మహిళలు పాల్గొనడం జరిగిందన్నారు. రైతులు పాదయాత్ర కొనసాగుతున్న ప్రతి గ్రామంలోనూ మహిళలకు, రైతులకు సాదరంగా ఆహ్వానం పలుకుతూ ఆతిథ్యం ఏర్పాటు చేస్తూ సహకరిస్తున్న అమరావతి మద్దతుదారులకు రుణపడి ఉంటామన్నారు. ప్రభుత్వంలోని కొందరు మంత్రులు ఎమ్మెల్యేలు పాద యాత్ర మొదలైననాటి నుంచి పాదయాత్రపై దుష్ప్రచారం చేస్తున్నారని రైతులను అవమానించే రీతిలో ప్రకటనలు చేస్తున్నారని ఇది సరికాదని తెలిపారు. అమరావతి ఉద్యమంలో దళిత జేఏసీ నేతలు వినూత్న రీతిలో పాదయాత్రకు సహకరిస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో వారి సహకారం మరువలేనిదన్నారు.



గో ఆధారిత ఉత్పత్తులతోనే కేన్సర్ రహిత సమాజం:టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కోరికలను అదుపులో ఉంచుకుని ప్రశాంతమైన మనస్సుతో యోగా, ధ్యానం అలవరచుకుని గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకుంటే క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. టిటిడి మహిళ ఉద్యోగులకు క్యాన్సర్ పై శ్వేత ఆధ్వర్యంలో శుక్రవారం మొదలైన సదస్సులో తొలిరోజు ఇఒ ఏవి ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. టిటిడిలో పనిచేసే మహిళలకు క్యాన్సర్ పట్ల అవగాహన ముఖ్యమని, క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చని చెప్పారు. పసిపిల్లలకు పాలిచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం దాదాపు లేదన్నారు. మాంసాహార భోజనం, పాశ్చాత్య అలవాట్లు క్యాన్సర్‌కు ఒక కారణమని అన్నారు. గోవును రక్షించి గో ఆధారిత వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులను తినడం వల్ల క్యాన్సర్ రాకుండా నివారించవచ్చన్నారు. అందువల్లే టిటిడి గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ మార్కెట్ ధర కంటే ఎక్కువ చెల్లించి రైతుల నుంచి 12రకాల ఉత్పత్తులు కొనుగోలుచేయాలని టిటిడి పాలకమండలి నిర్ణయించిందన్నారు. టిటిడి ఉద్యోగులు మాంసాహారం మానుకోవాలని ఇఒ సూచించారు. క్యాన్సర్ పట్ల అవగాహన ముఖ్యమని చెప్పారు. ప్రతి మహిళ సంవత్సరానికోసారి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలుచేయించుకోవాలని కోరారు.సినీనటి గౌతమి,టిటిడి జెఇఒ సదా భార్గవి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,శ్వేతసంచాలకురాలుప్రశాంతి, టిటిడి ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేపు డయల్ యువర్ ఇఒ

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు దర్శనం ,వసతి సదుపాయాల్లో ఎదుర్కొనే సమస్యలు టిటిడి ఇఒ దృష్టికి తీసుకురావడానికి వీలుగా ఆదివారం (రేపు)ఉదయం 'డయల్ యు వర్ ఇఒ' కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261 నంబర్‌కు ఫోన్‌చేసి తమ సూచనలు సలహాలను ఉదయం 9గంటల నుంచి 10 గంటల వరకు నేరుగా ఇఒ దృష్టికి తీసుకురావచ్చు.

## పాలనలో పారదర్శకత కోసమే సమాచారహక్కుచట్టం

### రాష్ట్ర సమాచార కమిషనర్ రమణకుమార్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 7 ప్రభాతవార్త:** పాలనలో పారదర్శకత కోసమే సమాచారహక్కుచట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని రాష్ట్ర సమాచార కమిషనర్-రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బీవీరమణకుమార్ సూచించారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోసమాచారహక్కుచట్టం అమలవుతున్న తీరును చర్చించేందుకు, సమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో జరిగిన వర్కుషాప్‌కు ఆయన ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వశాఖలలో పారదర్శకత, జవాబు దారీతనం పెంపొందించేందుకు, ప్రభుత్వ కార్యకలాపాల సమచారాన్ని ఎటువంటి గోప్యత లేకుండా ప్రజలకు అందించేందుకే సమాచార హక్కుచట్టం ఏర్పడిందన్నారు. ప్రజాధనంతో చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను తెలుసుకొనే హక్కు ప్రజలకు వుందన్న రమణ కుమార్ ఆయా విషయాలపై వారు అడిగే సమాచారాన్ని జాప్యం లేకుండా అందించాలన్నారు. జిల్లాలో సమాచారహక్కు చట్టం పక్కాగా అమలుచేయాలన్న ఆయన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సెక్షన్ 4 (1బి)లో పొందుపరచబడ్డ 17 అంశాలను తూచా తప్ప కుండా అమలుచేయాలన్నారు. ముఖ్యంగా ఆయా కార్యాలయాల ముందు పౌర సమాచార అధికారి పేరు..అప్పీలేట్ అధికారి పేరు..ఫోన్‌నెంబర్లు...అందిస్తున్న సేవలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుపుతూ సమాచారహక్కు చట్టం బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటుచేయాలన్నారు. అలాగే ప్రతినెలా మూడవ శుక్రవారం సమాచారహక్కు చట్టం దరఖాస్తులపై ప్రభుత్వ కార్యాలయాలలో సమీక్షా సమావేశాలు జరుపుకోవాలన్న కమిషనర్ సకాలంలో దరఖాస్తుదారులకు సమాచారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పరిశీలన, నిర్దిష్ట గడువులోగా పరిష్కారానికై జిల్లాస్థాయిలో అర్‌టిఐ మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేయాలన్నారు. ఇక భూసంబంధ సమస్యలకు సంబంధించి వస్తున్న అర్‌టీఐ దరఖాస్తులపై రికార్డులు లేవని తప్పించుకోకుండా బాధితులకు న్యాయం అందేలా అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. అలాగే ఆర్‌టిఐ దరఖాస్తుదారులు కూడా సమాజహితం కోసం సమాచారహక్కు చట్టాన్ని వాడుకోవాలని రమణకుమార్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**పరిపాలనలో పెరిగిన పారదర్శకత : జేసీ కూర్మనాథ్:** వర్కుషాపులో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం వల్ల పరిపాలనలో పారదర్శకత పెరిగిందన్నారు. ఎక్కడా ఎటువంటి గోప్యతా లేకుండా సరైన సమాచారాన్ని ప్రజలకు అందజేయడం జరుగుతోందన్న ఆయన ఆర్‌ఐటి చట్టాన్ని సరైన మార్గంలో వినియోగించుకుంటే సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ ఈ సందర్భంగా జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు చేస్తున్న తీరును వివరించారు. కాగా ఈ వర్కుషాపులో జిల్లా న్యాయసేవాసంస్థ అధ్యక్షులు-సీనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాసులు, ఏఎస్పీ హిమవతి, జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డిపిఓ ఎం.ధనలక్ష్మి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ రమాదేవి, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య, పంచాయి తీరాజ్ ఎస్‌ఈ శివారెడ్డి, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, కావలి ఆర్‌డిఓ శీనానా యక్‌లతోపాటు తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పౌర సమాచార అధికారులు, ఆర్‌టిఐ దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



వర్కుషాప్‌లో మాట్లాడుతున్న కమిషనర్ రమణకుమార్



నడిమి వంక పూడిక తీత పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## నడిమివంక పూడికతీత పనుల పరిశీలన

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా కేంద్రంలోని 48వ డివిజన్ పరిధిలో నడిమివంక పూడిక తీత పనులను అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. అధిక వర్షాలతో పై నుంచి వస్తున్న నీటి ప్రవాహం కారణంగా నగరంలోని నడిమి వంకలో నీటి ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా బైరవ నగర్ సచివాలయం వెనక వైపు ఉన్న వంకలో పూడిక తీత పనులు చేపట్టారు.

శుక్రవారం గడపగ డపకు మన ప్రభుత్వం ముగించుకుని తర్వాత నేరుగా అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే అనంత దగ్గ రుండి పనులను పర్యవేక్షించారు. ఎక్కడికక్కడ ఆక్ర మణలు అధికం కావడం కారణంగా నీటి ప్రవాహం సరిగా జరగడం లేదని గుర్తించి వర్షం నీరు సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు. రజకనగర్, బాలాజీకాలనీ, ఆర్‌కె నగర్ వెనుకభాగం ప్రాం తాల్లోని నడిమివంకలో జెబిసి, హిటాచీలతో పూడిక తీయించారు. ఎమ్మెల్యే వెంట మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురామ్, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, కార్పొరేటర్ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ల నిరసన ప్రదర్శనలో పాల్గొన్న గొల్లమందల తండా సర్పంచ్ రాముడు

## 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే సర్పంచ్‌ల ఖాతాల్లో జమచేయాలి

**ఎ కొండూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి రాష్ట్ర సర్పంచ్‌ల సంఘాల పిలుపు మేరకు కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల ఖాతాల్లో జమచేయకుండా అభివృద్ధి పనులపై, గౌరవ వేతనం మంజూరుపై నిరసన ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా ఇంకా ఇతర జిల్లాల నుండి పెద్ద ఎత్తున సర్పంచ్‌లు చేరుకొని ప్లేకార్డులలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తుండగా సర్పంచ్‌లను పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి అడ్డుకున్నారు. ఈ వైసిపి ప్రభుత్వం పోలీసుల ద్వారా ప్రజా ఉద్యమాలను అణచి వేయాలని చూస్తుందని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పటానికి గ్రామాల్లో ప్రజల్లో సిద్ధంగా ఉన్నారని, ఇకనైనా కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే ట్రెజరీల్లో, సర్పంచ్‌ల ఖాతాల్లో జమచేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం కళ్లు తెరిపిస్తామని సర్పంచ్‌లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## హిందూ మతాన్ని స్వీకరించిన ఇద్దరు అమెరికన్లు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త:** అమెరికాకు చెందిన ఇద్దరు క్రైస్తవులు వేదోక్తంగాహిందూ మతాన్ని స్వీకరించారు.వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రముఖ శైవక్షేత్రంగా ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో పరశురామేశ్వరాలయం వెలసి ఉంది.ఈ ఆలయాన్ని పురావస్తుశాఖ పర్యవేక్షణలో ఉంది. ఈ ఆలయాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం దత్తత తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.హైదరాబాదుకు చెందిన రఘు అనే వ్యక్తి అమెరికాకు చెందిన డేవిడ్ సన్, అలెక్స్ అనే ఇద్దరు వేదాల ఆవిర్భావంపై సమగ్ర పరిశీలన జరిపినట్లు చెబుతున్నారు.ఈ క్రమంలో హిందూధర్మం అత్యంత సనాతమైనదిగా తెలియటంతో వారు ఆకర్షితులయ్యారు. తిరుపతి జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంగా విరాలజిల్లుతున్న పురావస్తు శాఖ పర్యవేక్షణలోని శైవాలయం గుడిమల్లంగా సమాచారం తీసుకున్న వారు రఘు అనే హైదరాబాదు లోని ఆధ్యాత్మిక వాదితో సంప్రదించారు. ఆయనతో పాటు ఇరువురు దసరా మహోత్సవాల సందర్భంగా గుడిమల్లం చేరుకున్నారు. ఇక్కడ



పరశురామేశ్వరాలయంలో హోమాలు నిర్వహిస్తున్న అమెరికాకు చెందిన డేవిడ్ సన్,అలెక్స్

జరుగుతున్న హోమాల్లో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించారు. సంప్రదాయం ప్రకారం హోమాల్లో పాల్గొన్నారు. అక్కడ ఐదుగురు వేదపండితులు వేద మంత్రాలను ఘోషిస్తుండగా వారు శివ గోత్రంను పఠించారు. వేదపండితులు పవన్‌కుమార్ శర్మ, ప్రశాంత్ శర్మ,యోగేంద్ర పవన్ కుమార్ శర్మ,గణేష్‌శర్మ,విజయకుమార్ శర్మలు హోమాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా అమెరికన్లు హిందూ మతాన్ని' స్వీకరించినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ సందర్భంగా హోమాల్లో పాల్గొన్న వారు ఆలయంలో మూల మూర్తికి పూజలు జరిపారు. అభిషేకాల్లో పాలొన్నారు. పరమశురామేశ్వర హోమంలో పాల్గొన్ని అగ్నిహోత్రం ద్వారా దేవతలకు హవిస్సులు సమర్పించారు.ఈ కార్యక్రమాల్లో చైర్మెన్ నరసింహాయాదవ్, సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్‌లు పాల్గొన్నారు.

**అలాంటివి ఏమి జరగలేదు: ఇఓ :** గుడిమల్లం పరశురామేశ్వరాలయంలో అమెరికన్లు హిందూ మతాన్ని స్వీకరించారనే వార్తకు సంబంధించి ప్రభాతవార్త శుక్రవారం ఆలయ ఇఓ రామ చంద్రారెడ్డికి వివరణ కోరగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హోమాలు నిర్వహిస్తుండగా కొందరు అమెరికన్లు వచ్చినట్లు వివరించారు.కానీఅక్కడ హోమాలు జరుగుతుంటే తామూ కూర్చొంటామని కోరగా కూర్చొమని చెప్పినట్లు వివరించారు. అంతేతప్ప ఇక్కడ ఎలాంటిమతమార్పిడులు జరగలేదని వివరించారు. ఇక్కడకు విదేశాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని అంతేతప్ప మతమార్పిడులు జరిగినట్లుతనకుతెలియదనిరామచంద్రారెడ్డి వివరించారు.



అమ్మిరేకుల గ్రామ సమీపంలో జలపాతాలు

## జలపాతాల వద్ద పర్యాటకుల సందడి

**రాజవొమ్మంగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**

ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు జలపాతాలు వద్ద పర్యాటకులు ఆనందానికి హద్దుల్లేవు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ అమ్మిరేకుల గ్రామ సమీప చీకుధార (శిఖదార) జలపాతం వద్ద పర్యాటకులుతో అటవీ ప్రాంతం మంతా ఆహ్లాదంగా మారింది. ప్రశాంత వాతావరణం, చుట్టూ పచ్చటి వనాలు ప్రక్కన కొండ ప్రాంతంలో 25 అడుగులు ఎత్తు నుండి జాలువారే జలపాతం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా కొనసాగుతుంది. సుదూర ప్రాంతాల నుండి పర్యాటకులు ప్రతీ వర్షాకాలంలో ఇక్కడకు చేరుకుని జలపాతాలులో స్నానాలను చేసి తదుపరి పూజలను చేసి రోజంతా ఇక్కడే ఉండి తన్మయత్వం చెందుతారు. శివుని నెత్తి నుండి జాలువారే గంగమ్మ ఉన్నట్లుగా ఉండే ఈ ప్రాంతాన్ని చీకుదార (శిఖదార)గా పిలుస్తారు. ఈప్రాంతంలో మద్యం, మాంసం వంటి వాటిని తీసుకుని రాకూడదని గిరిజనులు నియమాన్ని కొనసాగిస్తున్నారు.

## మూడేళ్ల క్రితం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నా: రఘువీరారెడ్డి

### రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొంటా

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో :** ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం మంత్రిగా ప్రత్యేక నవ్యాంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులుగా ఉన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై శుక్రవారం తన స్వగ్రామం నీలకంఠాపురంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఒక క్లారిటీ ఇచ్చారు. తాను మూడేళ్ల క్రితం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని తన రాజకీయ సెలవు కొనసాగుతుందని ఇందులో ఎలాంటి మార్పులు ఉండబోవు అన్నారు. ఆలయ నిర్మాణ సమయంలో నేను రాజకీయాలు గురించి



మాట్లాడనని ఆనాడు చెప్పానని ఇప్పటికి అదే మాట మీద కట్టుబడి ఉన్నానన్నారు. రాహుల్ గాంధీజోడో పాద యాత్రలో తాను కూడా పాల్గొంటానని ఆలయం తరుపన వెళ్లిపట్టు శాలువప్రసాదం అందజేస్తానని ఆయన తెలిపారు. అలాంటి పెద్ద వ్యక్తి వచ్చిన తర్వాత మనం వెళ్లక తప్పదు అన్నారు. అనంతరం యధా ప్రకారం తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని తేల్చి చెప్పారు.

## గరికపాటికి భవాని రవికుమార్ ఫోన్: చిరంజీవితో మాట్లాడతా: గరికపాటి



**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాత వార్త బ్యూరో:** అలయ్ బలయ్ కార్యక్రమంలో మెగాస్టార్ చిరం జీవిపై గరికపాటి ఫైర్ అయ్యాడు. ఈ వీడియో వైరల్ కావడంతో చిరంజీవి అభిమానుల్లో ఆగ్రహం వ్యక్తంఅవుతోంది. దీంతో చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ గరిక పాటికి ఫోన్ చేశారు. చిరంజీవి అభిమానుల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలోమీకు ఫోన్ చేయడం జరిగిందని, మీరంటే మెగాస్టార్ చిరంజీవికి ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. మీ ప్రవచనాలు మాలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించిందని, అయితే మీరు చిరంజీవి పట్ల చేసిన వ్యాఖ్యలతో బాధపడ్డా మన్నారు. ఇందుకు గరికపాటి ప్రతిస్పందిస్తూ తాను మెగాస్టార్ చిరంజీవితో మాట్లాడతానని, సానుకూలంగా స్పందించడం పట్ల ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు.



## టిటిడికి విద్యుత్‌కారు విరాళం

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరుజిల్లాకు చెందిన హర్ష టయోటా షోరూమ్ యాజమాన్యం టిటిడికి విద్యుత్‌తో నడిచే కారును విరాళంగా అందించారు. శుక్రవారం ఉదయం షోరూమ్ అధినేత హర్షవర్ధన్‌రెడ్డి, టిటిడి మాజీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి కలసి సుమారు 19 లక్షల రూపాయలు విలువైన ఈ విద్యుత్‌కారును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. అంతకుముందు ఆలయం వద్ద ఈ కారుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఐ జానకిరామిరెడ్డి ఉన్నారు.

వార్త


సంపద ఉప్పు నీటి లాంటిది. ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది.

–గోల్డ్‌స్మిత్

# వదలని వానలు.. పెరుగుతున్న కష్టాలు


నిజం గెలిచేమాట వాస్తవమే కావొచ్చు. కానీ గెలిచేదంతా నిజమనుకోవడం పొరపాటు.అలాగే కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజమని నమ్మించినా, నమ్మినా,కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటపడతాయి. దేశంలో రైతులు ఎంతో సుభిక్షంగా ఉన్నారని, వారి సంక్షేమం కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని ఎంతో కాలంగా పాలకులు నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాదు తమది రైతుప్రభుత్వమని, వారి అభ్యున్నతే తమ ధ్యేయమని, రైతుల ఆదాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు చేస్తామని చెప్తున్న నేతలు కూడా లేకపోలేదు. కానీ వాస్తవాలు ఏమిటో వారికి కూడా తెలియకపోవు. కోట్లాది రూపాయలు వ్యవసాయ రంగంపై ఖర్చుపెడుతున్న మాటవాస్తవమే కావొచ్చు. మరెన్నో కోట్ల రూపాయలు సబ్సిడీ రూపంలో అందించిన మాట కూడా నిజమే కావొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాల్లో రైతులు ఏమాత్రం ఆనందంగా ఉన్నారో అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. పండుగలప్పుడు పచ్చనితోరణాలు, పలురకాల ఆటపాటలు,అలంకరణలు, పోటీలతో గ్రామీణరంగం ఆనందోత్సవాలతో కళకళలాడుతున్నట్లు చెప్పుకుంటున్నాం. పరిస్థితులు ఎలాఉన్నా సకల సౌకర్యాలతో అష్టలక్ష్మీలతో తులతూగాలని శుభాకాంక్షలు అందచేసుకుంటూ పండుగలన్నీచేసుకుంటున్నాం. చేసుకోవాలి కూడా. కానీ మనసులో గంపెడు దుఃఖాన్ని దిగమింగుకుంటూ కష్టాల ఊబి నుంచి బయటపడలేక సకల అవస్థలుపడుతూ ఆనందంగా గడపడం అందరివల్ల సాధ్యమయ్యే పనేనా అనేది ప్రశ్న. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవనాధారం వంటివి. అవి నూతన ఉత్తేజాన్ని ఇస్తాయనడంలో సందేహం లేదు. అందులోనూ దసరా, సంక్రాంతి, లాంటివి తెలుగువారికి పెద్ద పండుగలు. తెలంగాణ ప్రాంతంలో దసరా పండుగకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తారు. అన్నింటి కంటే మించి పల్లెసీమలకు ముఖ్యంగా రైతుల జీవనంతో ఈ పండుగలు ముడిపడి ఉంటాయి. అందుకే పట్టణాల్లో, నగరాల్లో ఉన్నవారు సాధ్యమైనంతవరకు తప్పనిసరిగా ఈ పండుగల సమయంలో గ్రామాలకు చేరుకుంటారు. గ్రామీణ వాతావరణంలో మునిగితేలి ఆనందంతో గడపాలని అభిలాషిస్తారు. ఈ పండుగలు ఎంతబాగా జరుపుకుంటున్నారనే దానిని బట్టి వ్యవసాయ రంగం, అదే జీవనాధారంగా పల్లెసీమల్లో ఉన్న రైతుల పరిస్థితి అంచనా వేసుకోవచ్చు. రైతులేకాదు ఈసారి ప్రత్యేకంగా సన్నా,చిన్న మధ్యతరగతి ప్రజల పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది. కరోనా ప్రభావం నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. కరోనా సోకి ఆస్పత్రులపాలైనవారు ఆ రక్కసి ప్రభావం నుంచి ఇంకా బయటపడలేకపోతున్నారు. కానీ అలాంటి కరోనా సమయంలో కూడా వ్యవసాయరంగం అంతోఇంతో ఎదురొడ్డి పరిస్థితులతో పోరాడి దిగుబడులకు నష్టం వాటిల్లకుండా కాపాడి దేశ ఆర్థికరంగానికి చేయూత నిచ్చారు. కానీ ఈసారి ఖరీఫ్‌సీజన్‌లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వానాకాలం ఆరంభంలో రోహిణికార్తె మొదట్లో మురిపించిన ముసుర్లు ఆతర్వాత భారీ వర్షాలుగా మారి నేటికీ వదిలిపెట్టడం లేదు.అయితే అనావృష్టి లేకుంటే అతివృష్టి అన్నట్టు పగబట్టి వ్యవహ రిస్తున్నట్లుగా ఉంది. అతివృష్టివల్ల ఎంతటి భారీ నష్టం జరుగుతుందో రైతులు ప్రత్యేక్షంగా అనుభవిస్తున్నారు. ఎప్పుడు, ఎక్కడ కుంభవృష్టి కురుస్తుందో, ఎందుకు కురుస్తుందో చెప్పలేని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి.వ్యవసాయంఅనేది అదునుపదును చూసి చేసు కోవాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా, ఆలస్యం అయినా ఆ పంటకాస్త చేయి దాటిపోయినట్లే.ఇప్పుడు ఖరీఫ్‌పంట పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో చేసిన మెట్టపంటలుదాదాపు దెబ్బతిన్నట్లే. వరి రైతుల పరిస్థితి కూడా ఆవేదన భరితంగా ఉంది.వాణిజ్యపంటలుతీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈసారి కరెంటు కొరత లేకపోవడంకొంత ఉపశమనం కలిగిస్తున్నా మోటార్ల అవసరం అంతగా ఉండటం లేదు. ఈ వర్షాకాలం ఆరంభమైనప్పటి నుంచి వర్షాలుఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి.ఈ వారంలో కురుస్తున్న వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి.మరో రెండు, మూడు రోజులపాటు భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించడంతో రైతుల్లో ఆందోళనలు మరింతగా పెరిగిపోయాయి. మరొకపక్క కొందరు బ్యాంకుఅధికారులు అప్పుల వసూళ్ల కోసం ఒత్తిడిలు పెంచడంతో రైతుల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది.ప్రైవేట్ అప్పులపై ఆధారపడక తప్పడం లేదు.ఇక ఏ క్రిమిసంహారక మందులు నాసిరకమో, ఏవి నకిలీవో,మరేవి నాణ్యమైనవో తెలియని విచిత్ర పరిస్థితి. వ్యవస్థాగతమై వర్ధిల్లుతున్న దారుణ అలసత్వం, అవినీతి, అన్నదాతల భవిష్యత్తుకు సమాధికడుతున్నాయి. ఇంకొకపక్క గతంలో పండించి అమ్మిన వరిధాన్యానికి కూడా నేటికీ చెల్లింపులు చేయకపోవడంతో ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు.ఉంటే గ్రామీణ రంగం అంతా రకరకాల ఊబిలో కూరుకుపోతుంటే వారి ముఖాల్లో దసరా పండుగ ఎలా విల్లువిరుస్తుంది. వారి మనస్సుల్లో నుండి ఆనందోత్సవాలు వెల్లి విరిసిన నాడు పండుగలకు ఒక అర్థం ఉంటుంది. ఆనాడే వారు ఆడుతూ, పాడుతూ ఆనందిస్తారు. వారి పాదాలు ఆనంద నృత్యాలు చేస్తాయి.భారతీయ ఆత్మగ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు నేటికీ గుర్తించకపోవడం దురదృష్టకరం.అది గుర్తించిననాడే సమస్యలకు కొంతవరకైనా పరిష్కారం దొరుకు తుంది.ఆనాడే పల్లెసీమల్లో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తాయి.

స్నేహం చేయడం కష్టం, కానీ శత్రుత్వం చేసుకోవడం తేలిక.



అరిస్టాటిల్

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

## ప్రజావాక్కు



### వేల కోట్ల రూపాయలకు లెక్కలేదా?

వివిధశాఖల్లో అభివృద్ధి పనులకు రాష్ట్రబడ్జెట్‌లో ఆమోదించిన 40వేల కోట్ల రూపాయలను ఆయా శాఖలకు విడుదల చేసి నాలుగు నెలలైనా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. ఇప్పుడు ఆ డబ్బు ఏమైందో కూడా శాఖాధిపతులు చెప్పలేకపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై కాగ్, కేంద్ర ఆర్థిక శాఖ పలుమార్లు తప్పుపట్టడం, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు పత్రికల్లో చూశాం. వేల కోట్ల రూపాయలకు జమ, ఖర్చులు సరిగా లేకపోతే బాధ్యత ఎవరిది? ప్రజలపై భారీగా పన్నులు వేసి ఎటువంటి అభివృద్ధి లేకపోగా డబ్బు కూడా ఏమైందో తెలియని పరిస్థితి పాలకుల బాధ్యతారాహిత్యానికి అద్దంపడుతుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వరద నీరంతా సముద్రంపాలు!

ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు నదులన్నీ పూర్తి స్థాయిలో ప్రవహిస్తున్నాయి. చాలానీరు వృధాగా సముద్రం లోకిపోతున్నది. ఇటు డెల్టాలో, అటు రాయలసీమలో ఎత్తిపోతల పథకాలు, పంట కాలువలు నిర్వహణ, నిర్మాణం గాలికి వదిలేశారు. ఫలితంగా వరద నీటిని గరిష్టంగా ఉపయోగించుకునే అవకాశం లేకుండాపోయింది. గత ప్రభుత్వంలో రైతులు ఏర్పాటు చేసుకున్న సాగునీటి సంఘాలకు ప్రభుత్వం నిధులు సమకూర్చేది. ఆ నిధులతో రైతులు కాలువలను బాగు చేసుకునేవారు.ప్రస్తుతం ప్రభుత్వం సాగునీటి సంఘాలకు నిధులు ఇవ్వకపోవడం, ఒకవేళ ఇచ్చినా వాటిని వినియోగించుకోకపోవడం వలన రైతులు నష్టపోతున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పిడుగుల హెచ్చరికను పాటించాలి

ఆకాశంలో నల్లని దట్టమైన మేఘాలు ఏర్పడినప్పుడు ఉరుములు మెరుపులతో వర్షం పడుతుంది. మేఘంలోని రుణావేశం భూమిపై గల ధనావేశంతో ఆకర్షింపబడి రెప్పపాటులో భూమిని చేరి విద్యుత్ పుడుతుంది. దీనినే మనం పిడుగుగా పిలుస్తాం. ఈ పిడుగుపాటుకు ప్రాణ, ఆస్తినష్టం జరుగుతుంది. పశువుల కాపరులు, వ్యవసాయ కూలీలు, అన్నదాతలు ఎక్కువగా పిడుగుపాటుకు గురవుతున్నారు. మూగజీవాలూ మృత్యువాతపడుతుంటాయి. రాష్ట్ర విపత్తుల నియంత్రణ సంస్థ పిడుగుపడే అవకాశాలనుఅర్థగంట ముందుగానే హెచ్చరిస్తున్నప్పటికీ వర్షం పడే సమయంలో ఎక్కడో ఒకచోట పిడుగుపాటుకు ప్రాణాలు వదలడం కనిపిస్తూ ఉంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పసలేని ప్రతిపాదన

భారత ఎన్నికల సంఘం ఒక పసలేని ప్రతిపాదన చేసి మీమీ అభిప్రాయాల్ని చెప్పడంటూ పార్టీలఅధ్యక్షులకు లేఖలు రాసింది. అదేమిటంటే పార్టీలు ఎన్నికలలో ఇవ్వబోయే హామీలు, ఆ హామీల్ని అమలు చేయబోయే విధివిధానాలు, వాటికై ఎలా నిధులు సమీకరించబోయేదీ, ప్రణాళిక అమలయ్యాక ఏం లాభం కలిగేదీ వివరిస్తూ కమిషన్‌కి ముందస్తుగానే అఫిడవిట్ సమర్పించాలట.తద్వారా ప్రజానీకానికి అలవికానిహామీల బాధ తప్పడంతోబాటు, ప్రభుత్వ ఖజానా స్థితిగతుల పట్ల వాస్తవిక దృక్పథంతో ఎవరున్నారో తెలుస్తుందట. ఎన్నికల సంఘంది విచిత్రమైన కోరిక, ఒకవేళఅమలు చేసినా అందువల్ల వచ్చే ఉపయోగమేమిటో తెలీదు. ఎందుకంటే ఏ పార్టీ అయినా ఒక అభివృద్ధి కార్యక్రమం గురించో, సంక్షేమ విధానం గురించో చెప్పి, అది ఎందుకు తమ ప్రాధాన్యమో చెప్పగలదు. కానీ వాటికి నిధులెక్కడి నుండి వస్తాయో, ఎలా మేనేజ్ చేస్తుందో సవివరంగా చెప్పాలంటే సాధ్యమేనా?

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### ప్రశ్నించే ప్రత్యర్థి అవసరం

రాజకీయ పార్టీ ఏదైనా రాజ్యాంగబద్ధ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసంక్షేమానికి భరోసానిస్తూ ఉపాధిని సృష్టిస్తూ ముందుకు సాగాలి. అంతేగాని అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్న వారిని అవమానాలకు, ఇబ్బందులకు గురి చేయడం వలన ఆయా పార్టీల ఎజెండాలకు విరుద్ధంగా ఉండడం వలన అధికారయావతో, కసితో కొత్త పార్టీలు పెట్టకూడదు. తెలంగాణ ప్రాంతీయ టిఆర్ఎస్‌పార్టీ, జాతీయ బి.ఆర్.ఎస్ పార్టీగా మారడం గమనిస్తున్నాం. ప్రాంతీయ వాదాన్ని సృష్టించి రాష్ట్రాలను విడదీసేవారు జాతీయస్థాయిలో నిలదొక్కుకోగలరా? అయినా వాస్తవాలను ప్రశ్నించేవారు కావాలి.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### మంచి మేసేజ్ ఇవ్వాలి

టివిఛానల్స్ ఉదయం నుంచి రాత్రిదాకా ఎన్నో సీరియల్స్‌ని ప్రసారం చేస్తున్నాయి.కాని ఏఒక్క సీరియల్ లోను కొత్తదనం ఉండడం లేదు. అన్నీ పాత చింతకాయ పచ్చడి మాదిరి ఉంటున్నాయి. ప్రేమలు, పెళ్లిళ్లు, స్నేహాలు, భార్యాభర్తల అనుమానాలు, గొడవలు, విడిబాట్లు, కుటుంబ కలహాలు దాదాపు అన్ని సీరియల్స్‌లోను కథాంశంగా ఇవే ఉంటున్నాయి.సమాజానికి ఉపయోగపడే సమాచారం ఇచ్చే టివి సీరియల్స్ రూపొందించాలి.

-మిథునం, హైదరాబాద్

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మేనిఫెస్టోలు

**రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలే ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణ సాధ్యంకాని, హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడం, లేక మాట మార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనే విషయాన్ని పెద్దలు విస్మరిస్తున్నారు. ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనస్సు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. ఆచరణ సాధ్యంకాని మేనిఫెస్టోలతో ఓట్లు దండుకుంటూ ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టనష్టాలు అయినా భరించి ఆచరించాలి. అంతేకాని ముందు, వెనక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాల కోసమో, లేక ఆవేశంతోనో ప్రకటించడం, ఆ తర్వాత మాట మార్చడం ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిది కాదు. అందులోనూ కీలక పదవుల్లో ఉన్న నేతలు అన్ని కోణాల్లో ఆలోచించి పెదవి విప్పాలి. వచ్చిన వారు సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు అని, అంతం చేయడానికే వచ్చాడని, కులగురువు శుక్రాచార్యులు ఎన్ని విధాలుగా చెప్పినా ఇచ్చిన మాట తప్పనని ఆనాడు బలిచక్రవర్తి ప్రాణత్యాగానికే సిద్ధపడ్డాడు. ఇలా మన పురాణ ఇతిహాసాల్లో ఇచ్చిన మాటకోసం సకల కష్టాలు అనుభవించి చివరకు ప్రాణాలు అర్పించడానికి కూడా వెనుకాడలేదు. కలియుగంలో మారిన ఈ కాలమాన పరిస్థితుల్లో అలా ఉంటారని, ఉండాలని కోరుకోవడం అత్యాశే అవుతుంది. ముఖ్యంగా ఇతర రంగాలేమోకానీ రాజకీయాల్లో అలాంటి వారు దుర్భిణి పెట్టివెతికినా కన్పించకపోవచ్చు. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్న తీరు,చేస్తున్న వాగ్దానాలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యపాలౌతుందో అర్థమవుతుంది. ఎన్నికల్లో ఓట్లకోసం, సీట్ల కోసం అధికారం కోసం పదవుల కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపద మొక్కులు చూస్తుంటే విస్మయం కలుగుతుంది. పదవుల్లో ఉన్నన్ని రోజులు అటువైపు చూడని, ఎండపొడ సోకని కొందరు నేతలు ఎన్నికలు వచ్చేసరికి సూర్యోదయానికి కంటేముందే ప్రచారాన్ని ప్రారంభించి సూర్యుడు అస్తమించిన నాలుగైదు గంటల తర్వాత అర్థరాత్రికి ఇంటికి చేరుకుంటారు. నిత్యం ప్రజలను ఎలా ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించదు.అందుకోసం వారు చేయని విన్యాసాలు ఉండవు.గతంలో ప్రచారంచేసిన ఆనాటి నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము, తమపార్టీ ఆ గ్రామానికి, నియోజక వర్గానికి, రాష్ట్రానికి చేసిన సేవలు, భవిష్యత్తులో చేసే కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. వారివేషభాషల్లో, వ్యవహారశైలిలో ఎంతో హుందాతనం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. కొందరు బాజాభజంత్రీలతో, రకరకాల వేషగాళ్లను చుట్టూపెట్టుకుంటూ ఊరేగింపుగా వెళ్తుంటారు. మధ్యలో మధ్యలో ఆగి మంగళహారతులు తీసుకుంటారు. రోడ్డుపక్కన ఉన్న చిరుహోటళ్లలో తామే తినుబండారాలు తయారు చేస్తారు. మరికొందరు చీపురు పట్టుకొని ఊడుస్తారు. హెయిర్ కట్టింగ్ షాపుకు వెళ్లి క్రాప్ చేయడమో, గడ్డం చేయడమో లాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలుదిగి ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. చివరకు అంతిమ సంస్కారాలకు తీసుకువెళ్తున్న మృతదేహాల వెంట అడుగులు వేయడమేకాదు పాడెకు భుజం కలిపి కొంతసేపు మోసేందుకు కూడా వెనుకాడరు. ఈవిన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించుకోవాలనే ఆలోచన ఆశతో ఈ కళలు ప్రదర్శిస్తున్నారనేది అందరికి తెలిసిందే. ఇక ఉపన్యాసాల్లో చివరకు అగ్రనేతలు కూడా తాము ఇంతవరకు చేసిన పనులు, చేయబోయే కార్యక్రమాల కంటే ప్రత్యర్థులపై విమర్శలు, వ్యక్తిగత దూషణలకే తమ ప్రసంగాలలో ప్రాధాన్యత ఇస్తున్నారు.ఇక ఇదంతా ఒకఎత్తు అయితే పార్టీలు ప్రకటిస్తున్న మేనిఫెస్టోలు ఒక మిథ్యగా మారిపోతున్నాయి. పోటీలు పడి వరాల జల్లు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవే కాదు అడగనివి కూడా ఎన్నో మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నారు. పోనీ గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏ మేరకు పట్టించుకున్నారోవాటిలో ఎంతవరకు అమలు అయ్యాయి?అమలుకాకపోతే ఎందుకు చేయలేకపోతున్నారు? అనేవాటికి సమాధానం సంగతి దేవుడెరుగు ప్రస్తావన కూడా చేయరు. ఈపార్టీ ఆ పార్టీ అనికాదు అన్నిపార్టీల్లోనూ ఈ సంప్రదాయం ఎన్నికలకు,ఎన్నికలకు పెరిగిపోతున్నది. ప్రజలు కూడా అలవాటు పడిపోయారు. ఎన్నికల్లో వాగ్దానాలపై ప్రజల్లో నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఇవి అయ్యేవా, పోయేవా,ఏదో ఓట్లకోసం చెప్తున్నారని ప్రజలుకూడ పెద్దగా పట్టించుకోవడంలేదు.చివరకు పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా పార్లమెంటులో ఇచ్చిన

### ఒక్క మాట

హామీలు ఎనిమిదేళ్లు గడిచినా నేటికీ కొన్ని అమలుకు నోచుకోలేదంటే ఇక మేనిఫెస్టోల గురించి ఎవరు పట్టించుకుంటారు? అలా ప్రకటించిన అన్ని వాగ్దానాలు పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పడం లేదు. అనుకూలమైనవి, చేయగలిగినవి, వాటిలో కొన్నింటిని కొంతవరకు మాత్రమే చేస్తున్నారు. అసలు మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలన్నింటిని పూర్తి చేయాలంటే ఎన్ని లక్షలకోట్ల రూపాయలు అవసరం అవుతుందో ఆర్థిక నిపుణులకే అందడం లేదు.ఆ డబ్బులు ఎలా సేకరిస్తారు?ఎలా ఖర్చుచేస్తారు? పర్యవేక్షణకు అవసరమైన మేరకు సిబ్బంది ఉందా? తదితర అంశాల జోలికి పోవడం లేదు. అసలు ఆచరణలో సాధ్యాసాధ్యాల జోలికి వెళ్లడం లేదు. ఇప్పటికే అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణతోసహా దేశంలోని అనేక రాష్ట్రాలు, కేంద్రం కూడా అప్పుల ఊబిలో దిగబడిపోయాయి. యేడాదికి వడ్డీరూపంలోనే వేలాది కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. పిట్టను కొట్టా, పొయ్యిలో పెట్ట అన్నట్లుగా ఉంది రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు. అప్పులు నిబంధన పరిధిలో ఉన్నాయనే మాట వాస్తవమే కావచ్చు. అప్పులు సేకరించడానికి కార్పొరేషన్లు అంటూ రకరకాల మార్గాలు నిత్యం అన్వేషణలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మునిగి తేలుతున్నాయి. ప్రజాసొమ్ముకు కాపలాదారులు అనే విషయాన్ని విస్మరించి ఇష్టానుసారంగా వెచ్చించడంతో ఆర్థిక పరిస్థితి దిగజారి పోతున్నదనే ఆరోపణలు కొట్టివేయలేం. ఇప్పుడు తాజాగా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న వాగ్దానాలు, పథకాలు తదితర అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టిసారించింది. వీటిని నియంత్రించాలని సుప్రీంకోర్టు మొదలుకొని మేధావుల వరకు అభిప్రాయపడుతున్న తరుణంలో ఎన్నికల కమిషన్ రంగంలోకి దిగినట్టు కన్పిస్తున్నది. మేనిఫెస్టోలో ప్రకటించే హామీల అమలుకు సంబంధించి వనరులు ఎలా సమకూర్చుకుంటారో నిర్దిష్ట వివరాలతో కూడిన ప్రామాణిక ప్రొఫార్మాను కమిషన్‌కు సమర్పించాలని సూచించింది. ఈనెల 18వ తేదీ లోపు తమ అభిప్రాయాలను తెలియచేయాలని గుర్తింపు పొందిన అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలకు మొన్న మంగళవారం ఇసి లేఖలు రాసింది. దీంతో రాజకీయ పార్టీలు కొన్ని ఆలోచనలో పడ్డాయి. మేనిఫెస్టోలో ప్రక టించిన అంశాలన్నీ వందశాతం పూర్తి చేయడం ఏ పార్టీకి సాధ్యమయ్యే పనికాదు. ఇది అందరికి తెలిసిన విషయమే. ఈ మేనిఫెస్టోలోని అంశాలకు చట్టబద్ధత కల్పించే అవసరం ఎంతైనా ఉందని ప్రజాస్వామ్యవాదులు ఏనాటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. మేనిఫెస్టోకు జవాబుదారీతనం లేకపోవడం వల్లనే ఇష్టా నుసారంగా వాగ్దానాలు మేనిఫెస్టోలో పొందు పరుస్తున్నారు. ప్రస్తుతం ఎలాంటి చట్టబద్ధత లేకపోవడంవల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నది. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళి కను ఖచ్చితంగా నెరవేర్చేలా చూడాలంటూ గతంలో దాఖలైన ప్రజాహిత వాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. మేనిఫెస్టోలో ప్రకటించి ఆ మేరకు నెరవేర్చాలనే అంశం గురించి పట్టించుకోవాల్సిన అవసరం న్యాయస్థానం పరిధిలో లేదని అప్పట్లో అభిప్రాయపడింది. మేనిఫెస్టోలో ప్రకటించడం అంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు హామీ ఇవ్వడమే. అలా ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రాల్లోని అంశాలను పట్టించు కోకపోతే ఏమనుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వా మ్యంలో ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలే ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణ సాధ్యంకాని, హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడం, లేక మాట మార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనే విషయాన్ని పెద్దలు విస్మరిస్తున్నారు. ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది.రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనస్సు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. ఆచరణ సాధ్యంకాని మేనిఫెస్టోలతో ఓట్లు దండుకుంటూ ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించేదెలా?

సి.హెచ్.ప్రతాప్

దేశంలో నానాటికి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ తీవ్రంగా స్పందించడం సహజమైన పరిణామం. అంతకుముందు జాతీయనేరాల నమోదు బ్యూరో విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం 2021లో 1.55లక్షలమంది రోడ్డు ప్రమాదాలలో మరణించగా సుమారు 3.2 లక్షల మంది క్షతగాత్రులయ్యారు.20212 సంవత్సరం తర్వాత ఇదే అత్యధికమని సదరు నివేదిక పేర్కొంది.ఈ నివేదిక విడుదలైన కొద్దిరోజులకే టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ ఒక ఘోర రోడ్డుప్రమాదంలో మరణించారు. ప్రయాణంలో ఇరువురు సీటు బెల్టులు ధరించలేదని, రోడ్డు నిబంధనలను అతిక్రమించి వారి వాహనం 125 కిలో మీటర్ల వేగంతో నడపబడుతోందని పోలీసుల విచారణలో తేలింది. సంపన్న వర్గాల వారు, విద్యావంతులు, మేధోసంపత్తి గలవారు, నిబంధనలను పాటించాల్సిన వారే ఈ విధంగా నిబంధనలను ఉల్లంఘిస్తే ఇక సామాన్య ప్రజానీకం పరిస్థితి ఏమిటని రోడ్ సేఫ్టీ కౌన్సిల్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. విషాదకరమైన, నివారించగలిగినటువంటి ఈ ప్రమాదం కారు భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన అవసరాన్ని, వాటిని అమలు చేసేలా, అవగాహన పెంచేలా రోడ్డు భద్రతా అధికారులు చూడాల్సిన అవసరాన్ని మరింత పెంచింది. సీటు బెల్టులు, ఎయిర్ బ్యాగ్ పరికరాలు వంటి తక్కువ ఖర్చుతో ప్రమాదాలను నిరోధించే వ్యవస్థలను ఉపయోగించడం వల్ల కారు ప్రమాదాలు అందులోని ప్రయాణికుల మరణాలను సమర్థవంతంగా తగ్గించడానికి దోహదపడుతుందనేది మరొకసారి మిస్త్రీ కేసులో రుజువు అయింది. ట్రాన్స్‌పోర్టేషన్ రీసెర్చ్ అండ్ ఇంజురీ ప్రివెన్షన్ సెంటర్ 2021 నవంబరులో రూపొందించిన రహదారుల భద్రతానివేదిక ప్రకారం'ఎయిర్ బ్యాగ్‌లను ఉపయోగించడంవల్ల మరణాల రేటు 63 శాతం తగ్గింది. తొడ దగ్గర నుండి భుజం వరకు వేసుకునే సీటు బెల్టు ఉపయోగించడంవల్ల మరణాలరేటు 72శాతం తగ్గింది అని వెల్లడైంది. ఎయిరబ్యాగ్‌లను, సీటు బెల్టులను రెండింటినీ ఉపయోగించడంవల్ల 80 శాతానికి పైగా మరణాలు తగ్గాయి. అయితే సీటు బెల్టు ధరించకపోవడంవల్ల సంభవించే మరణాలు పెరుగుతున్నప్పటికీ ధరించడం అనేనిబంధన యధేచ్ఛగా ఉల్లంఘనకు గురవుతున్నా పోలీసులూ, రవాణాశాఖ తమ తనిఖీలలో తూతూ మంత్రం చందాన స్వల్ప జరిమానాలు విధించి వదిలేస్తున్నారు. తప్ప వెహికల్ సీజ్ చేయడం, లైసెన్స్‌రద్దు చేయడం వంటి కఠిన చర్యలు చేపట్టడం లేదు. రహదారి భద్రతా నిబంధనలను తమ ఇష్టానుసారంగా ఉల్లంఘించవచ్చునన్న అభిప్రాయం వాహనచోదకులలో బాగా బలపడిపోయిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దేశంలోని మొత్తం రహదారుల పొడవులో జాతీయ రహదారుల పొడవు కేవలంరెండు శాతం మాత్రమే.అయినప్పటికీ ఆ రహదారులపై సంభవించేమరణాలు మాత్రం 36 శాతంగా ఉన్నాయి. 2021లో భారతదేశంలో జరిగిన రోడ్డుప్రమాదాల్లో 56 శాతం అధిక వేగంతో జరిగినవేనని ఎన్‌సిఆర్‌బి నివేదిక నిర్ధారించింది. మరణాలను తగ్గించడానికిగల ఏకైక మార్గం సాక్ష్యాధారాల ప్రాతిపదికన, భారతదేశానికి నిర్దిష్టమైన, సమర్థవంతమైన రహదారుల భద్రతా విధానాలను రూపొందించడం ఒక్కటే అని ఆ నివేదిక పేర్కొంది. రహదారులు డిజైన్ పేలవంగా ఉండడం, రోడ్లనిర్వహణా తీరు సరిగా లేకపోవడం, రవాణా వ్యవస్థ లోపభూయిష్టంగా ఉండడం వంటి పలు క్లిష్టమైన కారణాలు కూడా ఇటువంటి ప్రమాదాలకు బాధ్యత వహించాల్సి ఉంది. ●

# భవిష్యత్ విద్యారంగంలో కృత్రిమ మేధదే కీలక పాత్ర

ఐ.ప్రసాదరావు

భారత విద్యారంగంలో, ఆ మాటకు వస్తే మన రాష్ట్ర విద్యారంగంలో రాబోయే కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధాదే అన్ని విషయాల్లో ముఖ్యపాత్ర పోషించనుంది. ఐక్యరాజ్యసమితి 2030 నాటికి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (యస్.డి.జి)లో భాగంగా, విద్యారంగంలో కూడా వేగవంతంగా నిర్దేశించిన లక్ష్యాలను చేరాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ని ఒక భాగంగా చేసుకోవాలి.అనగా బోధనా-అభ్యాసన ప్రక్రియలో విరివిగా వాడుతూ, 21వ శతాబ్దంలో అనేక నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగాలి. 2022 యునెస్కో రిపోర్ట్ ప్రకారం భారత్ విద్యారంగంలో ఏఐతో అనుసంధానం కావాలని సూచించింది. ప్రతీ సంవత్సరం నూతన ఒరవడిలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలని తెలిపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనగా ఏదైనా యంత్రం లేదాపరికరం అది ఉన్న వాతావరణాన్ని గ్రహించి, తన లక్ష్యాలను విజయవంతంగా సాధించే అవకాశాన్ని పెంచే చర్యలను తీసుకోగల సామర్థ్యం కలది అనిఅర్థం. ఒక విధంగా చెప్పాలంటే, దీనినే పూర్వం ఒసిఆర్ (ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్) అనేవారు.1955లోనే ఈ ఏఐ వ్యవస్థ అందుబాటులో వచ్చినా, తర్వాత కాలంలో మరుగున పడింది. ఇటీవల కాలంలో అన్ని రంగాల్లో ఏఐ రారాజుగా రాజ్యం ఏలుతుంది. దీనిని విద్యారంగంలో సమర్థవంతంగా వినియోగించుకుని భావితరాలకు అవసరమైన నైపుణ్యాలను అందించి, అభివృద్ధికి కృషి చేయాలి. డిజిటల్ లక్ష్యంగా, ఆటోమేటిక్ ప్రోసెస్ ద్వారా సాంకేతికతలో వాస్తవికతను పెంచే విధంగా ఉంటుంది. ఈ ఏఐ ఒక ఉత్ప్రేరకంగా, విద్యారంగాన్ని ఏకీకృతం చేయడంతో పాటు, జ్ఞానాన్ని కలిగించి, నిర్ణయాధికారంలో సామర్థ్యాన్ని పెంచుతుంది. ముఖ్యంగా కొవిడ్ కాలంలో ఏఐ భారత విద్యారంగంలో అనేక రకాల సాంకేతిక పరిజ్ఞానంతో అవకాశాలను మెరుగుపరిచింది. "ఆన్‌లైన్ విద్యా పరిశ్రమ" దాదాపు 2.2 బిలియన్‌ల అమెరికన్ డాలర్లు వ్యాపారం చేసింది. ప్రపంచ సగటుకు 3 రెట్లు ఎక్కువగా ఏఐ నైపుణ్యాలు కలిగిన భారతీయులు ఉన్నారని, దీంతో రాబోయే 2025 సంవత్సరం నాటికి 7.8బిలియన్ల అమెరికన్ డాలర్లు వ్యాపారం జరుగుతుంది అని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఏఐని కాన్సెప్ట్ బేస్డ్ లెర్నింగ్‌గా జరుగుతున్నా, భవిష్యత్తులో సమస్యలు పరిష్కారానికి, క్రిటికల్ థింకింగ్‌లో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. విద్యార్థుల్లో నైపుణ్యాలు అభివృద్ధికి ఏఐ ఒక మూల స్తంభంగా నిలుస్తుందని చెబుతున్నారు. అందుచేతనే జాతీయ స్థాయిలో ఏఐని ప్రమోట్ చేయాలనే ఉద్దేశ్యంతోనే 'ఏ.ఐ.ఆర్.డబ్ల్యూ.ఏ.టి (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రిసెర్చ్, అనలిటిక్స్ అండ్ నాలెడ్జ్ అసిమిలేషన్ ప్లాట్‌ఫాం)" ప్రోగ్రాం చేపట్టారు. ఇప్పటికే "సి.బి.ఎస్.ఇ"లో 9వ తరగతి విద్యార్థులకు ఏ.ఐని ఒక ఎలక్టివ్ సబ్జెక్టుగా ప్రవేశపెట్టి బోధిస్తున్నారు. త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో బైజూస్ ద్వారా బోధనను అందుబాటులోకి తెస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో యునెస్కో భారత విద్యారంగంలో ఏఐ ఆవశ్యకతను నొక్కి చెబుతుంది. అయితే మానవ నైతికవిలువ పతనం కాకుండా చూడాలని కోరింది. అందుచేతనే, నీతి ఆయోగ్ ఈ ఏఐ వినియోగంపై ప్రత్యేక దృష్టిసారించారు.



మరింతగా ఈ ఏఐను అందరికీ అందుబాటులోకి తేవడానికి పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ అవశ్యకత ఉన్నది అని తెలిపింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని బోధనా అభ్యసనా స్థాయిలు మెరుగుపరుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. భారత విద్యారంగంలో అవకాశాలు సృష్టించుకోవడంతోపాటు అనేక అంతరాలను నిర్మూలించుకుని సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి అనితెలిపారు. అయితే ఇప్పటికే అనేక సమస్యలు భారత విద్యారంగాన్ని వెంటాడుతున్నాయి. దేశవ్యాప్తంగా సుమారు ఒకలక్ష ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. లైబ్రరీ, లేబరేటరీ సౌకర్యాలు లేవు. ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు నిధులు కొరత, మౌలిక సదుపాయాలు లేకపోవడంతో నైపుణ్యాలు లేని విద్యార్థులుగా బయటకు వస్తున్నారు. దీంతో అనుకున్న స్థాయిలో విద్యా ప్రమాణాలు కొరత వెంటాడుతూనే ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా బడ్జెట్లో తగిన నిధులు మంజూరు చేయాలి. ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలి. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం భారత దేశ అక్షరాస్యత 74శాతంగా ఉంది. దీనిలో పురుషులు 82శాతం, మహిళలు 82 శాతం అక్షరాస్యత కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. ఇక బడుగు బలహీన వర్గాల నుంచి బాలికలు పాఠశాలలకు రాలేని పరిస్థితి నేటికీ అనేక ప్రాంతాల్లో నెలకొంది. బాల్య వివాహాలు జరుగుతున్నాయి. నిరక్షరాస్యత వెంటాడుతూనే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్యను మెర్జింగ్ పేరుతో గందరగోళం నెలకొంది.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆంగ్ల భాషకు పెద్దపీట వేస్తూ, మాతృభాష తెలుగుకు తిలోదకాలు ఇచ్చేశారు. 2020 నూతన విద్యా విధానం అనేక రకాలుగా విద్యారంగంలో అలజడి సృష్టిస్తుంది.మేధావులు, విద్యావేత్తలు సూచనలు సలహాలు తీసుకుని పాఠ్యపుస్తకాలు, సిలబస్ కరికులం తయారు చేయాలి. "ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి" అంతరాలను ఏఐ ద్వారా తగ్గించుకోవాలి. సమస్యలు పరిష్కారానికి ఏఐ ఒక చక్కని సాధనంగా ఉపయోగపడుతుంది. నాణ్యత లోపాలు, టీచర్స్ కొరత, సామాజిక అంతరాలు, లింగ వివక్షత వంటి అనేక సమస్యలు సరిచేసుకోవచ్చు అని పలువురు పేర్కొంటున్నారు. ఈ విధంగా భారత విద్యారంగాన్ని ఏఐ ద్వారా బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. ముఖ్యంగా బోధించుటకు ఏఐ ఉపయోగపడుతుంది. ఇప్పటికే బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తయారు చేసి, గత క్లాసులో చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు లెసన్ మాడ్యుల్స్, ప్లాన్‌లు అందిస్తున్నారు.ఇక ఉపాధ్యాయులకు మూల్యాంకన చేయడానికి, గ్రేడింగ్ ఇవ్వడానికి, పేపర్ తయారీకి, మార్క్ షీట్ తయారీకి, పెర్ఫార్మెన్స్ కనిపెట్టుటకు ఏఐ ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యార్థుల కాంప్రెహెన్సివ్ అండ్ పెర్సనల్జెడ్ ఇంటెలిజెన్స్ ట్యుటోరియల్ సిస్టమ్ (ఐటిఎస్) కొనుగొని, వారిని మరింత పటిష్టంగా తయారు చేయడానికి ఏఐ ఉపయోగపడుతుంది. ఈ విధంగా 21వ శతాబ్దంలో ప్రజలకు అవసరమైన అనేక సేవలు అందించుటకు,వివిధ రకాల సమస్యలు పరిష్కారానికి, ఆర్థికాభివృద్ధి సాధించడానికి, విద్యా రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం అన్ని స్థాయిల్లో అవసరం అని, పోటీ ప్రపంచంలో ముందు వరుసలో భారతీయులు నిలబడాలి అంటే,కృత్రిమ మేధా తప్పనిసరి. ఎన్ని మార్పులు చేర్పులు వచ్చినా ప్రత్యక్ష బోధన ద్వారానే సత్ఫలితాలు పొందుతారు. ఆ విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ ప్రతిభను మెరుగుపరచుకుంటూ అనుకున్న లక్ష్యాన్నిచేరాలని భావిద్దాం. ●

8-10Pg5:Layout 1 10/8/22 12:39 AM Page 1



# 50 శాతం పూర్తయిన రామ మందిరం: సీఎం యోగి



**లక్నో, అక్టోబరు 7:** కోట్లాది హిందువుల కల రామయ్య పుట్టిన నేల అయోధ్యలో రామ మందిర నిర్మాణం. వందల యేళ్ల కల నిజం చేస్తూ, అయోధ్యలో సరయు నది తీరం వద్ద రామ మందిర నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఇదే విషయంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్‌లోని శ్రీ పంచఖండ్ పీఠ్‌లో జరిగిన కార్యక్రమంలో స్పందించారు. అయోధ్యలో నిర్మాణంలో ఉన్న రామమందిరానికి సంబంధించిన 50 శాతానికిపైగా పనులు పూర్తయ్యాయని చెప్పారు. రాజస్థాన్‌లోని శ్రీ పంచఖండ్ పీఠ్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజమైన సిఎం యోగీ అన్ని సామాజిక, మతపరమైన ఉద్యమాలలో "శ్రీ పంచఖండ్ పీఠం" ఎల్లప్పుడూ ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. మహాత్మా రామచంద్ర వీర్ జీ మహరాజ్, స్వామి ఆచార్య ధర్మేంద్ర జీ మహారాజ్ దేశానికి నిస్వార్థంగా కృషి చేశారని, ప్రతి కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి ఈ పీఠం కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ సంక్షేమం కోసం సాధువుల నేతృత్వంలో వివిధ ప్రచారాలను నిర్వహించిందని గుర్తుచేసుకున్నారు. స్వామి సోమేంద్ర శర్మ 'చాదర్పోషి' వేడుకలో, ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, ఆచార్య ధర్మేంద్ర గోరక్షపీఠంతో మూడు తరాల నుంచి మంచి అనుబంధాన్ని కలిగి ఉన్నారని చెప్పారు. భారత దేశం సనాతన ధర్మం మన 'గోమాతల రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది' అని అన్నారు. ఆచార్య జీ 1994లో ఉద్యమం ప్రారంభమైన రామమందిర కలను సాకారం చేయడానికి అంకితభావంతో కృషి చేశారు. ఫలితంగా, ఆచార్య జీ కలలుగన్న రామమందిరానికి సంబంధించిన 50 శాతానికి పైగా పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఆచార్య తన అభిప్రాయాలను నికకచ్చిగా, హేతుబద్ధంగా చెప్పేనవారని సిఎం అన్నారు. దీని వల్ల హిందూ సమాజం అతని పట్ల గౌరవం మరింత పెరిగిందని తెలిపారు. నేడు ఆచార్య జీ భౌతికంగా లేకపోయినా, ఆయన విలువలు, ఆదర్శాలు, సహకారం మనందరిలో సజీవంగా ఉన్నాయని తెలిపారు.

రామాలయం గర్భ గృహ లేదా ఆయన గర్భగుడి నిర్మాణానికి ఈ యేడాది జూన్‌లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శంకుస్థాపన చేశారు. అయోధ్యలో రాముడి ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఆగస్టు 5, 2020న, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రామ మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అప్పటి నుంచి ఆలయ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. డిసెంబర్ 2023 నాటికి ఆలయ నిర్మాణం పూర్తివుతుందని, జనవరి 2024లో జరిగే మకర సంక్రాంతి పండుగ నాటికి రాముడు విగ్రహం గర్భగుడిలో పూజలను అందుకోనున్నది. దాదాపు రూ.1,800 కోట్లు అంచనాలతో రామ మందిర నిర్మానం చేపట్టిన సంగతి విదితమే. భారత ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నవంబర్ 9, 2019న అయోధ్యలో బాబ్రీ మసీదు ఉన్న భూమి శ్రీరాముడికి చెందుతుందని ఏకగ్రీవంగా తీర్పు వెలువరించిన సంగతి విదితమే.

# ఒకేరోజు నాలుగు చోట్ల అంతరిక్ష వారోత్సవాలు

## - ఈ సారి పండుగలా జరుగుతున్న కార్యక్రమాలు

## - ఇతర రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధులు హాజరు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 7 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ (షార్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఒక్కరోజే మూడు రాష్ట్రాల్లోని నాలుగు చోట్ల వారోత్సవాలను ప్రారంభించారు. ఏపీలోని గుంటూరులో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం ఉదయం అంతరిక్ష వారోత్సవాలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో షార్‌లోని ఎస్ఓఎస్ఇ డిప్యూటీ డైరెక్టర్ రఘురామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమిళనాడులోని వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) కళాశాలలో మొదలైన అంతరిక్ష వారోత్సవాలకు భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. అక్కడ పలువురు అధికారులతో పాటు షార్‌లో వీఏఎల్ఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ హమీద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చెన్నైలోని హిందుస్తాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హిట్స్) కళాశాలలో అత్యంత కోలాహలంగా మొదలైన అంతరిక్ష వారోత్సవాలను అక్కడి ప్రముఖులు, పలువురు ప్రజాప్రతినిధులు కూడా హాజరై తిలకించారు. ఇక్కడ షార్ అసోసియేట్ డైరెక్టర్ ఆర్.వెంకటరామన్ పాల్గొని అంతరిక్ష విజయాల గురించి మాట్లాడారు. పుదుచ్చేరిలోని కరైకల్‌లో అక్కడి ఇన్‌ఛార్జ్ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించి ప్రసంగించారు. అక్కడి స్పోర్ట్స్ స్టేడియంలో సుందరంగా రూపుదిద్దిన ప్రాంగణాన ఈ ఉత్సవాలు మొదలయ్యాయి. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పుదుచ్చేరి వెళ్లి అంతరిక్ష వారోత్సవాలో పాల్గొనడమే



కాకుండా షార్ అభివృద్ధిపై, భవిష్యత్ ప్రయోగాలపై ప్రసంగించారు. మొత్తంమీద ఒకేరోజు నాలుగు చోట్ల అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభించడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో ప్రముఖులను ఆహ్వానించి ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్ష విజ్ఞానం గురించి ఎక్కువమందికి చేరవేసే కార్యక్రమంలో విజయం సాధించారు. తిరుపతి జిల్లా తిరుచానూరులోనూ విడిపై స్కూల్‌లో అంతరిక్ష విజ్ఞానాన్ని తెలియజేసే మొబైల్ వాహనాన్ని శాస్త్రవేత్తలు ప్రారంభించారు. ఈ ఉత్సవాలు ఈ నెల 10 వరకు కొనసాగనున్నాయి.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 8న శనివారం సికింద్రాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07439 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు శనివారం రాత్రి 10:35 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 10:00 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07440 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 9న ఆదివారం రాత్రి 8:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 7:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన, పాలకొల్లు, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 8న శనివారం సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయల్దేరే నెంబర్ 07469 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి శనివారం రాత్రి 8:05 గంటలకు బయల్దేరి ఆదివారం ఉదయం 9:00 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుపతి ప్రయాణంలో తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07470 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 11న మంగళవారం రాత్రి 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 8:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో జనగాం, ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, విజయవాడ, తెనాలిబాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషణ్లలో నిలుస్తాయి. ఈ నెల 11న మంగళవారం హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 9:05 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, బుధవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్‌కు ఈనెల 12 బుధవారం బయల్దేరే నెంబర్ 07266 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు మద్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి గురువారం ఉదయం 5:45 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈరైళ్లకు సికింద్రాబాద్, కాచిగూడ, ఉందానగర్, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం(డోన్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 10న సోమవారం సికింద్రాబాద్ నుంచి కటక్ వెళ్లే నెంబర్ 07479 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి రాత్రి 8:25 గంటలకు బయల్దేరి మంగళవారం సాయంత్రం 5:35 సాయంత్రం 6:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో నల్గొండ, మిర్యాల గూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్ల కోట, తుని, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, పలస, బరంపురం, ఖుర్దారోడ్, భువనేశ్వర్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



# రాహుల్ యాత్రకు సంఘీభావం తెలిపిన జర్నలిస్ట్ గౌరీలంకేశ్ కుటుంబసభ్యులు

**బెంగళూరు,అక్టోబరు7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు దివంగత సీనియర్ జర్నలిస్ట్ గౌరీలంకేశ్ కుటుంబసభ్యులు సంఘీభావం తెలిపారు. శుక్రవారం రాహుల్‌తోపాటు గౌరీ తల్లి ఇందిరా లంకేశ్, సోదరి కవితా లంకేశ్ యాత్రలో పాల్గొన్నారు. గౌరీలాంటి ఎందరినో తన యాత్ర ప్రతిబింబిస్తోందని, ప్రజావాణిని అణచడం ఎవరివల్లా కాదని రాహుల్ ఈ సందర్భంగా ట్వీట్ చేశారు. ప్రస్తుతం కర్నాటకలో రాహుల్ యాత్ర కొనసాగుతున్న విషయం తెలిసిందే. శుక్రవారం మాండ్యా జిల్లాలో యాత్ర సందర్భంగా గౌరీ కుటుంబసభ్యులు రాహుల్‌తో కలిసి నడిచారు. 2017 సెప్టెంబర్ 5న దక్షిణ బెంగళూర్‌లోని తన నివాసంలో గౌరీ హత్యకు గురయ్యారు. మోటార్ సైకిల్‌పై వచ్చిన ఆగంతకులు ఆమెపై కాల్పులు జరిపి హత్యగావించారు. ఆమె హత్యపై దేశవ్యాప్తంగా పలు నగరాల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆ సమయంలో కర్నాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గౌరి హత్యపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేసింది. 'గౌరి లంకేశ్ సత్యం, ధైర్యం, స్వేచ్ఛ కోసం నిలబడ్డారు.

## ఇతర మతాల్లోకి మారిన వారికి ఎస్సీ హోదాపై

# ముగ్గురు సభ్యుల కమిషన్



## మాజీ సిజెఐ జస్టిస్ కెజి బాలకృష్ణన్ నాయకత్వంలో ఏర్పాటు

**న్యూఢిల్లీ, అక్టోబరు7:** క్రైస్తవం, ముస్లిం మతాల్లోకి మారిన దళితులకు ఎస్‌సి హోదా కల్పించే అంశంపై అధ్యయనానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కెజి బాలకృష్ణన్ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ అంశంపై విచారిస్తున్న సుప్రీంకోర్టు..మీ అభిప్రాయం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ కమిషన్‌లో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ రవీందర్‌కుమార్‌జైన్, యుజిసి మాజీ సభ్యురాలు సుష్మాయాదవ్‌ను నియమిస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ కమిషన్ బాధ్యతలు చేపట్టిననాటి నుంచి రెండేళ్లలో నివేదిక సమర్పించాలని గడువు విధించింది. కమిషన్ ఢిల్లీ కేంద్రంగా పని చేయనున్నది. దళితులు ఇతర మతాల్లోకి మారినపుడు కూడా ఎస్‌సిలుగా గుర్తించాలని ఇటీవల పలు డిమాండ్లు వచ్చాయి. ఈ డిమాండ్లను కొందరు వ్యతిరేకిస్తున్నారు. ఇది సంక్లిష్టమైన సామాజిక సమస్యగానేకాక, రాజ్యాంగపరమైన అంశాలతో కూడినదై ఉంది. దీనికున్న ప్రాధాన్యం రీత్యా ఎస్‌సి హోదా విషయంలో కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్ట్ 1952 కింద కచ్చితమైన అధ్యయనం జరగాల్సి ఉంది. దాంతో, ఈ చట్టంలోని సెక్షన్ 3 కింద కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారశాఖ తన నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. అధికరణం 341 కింద రాష్ట్రపతి ఉత్తర్వుల్లో పొందుపరిచిన మతాల్లోకి కాకుండా ఇతర మతాల్లోకి మారినపుడు ఎస్‌సి హోదా కల్పించవచ్చునా..? లేదా..? అనే అంశాన్ని ప్రధానంగా ఈ కమిషన్ పరిశీలిస్తుంది.

దళిత క్రిస్టియన్లు.దళిత ముస్లింలకు ఎస్‌సి హోదా కల్పించే అంశంపై ఈ నెల 11న సుప్రీంకోర్టులో విచారణ జరగనుండగా..కేంద్రం కమిషన్ ఏర్పాటు చేసింది. ఇప్పటివరకూ అమలులో ఉన్న ఉత్తర్వుల ప్రకారం హిందు, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారిని మాత్రమే ఎస్‌సిలుగా గర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ అనే స్వచ్ఛంద సంస్థ..ఇతర మతాల్లోకి మారిన ఎస్‌సిలకు కూడా ఆ హోదా ఇవ్వాలని కోరుతూ 2004లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1994, మృతులు 6

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,06,460

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 1994 కేసులు నమోదయ్యాయి. 6 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,06,460కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,47,344 మంది కోలుకోగా 30,362మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,754కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,23,453కి చేరగా, 79,72,580మంది వరకు కోలుకున్నారు. 1,48,350మంది ప్రాణాలు కోల్పోయారు.



# శివలింగానికి కార్బన్ డేటింగ్ కేసు తీర్పు 11కు వాయిదా

**వారణాసి, అక్టోబరు7:** జ్ఞానవాపి మసీదు కేసులో బయటపడిన శివలింగానికి కార్బన్ డేటింగ్ నిర్వహించాలంటూ హిందూ మహిళలు వేసిన పిటిషన్‌పై తీర్పును వారణాసి కోర్టు ఈ నెల 11కు వాయిదా వేసింది. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు దీనిపై తీర్పు వెల్లడిస్తామని కోర్టు తెలిపింది. కోర్టు ఆదేశాలతో మసీదు ఆవరణలో వీడియో సర్వే జరపగా..అందులో శివలింగం బయటపడిందని హిందూవర్గాలు చెబుతున్నాయి. అయితే, అది శివలింగం కాదని, ఫౌంటెన్ అని ముస్లిం వర్గాలు వాదిస్తున్నాయి. ఈ క్రమంలో శివలింగానికి కార్బన్ డేటింగ్ జరిపించాలని సెప్టెంబర్ 12న ఐదుగురు హిందూ మహిళలు ఒక పిటిషన్ వేశారు. కార్బన్ డేటింగ్ అనేది శాస్త్రీయ ప్రక్రియ. పురావస్తుశాఖ ద్వారా ఈ ప్రక్రియ జరిపిస్తే శివలింగం ఏకాలం నాటిదో తెలుస్తుందని వారు తమ పిటిషన్‌లో సూచించారు. దీనిని జ్ఞానవాపి మసీదు కమిటీ అంజుమన్ ఇంతేజామియా వ్యతిరేకించింది. కాగా, దేవతా విగ్రహాల నిత్య పూజ కు అనుమతించాలన్న దావా విచారణా ర్హ మని ఇప్పటికే కోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# మెక్సికోలో దుండగుల కాల్పులు పట్టణ మేయర్ సహా 20మంది మృతి

**మెక్సికో సిటి, అక్టోబరు7:** మెక్సికోలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. అక్కడి శాన్ మిగ్యుల్ టోటోలాపాన్ పట్టణంలోని సిటీహాల్‌లో దుండగులు జరిపిన కాల్పుల్లో 20మంది చనిపోయారు. హత్యకు గురైనవారిలో పట్టణ మేయర్ కాన్రాడో మెండోజా, ఆయన తండ్రి, మాజీ మేయర్ జువాన్ మెండోజా కూడా ఉన్నారు. బుధవారం అధికారులతో మేయర్ సమావేశం నిర్వహిస్తున్న సమయంలో వారిపై కాల్పులు జరిగాయి. చెల్లాచెదురుగా పడిపోయిన మృతదేహాలతో సిటీహాల్ రక్తసిక్తంగా మారింది. తూటాలు తాకి గోడలకు రంధ్రాలు పడ్డాయి.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో

# భారీగా బంగారం పట్టివేత

**శంషాబాద్ అక్టోబర్ 7,ప్రభాత వార్త :** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రెండు వేరు వేరు కేసుల్లో కస్టమ్స్ అధికారులు మూడు కోట్లకు పైగా విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన శుక్రవారం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో చోటు చేసుకుంది. ఈకే-524 విమానంలో దుబాయ్ నుండి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద దొంగచాటుగా తరలిస్తున్న బంగా రం ఉన్నట్లు పక్కా సమాచారంతో కస్టమ్స్ అధికారులు వల్ల పన్ని వారిని పట్టుకున్నారు. వారి వద్ద రెండు కిలోల 800గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. 24 బంగారు కడ్డీలను వారి వద్ద లభించింది. ఈ బంగారం విలువ కోటి 47 లక్షల 28 వేల రూపాయలు ఉంటుంది. నిందితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మరో కేసులో ఈ కే-528 విమానంలో దుబాయ్ నుండి వచ్చిన ప్రయాణికుల వద్ద భారీ ఎత్తున బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరి వద్ద 4,895 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. దీని విలువ రెండు కోట్ల యాభై ఏడు లక్షల 47 రూపాయలు ఉంటుందని తెలిపారు.

# ఐక్యరాజ్యసమితిలోలో చైనా వ్యతిరేక ఓటుకు భారత్ దూరం

**చైనా, అక్టోబరు 7:** భారత్-చైనా సరిహద్దుల్లో నెలకొన్న వివాదాల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య దూరం అంతకంతకూ పెరుగుతూ పోయింది. చివరికి తాజాగా జరిగిన ఓ అంతర్జాతీయ సదస్సులోనూ భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పలకరించుకునేందుకు కూడా ఇష్టపడలేదు. కానీ భారత్ మాత్రం ఐక్యరాజ్య సమితిలో చైనాకు ఓ మేలు చేసింది. చైనాలోని జిన్‌జియాంగ్ ప్రాంతంలో మానవ హక్కుల ఉల్లంఘనపై చైనాకు వ్యతిరేకంగా ఐక్యరాజ్య సమితిలో ఓటు వేసేందుకు భారత దేశంతో పాటు 10 ఇతర దేశాలు నిరాకరించాయి. అలాగని సమర్థించలేదు. దూరంగా ఉండిపోయాయి. 2017 నుంచి జిన్‌జియాంగ్‌లో ఉయ్ ఘర్‌లు, కజఖ్‌లు, ఇతర ముస్లిం మైనారిటీలపై చైనా అణిచివేతపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే చైనా మాత్రం దీన్ని ఉగ్రవాదంపై పోరు పేరుతో కొనసాగిస్తోంది. చైనాలోని ఉయ్ ఘర్ ముస్లింలపై దాడులకు సంబంధించి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం ఓటింగ్ నిర్వహిస్తోంది.

## పశ్చిమ దేశాలకు షాక్

ఇందులో భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ పాల్గొనాల్సి ఉంది. కానీ చివరి నిమిషంలో భారత్ సహా 11 దేశాలు ఈ ఓటింగ్‌కు దూరంగా ఉండాలని సంచలన నిర్ణయం తీసుకున్నాయి. పశ్చిమ దేశాలు చైనాలో ముస్లింలకు వ్యతిరేకంగా జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగంలో తీర్మానం ప్రవేశపెట్టాయి. కెనడా, డెన్మార్క్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్, నార్వే, స్వీడన్, యుకే, యుఎస్‌లతో కూడిన కోర్ గ్రూప్ దీన్ని సమర్పించింది. ఉయ్ ఘర్ ముస్లింలపై మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలపై చర్చకు మద్దతునిచ్చేందుకు దేశాలు ప్రయత్నించగా, కేవలం 17 మంది సభ్యులు మాత్రమే అనుకూలంగా ఓటు వేశారు. చైనా, పాకిస్థాన్, నేపాల్ సహా 19 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు. భారత్, బ్రెజిల్, మెక్సికో, ఉక్రెయిన్‌తో పాటు 11 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. దీంతో ఈ తీర్మానం వీగిపోయింది.

# పుతిన్ బెదరింపులు జోక్ కాదు! అమెరికాకు మరోసారి అణు ముప్పు: జో బైడెన్

## 1962 క్యూబా మిస్సైల్ సంక్షోభాన్ని గుర్తు చేసిన అమెరికా అధ్యక్షుడు

**వాషింగ్టన్, అక్టోబరు7:** 1962లో క్యూబా మిస్సైల్ సంక్షోభం తర్వాత తమ దేశం ఈస్థాయి అణు అంతిమపోరు (ఆర్మగెడ్డన్) ముప్పు చూడలేదని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన గురువారం మాన్‌హట్టన్‌లో డెమోక్రటిక్ పార్టీ విరాళాల సేకరణ సందర్భంగా ప్రసంగించారు. ఉక్రెయిన్‌ను ఆక్రమించాలనే లక్ష్యంతో పుతిన్ చేస్తున్న అణు బెదిరింపులు ఏమాత్రం హాస్యాస్పదం కాదని బైడెన్ అన్నారు. తమ దేశానికి రష్యా వల్ల ముప్పు ఉన్నదంటూ బైడెన్ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఈ సందర్భంగా ఆయన వాడిన 'ఆర్మగెడ్డన్' అనే పదానికి విస్తృతార్థం ఉంది. 'ఆర్మగెడ్డన్' అంటే ప్రపంచంలో జరిగే చివరి యుద్ధం అని అర్థం. ఈ సందర్భంగా పుతిన్ మరో విషయాన్ని కూడా గుర్తు చేశారు. అది 1962నాటి క్యూబా మిస్సైల్ సంక్షోభం. ఆ రోజుల్లో రష్యాకు మిత్ర దేశమైన క్యూబా అమెరికాకు అత్యంత సమీపంలో ఉన్న విషయం గమనార్హం. ఆ ప్రాంతంలో ఆ సమయంలో అమెరికాను లక్ష్యంగా చేసుకొని అణు క్షిపణులను రష్యా మోహరించింది. అందుకే ఆ తర్వాత అలాంటి మరో ముప్పును రష్యా నుంచి అమెరికాకు పొంచి ఉన్నదని బైడెన్ అన్నారు. ఉక్రెయిన్‌లో ఆక్రమించిన భూభాగాలను కాపాడుకునేందుకు తనకు ఉన్న దారులన్నీ మూసుకుపోతే అణుదాడికీ సిద్ధమని పుతిన్ ఇప్పటికే హెచ్చరించారు. పుతిన్ వ్యాఖ్యలు కేవలం ఎత్తుగడగా ప్రయోగించే స్వల్ప ప్రమాదం కలిగించే అణ్వాయుధాలై ఉంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కానీ, అలాంటి అణుదాడి కూడా చివరికి పూర్తిస్థాయి అణు యుద్ధానికి(మూడో ప్రపంచ యుద్ధం) దారితీసే ప్రమాదమున్నదని బైడెన్ ఆందోళన వ్యక్తం చేశారు. పుతిన్ జోక్ చేయడం లేదు.

8-10Pg7exHMNWJQE:Layout 1 10/8/22 12:38 AM Page 1



# రాళ్లగుట్టలో పరిశ్రమల పంటలు ఓర్వకల్లు పారిశ్రామిక పార్కుకు నీటివసతి పనులకు శంకుస్థాపన

**కర్నూలు, అక్టోబర్, 06, ప్రభాతవార్త :** ఓర్వకల్లులో ఏర్పాటు చేస్తున్న మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శ్రీశైలం డ్యాం ముచ్చుమర్రి నుండి దాదాపు 57 కిలోమీటర్లు పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా తీసుకుని వచ్చే కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ ఆదేశాల మేరకు హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సహకారంతో సాధించడం జరిగింది. ఈ పారిశ్రామిక వాడలో కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక సంస్థ కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి స్థలం రిజర్వులో పెట్టడం జరిగింది. ఈ ప్రభుత్వం వ్యాపార , పారిశ్రామిక వర్గాలకు అనుకూలమైన ప్రభుత్వం వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తూ వరుసగా మూడవ సంవత్సరము ఈజ్ ఆఫ్ బిజినెస్ లో మొదటి స్థానంలో నిలవడం జరిగింది. దేశ ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఈ సంవత్సరము నాలుగో స్థానం పొంది ఉంది. గత సంవత్సరము ఏడవ స్థానంలో ఉండగా ఈ సంవత్సరం నాలుగో స్థానానికి వచ్చింది. ఈ పరిశ్రమ హబ్ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు .ఈ ప్రాంత అభివృద్ధికి తమ భూములు ఇచ్చిన రైతు సోదరుల కుటుంబాలను ఆదుకోవటానికి గాను వారికి ఇక్కడే ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఈ కారిడారుకు భూములు ఇచ్చిన రైతుల సమస్యలన్నీ తీరుస్తామని వారికి రావలసిన అన్ని రకాల సహాయం వారికి అందించడం జరుగుతుందని తెలిపారు .ఈ పారిశ్రామిక వాడ రావడానికి కృషి చేసిన ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలిపారు .ఈ పారిశ్రామిక హబ్ ఫలాలు పొందడానికి ఆతృతగా ఎదురు చూస్తున్నామని కలెక్టర్ తెలిపారు. భరత్ గుప్తా మాట్లాడుతూ ఈ ప్రాంతం జాతీయ రహదారి కి ఆనుకొని ఉండటం వల్ల చాలా మంచి జరుగుతుంది . ఈ నీటి సరఫరా చేసే ప్రాజెక్టును అతి త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు . ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విభాగంలో భారతదేశం లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని పారిశ్రామిక అభివృద్ధి త్వరగా జరుగుతుందని చెప్పారు. కర్నూలు జిల్లా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ఏ పరిశ్రమ ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే నీటి వసతులు ఉంటేనే అది సాధ్యమవుతుంది ఈ ప్రాంతానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకొని రావడము చాలా మంచి పరిణామం దీనివల్ల పారిశ్రామిక అభివృద్ధి బాగా జరుగుతుందని అన్నారు .ఈ మధ్యనే రాంకో సిమెంట్ ప్రారంభోత్సవం జరిగిందని ఈ విధంగా పారిశ్రామిక అభివృద్ధి చేస్తూ ఉన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని , భారతదేశంలో మొత్తం 11 పారిశ్రామిక కారిడార్లు అనుమతించగా అందులో మూడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించడం జరిగిందని తెలిపారు . నిశ్శబ్దంగా పారిశ్రామిక విప్లవం తీసుకొని వస్తున్నారని ,ఈ పారిశ్రామిక అభివృద్ధికి ఐదువేల కోట్లు కేటాయించడం జరిగిందని మరియు ఈ కాంట్రాక్టు పనుల నిమిత్తం 500 కోట్ల రూపాయలు బ్యాంకులో ఉంచడం జరిగిందని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి గారు మాట్లాడుతూ ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా నీటి సౌకర్యము ఉండాలి ఆ నీటి సౌకర్యాన్ని ఇప్పుడు ఈ ఇండస్ట్రియల్ హబ్ కి అందించడం జరుగుతోంది దీనివల్ల ఈ పారిశ్రామిక హబ్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దీని వెనక ఆర్థిక మంత్రి బుగ్గన కృషి ఎంతో ఉందని ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఇండస్ట్రియల్ హబ్ కు 288 కోట్ల రూపాయలతో మొదటి విడతగా ఖర్చు చేసి నీటిని అందించే ప్రయత్నం చాలా శుభ పరిణామం . హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడానికి రెండు వేల ఎకరాలు రైతుల నుంచి సేకరించడం జరిగింది.



క్లీన్ స్టేట్ క్యాపిటల్ అవార్డు గెల్చుకున్న విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులను అభినందిస్తున్న సీఎం జగన్

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో-2022లోరాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ అవార్డుల పంట

- మొత్తం 11 అవార్డులు సాధించిన ఏపి

- విశాఖ,విజయవాడ,తిరుపతి,శ్రీకాకుళం ఆయా కేటగిరిల్లో కార్పోరేషన్లకు అవార్డులు

అవార్డులు సాధించిన నగరాల,పట్టణాల మేయర్లు, చైర్మన్లులను స్వయంగా అభినందించిన సీఎం జగన్

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ అమృత్ మహోత్సవాల కింద కేంద్ర ప్రభుత్వ గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ-2022 అవార్డుల్లో 11 ఆంధ్రప్రదేశ్‌కు దక్కాయి.ఆయా విభాగాల్లో ఈ అవార్డులను సాధించిన కార్పోరేషన్లు, పట్టణాల మేయర్లు, చైర్మన్లు ఈ సందర ్భంగా అవార్డులతో సీఎం జగన్ కలుసుకున్నారు.వారిని సీఎం జగన్ స్వయంగా అభినందించారు. గార్బేజ్ ఫ్రీ సిటీస్ అవార్డు కేటగిరిలో 5 స్టార్ రేటింగ్ అవార్డుతో పాటుగా సఫాయి మిత్ర సురక్షిత షెహర్ కేటగిరిలో అవార్డు గెల్చుకున్న తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ ఆర్.శిరీష,తిరుపతి ఎంఎల్ఏ భూమన కరుణాకర్‌రెడ్డి,నగర కమీషనర్ అనుపమ అంజిలిని సీఎం జగన్ అభినందించారు.గార్బేజ్ ఫ్రీ సిటీస్ అవార్డు కేటగిరిలో 5 స్టార్ రేటింగ్ అవార్డుతో పాటుగా బిగ్ క్లీన్ సిటి కేటగిరిలో అవార్డు గెల్చుకున్న విశాఖ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, సతీష్‌లను,కమీషనర్ రాజబాబు, అడిషనల్ కమీషనర్ డాక్టర్ విశ్వనాథ సన్యాసిరావు,జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసరు డాక్టర్ శాస్త్రీలను సీఎం జగన్ అభినందించారు.క్లీన్ స్టేట్ క్యాపిటల్ కేటగిరిలో అవార్డు గెల్చుకున్న విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమీషనర్ డాక్టర్ విశ్వనాథ సన్యాసిరావు,.జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాస్త్రీలను సీఎం జగన్ అభినందించారు.ఇన్నోవేషన్ అండ్ ప్రాక్టీస్ కేటగిరిలో అవార్డులు గెలుచుకున్న పులివెందుల మున్సిపాలిటీ చైర్మన్ వి.వరప్రసాద్,వైస్ చైర్మన్లు వైఎస్ మనోహార్‌రెడ్డి, హాఫీజుల్లా, కమీషనర్ వివి నరసింహారెడ్డిలను సీఎం జగన్ అభినందించారు.సిటిజన్ బ్యాక్ కేటగిరి అవార్డును గెలుచుకున్న పుంగనూరు మున్సిపాలిటీ చైర్మన్ అలీమ్‌భాషా,కమీషనర్ నరసింహ ప్రసాద్‌లను సీఎం జగన్ అభినందించారు.ఇండియన్ స్వచ్ఛతా లీగ్ కేటగిరిలో స్పెషల్ మెన్షన్ అవార్డును సాధించిన పాదిలి మున్సిపల్ కమీషనర్ డేనియల్ జోసఫ్‌ను,మేనేజర్ ఎస్వీ శ్రీకాంత్‌రెడ్డిని సీఎం జగన్ అభినందించారు.ఇండియన్ స్వచ్ఛతా లీగ్ కేటగిరిలో స్పెషల్ మెన్షన్ అవార్డును సాధించిన శ్రీకాకుళం కార్పోరేషన్ కమీషనర్ చల్లా ఓబులేషును,మెడికల్ అండ్ హెల్త్ అధికారి జి.వెంకటరావును సీఎం జగన్ అభినందించారు.ఇన్నోవేషన్ బెస్ట్ కేటగిరి అవార్డును గెలుచుకున్న సాలూరు మున్సిపాలిటీ చైర్మన్ పువ్వుల ఈశ్వరమ్మ, కమీషనర్ హనుమంతు శంకరరావులను సీఎం జగన్ అభినందించారు. పురపాలక,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్,ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆదాయం గాడిన పడిందన్న సిఎం జగన్ వ్యాఖ్యలపై చంద్రబాబు ఆగ్రహం

**మంగళగిరి, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆదాయం గాడిన పడిందన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ఆదాయం బాగుంటే ప్రభుత్వ వైఫల్యాలు...సామాన్యుడి జీవితాలను ఎందుకు ఛిద్రం చేస్తున్నాయని ప్రశ్నించారు.రాష్ట్రంలో పాలనా దుస్థితికి పలు ఘటనలే ఉదాహరణలు అని తెలిపారు.ప్రజలను బాధిస్తున్న పన్నులు ఎటుపోతున్నాయని నిలదీశారు.లక్షల కోట్ల అప్పులు ఏమవుతున్నాయని ధ్వజమెత్తారు.కాకినాడ జిల్లా జె.తిమ్మాపురంలో ఆస్పత్రికి వెళుతున్న పసిబిడ్డ గుంతలరోడ్డులో ప్రాణాలు కోల్పోయిన ఘటనను చంద్రబాబు ప్రస్తావించారు.ప్రభుత్వ కాంట్రాక్ట్ బిలు ్లలు మంజూరు కాక..క్యాన్సర్ బాధితుడైన తండ్రి వైద్యానికి డబ్బుల్లేక వేదన పడుతున ్న లేపాక్షి మండలం వెంకటశివప్ప ఘటనను వివరించారు.రాష్ట్ర ఆదాయం గాడిన పడిందన్న సీఎం సమీక్ష వార్తను వారం రోజులు అయినా రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ పడని అంశాన్ని పోల్చుతూ చంద్రబాబు ట్వీట్‌చేశారు. ప్రభుత్వం..ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.



మీడియా పాయింట్లో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

## ఉత్సవాలు విజయవంతం - మంత్రి హర్షం దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తజనం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 7, ప్రభాతువార్త" :** దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగియడం పట్ల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ హర్షం వెలిబుచ్చారు. శుక్రవారం ఆలయాన్ని సందర్శించిన ఆయన దుర్గమ్మ దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ ఉత్సవాలు విజయవంతంగా ముగియడానికి కృషిచేసిన అధికారులు, మీడియా, దేవదాయ శాఖ, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ తదితర అన్ని శాఖల వారికి అభినందనలు తెలిపారు. ఉత్సవాలు ముగిసినప్పటికి తరలివస్తున్న భక్తజనానికి ఎటువంటి విసుగు, విరామం లేకుండా 12 రోజుల నుండి భక్తులకు సేవలందిస్తున్న సిబ్బంది, అధికారులను అభినందించారు.

- 12వ రోజున పోటెత్తిన భక్తజనం: బెజవాడ దుర్గమ్మను దసరా ఉత్సవాల్లో దర్శించుకోటానికి వచ్చే భక్తజనందసరా ముగిసిన మూడో రోజు కూడా పోటెత్తారు. దుర్గమ్మ దర్శనానికి పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూలైన్లద్వారా దర్శనానికి బారులు తీరారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకున్నారు.



## విశాఖ కోసం ఉద్యమిస్తాం మంత్రి ధర్మాన ప్రసాదరావు

**శ్రీకాకుళం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**
విశాఖ రాజధాని కోసం అవసరమైతే రాజీనామా చేస్తానని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ అనుమతి ఇస్తే విశాఖ రాజధాని ఉద్యమంలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాని ఆయన ప్రకటించారు. నాతో ఉద్యమంలోకి లక్షలాది మంది కలిసి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం గార మండలం అంపోలులో నూతనంగా ఏర్పాటైన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. అనంతరం పిఎంసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 130 ఏళ్ల తర్వాత విశాఖ రాజధాని ఏర్పాటయ్యే అవకాశం వస్తే చంద్రబాబు వద్దని చెప్పడంపై మండిపడ్డారు. విశాఖలో రాజధాని వద్దంటూ అక్కడి రైతులతో యాత్రగా వస్తున్నారన్నారు. మీకు రాజధాని వద్దు మీకు అభివృద్ధి వద్దు అని వాళ్లు చెప్పడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. విపక్షాల విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇటువంటి వారిని శత్రువులుగా చూడాలని ధర్మాన కోరారు. కాగా మూడళ్ల తాతబాబు అధ్యక్షుడిగా ఏర్పాటైన వ్యవసాయ మార్కెట్ కమిటీ క్రమశిక్షణతో పని చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఎం.తాతబాబు, వైస్‌చైర్మన్, ఎంపీపీలు అంబటి నిర్మల శ్రీనివాస్, గోండు రఘురాం, జెడ్పీటిసి సభ్యురాలు రుప్పా దివ్య, వైసిపి నాయకులు, ఎచ్చెర్ల సూరిబాబు, చిట్టి జనార్ధనరావు, డాక్టర్ పైడి మహేశ్వరరావు, శిమ్మి రాజశేఖర్, అంధవరపు సంతోష్, ప్రసాద్, గోండు కృష్ణ, చల్ల రవికుమార్, పొన్నాడ రిషి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకంలో ఈ నెల 15 నుంచి 3,254 ప్రొసీజర్లు అమలు

### - వైద్యఆరోగ్య మంత్రి విడదల రజనీ

**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీలో కొత్తగా తీసుకుని వస్తున్న వాటితో కలిపి ఈ నెల 15 నుంచి 3,254 ప్రొసీజర్లు అమలులోకి వస్తున్నాయని ఏపీ వైద్యఆరోగ్యశాఖాధికారి విడదల రజనీ స్పష్టం చేసారు.942 ప్రొసిజర్‌తో దివంగత ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు.శుక్రవారం సాయం త్రం ఆమె మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు విభజనకు గురైన ఆంధ్రకు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆరోగ్యశ్రీ వ్యవస్థను నిర్వీర్యం చేసారన్నారు.పేరుమార్చి పథకం ఎంటో కుడా ప్రజలకు తెలియని పరిస్థితి సృష్టించారన్నారు.కీలక ప్రొసీజరు ్లను నీరుగార్చి కేవలం 117 ప్రొసిజర్లు అమలులోకి తెచ్చారన్నారు,వాటిని సరిగా అమలు చేయలేదన్నారు.అంతే కాకుండా పథకానికి సంబంధించి రూ.వందల కోట్లు బిల్లులు నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లించలేదన్నారు.సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత క్రమంగా ప్రొసిజర్లును పెంచుకుంటూ వచ్చి ఇప్పటికి 3,245 కోట్లు అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు,డెంగీ,మలేరియా వంటి వ్యాధులకు ఆరోగ్యశ్రీలో సేవలు అందుతాయన్నారు.పేద ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఇప్పుడు ఆరోగ్యశ్రీ అందుబాటులో ఉందన్నారు.పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ఆంధ్రప్రదేశ్ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. ఏటా రూ.13వేల కోట్లు ప్రభుత్వం వైద్య,ఆరోగ్య రంగానికి అందిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాడు,నేడు కింద రూ.16వేల కోట్లుతో ప్రభుత ్వ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో 11 మెడికల్ కాలేజీలు ఉంటే, మన్యం జిల్లాతో కలిపి మరో 17 నూతన వైద్య కళాశాలలు రూ.8వేల కోట్లు వ్యయంతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.గతంలో ఉన్న 11 మెడికల్ మెడికల్ కాలేజీల్లో రూపే.3,820 కోట్లుతో నాడు,నేడు కింద ఆధునీకరణ చేస్తూన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం,టీ కృష్ణబాబు, కమీషనర్ జె.నివాస్, ఏపీ వైద్యవిధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## అధికారమివ్వండి-అణగారిన ప్రజలకు న్యాయం చేస్తాం: ఇండియన్ ప్రజాకాంగ్రెస్ పార్టీ నేత మూలింటి మారెప్ప



**విజయవాడ, అక్టోబర్ 7, ప్రభాతువార్త" :** ఏపి, తెలంగాణల్లో తమకు అధికారమిస్తే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర, తెలంగాణ పార్టీ జాతీయ గౌరవాధ్యక్షులు, మాజీ మంత్రి మూలింటి మారెప్ప ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ సదస్సు విజయవాడలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగిస్తూ తమ పార్టీ అభ్యర్థులను చట్టసభలకు పంపాలన్నారు. 75 సంవత్సరాలనుండి అణగారిన ప్రజలను ఓటుబ్యాంకు గానే వాడుకున్నారని, అభివృద్ధిలోనూ, పాలనలోనూ వారిని భాగస్వాములను చేయలేదని వాపోయారు. ఏపి పాలనలో రాజధాని, ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన హామీలు సాధించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని తాము అధికారంచేపడితే వెంటనే సాధిస్తామన్నారు. ప్రవైటు రంగాల్లో ప్రాతినిథ్యం ఇవ్వాలని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జైబాబు మాట్లాడుతూ గాంధి, అంబేద్కర్ పని విధానంలో రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం వాటి ఉల్లంఘనలపై న్యాయపరమైన చర్యలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో డిజటల్ తరగతుల ఏర్పాటుకు సన్నాహాలు ప్రధాన తయారీ పరిశ్రమలు ఏపీకి రావాలి

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, అక్టోబర్ 7,ప్రభాతవార్త :** భారత్ జోడో యాత్ర సందర్భంగా కర్ణాటక మండ్య జిల్లా బెల్లాలె గ్రామంలో తన తల్లి, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ షూలేసులు ఊడిపోతే కుమారుడు రాహుల్ గాంధీ వాటిని సరిచేయడం ఆసక్తికర వార్తగా మారిందని, సోనియా గాంధీ షూ లేసులు కట్టడానికి రాహుల్ మోకాళ్లపై కూర్చొని పని పూర్తి చేశారని రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ కమనీయ దృశ్యం చూపరులకు కన్నీళ్లు పెట్టించలేదు కానీ, లక్షలాది మంది మనస్సులకు హత్తుకుందని పత్రికలు తెలిపాయన్నారు. నిజమే, చాలా కాలంగా కోవిడ్ తదితర ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న సోనియా తన కోసం వందలాది కిలోమీటర్లు విమానంలో ప్రయాణించి వచ్చి పాదయాత్రలో తన వెంట నిలిచినందుకు కుమారుడు రాహుల్ ప్రేమతో తల్లి భుజంపై చేతులేసి కొద్ది దూరంనడవడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలెత్తించిందన్నారు. తల్లీ కొడుకుల మధ్య ప్రేమ అంటే ఇలాగే కదా ఉండాలి అని వారికి అనిపించిందని ఆయన వ్యాఖ్యానించారు.ప్రజలంతా తన కుటుంబసభ్యులే అనుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని దివంగత జననేత రాజశేఖర్ రెడ్డి, ఎక్కడ బహిరంగ సభ పెట్టినా, ర్యాలీగా వెళ్లినా, రోడ్ షోలో కనిపించినా, అమ్మా, అయ్యా, అక్కయ్య అంటూ ప్రేమతో ప్రజలందరినీ వయస్సుతో నిమిత్తం లేకుండా పలికరించేవారన్నారు. రాష్ట్రంలో నాడు నేడు కింద తొలి విడతలో అభివృద్ధి చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు ల్యాబ్‌ల్లో భోదనకు ఈ కంటెంట్ సిద్ధమైందని వైఎస్సాఆర్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి తెలిపారు. విద్యార్థులకు బైలింగ్యువల్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిందన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి టీచర్లకు శిక్షణ కూడా ఇచ ్చిందన్నారు. మరోవైపు డిజిటల్ తరగతుల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి ఆయ వెల్లడించారు. పలు అంశాలపై ఆయన శుక్రవారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రాయలసీమ ప్రాంతంలో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక పార్కుల్లో పరిశ్రమలకు నీరందించేందుకు సీఎం జగన్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు. సీమ ముఖ చిత్రాన్ని మార్చే ఈ రెండు పారిశ్రామిక పార్కులకు 759 కోట్లతో శాశ్వత నీటి వసతిని కల్పిస్తోందని ఆయన తెలిపారు. 2025 నాటి మొత్తం ఐఫోన్‌లు 25 శాతం ఇండియాలోనే తయారు కానున్నాయని తెలియడం గర్వంగా ఉందన్నారు. ఇదీ మనకు ఒక మైలు రాయిన్నారు. చైనా దేశంలో కాకుండా భిన్న దేశాల వైపు చూస్తున్న ఇతర ప్రధాన తయారీ దార్లుకు భారత్ మంచి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. పరిశ్రమలకు స్థాపనకు అన్నివిధాలుగా సహాయాన్ని అందించే ఆంధ్రప్రదేశ్ ప్రధాన తయారీ దార్ల రావాలని ఆయన కోరారు. ఇదేవిధంగా యువనేత రాహుల్ కూడా తన ప్రేమా భిమానాలనకు తన తల్లి, చెల్లి ఇతర కుటుంబ సభ్యులకు పరిమితం చేయకుండా కోట్లాది మంది భారతీయును తన కుటుంబ సభ్యుల మాదిరిగా చూసుకుంటే బావుంటుందని సూచించారు. ప్రజా నాయకుడు ఎవరైనా, ఏజాతీయ, ప్రాంతీయ పార్టీ నాయకుడైనా తనకు కుటుంబం అంటే కేవలం తన భార్యా పిల ్లలు, తల్లిదండ్రులు అక్కాచెల్లెళ్లు తదితర్లు మాత్రేమ కాదని, తన పరివారం సమస ్త ప్రజానీకం అనిభావిస్తేనే జనం ఆ నాయకుడికి అధికార బాధ్యతలను అప్పగిస్తారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

బహుళ రాజకీయ పక్షాల ఉనికి తప్పనిసరి అయిన పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలో ఆయా పార్టీల నేతలకు ప్రజలే వారి కుటుంబ సభ్యులు, ఈ రాజకీయ స్పృహ ఉన్న నేతలు ప్రజలు సంక్షేమమే తమ మార్గంగా ముందుకు నడుసా ్తరన్నారు. అదే ప్రజా క్షేత్రంలో నిజమైన పాదయా త్ర ఆయన వ్యాఖ్యానించారు.

## ప్రజలే వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని బటన్ నొక్కి ఇంటికి పంపేస్తారు

### - చంద్రబాబు కార్యదర్శి మనోహార్

**కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే వైకాపా ప్రభుత్వాన్ని బటన్ నొక్కి ఇంటికి పంపేస్తారని చంద్రబాబు కార్యదర్శి మనోహార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీకి పేరు మార్పుపై కుప్పంలో తెదేపా శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కుప్పంలో దేశం శ్రేణులపై బనాయించిన కేసులతో తమలో ఇంకా ధైర్యం పెరిగిందని నేతలు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేస్తామన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుప్పం పర్యటనకు వచ్చి చంద్రబాబుకు కుప్పంలో ఇల్లు లేదన్నారని ఆయన 2లక్షల మంది గుండెల్లో ఉన్నారని పేర్కొన్నారు. 1989నుంచి కుప్పంలో చంద్రబాబు ఏం అభివృద్ధి చేశారో కుప్పం ప్రజలకే తెలుసన్నారు. టిడిపి హయాంలో కట్టిన భవనాలకు నేడు ప్రభుత్వం వైఎస్సార్ పేర్లు పెట్టుకుంటోందని విమర్శించారు. కుప్పం పర్యటనకు సిఎం రావడంతో చంద్రబాబుకు అదన ంగా మరో 25వేల ఓట్లు పెరిగాయని రానున్న ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబు 75వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తారని జోస్యం చెప్పారు. మూడేళ్ల పాలనలో కుప్పంలో ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసన్నారు.తెదేపా అధికారంలో రావడం ఖాయమని అప్పుడు వైకాపా శ్రేణులకు తలొగ్గిన పోలీసులకు తగిన గుణపాఠం తప్పదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ భరత్‌కు ఇప్పుడే ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుషుడని అలాంటి వ్యక్తి పేరును హెల్త్ వర్సిటీకి తొలగించడం దారుణమన్నారు. కుప్పంలో తమపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి జైలుకు పంపారని తాము హత్యలు చేసేవారమా కాదా అనేది ప్రజలకు తెలుసన్నారు. వైకాపా ప్రభుత్వంకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈకార్యక్రమాల్లో రాష్ట్ర నేతలు గాజుల ఖాదర్ బాషా, గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, సాంబశివం , డా|| వెంకటేష్, రాజ్‌కుమార్, సత్యేంద్రశేఖర్, శాంతారాం, మంజునాథ్, ఆర్ముగం, త్రిలోక్, డికెపల్లి మణి, రామచంద్ర, వల ్లప్ప, తెలుగుయువత అధ్యక్షుడు మణి,రాజగోపాల్, సుబ్బు, విభూషణ్, జయరాంనాయుడు,మురుగేష్, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, సెల్వరాజ్, జాకీర్, చలపతి, బగ్గిడి వెంకటేష్, మురళి, కాణిపాకం వెంకటేష్,లోకేష్, మణి, వసంతమ్మ, యశోదమ్మ, అనసూయ, చంద్రకళ, ఈశ్వర్, తిరుమగళ్, సతీష్, నరేష్, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం గోదావరిలో ఇద్దరు యువకుల గల్లంతు

### దుర్గమాత విగ్రహ నిమజ్జనంవేళ విషాదం

**మహదేవపూర్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ పూర్ మండలంలోని కాళేశ్వరంలో గల త్రివేణి సంగమ గోదావరి నదిలో ఇద్దరు యువకులు గల్లంతైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. హైదరాబాద్ రాం నగర్‌కు చెందిన వినోద్, పవన్‌లు దుర్గమాత నిమజ్జనం కోసం అందరితో వచ్చి త్రివేణి సంగమ గోదావరి నదిలో ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. సుదూర ప్రాంతమై హైదరాబాద్ రాంనగర్‌కు చెందిన జై దుర్గాభవాని కమిటీ వారు దుర్గమాత ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి కాళేశ్వరం తీసుకువచ్చారు. కాగా గోదావరిలో పుణ్యస్నానాలు చేస్తుండగా ప్రమావవాత్తు మునిగిపోయి విగత జీవులైన సంఘటన కాళేశ్వరంలో చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు గోదావరి ప్రాంతానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. కాళేశ్వరం పోలీసులు జాలరుతో గాలింపు చర్యలు చేపట్టగా కొండ్లకోయ వినోద్ కుమార్(19) మృతదేహం లభ్యం కాగా వెలికి తీశారు. బోర్ల పవన్(21) కోసం గాలింపు చర్యలు చేపట్టినా కానీ లభ్యం కాలేదు. చీకటి కావడంతో జాలరులు గాలింపు చర్యలను నిలిపవేశారు. పవన్ ఆచూకి కోసం నేడు ఉదయం మళ్లీ గాలింపు చర్యలు చేపడుతామని పోలీసులు తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోన్ రెడ్డి పరిశీలించారు. వినోద్ మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం మహదేవపూర్‌లోని సామాజిక ఆసుపత్రికి తరలించారు. దీంతో గోదావరి తీరం ఇద్దరు యువకుల సంఘటనతో శోకసంద్రంలో మునిగిపోయింది.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ప్రజలకు చిరకాలం గుర్తుండి పోయేది ప్రభుత్వాధికారులే- సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు చిరకాలం గుర్తి ్తండి పోయేది ప్రభుత్వాధికారులేనని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.శుక్రవారం 2021 బ్యాచ్‌కు చెందిన తొమ్మిది మందితో కూడిన ప్రొబిషనరీ ఐఎఎస్ బా ్యచ్ సీఎం జగన్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసారు.ఈ సందర్భంగా జగన్ ఈ స్థాయి వరకు చేరుకున్న వారిని అభినందించారు.తమ ప్రభుత్వం కుడా సామాన్య కుటుంబాలకు చెందిన విద్యార్థులను ఉన్నత స్థాయి ఉద్యో గాల్లో చూడాలనుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేలా పనిచేస్తూ ,సామాన్యుడికి సైతం అందుబాటులో ఉంటూ ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం విధానాల నిర్ణయాలను,పథకాలను రూపొందిస్తే వాటిని ప్రజలందరికి చేరువ చేసేలా పనిచేస్తూ, సామాన్యుడికిఅందుబాటులు ఉండాలన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
# వార్త
శనివారం 8 అక్టోబర్ 2022





## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జీవీఎంసీకి 4వ ర్యాంకు పట్ల సీఎం జగన్ అభినందనలు


### వచ్చే ఏడాది మొదటి స్థానం దక్కించుకోవాలని ఆకాంక్ష

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

స్వచ్ఛ సర్వేక్షణ్-22లో జీవీఎంసీకి నాల్గో ర్యాంకు లభించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులకు, పాలకవర్గం సభ్యులకు అభినందించారు. శుక్రవారం రాష్ట్ర మునిసిపల్ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంఎయూడీ ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, సీడీఎంఎ ప్రవీణ్‌కుమార్, ఎపీయూఎఫ్‌డిసి ఎండీ లక్ష్మీశ, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీదర్, కట్టమూరి సతీష్, అదనపు కమిషనర్ డాక్టర్ సన్యాసిరావు, సీఎంహెచ్ఓ డాక్టర్ శాస్త్రి బృందం ముఖ్యమంత్రిని కలిసి జీవీఎంసీకి లభించిన అవార్డును చూపించారు. జీవీఎంసీ మిగతా 11లో

## తల్లీ చెల్లి మాత్రమే కాదు, ప్రజలంతా మీ కుటుంబ సభ్యులేనని భావించాలి

### అది భారత్ జోడో యాత్ర అవుతుంది రాహుల్‌జీ
### పాఠశాలల్లో డిజిటల్ తరగతుల ఏర్పాటుకు సన్నాహాలు
### ప్రధాన తయారీ పరిశ్రమలకు ఏపీకి రావాలి
### సీమ పరిశ్రమలకు పుష్కలంగా నీరు
### ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 7,ప్రభాతవార్త

భారత్ జోడో యాత్ర సందర్భంగా కర్ణాటక మండ్య జిల్లా బెళ్లాలె గ్రామంలో తన తల్లి, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ షూలేసులు ఊడిపోతే కుమారుడు రాహుల్ గాంధీ వాటిని సరిచేయడం ఆసక్తికర వార్తగా మారిందని, సోనియా గాంధీ షూ లేసులు కట్టడానికి రాహుల్ మోకాళ్లపై కూర్చొని పని పూర్తి చేశారని రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ కమనీయ దృశ్యం చూపరులకు కన్నీళ్లు పెట్టించలేదు కానీ, లక్షలాది మంది మనస్సులకు హత్తుకుందని పత్రికలు తెలిపాయన్నారు. నిజమే, చాలా కాలంగా కోవిడ్ తదితర ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న సోనియా తన కోసం వందలాది కిలోమీటర్లు విమానంలో ప్రయాణించి వచ్చి పాదయాత్రలో మిగతా11లో



## ధాన్యం సేకరణలో రైతులకు లబ్ధి చేకూరాలి

### ఏ ఒక్కరైతు నష్టపోకూడదు-వే బ్రిడ్జిల ఏర్పాటుకు చర్యలు - రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వెంకటనాగేశ్వరరావు

ప్రభాతవార్త, విశాఖపట్నం

ధాన్యం సేకరణలో రైతులకు లబ్ధి చేకూరాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్ అరుణ్‌కుమార్, పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీరపాండ్యన్‌లతో కలిసి ఉత్తరాంధ్ర జిల్లాల పౌర సరఫరాలశాఖ, పౌర సరఫరాల సంస్థ లీగల్ మెట్రాలజీ, విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, మిల్లర్లకు సంబంధం లేకుండా రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణ చేయాలని చెప్పారు. మిల్లర్లు ధాన్యం సేకరణపై రైతులకు పలు కారణాలు చూపి ధరలు తగ్గించే అవకాశం ఉందన్నారు. రైతులకు నష్టం కలగకుండా మేలు జరగాలన్నది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆదేశాలు పక్కాగా అమలుచేయాలన్నారు. ధాన్యం సేకరణపై ఏ ఒక్కరూ అలసత్వం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల బోర్డర్ల నుంచి ఒక్క ధాన్యం గింజ తరలి రాకుండా పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మిల్లర్లకు సంబంధం లేకుండా రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు బాధ్యత అధికారులదేనన్నారు. మిల్లులను తరచూ ఇన్‌స్పెక్షన్ చేయాలని చెప్పారు. ప్రతి నెలా డిఎస్ఓ, డిఎం, లీగల్ మెట్రాలజీ అధికారులు ఎన్ని ఎన్‌స్పెక్షన్‌లు చేశారో ఆ వివరాలను కమిషనర్, ఎండిలకు పంపాలన్నారు. ప్రతినెలా బియ్యం సరఫరా చేసే వాహనాలు ఇంటింటికి వెళ్ళలేని పరిస్థితిలో సచివాలయం వద్ద మిగతా11లో

## మిల్లర్లకు సంబంధం లేకుండా ధాన్యం సేకరణ

### - రైతులకు గిట్టుబాటు ధర ఉండాలి
### - తిరుపతి, గుంటూరు, విశాఖపట్నంలో 447 కేసుల నమోదు
### : రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వెంకటనాగేశ్వరరావు



ప్రభాతవార్త, విశాఖపట్నం

మిల్లర్లకు సంబంధం లేకుండా ధాన్యం సేకరణకు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి వెంకటనాగేశ్వరరావు వెల్లడించారు. కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల డిఎస్ఓ, డిఎంలు, లీగల్ మెట్రాలజీ అధికారులతో ధాన్యం సేకరణ, విజిలెన్స్ అండ్ మోనిటరింగ్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించినట్టు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు నష్టం కలగకుండా చూడాలని ఆదేశించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన చోట్ల వే బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన స్పష్టం చేశారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఒక అధికారి రైస్ మిల్లల వద్ద ఉంటారన్నారు. రైతుకు గిట్టుబాటు ధరలు రావాలన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందన్నారు. శతశాతం రేషన్ పంపిణీ జరగాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఇంటింటికి తప్పని సరిగా వాహనాలు వెళ్ళాలన్నారు. తిరుపతి, గుంటూరు, విశాఖపట్నంలో పెట్రోల్ బంకులు తనిఖీచేసి 29 కేసులు, షాపింగ్ మాల్స్ తనిఖీ చేసి 309 కేసులు, ఎరువులు షాపుల తనిఖీ చేసి 89 కేసులు నమోదు చేసినట్టు వివరించారు. బంగారం షాపులు తనిఖీలు చేయనున్నట్టు చెప్పారు. సిఎం యాప్ డౌన్ లోడ్ చేసుకుంటే అందులో రేషన్ ధరలు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే నిత్యావసర వస్తువుల ధరలు తక్కువగా ఉంటున్నట్టు పేర్కొన్నారు. వినియోగదారులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అన్ని మాల్స్‌పైనా థియోటర్ల వద్ద మిగతా11లో

## గిరిజన ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దడానికి జగన్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది

### - డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు వెల్లడి

మాడుగుల, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం చింతలపూడి గ్రామ సచివాలయం పరిధిలో (రెండవ రోజు) చింతలపూడి వంతువానిపాలెం, కొత్తూరు, బోడి గురువు, నేరెళ్ళపూడి, కోరాడ గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో





నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గొని మంత్రి పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు చేశారు. ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న అనంతరం గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు, చేశామని, రోడ్ల నిర్మణాలు చేపట్టామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాలు అమలుపై ఆరా తీశారు. గిరిజన గ్రామాల్లో పర్యటించి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అరా తీసి మిగతా11లో

## దేవరాపల్లికి చెందిన మహిళలు, సంఘాల ఆద్వర్యంలో బహిరంగ ర్యాలీ

దేవరాపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మూడు రాజధానుల వికేంద్రీకరణకు మద్దతుగా ఉత్తరాంధ్రకు విశాఖపట్నం రాజధానిని సాధిద్దాం అనే నినాదంతో దేవరాపల్లిలో శుక్రవారం ఉదయం మహిళా సంఘాలు, వైసీపీ పార్టీ నాయకులు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులతో కలిసి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకు మద్ధతుగా బహిరంగ ర్యాలీ నిర్వహించారు.





## ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధిగా గాడు చిన్నికుమారి లక్ష్మి

### ప్రకటించిన టీడీపీ అధిష్టానం

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధిగా గాడు చిన్నికుమారి లక్ష్మిని టీడీపీ అధిష్టానం ప్రకటించింది. గాడు చిన్నికుమారి లక్ష్మి ప్రస్తుతం జీవీఎంసీ రెండో వార్డు కార్పొరేటర్‌గా కొనసాగుతున్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గాడు చిన్నికుమారి లక్ష్మిని ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినట్టు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, ఉత్తరాంధ్ర జిల్లాల మిగతా11లో

## అనకాపల్లి జిల్లా సమీక్షా మండలి మొదటి సమావేశంలో పాల్గొన్న బూడి ముత్యాలనాయుడు





అనకాపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా సమీక్షా మండలి మొదటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఇన్‌చార్జి మంత్రి పీడిక రాజన్న దొర, మంత్రి గుడివాడ అమర్నాథ్, విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా చైర్‌పర్సన్ జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైతు భరోసా కేంద్రాలు త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. పంట అందుబాటులోకి వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలి, రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యాచరణ చేయాలని అన్నారు. జిల్లా వైద్యాధికారులు విధిగా ప్రాధమిక మిగతా11లో

## వర్షాలు తగ్గిన వెంటనే రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి

### -రైతు భరోసా కేంద్రాలు, జగనన్న ఇళ్ల కాలనీల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలి
### -అనకాపల్లి జిల్లా తొలి డిఆర్‌సిలో మంత్రి అమర్నాథ్ అధికారులకు ఆదేశాలు



అనకాపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాగా ఏర్పాడిన తరువాత జిల్లా సమీక్షా మండలి తొలి సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రి పీడిక రాజన్నదొర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వివిధ శాఖలను చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ సంబంధించిన చర్చ జరిగినప్పుడు మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ అనకాపల్లి నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లో రోడ్లు చాలా దారుణంగా ఉన్నాయని మిగతా11లో

## వినియోగదారుల రక్షణ చట్టం బ్రోచర్ విడుదల



అల్లిపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

వినియోగదారుల రక్షణ చట్టం బ్రోచర్ విడుదల చేశారు. కలక్టరేట్ మేలుకో..హక్కులు తెలుసుకో అందరి చుట్టం ...వినియోగదారుల రక్షణ చట్టం-2019పై కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ ముద్రించిన బ్రోచర్ ను రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు శుక్రవారం కలెక్టరేట్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదు చెల్లించి వస్తువులు కొనుగోలు చేయడంలో సేవల్ని పొందడంలో మోసాలకు ఇబ్బందులకు గురయ్యే వినియోగదారులు వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా న్యాయం నష్టపరిహారం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో ప్రేమ పేరిట యువతికి గేలం

### - నకిలీ ఖాతాలు తెరచి న్యూడ్ చిత్రాలతో బెదిరింపులు - సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు - నిందితుడి అరెస్ట్ - రిమాండ్‌కు తరలింపు



(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

ఆన్‌లైన్‌లో ప్రేమ పేరిట ఓ యువతికి గేలం వేసి న్యూడ్ చిత్రాల ద్వారా బెదిరింపులకు పాల్పడిన నిందితుడ్ని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలిలా వున్నాయి. రాంనగర్‌కి చెందిన మిగతా11లో

## కుల వివక్ష చూపిస్తే సహించేది లేదు

### దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షిస్తాం -ఎస్సీకమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్

ప్రభాతవార్త, విశాఖపట్నం

కుల వివక్ష చూపిస్తే సహించేది లేదని, దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షిస్తామని ఎస్సి కమిషన్ మెంబరు చెల్లెం అనందప్రకాష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ అతిధి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీలకు రాజ్యాంగం నుంచి వచ్చే హక్కులను కాపాడతామని, అవి అమలవుతున్నదీ లేనిదీ పర్యవేక్షిస్తామన్నారు. అదేవిధంగా దళితులకు విద్య, వైద్యం, న్యాయం చేరువయ్యేలా కృషి చేస్తామన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్‌కు కేటాయించిన నిధుల కంటే అధనంగా ఎస్సీల అభ్యున్నతికి నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ బ్యాగ్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలలో దళితులకు, బడుగు, బలహీన వర్గాలకు అగ్రస్థానం లభిస్తున్నదన్నారు. ప్రభుత్వం అవినీతికి తావులేని పారదర్శకమైన పరిపాలన ప్రజలకు అందిస్తోందన్నారు. అందులో భాగంగానే సచివాలయాలలో యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించి ప్రజలకు పలు సేవలను చేరువ చేయడం జరిగిందన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాలకు



ఆరోగ్యశ్రీ ద్వారా అనేక వేల మందికి ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఎస్సీలపై దాడులు, వివక్షత చూపించిన వారిపై ఎస్సీ ఎమిషన్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటుందన్నారు.

## వివిధ ప్రాంతాల్లోని విజయదుర్గ అమ్మవారి ఉత్సవాలను తిలకించిన దామా

అల్లిపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

విజయదశమి నవరాత్రులు సందర్భంగా రాష్ట్ర అదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇన్‌చార్జి దామా సుబ్బారావు వివిధ ప్రాంతాల దుర్గామాతల మహోత్సవాలలో పాల్గొన్నారు. కూర్మన్నపాలెం, రాజీవ్‌నగర్, రాసాలమ్మ కాలనీలో జరుపుతున్న విజయదుర్గ అమ్మవారి ఉత్సవాలను తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధనలో పాల్గొన్నారు.





ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, చేగొండ శ్రీను పట్నాయక్, మేస్త్రి శ్రీను, యోహాన్, సుబ్బయ్య, రామునాయుడు, ఆర్మీరాజు, రెడ్డి వర్మ, ప్రసాదు, మూర్తి కాసిం, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ళపై పోలీసుల దాడి

**- 8 మంది వ్యక్తులపై కేసు నమోదు - పట్టుబడ్డవారిలో వైసీపీ నాయకులు**

**- ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్టు సమాచారం**

పాయకరావుపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని పిఎల్‌పురం జాతీయ రహదారి పక్కన గల ద్వారకాహోటల్‌లో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించి ఎనిమిది మందిని అదుపులోనికి తీసుకుని కేసు నమోదచేసారు. పేకాట ఆడిన వాళ్ళలో కొంతమంది వైసీపీ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్టు సమాచారం. పోలీసుల మీదవచ్చిన ఒత్తిడి మేరకు పట్టుకున్న ప్రముఖ వ్యక్తుల పేర్లు కేసు నమోదు చేయకుండా తప్పించినట్లు బొగట్టా. అదేవిధంగా పేకాటరాయుళ్ళకు అడ్డాగా నిలుస్తున్న ద్వారకా హోటల్ పేరును కూడా పోలీసులు పక్కన పెట్టి పిఎల్‌పురం చెరువు ప్రక్కన బహిరంగప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు పోలీసులు కేసును నమోదు చేయడం పట్ల తీవ్రవిమర్శలు ఎదుర్కొంటున్నారు. దాడిసమయంలో భోరున భారీవర్షం పడుతుండగా బహిరంగప్రదేశంలో పేకాట ఆడుతున్నట్టు పోలీసులు కేసును నమోదు చేయడం ఏమిటని పోలీసుల తీరును తప్పుపడుతున్నారు. దాడి జరిగిన సమయంలో సంఘటనా స్థలం వద్దఉన్నవారు అలాగే ద్వారకా లాడ్జిపేరును తప్పించడంపై పోలీసులు లాడ్జి యాజమాన్యంతో కుమ్మక్కయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా పేకాటరాయుళ్ళపై దాడి జరిగిన సమయంలో సుమారు 1లక్ష రుపాయలు పేకాటరాయుళ్ళ వద్దనుండి స్వాధీనంచేసుకున్నట్టు తెలిసింది. పోలీసులు కేవలం రూ5100 చూపిస్తున్నారు. పేకాటరాయుళ్ళకు ఇతరత్రా అశ్లీల కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్న ఈ లాడ్జి యాజమాన్యంపై పోలీసులు కేసు నమోదుచేయలని కేసు నమోదు చేయకుండా లాడ్జి యాజమాన్యంను తప్పించే ప్రయత్నంచేస్తే భవిష్యత్‌లో ఈ లాడ్జి పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యే అవకాశం ఉందని లాడ్జి పరిసర ప్రాంతవాసులు అంటున్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో ఆధార్ కేంద్రం

గోపాలపట్నం, అక్టోబరు 7, ప్రభాతవార్త

స్థానిక 30 పడకల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. నూతనంగా ఆధార్ పొందాలన్నా, ఆధార్‌లో వయస్సు, అడ్రసు తదితర మార్పులు చేయించుకోవాలన్నా కేంద్రంలో సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజల స్పందనను బట్టి ఆధార్ కేంద్రాన్ని కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఎగసిన 'కుల'సెగ - ఏజన్సీ ప్రశాంతతపై 'పొగ'

**పివిటిజి కులస్తుల నిరసన ఏమేరకు దారితీస్తుందో..?**



కొయ్యూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ప్రశాంతతకు మారుపేరైన ఏజెన్సీలో ఇప్పుడు కులసెగ రగిలి, పొగ కమ్ముతున్నట్టు కనపడుతోంది. ఇంతవరకు చింతపల్లిమండల ఎంపీపీగా పదవిలో పట్టిన పివిటిజి కులస్తులైన వంతలజా బూరావు అర్థాంతరంగా పదవివీచ్యుతుడు కావడం, దీనికి భగత కులస్తురాలైన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కారణ మంటూ తాజా మాజీ ఎంపిపి వంతలజా బూరావు ఆరోపించడంతోపాటు పివిటి జికులస్తులను రాజకీయంగా ఎదగనీయకుండా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పావులుకదుపుతోందంటూ బహిరంగంగానే విమర్శలు గుప్పించడం ఏజెన్సీలో చర్చనీయాంశంగా మారింది. ఇంతలోనే ఆగకుండా ఏకంగా శుక్రవారం చింతపల్లికేంద్రంగా పదకొండు మండలాలకు చెందిన పివిటిజి కులస్తులు పెద్దఎత్తున ర్యాలీచేపట్టి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం, ఈ విమర్శలను ఖండిస్తూ కొంతమంది భగత కులస్తులైన ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి మద్దతుగా నిలవడం ఆసక్తిగా మారింది. సాధారణంగా ఒకరాజకీయపార్టీనేతలపై ప్రత్యర్థి రాజకీయపార్టీనేతలు విమర్శలు గుప్పించడం పరిపాటే. ఈ విమర్శల ప్రభావం కొన్నాళ్లపాటు మాత్రమే ఉంటుంది. కాని ఏజెన్సీలో గిరిజన,గిరిజనేతర కులాలమధ్య చిచ్చుకూడా ఏర్పడిన విభేదాలుమాటు ఉంటుంది, గిరిజనతెగకు చెందిన ఒక కులంపై, మరొకకులంవారు ఇంతపెద్దఎత్తున విమర్శలను, ఆరోపణలకు దిగడం ఇదే తొలిసారి అని చెప్పవచ్చు. గతంలో చింతపల్లి అసెంబ్లీనియోజకవర్గంగా ఉన్నసమయంలో మాజీఎమ్మెల్యే దివంగత ఎంవివిసత్యనారాయణ నేతృత్వంలో భగతలను ఏర్పాటుగా, దివంగత మాజీఎమ్మెల్యే గొడ్డేటిదేముడు కొండదొరలను ఒకతాటిపైకి తీసుకువచ్చేందుకు, ఇక వాల్మీకికులస్తులను ఒకటాలలో నడిపించేందుకు మాజీమంత్రివర్యులు బాలరాజు ప్రయత్నాలుచేసినట్టు అప్పటిరాజకీయకోణంలో ప్రచారం సాగింది. అయితే తమ కులస్తులను ఒకతాటిపైకి తెచ్చేందుకు ఈ నేతలు ప్రయత్నించారు తప్ప, వేరే కులంపై ఆరోపణలు, విమర్శలుచేయక పోవడంతో అప్పట్లో గిరిజనకులాలమధ్య చిచ్చురేగలేదనేది మేధావుల అభిప్రాయం. కాని ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. తనపై కక్షతోనే ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ఎంపిపి పదవికి ఎసరుపెట్టిందని పివిటిజి కులస్తుడైన వంతలబూరావుగట్టిగా ఆరోపిస్తున్నా, ఏకంగా తన కులస్తులతో కలిసి ఆందోళనకు దిగారు. దీనికి ఆజ్యంపోసినట్టుగా ఎమ్మెల్యేకు మద్దతుగా ఆమె సామాజికవర్గానికి చెందిన కొందరునేతలు మాజీఎంపిపి బూరావు తీరును ఖండిస్తున్నారు. ఇందులో ఎవరిది తప్పు? ఎవరిది ఒప్పు? అన్నమాట ప్రక్కనబెడితే ఇక్కడ చెరోకవర్గానిది చెరోక కులంకావడంతోనే సమస్య మరింత జఠిలమైనట్లు కనబడుతోంది.ఈనేపద్యంలో ఇప్పటికే సోషల్‌మీడియా వేదికగా ఇరువర్గాలకు చెందిన అభిమానులు ఆరోపణ,ప్రత్యారోపణలకు దిగారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎంతవరకు దారితీస్తుందో? చెప్పలేము. ఈ సమస్య ఇంతటితో ఆగాలంటే ఇరువర్గాలు సంయమనం పాటించాల్సిన అవసరం ఉంది. దీనికై ఇరువర్గాలకుచెందిన కులపెద్దలు, గిరిజనమేధావులు, ఆదివాసీజెఏసినేతలు ప్రత్యేకచొరవ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఇంతకీ 'అక్షరభారత్' ప్రాజెక్టు ఉన్నట్టా? లేనట్టా?

**కానరాని పర్యవేక్షణలు, అయోమయంలో విలేజ్ కో-ఆర్డినేటర్లు**



కొయ్యూరు, అక్టోబర్7, ప్రభాతవార్త

గ్రామాల్లో నిరాక్ష్యరాసులకు అక్షరాభ్యాసం చేయించి తద్వారా గ్రామాల్లో శతశాతం అక్షరాస్యత సాధించాలన్న మహో న్నతలక్ష్యంతో ఎంతో ప్రతిష్టాత్మ ంగా చేపట్టిన 'అక్షరభ రత్-అక్షరవెలుగు' ప్రాజెక్టు ఇంతకీ ఉన్నట్టా? లేనట్టా?అంటూ ఈ ప్రాజెక్టుకు చెందిన పలువురు విలేజ్‌కోఆర్డినేటర్లు అయోమయం వ్యక్తంచేస్తున్నారు. మండలంలోని 33పం చాయితీల్లో ఈ ప్రాజెక్టుద్వారా అక్షరాభ్యాసం చేయించేందుకుగాను జనాభాప్రాతిపదికన పంచాయితీకి ఇకరు, ఇద్దరు చొప్పున విలేజ్‌కోఆర్డినేటర్ల నియామకానికి ఇంటర్వ్యూప్రక్రియ కూడా నిర్వహించడంతో పెద్దసంఖ్యలో నిరుద్యోగులు ఈ ఇంటర్వ్యూలో పాల్గొనడం జరిగింది. మొత్తంమీద ఎంపికకాబడిన వారికి నెలలతరువాత ధృవీకరణ పత్రాలు మంజూరుచేసిన ప్రాజెక్టు నిర్వాహకులు ఇంతవరకు గ్రామాల్లో ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చుతుందో?లేదో?నని కన్నెత్తి కూడా చూడలేదు. ఈ కార్యక్రమంపై పర్యవేక్షనలేకపోవడమేకాకుండా తమకు ఎటువంటి సూచనలు,సలహాలు లేకపోవడంతో ఇంతకీ ప్రాజెక్టు నడుస్తున్నట్టా?లేనట్టా?నంటూ కోఆర్డినేటర్లు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇంతవరకు గ్రామాల్లో అక్షరాభ్యాసానికి అవసరమైన సామాగ్రిని కూడా కోఆర్డినేటర్లకు ప్రాజెక్టుఅధికారులు మంజూరుచేయకపోవడం విశేషం. అయినా కోఆర్డినేటర్లు సొంతంగా సామాగ్రి ఏర్పాటుచేసుకుని కొన్నిగ్రామాల్లో అక్షరాభ్యాసం చేయిస్తు న్నప్పటికీ ఇటువంటి నేపధ్యంలో తమకు వేతనాలు మంజూరవుతాయో? లేదో నంటూ విలేజ్ కోఆర్టినేటర్లు సంశయం వ్యక్తంచేస్తున్నారు.

# మూడు రాజధానులకు మద్దతుగా నేడు వైసిపి బైకు ర్యాలీ



గొలగొండ అక్టోబర్7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మూడురాజదానులకు మద్దత్తుగా మండలంలో శనివారం బైకుర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ తెలిపారు. ఎఎల్ పురం నుండి చీడిగుమ్మల వరకు చేపట్టే బైకుర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే అన్ని గ్రామ పంచాయితీల నుండి అధికసంఖ్యలో రతలిరావాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ నిర్ణయంకు మద్దత్తుగా చేపట్టే ర్యాలీలో సర్పంచులు, ఎంపిటీసిలు, ప్రజాప్రతినిదులు, గ్రామాల నాయకులు పాల్గోవాలన్నారు. ఉదయం 9 గంటలకు ఎఎల్ పురంలో ప్రారంభమవుతుందిన ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకరగణేష్ హజరైన ప్రారంభిస్తారని అన్నారు.

# దాతలకు నిలయం శ్రీయెర్నిమాంబ దేవాలయం

**- భక్తులు సమర్పించే కానుకలు, వస్తువులు అంతా చట్టబద్ధమే... ఇఒ సురేష్‌బాబా**

జ్ఞానాపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త



జ్ఞానాపురం శ్రీ యెర్నిమాంబ ఆలయానికి భక్తులు తాకిడి పెరిగింది. ఇటీవల ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఇతర జిల్లాల నుంచి భారీగా భక్తు లు వస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులతో భక్తులు తపించి పోతు న్నారు. సంతానం, అనేక సమస్యలకు అమ్మవారు ఉపసమనం కల్పిస్తారన్న అపారనమ్మకంతో వస్తున్న భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చు కుంటున్నారు. ఈ మొక్కులు అనేక రకాలుగా దేవాలయానికి వస్తుం టాయి. భక్తులు నేరుగా హుండీలో వేయడం, ఎక్కువ మొత్తంలో వచ్చే సొమ్ములు, వస్తువులకు దేవాదాయశాఖ రసీదు అందజేస్తున్నారు. ఇటీ వల భక్తులు అమ్మవారికి సమర్పిస్తున్న కానుకలు పక్కదారి పడు తున్నట్టు సోషల్‌మీడియాలో కొంతమంది దుస్ప్రచారాన్ని చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. వేల రూపాయలు దేవాలయ సిబ్బంది కైంకర్యం చేస్తున్నారన్న అపవాదు దేవాలయంపై కొంతమంది పనిగట్టుకుని చేయడాన్ని దేవాదాయశాఖ సీరియస్‌గా పరిగణిస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో హాల్‌చల్ చేస్తున్న ఒక సంఘటనపై మర్రిపాలెంకు చెందిన జగదీశ్వరి స్పందిస్తూ ప్రభాతవార్తతో మాట్లాడారు. గత ఆదివారం తను కుటుంబంతో విశాఖ మర్రిపాలెం నుంచి శ్రీ యెర్నిమాంబ ఆలయానికి వచ్చినట్టు తెలిపారు. తాను అమ్మవారి ఆశీస్సులతో లబ్ది పొందినట్టు దేవాలయ అర్చకునికి తెలిపానన్నారు. దీనికి ప్రతిగా అమ్మవారికి ఉయ్యాల సమర్పించుకుంటానని దేవాలయ అర్చకునికి తెలపడం, ఆయన ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారితో సంప్రదించాలని తెలిపిన తర్వాత వారు ఇఒను సంప్రదించినట్టు తెలిపారు. తాము ఏబై వేలతో ఉయ్యాల రూపొందించాలని అనుకుంటున్నట్టు దీనిపై తాము సొంతంగా ఉయ్యాల నిర్మాణానికి సిద్ధమవుతున్నట్టు వారు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సంఘటనను కొంతమంది దేవాలయంలో ఉన్నవారు వక్రభాష్యం చేసి సోషల్‌మీడియాలో పెట్టి మా ప్రతిష్టతో పాటు అమ్మవారి ప్రతిష్టకు భంగం కలిగేలా చేయడంపై ఆమె విచారం వ్యక్తం చేశారు. దీనిపై తాము దేవాదాయశాఖతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలకు వెళ్ళనున్నట్టు జగదీశ్వరి కుమారుడు కిశోర్ తెలిపారు. అమ్మవారికి తాము ఏదైనా వస్తువు ఇవ్వాలని కోరడం ఎలా తప్పు అవుతుందని, తాము ఉయ్యాల ఎలా తయారు చేయాలనేదానిపై సంప్రదింపులు చేయడం ఎలా తప్పు అవుతుందని ఆయన ప్రశ్నిస్తున్నారు. దీనిపై శ్రీ యెరి ్నమాంబ ఆలయ అధికారి సురేష్‌బాబాను సంప్రదించగా ఒక మహిళ ఆమెకు అమ్మవారిపై అపారమైన భక్తిశ్రద్ధలతో ఉయ్యాల సమర్పించుకునేందుకు సిద్ధమయ్యారన్నారు. దీనికి అవసరమైన నమూనా కోసం దేవాలయాన్ని సంప్రదించగా ఉయ్యాల కొలతలు, ఇతర వివరాలు తన సిబ్బంది అందజేశారన్నారు. ఇంకేమైనా అనుమానాలుంటే దేవాలయానికి దాతగా ఉన్న ఆమెను కనుక్కోవచ్చన్నారు. దేవాలయంలో భక్తులు సమర్పించిన కానుకలు హుండీలోనే వేయించే ఏర్పాట్లు ఉన్నాయన్నారు. అమ్మవారికి అందజేసిన వస్తువులకు దేవదాయశాఖ రసీదులు అందజేస్తుందన్నారు. భారీ నగదును అమ్మవారికి సమర్పించాలనుకునే భక్తులు దేవాలయ ఎగ్జిక్యూటివ్ అధికారి, జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌లను నేరుగా కలిసి రసీదు తీసుకుని అందజేయాలని కోరారు. దేవాలయ సిబ్బంది, పూజారులు ఎలాంటి నగదు, వస్తువులు కోరడం జరగదన్నారు. దేవాలయంలో నిత్యం పర్యవేక్షణ ఉంటుందన్నారు. తనకు ఇటీవల కొన్ని దేవాలయాల్లో అదనపు భాధ్యతలు ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయి ఇఒగా శ్రీ యెర్నిమాంబ దేవాలయంలోనే ఉంటున్నట్టు ఆయన తెలిపారు. దేవాలయంలో నిబంధనల మేరకు అన్నీ జరుగుతున్నా కొంతమంది చేస్తున్న తప్పుడు ఆరోపణలతో దేవాలయ ప్రతిష్ట మసకబారే ప్రమాదం ఉందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. దేవాలయాన్ని ఉదయం 5.30 గంటలకు తెరిచి మధ్యాహ్నం సుమారు 12.30 గంటలకు మూత పడుతుందన్నారు. తిరిగి 5 గంటలకు తెరిచి రాత్రి 7.30 గంటలకు మూయబడుతుందన్నారు. ఎంతోకాలంగా ఉన్న ఈ సమయంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని ఇఒ తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గుర్తించి దేవాలయ పని వేళల్లో అమ్మవారి దర్శనాలు చేసుకుని తరించాలన్నారు. ఇదిలా ఉండగా దేవాలయంపై తప్పుడు ఆరోపణలు చేయకుండా దేవదాయశాఖ కఠినమైన వైఖరిని ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. దేవాలయంలో కొంతమంది సిబ్బంది ఆలయ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా చేయడాన్ని దేవదాయశాఖ ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణించాల్సిన అవసరం ఉంది.

# పైలా నాగేశ్వరరావు ఇకలేరు

**తెదేపా నాయకులు, కార్యకర్తల అశ్రునివాళులతో అంత్యక్రియలు**

ఆరిలోవ, అక్టోబర్ 7, ప్రభాతవార్త







తెలుగుదేశం పార్టీ వ్యవస్థక కార్యకర్త, రాష్ట్ర వయోవృద్దుల, దివ్యా ంగులకార్పొరేషన్ డైరెక్టర్, మూడో వార్డు జన్మభూమి కమిటీ మెంబర్ పైలా నాగేశ్వరరావు(74) తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం కాలం నుంచి నిస్వార్థమైన సేవలు అందించి అందరికీఆదర్శనీయంగా నిలిచిన వ్యక్తి. ఆయన రాజకీయాల్లోనే కాక అరుణ్‌కిరణ్ పేరుతో ఎన్నో కవితలుతో పాటు చీకటి, కథనగరం, సగటు చంద్రుడు, సన్నాయి పాట తదితర పుస్తకాలు రచించారు. మహాకవి శ్రీశ్రీ, చలం, చాగంటి సోమయాజులు లాంటి మహానీయులతో ఎన్నో సభల్లో నాగేశ్వరరావు పాల్గొన్నారు. గత కొంతకాలంగా శ్వాసకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ శుక్రవారం సుందర్‌నగర్‌లో ఆయన స్వగృహం నందు తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, బుడుమూరి గోవింద్, ఒమ్మి పోలరావు, మూది అప్పారావు, కృష్ణంరాజు, గాడి సత్యం, మగడ రాజారావు, బాదరు బాలరాజుతో పాటు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొని అంతిమ సంస్కరణ కార్యక్రమాన్ని పూర్తి చేసి నివాళులర్పించారు.

# వర్షాలకు నేలమట్టమైన పెంకుటిల్లు



గొలుగొండ అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలో పాతకృ ష్ణాదేవి పేట గ్రామంలో వర్షాలకు నేటమట్టమైన పెంకు టిల్లు. క్రమం తప్ప కుండా కురు స్తున్న వర్షాలకు గ్రామానికి చెందిన వజ్రపు కన్నయ్యమ్మ వృద్ధిరాలి పెంకు టిల్లు నేలకూలింది. గురువారం రాత్రి సమ యంలో ఇల్లు కూలడంతో ఏటువంటి ప్రమాదం సంబవించలేదు. అలాగే వృద్ధురాలు నిద్రి స్తున్న సమయంలో ఇలా అకస్మాత్‌గా కూల డంతో అందోళనకు గురైయింది. ఏటువంటి ప్రమాదం జరగక పోవడంలో ఏఉపిరీ పీల్చుకున్న ఆమె ఆదుకోవాలని అధికారులను కోరుతుంది. ఉన్న నీడి ఇలా కూలిపోవడంతో తానకు ఉండేందకు నీడలేదని ప్రభుత్వమే సాయం అందించాలని కోరుతుంది

# అల్లూరి పార్కు పరిచారికులకు అవుట్‌సోర్సుగా నియామకం



గొలుగొండ అక్టోబర్ 7, ప్రభాతవార్త

అల్లూరి పార్కులో ఏన్నో ఏళ్లగా పరిచారికులుగా పనిచేస్తున్న ముగ్గరికి అవుట్‌సోర్సుగా నియ మిస్తు నియామక పత్రాలను ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. అల్లూరి జయంతి వేడుకల్లో పాల్గొన్న రాజన్నదొర ఇచ్చిన మాటను నిబెట్టుకు న్నారు. ఏళ్ళ తరబడి పార్కులో సంరక్షకులుగా ఉంటూ అరాకొర వేతనాలతో పనిచేసిన ముగ్గురు లగుడు చినబాబు, ఏత్తుల నాగమణి, అర్గుల ఎల్లమ్మలకు నియామక పప్రతాలను అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాద్,ప్రభుత్వ విఫ్ కరణం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపి తస్యవతి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ సమక్షంలో వీరికి పత్రాలు అందజేశారు. ముగ్గరికి టిసిఆర్ డిపార్టుమెంట్ ద్వారా అందించారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి

**పార్టీ బలోపేతానికి కృషి చేయండి : మాజీ ఎంపి కొత్తపల్లి గీత**



అరకులోయ, అక్టోబర్ 7, ప్రభాతవార్త

భవిష్యత్ లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అరకు పార్లమెంట్ స్థానం బిజెపి కైవసం చేసుకొనేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎంపి కొత్తపల్లి గీత అన్నారు. శుక్రవారం అరకులోయ మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు స్వాభి రామ్‌చంద్ర ఆద్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు అధ్యక్షతన పాడేరు, అరకులోయ నియోజకవర్గాల ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న మాజీ ఎంపి కొత్తపల్లి గీత మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి, భవిష్యత్ విజయాలకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అరకు పార్లమెంట్ లో బిజెపి జెండా ఎగరాలన్నారు. అలాగే భవిష్యత్ లో జరిగే అన్ని ఎన్నికల్లో కూడా బిజెపి సత్తా చాటేలా ఇప్పటి నుండే పనిచేయాలని చెప్పారు. ప్రజా సమస్యలపై బిజెపి నిరంతరం పోరాడుతుందని, ఆ దిశగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపు నిచ్చారు. రాష్టంలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను బిజెపి రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమె ్మల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం సాదిస్తుందని ఆమె అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు కొరకు అరకు అసెంబ్లీ ఇన్‌చార్జి బిసాయి మూర్తి ని, పాడేరు అసెంబ్లీ ఇన్‌చార్జి గా కూడా కృష్ణారావు ని నియమించినట్లు ఆమె ఈ సందర్భంగా తెలియజేసారు. అనంతరం 11 మండలాలకు చెందిన ఇన్‌చార్జిలును కొత్తపల్లి గీత, పాంగి రాజారావులు నియమించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఇంచార్జి పరశు రామరాజు, రాష్ట్ర కార్యదర్శి మతం శాంత కుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి కురుస రాజారావు, 11 మండలాల అధ్యక్షులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# అరకు ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలోకి భారీ చేరికలు



అరకులోయ, అక్టోబర్ 7, ప్రభాతవార్త

అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ సమక్షంలో శుక్రవారం మండలానికి చెందిన సుమారు 50 మంది పైగా ఇతర పార్టీలకు చెందిన నాయకులు వైసీపీ లోకి చేరారు. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైసీపీ లో చేరిన నాయకులు మాట్లాడుతూ రా ష్ట ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్టం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, అలాగే అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ పాలనతో అరకులోయ నియోజకవర్గం లోని గిరిజన గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. దీంతో తామంతా ప్రజల వైసీపీ హయంలోనే మంచి జరుగుతుందని బావించి పార్టీలోకి చేరామని స్పష్టం చేసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మునపెన్నడూ లేని విధంగా జరుగుతుందని ఈ సందర్భంగా వారు చెప్పారు. కాగా వైసీపీ లో చేరిన వారిలో మండలంలోని మాడగడ, పద్మాపురం, పెదలబుడు మేజర్ పంచాయతీలకు చెందిన టీడీపీ, ఇతర పార్టీలు చెందిన వారు ఉన్నట్లు వైసీపీ నాయకులు విలేకరులకు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న బైరవుడు, జియన్న

ఆరిలోవ, అక్టోబర్ 7, ప్రభాతవార్త



రామకృష్ణాపురం బిఆర్‌టిఎస్ రోడ్డులో ఈ నెల 3వ తేదిన టెంపో వ్యాన్, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఆటో డ్రైవరుతో పాటు ఇద్దరు దంపతులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో నాలుగు తులాలబంగారు ఆభరణం రామకృష్ణాపురం గ్రామ అధ్య క్షులు డోల బైరవుడు, మాజీ కార్యదర్శి జియన్నకు దొరకడంతో పోలీసులకు సమాచారం అందించి రోడ్డు ప్రమాదం బారిన పడిన వారికి కుటుంబసభ్యులకు విషయం తెలియజేశారు. దొరికిన ఆభరణాన్ని శుక్రవారం ప్రమాదంలో మృతిచెందిన దంపతుల యొక్క ఇద్దరు కుమారులతో పాటు అల్లుడు తేజశ్వరరావును పిలిపించి టీడీపీ వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మరావు సమక్షంలో బంగారు ఆభరణాన్నిఅందజేసి నిజాయితీనీ చాటుకున్నారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు బైరవుడికి, జియ్యానకుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాలనీలను ముంచెత్తుతున్న వర్షం

**ఇళ్ళలోకి చేరిన వర్షం నీరుతో అవస్థలు**



గొలుగొండ అక్టోబర్ 7, ప్రభాతవార్త

భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. కాలనీల్లో ఇళ్లల్లోకి చేరుతున్న వర్షంనీరుతో అవస్థలు పడుతున్న కాలనీ వాసులు. ఎఎల్ పురం మేజర్ పంచాయితీలో బిసీ కాలనీలో చిన్న వర్షం పడినా ఇళ్లలోకి నీరు చేరి అవస్థలు పడతారు. భారీ వర్షాలలో వస్తున్న నీరు ఇళ్లలోకి చేరుతుంది.ధీంతో కాలనీ నివాసులు ఏమిచేయాలో పాలుపోక అవస్థలు పడుతూ నీరును బైటకు తోడే ప్రయత్నం చేస్తున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో గ్రామానికి అనుకోని ఉన్న కాలనీలు పూర్తిగా వర్షం నీరు చేరుతుంది. పూర్తి స్థాయిలో కాల్వలు ఉండటే ఇటువంటి ఇబ్బందులు ఉండేవి కావని స్థానికులు చెబుతున్నారు. శుక్రవారం కురిసిన వర్షానికి కాలనీలో చేరిన నీటిని సరిశీలించిన కార్యదర్శి శ్రీనివాస్. చాలా ఇల్లు అవర్ణలో చేరిన నీరు ఇంటిలోకి ప్రవహిస్తుంది. సరైన పకిష్కారం కోసం ఏనాటి నండో ఏదురు చూస్తున్నారు. ఇలా వర్షాలు వచ్చిన సమయంలోనే అలోచనలు చేస్తున్నారు. కానీ బిసీ కాలనీ పరిస్థితి మారుడం లేదు. ప్రతీ సారి ఇబ్బందులు,నష్టాలు కల్గుతూనే ఉన్నా చేసేది లేక కాలం నెట్టుకోస్తున్నారు.

# రామాలయానికి వెండి వస్తువులు బహుకరించిన ఎస్టీబీఎల్ ప్రతినిధులు





గాజువాక, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ఎస్టీబీఎల్ ప్రోజెక్ట్సు వారి ఎస్ఆర్ గార్డెన్స్‌లోని నూతన రామాలయానికి ఎస్టీబీఎల్ అధినేత గుత్తికొండ బాలాజీ ఆర్ధిక సాయంతో వెండి పాదుకలు, హస్తాలు, కిరీటాలతో పాటు ఇతర వెండి వస్తువులను అందజేశారు. ఈ వస్తువులను గేదెల మహేష్, ఎస్టీబీఎల్ ఫైనాన్స్ మేనేజర్ పి.రాజేష్, వెంకటేశ్, అనిల్, ఆలయ అధ్యక్షుడు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరుతో ఆధార్ అనుసంధానం చేసుకోండి



నక్కపల్లి,అక్టోబర్7,ప్రభాతవార్త

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నర్సీపట్నం డివిజన్ పరిధిలో ఉన్న మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటర్లు ఆధార్‌ను అనుసం ధానం చేసుకోవాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి శుక్రవారం తెలిపారు. ఇందుకోసం 9వ తేదీ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. వీరితోపాటు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి, చేర్పులు, మార్పులుకు కూడా ఈ ప్రత్యేక కార్యక్రమం ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల డి.టి తాతాచార్యులు పర్యవేక్షణలో బిఎల్‌ఓలు, విఆర్వోలు సహకరించాలని సూచించారు.

# నాణ్యతతో కూడిన సేవలు అందించడమే

## గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లక్ష్యం

### - 44వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

అల్లిపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వ వార్డు న్యూ వెంకటేశ్వర కాలనీ సచివాలయం అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, 44వ వార్డు కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావుతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గతంలో రాజకీయ నాయకులను చూసాము కేవలం రాజకీయాలు కోసం, స్వార్ధం కోసం రాజకీయాలు చేస్తే ఈయన పూర్తిగా సంపూర్ణ మనసుతో ప్రజలకు మంచి చేయాలని దృఢ సంకల్పంతో ఆయనకు ఉన్న సమయాన్ని మొత్తం కూడా ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం వెచ్చిస్తున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జోనల్ కమిషన్ ఆర్ జివి క్రిష్ట, కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, వార్డు అధ్యక్షులు నీలి రవి కెపి రత్నాకర్ డైరెక్టర్లు రాయుడు శ్రీను, జోన్-4 ఏపిడి పద్మావతి, 44వ వార్డు నాయకులు బాణాల తరుణ్, హీబీబ్, సీతారాములు కాయల రామారావు, యం గోపి పి.గోపి, యం ప్రసాద్, పద్మా, లక్ష్మీ, జాన్సీ, క్రిష్టవేణి, సీనియర్ నాయకులు, హరిపట్నాయక్ వసంతల అప్పారావు, బి గోవింద్, షేక్ బాబ్జి, జక్కంపూడి సత్యనారాయణ, వై వి యన్ రాజు, రాఘవులు, సునీల్, కోడూరి సుశీల, రమణమ్మ, పావని, నేపాల్ శ్రీను, సచివాలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో మహాఅన్నదానం

ఆరిలోవ, అక్టోబర్ 7, ప్రభాతవార్త



విజయ దుర్గాదేవి శరన్నవ రాత్రుల మహోత్సవాలు పురస్కరించుకొని స్థానిక 13వ వార్డు పరిధిలోగల ఎస్‌కెఎంఎల్ నగర్‌లో శుక్రవారం మహిళ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మలతో పాటు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం వాళ్ళు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించి భక్తులకు ప్రసాదం అందజేశారు. అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఉద్యోగులకు కమిషనర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు శుక్రవారం మెడికవర్ ఆస్పత్రి 'ఉచిత వైద్య పరీక్షలు' నిర్వహించారు. జీవీఎంసీ అదనపు కమిషనర్లు ఏవీ రమణి, ఎస్ఎస్ వర్మలు ప్రధాన కార్యాలయంలోని ఉద్యోగులకు దగ్గరుండి వైద్య పరీక్షలు నిర్వహణ ఏర్పాట్లు చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది ఉద్యోగులకు బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించారని అధికారులు వివరించారు. ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన నేపథ్యంలో జీవీఎంసీ కమిషనర్ రాజాబాబుకు మెడికవర్ ఆస్పత్రి యాజమాన్యానికి, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి వైద్యశిబిరాలు ప్రధాన కార్యాలయంతోపాటు అన్ని జోనల్ కార్యాలయాల్లో ప్రతి నెలా ఏర్పాటు చేయాలని ఉద్యోగులు అధికారులను కోరారు.

# వ్యాపారస్తులకు అండగా ఉంటాం

అనకాపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ ఆధ్వర్యంలో అనకాపల్లి వ్యాపారస్తులలో చైతన్యం కలిగించడానికి ఈ వైసీపీ ప్రభుత్వం పెంచిన పన్నులను మరియు చేస్తున్న అరాచకాలనీ దౌర్జన్యాలని వివరించడానికి త్వరలో అనకాపల్లి జిల్లాలో ఉన్న వాణిజ్య విభాగ ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి తరువాత వ్యాపారస్తులకు దీనిపై అవగాహన కల్పించుటకు ప్రతి వ్యాపార సంస్థను త్వరలో కలవడం జరుగుతుంది ఈనాటి సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగ జనరల్ సెక్రటరీ గుమ్మడి వెంకట గురుప్రసాదరావు, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్, రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీబండ్ల కోటేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి సూరే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దుబచర్లలో పాస్టర్స్ ఆధ్వర్యంలో క్రైస్తవ ఆత్మీయ సభ

అల్లిపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



నల్లజర్ల మండలం దుబచర్లలోని ఎస్కోలు ప్రార్థనా మందిరంలో నల్లజర్ల యునైటెడ్ పాస్టర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రైస్తవ ఆత్మీయ సభలో ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ పాల్గొనడం జరిగింది. ఈసభకు అధ్యక్షత వహించిన తాడేపల్లి గూడెం పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెవరెండ్ జ్యోతి ఆనంద్ మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యల పట్ల జాన్‌వెస్లీ చూపిస్తున్న చిత్తశుద్ధిని ప్రశంసించారు. అనంతరం సభ్యులందరూ జాన్‌వెస్లీని సత్కరించారు. జాన్‌వెస్లీ మాట్లాడుతూ ముందుగా క్రైస్తవులందరూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. నల్లజర్ల మండలంలోని క్రైస్తవులందరూ ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి క్రైస్తవుల పట్ల చేస్తున్న కార్యక్రమాలను సభ్యులకు జాన్‌వెస్లీ వివరించడం జరిగింది. ఇప్పటికే సంఘ కాపరుల గౌరవ వేతనం అందరి ఖాతాల్లోకి జమచేయడం జరుగుతుందన్నారు. లేని పక్షంలో మరదల దరఖాస్తు చేసుకునేందుకు అవకాశాన్ని ముఖ్యమంత్రి పొడిగించారని అందువల్ల అర్హులైన ప్రతి క్కరు కూడా దరఖాస్తు చేసుకోవానలి కోరారు. ఇక్కడ బరియల్ గ్రౌండ్ విషయమై స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి ఈ విషయం సానుకూలంగా జరిగే విధంగా తన వంతు కృషి చేస్తానని చెప్పాడం జరిగింది. ఇప్పటికే యాభై వేల మంది లబ్దిదారులుగా లబ్ధిపొందడం జరిగిందని చెప్పారు. పేద క్రైస్తవులకు కళ్యాణమస్తు పథకాన్ని మొన్ననే ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా జగనన్న విదేశీ విద్యా దీవెన పథకాన్ని కూడా అర్హులైన వారందరూ అందుకోవాని చెప్పాడం జరిగింది. రాబోయే స్వార్వత్రిక ఎన్నికలలో క్రైస్తవులందరూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాద్యత క్రైస్తవులపై అందరి మీద ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రైస్టవ మత పెద్దలు, క్రైస్తవ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో క్రైస్టవులు పాల్గొనడం జరిగింది.

# బనేగా స్వాస్త్ ఇండియా లైవ్ టెలీథాస్

ప్రభాతవార్త, విశాఖపట్నం

పరిశుభ్రత ఆరోగ్యాలను ప్రోత్సహించడానికి 8 సంవత్సరాల క్రితం మొదటిసారి బనేగా స్వచ్ ఇండియా ఆరంభమైన ఇది కాంపైన్ బనేగా స్వాస్త్ ఇండియాగా పరివర్తనం చెందింది. సీజన్ 9 ఇతివృత్తం లక్ష్య సంపూర్ణ స్వాస్థ్య కా (ఆరోగ్యం యొక్క సంపూర్ణ లక్ష్యం) ప్రతీ ఒక్కరి యొక్క నేపద్యాలతో సంబంధం లేకుండా సమగ్రమైన మంచి ఆరోగ్యంపై దృష్టి కేంద్రీకరిస్తుంది. పరిశుభ్రత ఆరోగ్యాలు, పరస్పర సంబందాన్ని కలిగి ఉన్నాయనే గాంధీ ప్రకటనను ముందుకు తీసకువెళ్ళింది. ఇటీవలె నిర్వహించిన 12 గంటల లైవ్ టెలీథాస్ కార్యక్రమానికి పలువురు ప్రముఖుల హాజరయ్యారు. డెట్టాల్ బనేగా స్వాస్త్ ఇండియా వేదిక మార్పు కలిగించడానికి మంచి అవకాశాన్ని ఇస్తుందని రెకిట్ డైరక్టర్ రవి భట్నాగర్ తెలిపారు. అనారోగ్యాన్ని నయం చేయడమే కాకుండా నివారించే అవసరాన్ని కార్యక్రమం ప్రదానాశంగా చూపించింది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## మంత్రి అమర్నాథ్ వెల్లడి

అనకాపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి అమర్నాథ్ పిలుపునిచ్చారు. అనకాపల్లి ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అధ్యక్షతన ఐదవ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఐటీ శాఖ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు భీశెట్టి వెంకటసత్యవతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ భీశెట్టి వరాహసత్యవతి, వైస్ ఎంపీపీలు ఎంపిటీసీలు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పలక యశోద, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయితీరాజ్ డిఈ వేణుగోపాల్, ఈవోపీఆర్డి ధర్మారావు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే నూతన విద్యా విధానం

## గీతంలో హైదరాబాద్ వర్సిటీ వైస్ ఛాన్సలర్

రుషికొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త



నూతన విద్యావిధానం (ఎన్.ఇ.పి) దేశ విద్యారంగంలో గణనీయమైన మార్పులు తీసుకువస్తుందని అయితే అధ్యాపకులు, విద్యార్థుల సమిష్టి కృషి ద్వారానే దాని విజయం ఆధారపడి ఉందని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి జె రావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రాచీన భారతావని ప్రపంచానికి విజ్ఞాన కేంద్రంగా ఉండేదని అయితే సరైన విద్యావిధానం లేకపోవడం వల్ల భారతదేశం నుంచి నోబుల్ బహుమతి స్థాంకు శాస్త్రవేత్తలను సాంకేతిక నిపుణులను అందించడంలో వెనుకపడ్డామన్నారు. లోతైన ఆలోచన విధానాలు ఖగోళ, వైద్య శాస్త్రాలు, తత్వ శాస్త్రం భారతీయుల స్వంతమని ఐతే సరైన విధంగా వాటిని గ్రంధ రూపంలో భద్రపరచక పోవడం వల్ల ఇతర దేశాలను అనుకరించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నూతన విద్యావిధానం, ఈ లోపాలను సవరిస్తూ ప్రాక్టికల్ శిక్షణ, నైపుణ్యాల పెంపు స్వయం ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. అధ్యాపకులు నిరంతర విద్యార్థులుగా మారాలని విద్యార్థులు నూతన నైపుణ్యాలను పెంచుకునే క్రమంలో తమకు తాము గురువుగా మార్చుకోవాలని సూచించారు. నూతన విద్యా విధానం ద్వారా భవిష్యత్‌లో ప్రపంచానికి అవసరమైన మేదో శక్తిని మానవ వనరులను అందించగలమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం అధ్యక్షత వహించగా అకడమిక ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, రిజిస్ట్రార్ డాక్టర్ డి గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్ ఇండియా గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో 9 రేట్లు అమ్మకాలు

అల్లిపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త




సెప్టెంబర్ 22 నుంచి ఆరంభమైన అమెజాన్ ఇండియా గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌లో మొదటి 36 గంటల్లో సాధారణం కంటే 9 రేట్ల అధికంగా ఎలక్ట్రానిక్ వస్తువలు అమ్మకం జరిగిదని ఆమెజన్ ఇండియా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ పర్సనల్ కంప్యూటింగ్ డైరెక్టర్ అక్షయ అహూజా తెలిపారు. శుక్రవారం ఓ హోటల్లో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని రీతిలో రికార్డు స్థాయిలో అమెజాన్లక్ల ఈ పండుగ సీజన్లో అమ్మకాలు జరిగాయని పేర్కొన్నారు. దాదాపు రెండు వేల నూతన వస్తువులను అనగా ఫైజ్ జి స్మార్ట్ ఫోన్లు ఆదళునిక బిజినెస్ మరియు గేమింగ్ లాప్ టాప్‌లు, కెమెరాలు, టాబ్లెట్లు భూటూత్ స్పీకర్లు, స్మార్ట్ వాజీలు కంపెనీలకు సంబంధించి కొత్త ఉత్తత్తులు ఈ పండుగ సీజన్లో ఆవిష్కరించబడ్డాయి అని తెలిపారు. అన్ని వస్తువుల పైన రికార్డు స్థాయిలో డిస్కౌంట్లు అందించడంతో పాటు సకాలంలో వినియోగదారునికి అందేవిధంగా త్వరితగతిన డెలివరీ విధానం ద్వారా ఈ రికార్డు అమ్మకాలు జరిగాయన్నారు. సాధారణ రోజుల్లో జరిగే అమ్మకాలతో పోలిస్తే ఎనిమిది రెట్లు అన్ని రకాల ఉత్పత్తులు ప్రత్యేకించి ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు 9రెట్లు అధికంగా అమ్ముడయినట్లు గుర్తించామన్నారు. ఏపీ వినియోగదారుల ప్రాధ్యాన్త ఇచ్చిన బ్రాండ్లలో ల్యాప్‌టాప్‌లు అనేక రకాలు బ్రాండ్స్ వున్నాయన్నారు. ద్వితీయ శ్రేణి నగరాలలో పెరిగిన ఆన్లైన్ అమ్మకాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ ద్వారా అమ్మకాల్లో 75శాతం జిగాయి వఅని అమెజాన్ ఇండియా కన్స్యూమర్ డైరెక్టర్ అక్షమ అహుజా తెలిపారు. ఆన్లైన్ అమ్మకాల విషయంలో ఆయన మాట్లాడుతూ అమెజాన్ ప్రకటించిన గ్రేట్ ఇండియాన్ ఫెస్టివల్లో అధికంగా ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రయం జరిగినట్లు తమ పరిశోధనలో వెల్లడైందని వివరించారు.

# శ్రీ విజయదుర్గదేవి అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నసమారాధన

గాజువాక, అక్టోబర్ 7, ప్రభాతవార్త



జీవీఎంసీ 60వ వార్డు అశోక్‌నగర్‌లో శ్రీశ్రీశ్రీ విజయదుర్గ దేవి అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గా నవరాత్రి మహోత్సవాలు దిగ్విజయంగా కొనసాగు తున్నాయి. నిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగు తున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం మహా అన్నసమారాధన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ నగర వైకాపా ప్రధాన కార్యదర్శి, 60వ వార్డు గౌరీ సేవా సంఘం అధ్యక్షులు శరగడం పత్నీరావు పాల్గొని ముందుగా అమ్మవారిని దర్శించుకొని అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అంతా ఎంతో భక్తి భావతో పశ్చిమనియోజకవర్గంలో పలుచోట్ల దుర్గానవరాత్రి ఉత్సవాలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు ఆర్.బాబూరావు, ఎస్.రాము, పి.నాని, ఎస్.రాజారావు, పి.శ్రీను, ఆర్.కృష్ణ, బి.సుధీర్, పి.లక్ష్మణ్‌రావు, భరద్వాజ్, శివ, సతీష్, భవానీ భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రారంభించిన జిల్లా ఇంచార్జి కోడూరు లక్ష్మీనారాయణ

గాజువాక, అక్టోబర్ 7, ప్రభాతవార్త



గాజువాక పాత కర్ణవానిపాలెం బీజెపి పార్టీ కార్యాలయంలో ఉత ఆరంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు అధక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా విశాక పార్లమెంటు జిల్లా ఇంచార్జి కోడూరు లక్ష్మీ నారాయణ గౌరవ అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజెపి తరుపున పోటీ చేస్తున్న అభ్యర్ది పీవీఎన్ మాదవ్‌ను గెలిపించాల్సిన బాధ్యత అందిరిపైనా ఉందని అన్నారు. చదువుకున్న యువతలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. యువతే దేశానికి వెన్నెముఖ అన్నారు. సమర్ధులను ఎన్నుకోవడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రగతి సాధ్యమవుతుంది అన్నారు. కార్యక్రమంలో పోలిమేర శ్రీను, కృష్ణంరాజు, డాక్టర్ శేషుప్రసాద్, బాటా శ్రీను, గోలి శంకర్‌రావు, శశిదరన్ పిళ్లై, బొండా యల్లాజీరావు, భువనేశ్వరి శ్రీదేవి పావని, గీతాసింగ్, శిరీష, భారతి, రమణ, నాగేశ్వరరావు, తాతారావు, ముసలయ్య, అప్పలరాజు, శ్రీరాంమూర్తి, ప్రసాద్‌శర్మ, ఈశ్వరరావు, రమణారావు, సత్తిబాబు, రాంబాబు, చందు, సూరిబాబు, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సాఆర్ ట్రేడ్ యూనియన్ కార్మికుల ఉదారత

గాజువాక, అక్టోబర్7, ప్రభాతవార్త



జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీ కాలనీలో నివాసం ఉంటున్న దేబార్కి రాంప్రసాద్(పండు) అనే యువకునికి ఈ నెల 1వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో చేయి విరిగిపోవడంతో మూడు ఆపరేషన్లు చేయాలని వైద్యులు సూచించారు. ఆ యువకుని ఆర్ధిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడంతో ఆపరేషన్ చేయించుకునేందుకు కూడా నగదు లేక తీవ్ర ఇబ్బందులుపడుతున్న తరుణంలో పారిశ్రామిక ప్రాంతంలో వైఎస్సాఆర్ ట్రేడ్ యూనియన్ ద్వారా పలు పరిశ్రమలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులంతా సుమారు 30వేల రుపాయలును జిల్లా వైఎస్సాఆర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బధ్రీనాథ్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు 60వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ పీవీ సురేష్, 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు చేతుల మీదుగా బాధితునికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో రాయపురెడ్డి అనిల్, సంతోష్, సోమాదుల సురేష్, బాలు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలి

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి పీడిక రాజన్నదొర

అనకాపల్లి, ప్రభాతవార్త



ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి మండలి ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఆయా సంక్షేమ పథకాలు తప్పక అదేవిధంగా ప్రజలకు అవసరమైన అభివృద్ధి పథకాలను మంజూరుకు నివేదికలు సిద్ధంచేసి అందరికీ ఉపయోగపడే లా వేగంగా నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు.



వివిధ శాఖల ప్రగతిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ఆయా శాఖల అధికారుల తమ శాఖ ద్వారా చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులను వివరించారు. వ్యవసాయ నీటిపారుదల, గృహ నిర్మాణం వైద్య ఆరోగ్యం తాగునీటి సరఫరాల పౌరసరఫరాలు మొదలైన శాఖల పనితీరును క్షుణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ముఖ్యంగా వైద్య ఆరరోగ్య శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తూ వైద్యులు సిబ్బంది పనితీరును మరింత మెరుగు పర్చాలన్నారు. జిల్లాలో జలాశయాలు నిండుగా ఉన్నాయని సాగుకు ఆటంకం లేకపోయినా వాగులు వంకల పొంగి పంట నష్టం జరిగే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షపాతాన్ని బట్టి జలశయాలలో నీటి మట్టాలను స్థిరంగా ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ వీలైనంత వేగంగా జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ వీలైనంత వేగంగా జరిగేలా వుండాలన్నారు. ముందుగా మిల్లర్లతో మాట్లాడి పంట కోతకు వచ్చే సమయానికి కొనగోళ్లకు సిద్ధం చేయాని సూచించారు. జిల్లాల గృహ నిర్మాణం గూర్చి హౌసింగ్ ఎస్‌ఈ వివరించారు. జిల్లాలో నీటిపారుదల గురించి తాగునీటి సరఫరాల గురించి ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులు తెలియజేశారు. ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పారు. పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ మాట్లాడుతూ పథకాల అమలులో నిధుల సమస్య ఏదైనా ఉన్నతాధికారులు లేదా మంత్రులకు వెంటనే తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన ప్రగతిపై క్లుప్తంగా తెలియజేయాలన్నారు. మంత్రులు ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి అదనపు సమాచారాన్ని చేపట్టిన చర్యలను గురించి ఆయన వివరించారు. ఈ సమావేశంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి సత్యవతి శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి డిసిసిబి చైర్‌పర్సన్ చింతకాయల అనిత పాయకరావుపేట నర్సీపట్నం శాసనసభ్యులు గొల్ల బాబురావు, పెట్ల ఉమాశంకర్ గణేష్, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి రామారావు వ్యవసాయ శాఖ జెడి లీలావతి డిఎంహెచ్‌వో డాక్టర్ హేమంత్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూ పార్కులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ఆరిలోవ, అక్టోబర్ 7, ప్రభాతవార్త



ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో శుక్రవారం ఐఒసిఎల్ (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్) వారు జూ క్యూరేటర్ డా॥ నందని సలారియా ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.సంజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ స్టేట్ హెడ్ అనిల్‌కుమార్, ఐఎఫ్ఎస్



సిసిఎఫ్ పి రామ్మోహన్‌రావు, ఐఎఫ్ఎస్, డిఎఫ్ఒ అనంత్‌శంకర్ హాజరై ఖడ్గ మృగం అదనపు నైట్ హౌస్, హిమాలయన్ బ్లాక్ బేర్ నూతన నైట్ హౌస్, బయోస్కోప్‌ను నవీకరించేందుకు శంకుస్థాపన చేశారు. వాతావరణం మార్పుల నివారణ కోసం మడ అడవులు మరియు ఫిషింగ్ క్యాట్ సంరక్షణ అనే అంశంపై వెబినార్ కార్యక్రమం నిర్వహించారు. మడ అడవులు ప్రాముఖ్యతతో పాటు పర్యావరణంలో వాటి ప్రాధాన్యత గురించి ఏపీ అడవీశాఖ చేపట్టిన మడ అడవుల పెంపకం పనులు గురించి ఐఎఫ్ఎస్, డిఎఫ్ఒ అనంత్‌శంకర్ వివరించారు. సంజయ్‌కుమార్ మాట్లాడుతూ పర్యావరణహితమైన కార్యక్రమాలు చేసేందుకు ఐఒసిఎల్ ఎప్పుడు ముందుంటుందని, అందులో భాగంగానే విశాఖ జూలో జంతువుల నైట్ హౌస్‌లు నిర్మించేందుకు శంకుస్థాపన చేశామన్నారు. విశాఖ జూలో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం జూలో నూతనంగా జన్మించిన అడవి దున్న, హిమాలయన్ గోరల్, తోడేలు పిల్లలకు నామకరణం చేశారు. అడవి దున్న పిల్లలకు లక్కీ డిప్ ద్వారా పేరును ఖరారు చేశారు. మడ అడవి దున్నకు భీమ్, ఆడ అడవి దున్న పిల్లలకు హన్సిక మరియు అక్షితగా నామకరణం చేశారు. తోడేలు పిల్లలకు గౌతమి, శ్రీదేవి, అనంత లక్షిగా, 3 మగ తోడేలు పిల్లలకు అనిత్, గౌతమ్, అనంత్‌గా నామకరణం చేశారు. హిమాలయన్ గోరల్ ఆడ పిల్లకు లక్కీ డిప్ ద్వారా గిరిజగా నామకరణం చేశారు.

# సకాలంలో రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందినచో ప్రాణాలు కాపాడవచ్చు

## ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ రూపాకుల రవికుమార్

అల్లిపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



తీవ్రమైన అనారోగ్యముతో ప్రాణాపాయ స్థితిలో ఛాతీ ఆసుపత్రిలో చేరిన ఎం గిరిజాదేవి, శుక్రవారం పరామర్శించిన రూపాకుల రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ డా.ఆర్ సునీల్‌కుమార్ సూపరింటెండెంట్, డా. సిహెచ్ నాగభూషణం, డా. ప్రవీణా, నర్సింగ్ సిబ్బంది సహకారంతో నాణ్యమైన అత్యవసరమైన ఆధునిక మందులతో 8గంటల శ్రమించి ఎన్ఐవి చిన్న వెంటిలేటర్ సహాయంతో కృత్రిమ శ్వాస కల్పించి రెండు రోజుల పాటు ప్రతిక్షణము వైద్యుల పర్యవేక్షణలో వైద్యం అందించి ప్రాణదానం చేసి ప్రభుత్వ ఆసుపత్రిలలో రోగి సకాలంలో చేరితే అత్యవసర వైద్యం అందించి ప్రాణాలు నిలుపుటలో సఫలీకృతులు అవుతారని రూపాకుల రవికుమార్ వైద్యులను ప్రశంసించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు వచ్చి ఆరోగ్యసేవలను పొందుతున్నారని దాతలు ముందుకు వచ్చి విశాఖలోని ప్రభుత్వ ఛాతి ఆసుపత్రి అభివృద్ధి కోసం ఆర్థిక వనరులను సమకూర్చినచో లక్షలాది పేదల ప్రజలకు ప్రాణ దానం చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం రామకృష్ణరాజు, డా.విజయ కుమారి, నర్సింగ్ సూపరిండెంట్ హేమలత, రమణమ్మ, పీజీవైద్యులు, యువ మోర్చా ప్రతినిధి గేదెల శ్రీహరి రోగి తల్లిదండ్రులు బాపిరాజు, కుమారి, గౌరీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

గాజువాక, అక్టోబర్ 7, ప్రభాతవార్త



జీవీఎంసీ 40వ వార్డు పరిధి సింధియా కూడలి వద్ద స్థానిక ఆటోడ్రైవర్లు నిర్వహిస్తున్న దుర్గానవరాత్రుల ఉత్సవాలలె వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావుతో పాటు జిల్లా వైఎస్సాఆర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, 60వ వార్డు పీవీ సురేష్ ముఖ్య అతిధులుగా పాల్గొని దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆటోడ్రైవర్లతో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు

మాడుగుల, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మాడుగుల్లో దసరా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. గత నెల 26న ప్రారంభమైన ఉత్సవాలు విజయదశమి రాత్రితో ముగిసాయి. మాడుగుల బస్టాండ్ ఆవరణలో గల శ్రీ దుర్గాదేవి ఆడిటోరియంలో మాడుగుల మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మున్నా శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు పారాయణం హోమాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రతి రోజు ఒక అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చేవారు. చివరి రోజు రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవ సందర్భంగా గ్రామంలో ప్రతిరోజు వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. దశమి రోజు రాత్రి అమ్మవారి విగ్రహంతో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే మాడుగుల జిసిసి వద్ద వేంచేసియున్న శ్రీ దుర్గా అమ్మవారి ఆలయంలో కూడా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇక్కడ కూడా అమ్మవారు ప్రతిరోజు ఒక అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇక వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కూడా సర్వ నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇక్కడ కూడా ఆలయ అర్చకుడు ప్రసాద్ ఆధ్వర్యంలో 10 రోజులపాటు ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు హోమాలు పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఎం.కోడూరు దుర్గా దేవాలయం శివాలయం, కేజీ పురం కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, జంపన వాసవి మాత ఆలయం తదితరులు కూడా దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

## రహదారి పనులకు ఎంపీపీ భూమి పూజ

మాడుగుల అక్టోబర్ 7 ప్రభాతవార్త



మాడుగుల మండలంలో రెండు కోట్ల 60 లక్షల రూపాయలతో నిర్మించిన పలు రహదారులకు ఎంపీపీ వి.రామధర్మజా విజయ దశమి సందర్భంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.60 లక్షలతో ఒకే శ్రీరాంపురంలో నిర్మించనున్న రహదారులకు, 62 లక్షల రూపాయలతో చినకూర్మంలో నిర్మించనున్న రహదారులకు, 90 లక్షలతో ఎం.కృష్ణాపురంలో నిర్మించనున్న రహదారులకు, మరో 48 లక్షల రూపాయలతో చింతలూరు గదబూరులో నిర్మించునున్న రహదారులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు టీవీ రాజారాం, ఎం.కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, తాటిపర్తి సర్పంచ్ కే.సంజీవ్, సహకార సంఘ అధ్యక్షుడు జి.రాజేష్, వైసిపి నాయకులు చింత వెంకట నారాయణమూర్తి, పడాల అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పోటెత్తిన పెద్దేరు 1746 క్యూసెక్కుల నీరు విడుదల

మాడుగుల అక్టోబర్ 7ప్రభాతవార్త

గత వారం రోజులకు కురుస్తున్న వర్షాలు కారణంగా పెద్ద జలాశయం పోటెత్తింది. ఇప్పటికే ఎప్పటికప్పుడు జలాశయంలో చేరుతున్న నీరు బయటకు విడుదల చేస్తున్నారు. తాజాగా గురువారం కురిసిన భారీ వర్షాలతో జలాశయం నీటిమట్టం పెరిగింది. దీంతో రెండు గేట్లు ద్వారా 1746 క్యూసెక్కు నీటిని గురువారం సాయంత్రం విడుదల చేశారు. ఈ మేరకు పెద్దేరు ఏఈ సుధాకర్ రెడ్డి అందించిన వివరాలు ప్రకారం, మాడుగుల మండలం పెద్దేరు జలాశయం పూర్తి నీటిమట్టం 137 మీటర్ల కాగా గురువారం సాయంత్రానికి 136.50 మీటర్లకు చేరు కోవడంతో పాటు జలాశయంలోకి 1946 క్యూసెక్కుల నీరు చేరింది. దీంతో అప్రమత్తమై ఒకటి మూడు గేట్లు ద్వారా 164 క్యూసెక్కులు, రాచకట్టు, ఆర్ఎంసిల ద్వారా 50 క్యూసెక్కులు చొప్పున నీటిని విడుదల చేశారు. రాత్రికి వర్షాలు మరింత ఉధృతమైతే పరిస్థితిని బట్టి తగు చర్యలు చేపడతామని ఆయన చెప్పారు.

## టెట్-22 హిందీ విభాగంలో జ్యోత్స్నాకి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

చోడవరం అక్టోబర్ 7 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం స్థానిక శివాలయం వీధికి చెందిన మధ్యతరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన కురచా నారాయణ మూర్తి వరలక్ష్మిల ద్వితీయ కుమార్తె జోష్నకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2022లో హిందీ విభాగంలో 150కు 116 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. చోడవరం వాసికి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. జోష్న మాట్లాడుతూ హిందీ విభాగంలో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సంపాదించి హిందీకి సేవ చేయాలన్నదే తన కోరికను తెలియజేసింది. తనకి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు రావడానికి కారణం అయిన కుటుంబ సభ్యులకు, శ్రీకాకుళం గౌరీ హిందీ విద్యాలయం గోవింద్ మాస్టారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసింది.

## ఎం కోడూరులో గ్రామసభ

మాడుగుల అక్టోబర్ 7 ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎంకోడూరు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధి పనుల నిధుల పథకం కింద వివిధ రకాల పనులు గుర్తింపు కొరకు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అలాగే ఈ సమావేశంలోనే చైల్డ్ వెల్ఫేర్ కమిటీని కూడా నియమించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూర్మనాథ పురం గ్రామం నుండి ద్రాక్ష నగరం గ్రామం వరకు 3.25 కోట్ల నిధులతో బిటి రోడ్డు మంజూరు అయిందని తెలిపారు. ఇందుకు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకి గ్రామ ప్రజలు పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కోరుకొండ జగదీష్, ఏపిసిఎస్ అధ్యక్షులు గొల్లవిల్లి రాజేష్ కుమార్, చింత వెంకటనారాయణమూర్తి, పడాల అప్పల నరసయ్య, పడాల అప్పలనాయుడు, మిండి అప్పలనాయుడు, వార్డ్ మెంబర్ గేదెల జగన్నాధరావు, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వడ్డాది బ్రిడ్జిపై నిలిచిన రాకపోకలు

మాడుగుల అక్టోబర్ 7 ప్రభాతవార్త



బుచ్చయ్యపేట మండలం వడ్డాది బ్రిడ్జిపై రాకపోకలు నిలుపు చేశారు. సుమారు మూడు మాసాల క్రితం ఈ బ్రిడ్జి కింద భాగంలో రెండు కానాలు దెబ్బతిన్నాయి. అప్పుడు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తీసుకున్న చొరవతో రెండు కణాలు మరమ్మతులు చేపట్టడంతో భారీ వాహనాలు మినహా మిగిలిన వాహనాలు యధా ప్రకారం నడిచేవి. అయితే గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా గతంలో మరమ్మత్తు చేపట్టిన కాణాలు మరలా దెబ్బ తినడంతో శుక్రవారం ఉదయం నుంచి మరల రాకపోకలు నిలిపి వేశారు. అయితే పాదచారుల కు ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారు. ఈ మేరకు గ్రామ కార్యదర్శి లవరాజు, బుచ్చయ్య పేట ఎస్సై కుమారస్వామి కొత్తకోట సిఐ ఇలియాస్ అహ్మద్ స్థానిక నాయకులు దొండ నారాయణమూర్తి తదితరులు దెబ్బతిన్న బ్రిడ్జిని పరిశీలించి రాకపోకలు నిలిపివేయాలని నిర్ణయించారు. ఎస్ఐ కుమారస్వామి మాట్లాడుతూ బ్రిడ్జి బాగుపడే వరకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బస్సులు లారీలు వంటి భారీ వాహనాలు అందించేది లేదని కేవలం ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతించడం జరుగుతుందని చెప్పారు. వడ్డాది నుంచి చోడవరం వైపు వెళ్లే ప్రయాణికులు గౌరీపట్నం మీదుగా చోడవరం చేరుకోవాలని, అలాగే మాడుగుల ప్రాంతానికి వెళ్లదలుచుకున్నవారు బంగారుమెట్ట పోతనపూడి వీరవిల్లి మీదుగా వెళ్లాలని సూచించారు.

## నేడు, రేపు నీటి సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, అక్టోబర్ 7ప్రభాతవార్త

నేడు, రేపు కుళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్లు భీమిలి జోనల్ కమిషనర్ పి.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం తాటిపూడి జలాశయం నుంచి తగరపు వలస దగ్గర గోస్తనీలోనికి నీరు విడుదల చేయడం వలన నదిలో నీటిమట్టం పెరిగి సామయ్య వలస, నరసాపేట వద్ద ఉన్న ఇంఫిల్ట్రేషన్ వెల్స్ పూర్తిగా మునిగిపోయాయని చెప్పారు. దాంతో పంపింగ్ చేయు నీరు బురద రంగులోకి మారడంతో తాత్కాలికంగా పంపింగ్ నిలిపివేసినట్టు తెలిపారు. అందువలన శని, ఆదివారాలలో కుళాయిల ద్వారా త్రాగు నీరు సరఫరా చేయుటకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. త్రాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు చెప్పారు. 1,2 వార్డుల ప్రజలు కె.శ్రీనివాసరావు, 830303031, 3వ వార్డు ప్రజలు డి.హరి, 6300389896 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## వికేంద్రీకరణ ద్వారా రాష్ట్ర అభివృద్ధి : ఉప ముఖ్యమంత్రి బూడి

మాడుగుల, అక్టోబర్ 7 ప్రభాతవార్త



రాష్ట్రంలో మూడు రాజధాని ఏర్పాటు వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రం అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. శుక్రవారం దేవరపల్లిలో వికేంద్రీకరణకు మద్దతుగా జరిగిన ర్యాలీలో అని పాల్గొని మాట్లాడారు. మూడు రాజధానులు ఏర్పాటు చేయడం వల్ల ఎటువంటి విభేదాలు లేకుండా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెప్పారు. ముఖ్యంగా విశాఖపట్నం ఒక రాజధాని అయితే ఉమ్మడి విశాఖ జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందగలదని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు మూడు రాజధానులకు మద్దతు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ నాయకులు కిలపర్తి భాస్కరరావుతో పాటు మహిళలు విద్యార్థులు యువకులు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువతకు ఆధ్యాత్మిక చింతన అవసరం : కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్

ఆనందపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



యువత ముఖ్యంగా ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని టిడిపి యువ నాయకుడు, వేములవలస ఉపసర్పంచ్ కోదాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఉద్బోధించారు. ఆయన మండలంలోని వేములవలసలో శ్రీ లక్ష్మీ పైడి తల్లమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ తల్లి ఉత్సవాలకు హాజరై మహా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుంది అన్నారు. నేరప్రవృత్తి వంటి అవలక్షణాలు తొలగి మంచి మార్గంలో నడుచుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు తన తండ్రి భీమిలి మాజీ ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు ప్రకటించిన లక్ష రూపాయల విరాళాన్ని ఉత్సవ కమిటీకి అందజేశారు. అదే విధంగా వెంకటాపురం గ్రామంలో కూడా అన్నదాన కార్యక్రమాన్ని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ప్రారంభించి తన భక్తిప్రపత్తులను చాటుకొన్నారు. పలువురు అతని సేవాభావాన్ని కొని యాడుతూ యువత అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రశంసించారు.

## మంచికి, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం కోవెల రాము

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, అక్టోబర్ 7 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ మంచి ఆప్తుడుని కోల్పోయిందని, ఆదర్శ ప్రాయుడు, మంచి మనసున్న వ్యక్తి వెలవలపల్లి రామారావు (కోవెల రాము) అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలిలో ఉన్న ఆయన స్వగృహం నందు వెలవలపల్లి రామారావు స్వర్గస్తులయ్యారని తెలుసుకున్న గంటా నూకరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శుక్రవారం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని పూలమాలలు, తెలుగుదేశం పార్టీ జెండాను కీ.శే. వెలవలపల్లి రామారావు పార్థివదేహంపై ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకు పార్టీ క్రియాశీల సభ్యునిగా వ్యవహరించి, పార్టీ పటిష్టకు విశేష సేవలందించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే ఎనలేని ఇష్టం, గౌరవమని అన్నారు. శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం అర్చకులుగా, సౌమ్యుడిగా, మంచి మనసున్న వ్యక్తిగా అందరికి సుపరిచితులని అన్నారు. భీమిలి పట్టణం ఒక మంచి మనసున్న ఆప్తుడిని కోల్పోయిందని గంటా నూకరాజు అన్నారు. కీ.శే. వెలవలపల్లి రామారావు పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం కల్పించాలని గంటా నూకరాజు కోరారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, గండిబోయిన పోలిరాజు, కొక్కిరి అప్పన్న, కంచెర్ల కామేష్ తదితరులు ఉన్నారు.

## మూడు రాజధానులకు మద్ధతుగా బైక్ ర్యాలీ

నర్సీపట్నం, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మూడు రాజధానులకు మద్దతుగా నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ శుక్రవారం నాడు మండలంలో పెద్ద జగ్గంపేట గ్రామం నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. జోరు వర్షంలో కూడా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే గణేష్ పిలుపుమేరకు సుమారు 1000 ద్విచక్ర వాహనాల్లో వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే వికేంద్రీకరణ తప్పనిసరిగా జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయం సరైనదేనని దీని ద్వారా రాయలసీమ మద్యాంధ్ర ఉత్తరాంధ్ర మొత్తం 26 జిల్లాల్లో అభివృద్ధి చెందుతాయని ముందుచూపుతో ముఖ్య మంత్రి తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలు హర్షిస్తున్నారన్నారు. ముఖ్యంగా మండలంలో పి.జగ్గం పేట పీకే గూడెం గునుపూడి పెద్ద గోల్కొండ పేట నాతవరం మర్రిపాలెం తాండవ జంక్షన్ గాంధీనగరం శృంగవరం శరభవరం మీదుగా గన్నవరం మెట్ట వరకు నిర్వహించిన ఈ ర్యాలీకి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ యొక్క మద్దతు తెలియజేశారన్నారు. అలాగే తెలుగుదేశం నాయకులు కేవలం వారి భూములు కాపాడుకోవడానికి అమరావతి రాజధాని చేయాలని రైతుల పాదయాత్ర పేరుతో తెలుగుదేశం నాయకులు పాదయాత్ర చేస్తున్నారన్నారు. కేవలం తెలుగు దేశం పార్టీ నాయకులు స్వలాభ కోసమే అమరావతి రాజధాని చేయాలని బూటకపు పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ నెల 17న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాకవరపాలెం మండలంలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ శంకుస్థాపనకి వస్తున్నారన్నారు. సుమారు రూ.500 కోట్లతో నిర్మిస్తున్న ఈ కాలేజీ నిర్మాణం పూర్తయితే నర్సీపట్నం నియోజక వర్గానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న మెడిసిన్ విద్యార్థులకు కూడా భవిష్యత్ ఉంటుందన్నారు. మండల పార్టీ ప్రెసిడెంట్ పైల పోతురాజు ఎంపీపీ సాగిన లక్ష్మణ మూర్తి వైస్ ఎంపీపీలు పైల సునీల్ మైనం నాగ గోపి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు సహకార సంఘ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు విద్యా కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

## అణగారిన వర్గంలో పుట్టడమే పాపమా : ఎంపీపీ

చింతపల్లి (నర్సీపట్నం) అక్టోబర్ 7 ప్రభాతవార్త



తన పార్టీ అధిష్టానం, పెద్దలు అణగతొక్కారని, అణగారిన వర్గంలో తాను పుట్టడమే పాపమా అని తన ఎంపిపి పదవిని అర్థాంతరంగా రద్దు చేయడం ఏమిటని చింతపల్లి మాజీ ఎంపిపి వంతల బాబురావు అన్నారు. సామాజిక వర్గం (పివిటిజి) కుల పెద్దలు వంతల సుబ్బారావు, గురుమూర్తి, కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి హనుమాన్ జంక్షన్, పాత బస్టాండ్ మీదుగా సంత బయులు వరకు ప్లేకార్డులు పట్టుకొని పివిటిజి ఐక్యత వర్ధిల్లాలి, పివిటిజిలపై చిన్న చూపు నశించాలి, ఎంపిపి పదవిని కుట్రపూరితంగా దించేసిన ఎమ్మెల్యేని వ్యతిరేకించాలి, కుల చిచ్చు రాజకీయాలు మానుకోవాలని ప్లేకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోలేదన్నారు. ఇప్పుడిప్పుడే తమ సామాజిక వర్గం బయట ప్రపంచానికి పరిచయం అవుతున్న క్రమంలో తన పదవిని కొంతమంది పెద్దలు తొలగించడం బాధాకరమన్నారు. అటువంటి సంఘటనలు పునరువృతం కాకుండా పార్టీ పెద్దలు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బాబురావు ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ ఉద్దేశం ఏమిటో ఎవరికి అర్థం కాలేదు. ప్లేకార్డులకు ఆయన మాటలకు పొంతన లేదు. కేవలం ఆయన సామాజిక వర్గాన్ని ఇతరులకు పరిచయం చేయడానికే ర్యాలీ నిర్వహించారని పలువురు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రంలో ఎక్కడ ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్ఐ మహమ్మద్ షరీఫ్ ఆలీ గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ర్యాలీలో పాడేరు డివిజన్ పరిధిలోని సుమారు 300 మంది పివిటిజిలు పాల్గొన్నారు.

## సభ్యత్వాల నమోదు కార్యక్రమం ప్రారంభం

పాడేరు, అక్టోబర్7, ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ సభ్యత్వాల నమోదు కార్యక్రమం శుక్రవారం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల తలారి సింగిలో జిల్లా శాఖ తరపున ప్రారంభించడం జరిగింది. తలారి సింగి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రీమలి జాన్ మొదటి సభ్యత్వం పొంది, వారి పాఠశాల ఉపాధ్యాయులందరి చేత సభ్యత్వాలను నమోదు చేయించారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయులందరూ సభ్యత్వాలను తీసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్తాడి రామారావు, రాష్ట్ర అధ్యక్షులు రేగం సూర్యనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పలాసి కృష్ణారావు పాల్గొన్నారు.

## జోరున వానలో గడపగడపకు మన ప్రభుత్వం

### ప్రజల నుంచి అనూహ్య స్పందన -ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు, అక్టోబర్7, ప్రభాతవార్త





ఒక పక్క భోరున వర్షం కురుస్తు న్నా సరే.. గడపగడపకు మన ప్రభుత్వం కొనసాగుతూనే ఉంది. జనం కూడా శాసనసభ్యులు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మికి అడుగడుగునా ఆదరణ చూపుతూనే ఉన్నారు. పాడేరు మండలం లగిశపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని వంజంగి పంచాయితీ పరిధిలోని వి.కొత్తూరు, కొత్తవలస, పోతురాజు మెట్ట, సంపాలు, రాసమెట్ట గ్రామాల్లో పాడేరు ఎమ్మెల్యే కోటగుల్లి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిం చారు. కార్యక్రమం ప్రారంభం నుంచి జోరున వర్షం కురుస్తూనే ఉంది. ఒకపక్క వర్షం కురుస్తు న్నా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాత్రం ప్రజాసమస్య పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగిం చారు. ఐదు గ్రామాల ప్రజలు నుంచి కూడా అనూహ్య స్పందన లభించింది. గడపగడపకు ఎమ్మెల్యే వెళ్లి ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రజల పొందిన లబ్దిని అడిగి తెలుసుకుంటూ ఎక్కడైనా సమస్యల ఉత్పన్నమైతే ఎక్కడి కక్కడే వాటి పరిష్కార మార్గాలను చూపారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఎంత అయితే నమ్మకంతో ఓట్ల వేసి గెలిపించారో ఆ నమ్మకాన్ని ప్రభుత్వం కూడా నిల బెట్టుకోవాలనే ఉద్దేశంతో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పిలుపు నిచ్చారని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొం టున్న అనేకమైనవి సమస్యలను గుర్తించడం జరుగుతుందని ఇటు వంటి కార్యక్రమం చేయాలనే దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్ రామకృష్ణ పాత్రుడు సర్పంచులు ఎస్.రాంబాబు, ఎల్ పార్వతమ్మ, వి.రాంబాబు. మాజీ సర్పంచ్లు కె.బొంజుబాబు, కె.సూరిబాబు, ఎం.కన్నా పాత్రుడు, వ్యవసాయ కమిటీ చైర్మన్ సరస్వతి, ఉపసర్పంచ్‌లు పి.బుల్లేశ్వరి, వి.సుగుణ, సీనియర్ నాయకులు పి.సత్య నారాయణ జి.లింగమూర్తి ఎస్.స్వామి ఎస్.బోడరాజు బి.రాజారావు కే.సుశీల, పి.సత్యారావు కే.రాజారావు జి.రాజారావు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతంలో ఇస్రో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం

మాధవధార, అక్టోబర్ 7 ప్రభాతవార్త



స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాల వేదికగా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యా యి. ఈ వరల్డ్ స్పేస్ వీక్‌లో భాగంగా 6 నుండి 8వ తేది వరకు సీతం కళాశాలలో విద్యార్థుల సందర్శనార్థం జిఎస్ఎల్‌వి ఎంకె 2, జిఎస్ఎల్‌వి ఎంకె 3, పిఎస్ఎల్‌వి మొదలైన శాటిలైట్ లాంచ్ వెహికల్స్‌కి సంబంధించిన వివరాలు, మార్స్ ఆర్బిటర్ మిషన్ వివరాలు, వివిధ రాకెట్ మోడళ్ళు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు-2022 ఎస్‌డిఎస్‌సి, షార్ సబ్ కమిటి చైర్మన్ జి.అప్పన్న మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల థీమ్ స్పేస్ అండ్ సస్టైనబిలిటీ అని, భారతీయ అంతరిక్ష కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి షార్ కృషి చేస్తున్నదని, ఈ సంవత్సరం ఈ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు పుట్టపర్తి, గుంటూరు, శ్రీహరి కోట, విజయనగరంలో సీతంలో నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా రాకెట్లలోని రకాలు, ఉపయోగాలు, మొదలైన విషయాలపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యార్థులు తమను సంప్రదించి వారి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని అన్నారు. ఎస్‌డిఎస్‌సీ షార్ డిప్యూటీ డైరెక్టర్, సిస్టమ్ రిలయబిల్టీ ఎ.ప్రసాదరావు అంతరిక్షం అంటే ఏమిటో వివరిస్తూ, వాతావరణశాఖ, టెలీ కమ్యూనికేషన్, ఇంటర్‌నెట్ మొదలైన రంగాలలో శాటిలైట్లు పాత్ర కీలకమని, సస్టైన్బిలిటి ముఖ్యమని అన్నారు. సీతం అధ్యాపకులు, విద్యార్థులు షార్‌కు వచ్చి పర్జ్ఞానాన్ని పెంచుకొవచ్చునని కూడా అన్నారు. విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం సీతంలో ఏర్పాటు చేయడం ఆనందదాయకమూ గర్వకారణమని, విద్యార్థులు, ప్రజల్లో అవగాహన తీసుకురావడా నికి ఈ ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందనీ అంటూ జిల్లాలో గల పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను ఈ ప్రదర్శనకు తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని సూచించారు. వాతావరణంలో వచ్చే మార్పులు, భూకంపాలు, తుఫానులు మొదలైన ప్రకృతి వైపరీత్యాలు ముందుగా హెచ్చరిక చేయడంలో ఇస్రో కీలక భూమిక పోషిస్తున్నదని అన్నారు. మానవాళి అభివృద్ధికి టెక్నాలజీని ఉపయోగించాలని, లక్ష్యం ఉంటేనే ఎవరైనా రాణించగలరని అన్నారు. డా.బొత్స ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థులకు అంతరిక్షంపై అవగాహన కల్పిస్తూ వారు గొప్ప శాస్త్రవేత్తలుగా తయారు కావడానికి తోడ్పడతాయని అన్నారు. రోబోటిక్ టెక్నాలజీ మొదలైన రంగాలలో స్త్రీలు రాణించాలని ప్రోత్సహించారు. కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు మాట్లాడుతూ షార్ ఈ ప్రదర్శన సీతంలో ఏర్పాటు చేసినందుకు ధన్యవాదములు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు అందరికీ సైన్స్, టెక్నాలజీపై అవగాహన కల్పించడమే ఈ ప్రదర్శన ముఖ్య ఉద్దేశ్యమని తెలి పారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఒకటి నుండి అయిదవ తరగతి విద్యార్థుల పోస్టర్ ప్రజెంటేషన్లు ఆకట్టుకున్నాయి. అనంతరం సాయంత్రం కోట కూడలి నుండి ముడులాంతర్ల కూడలి, గంట స్తంభం మీదుగా గురజాడ అప్పారావు విగ్రహం వరకు స్పేస్ వాక్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

యలమంచిలి, అక్టోబర్ 7 ప్రభాతవార్త



శుక్రవారం 2వ వార్డు ఆదర్శనగర్, గొల్లలపాలెం, టీచర్స్ కోలనీలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని 670 ఇళ్ళు తిరిగి జగనన్న ఏళ్ల పరిపాలనా కాలంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. జగనన్న పాలనలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సక్రమంగా అందుతున్నాయని సంతోషంగా చెప్పారు. టీచర్స్ కాలనీ ఏర్పడి సుమారుగా 15 ఏళ్లు అవుతుందని అప్పటి నుంచి పరిష్కారం కాని సిసి రోడ్డు సమస్యను ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 55 లక్షలతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు రోడ్డు నిర్మించి సమస్య పరిష్కారం చేసినందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనకు వచ్చిన టీచర్స్ కోలనీ మహిళలు పెద్దలు యువకులు పిల్లలు అవంతికి సంతోషంతో ధన్యవాదాలు తెలిపి సన్మానించి జై జగన్ జై అవంతి నినాదాలు తో హోరెత్తించారు. ఈ సందర్బంగా ఆదర్శనగర్ (సుభం పిక్స్) పక్కన 100 మీటర్లు సిసి రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని, ఆదర్శనగర్ (శుభం పిక్స్) వెనకాల 100మీ బిసి డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని, ఆదర్శనగర్ అవుట్ లెట్ దరి 200 మీటర్ల డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని, వాగ్దేవి స్కూల్ దగ్గర సిసి రోడ్డు డామేజ్ అయింది మరమ్మతులు చేపట్టాలని, వాగ్దేవి స్కూల్ పరిధిలో స్తంభాలు వేసి ఉన్నాయి వైరింగ్‌తో లైన్ వేసి 5 లైట్‌లు వేయాలని సంగివలస దివిస్ పార్క్ ఏరియా వద్ద అవుట్ లెట్ లేకపోవడం వలన వర్షాలు పడినప్పుడు నీరు పోయే మార్గం లేక మరుగు నీరు అంతా రోడ్డు పైకి నివాశ గృహాలలోకి వచ్చి సమస్యగా ఉందని నీరు పోయే విధంగా శాశ్వత పరిష్కారం కోసం డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని 10 మందికి జగనన్న ఇళ్ళు కారణాలు చేత రాలేదు సమస్యను పరిష్కారం చేసి ఇళ్ళు మంజూరు చేయాలని త్రాగు నీటి సౌకర్యార్థం ఇంటింటికి కొళాయిలు వేయాలని, శానిటేషన్ అదనపు సిబ్బందిని నియమించాలని, సమస్యలు విని పరిష్కారం అయ్యేలా చేస్తానని సంపూర్ణ హామీ ఇచ్చిన అవంతికి ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. వార్డు కార్పొరేటర్‌లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, వార్డు ప్రెసిడెంట్‌లు, ఆయా పదవుల్లో ఉన్న వారు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృక్షాల తొలగింపుపై దర్యాప్తుకు పైలా డిమాండ్

మాడుగుల, అక్టోబర్ 7 ప్రభాతవార్త



దేవరాపల్లిలో లక్షలాది రూపాయలు విలువైన వృక్షాలు అక్రమంగా తరలింపు విషయంలో మండల తహశీల్దార్ తక్షణ చర్యలు చేపట్టాలని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు డిమాండ్ చేశారు. చెట్లను తొలగించిన నీటి పారుదల శాఖ స్టాఫ్ క్వార్టర్స్ ప్రాంతాన్ని పైలా ప్రసాదరావు శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వ స్థలంలో విలువైన వృక్షాలను అనధికారికంగా, అక్రమంగా ప్రైవేటు వ్యక్తులు నరికివేసి, తరలించడం విచారకరమన్నారు. గ్రామ స్థాయి నుంచి సచివాలయ సిబ్బంది నుంచి మండల స్థాయి వరకూ అధికార్లు వుండే మండల కేంద్రంలో నిర్భయంగా వృక్షాలను నరికివేయడం శోచనీయం అన్నారు. తమ ఆధీనంలో వున్న ఆస్తులను కాపాడుకోవడంలో నీటిపారుదల శాఖ విఫలమయిందని అన్నారు. నీటిపారుదల శాఖ తమ స్థలంలో భారీ వృక్షాలను అక్రమంగా నరికి, తరలించిన విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. లక్షలాది రూపాయల వృక్షాల అక్రమ తరలింపుపై మండల తహశీల్దార్ వెంటనే దర్యాప్తు చేయించి, రికవరీ చేయడంతో పాటు దోషులకు శిక్ష పడే రీతిన చర్యలు చేపట్టాలని పైలా డిమాండ్ చేశారు. విలువైన ప్రకృతి వనరులను కాపాడాల్సిన భాద్యత మండల అధికార్లపై వున్నదన్న విషయాన్ని గుర్తించాలని హితవు పలికారు. ఇటువంటి సంఘటనలను తేలికగా తీసుకుంటే అక్రమార్కులు మితిమీరి వ్యవహరించే ప్రమాదముందని అన్నారు. మండల స్థాయి అధికార్లు తగిన రీతిలో స్పందించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయి అధికార్ల దృష్టికి సమస్యను తీసుకువెళ్ళడంతో పాటు న్యాయపరమైన పోరాటానికి దిగుతామని పైలా హెచ్చరించారు.

# పోలీసుల సంక్షేమానికి అన్నిరకాల చర్యలు

## -సమస్యలను తెలియజేస్తే పరిష్కరిస్తాం

## -పోలీసు సంక్షేమ దినోత్సవంలో నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్



విశాఖ క్రైమ్-ప్రభాతవార్త

పోలీసు సంక్షేమ దినోత్సవం సందర్భంగా మృతి చెందిన పదవి విరమణ పొందిన పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ అడిగి తెలుసు కున్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి ఉత్తర్వుల మేరకు నగర పోలీసు సమావేశ మందిరంలో శుక్రవారం పోలీసు సంక్షేమ దినోతసవ కార్యక్రమం నిర్వహించారు. పోలీసుల సంక్షేమానికి నగర పోలీసు శాఖ అన్నిరకాల చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ప్రమాదాలు ఇతరత్రా కారణాలతో మృతి చెందిన పోలీసుల కుటుంబాలతో పోలీసు సంక్షేమ దినోత్సవ కార్యక్రమం నిర్వహించి పోలీసు కుటుంబాల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పోలీసు కుటుంబ సభ్యులు వారి ఫ్యామిలీ బెనిఫిట్స్, జిపిఎఫ్, లీవ్ నగదు, జిఐఎస్, పెండింగ్ బిల్స్ ఏపీజిఐఎల్‌ఏ భీమా, భద్రత, పెన్షన్, కార్పస్ ఫండ్ కంపెషన్ జాబ్ తదితర బెనిఫిట్స్ పొందని వారు వారి సమస్యను సి.పి దృష్టికి తీసుకెళ్లారు. ఈమేరకు ఆ సమస్యలను తెలుసుకొన్న సీపీ శ్రీకాంత్ కారణాలను డిపిఓ కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకుని తక్షణమే వాటి పరిష్కామార్గాన్ని తెలియజేశారు. ఎటువంటి సమస్యలున్నా నగర పోలీసు కార ్యలయానికి వచ్చి తమ సమస్యనలు తెలియజేస్తే పరిష్కరిస్తామని సిపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ డిసిపి సునీల్‌సుమిత్ గరుడ్, డిసిపి (క్రైమ్స్) జి నాగన్న, ఎడిసిపి (అడ్మిన్) ఎం ఆర్ కే రాజు, ఎడిసిపి (క్రై మ్) జి నాగన్న, ఎడిసిపి (అడ్మిన్) ఎం ఆర్ కె రాజు, ఎడి సిపి (ఎస్.బి) కె ఆనందరెడ్డి, ఎడిసిపి (క్రైమ్స్) డి గంగాధర్, ఎడిసిపి (ఎ.ఆర్) కె సుబ్రహ్మణ్యం, ఎడిసిపి (ట్రాఫిక్) ఎస్ ఆరీపుల్లా, ఏసిపిలు, ఆర్ఐలు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మహిళా పోలీసులతో జూమ్ వీడియో ఇంటరేక్షన్

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



మహిళా పోలీసులతో నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ శుక్రవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంటరేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులతో లోన్ యాప్స్, సైబర్ క్రైమ్, దిశా యాప్ డౌన్లోడ్, డోమెస్టిక్ వయిలెన్స్, ఉమెన్ సేఫ్టీ, బాల్య వివాహాలు తదితర విషయాలపై చర్చించారు. మహిళా పోలీసులు



విధులను పూర్తిగా పోలీస్ శాఖ వినియోగించుకుంటున్నట్టు తెలియజేస్తూ పలు అంశాలపై పూర్తి అవగాహన కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ నందు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల డిసిపి సునీల్ సుమిత్ గరుడ్, డిసిపి (క్రైమ్స్) జి.నాగన్న, ఎడిసిపి (అడ్మిన్), ఎం.ఆర్.కె.రాజు, ఎడిసిపి (ఎస్‌బి) కె.ఆనందరెడ్డి, దిశా ఏసీపీ ప్రేమ్ కాజల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఆదమరిచారా.. ఇక అంతే సంగతులు

## నాచుపట్టిన కల్వర్టుపై బోల్తా కొడుతున్న వాహనాలు



కొయ్యూరు, ప్రభాతవార్త

ఆ కల్వర్టు వద్ద ఆదమరిస్తే ఇక అంతేసంగతులు. వాహనాలు బోల్తాకొట్టి వాహనచోదకులు గాయాలపాలవడం ఖాయం. మండలంలోని సుదూరంలో ఉన్న యు.చీడిపాలెం, ఎం.భీమవరం పంచాయితీలలోని గ్రామాల గిరిజనులు మండల కేంద్రానికి రాకపోకలు సాగించాలన్నా, లేక మండలాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ పంచాయితీలో పర్యటించాలన్నా మండలంలోని రేవళ్ల మీదుగా ఉన్న రోడ్డే ప్రధానమైనది. మండలంలోని గ్రామాలు దాటాక అడ్డతీగల మండలంలోని దుశ్చర్తి, తిరులవాడ గ్రామాల మధ్య ఉన్న ఓ కల్వర్టుపైనుండి నిత్యం ఊటనీరు ప్రవహిస్తుండటంతో నాచుపట్టడంతో ద్విచక్రవాహనదారులు ఈ కల్వర్టుపైనుండి ప్రయాణించేటప్పుడు కాస్తఆదమరిస్తేచాలు జారిపోయి బోల్తాకొట్టి గాయాలపాలవుతున్నారు. మండలంలోని యు.చీడిపాలెం వెళ్తోన్న అనేకమంది ఈ కల వ్యర్టువద్ద బొల్తాకొట్టడం, గాయాలపావడం కనిపించింది. ఆ వెనకే వెళ్తోన్న ఎంపిపి బడుగురమేష్ ఈ కల్వర్టును క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత మండల ఇంజనీరింగు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేయాల్సిన ఆవశ్యకతుందని అభిప్రాయపడ్డారు.

## తల్లీ చెల్లీ మాత్రమే కాదు, ప్రజలంతా

# మీ కుటుంబ సభ్యులేనని భావించాలి

7వపేజీ తరువాయి

తన వెంట నిలిచినందుకు కుమారుడు రాహుల్ ప్రేమతో తల్లి భుజంపై చేతులేసి కొద్ది దూరంనడవడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలెత్తించిందన్నారు. తల్లీ కొడుకుల మధ్య ప్రేమ అంటే ఇలాగే కదా ఉండాలి అని వారికి అనిపించిందని ఆయన వ్యాఖ్యానించారు.ప్రజలంతా తన కుటుంబసభ్యులే అనుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని దివంగత జననేత రాజశేఖర్ రెడ్డి, ఎక్కడ బహిరంగ సభ పెట్టినా, ర్యాలీగా వెళ్లినా, రోడ్ షోలో కనిపించినా, అమ్మా, అయ్యా, అక్కయ్య అంటూ ప్రేమతో ప్రజలందరినీ వయస్సుతో నిమిత్తం లేకుండా పలికరించేవారన్నారు. రాష్ట్రంలో నాడు నేడు కింద తొలి విడతలో అభివృద్ధి చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు ల్యాబ్‌ల్లో భోదనకు ఈ కంటెంట్ సిద్ధమైందని వైఎస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి తెలిపారు. విద్యార్థులకు బైలింగ్యువల్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిందన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి టీచర్లకు శిక్షణ కూడా ఇచ్చిందన్నారు. మరోవైపు డిజిటల్ తరగతుల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి ఆయ వెల్లడించారు. పలు అంశాలపై ఆయన శుక్రవారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రాయలసీమ ప్రాంతంలో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక పార్కుల్లో పరిశ్రమలకు నీరందించేందుకు సీఎం జగన్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు. సీమ ముఖ చిత్రాన్ని మార్చే ఈ రెండు పారిశ్రామిక పార్కులకు 759 కోట్లతో శాశ్వత నీటి వసతిని కల్పిస్తోందని ఆయన తెలిపారు. 2025 నాటి మొత్తం ఐఫోన్‌లు 25 శాతం ఇండియాలోనే తయారు కానున్నాయని తెలియడం గర్వంగా ఉందన్నారు. ఇదీ మనకు ఒక మైలు రాయిన్నారు. చైనా దేశంలో కాకుండా భిన్న దేశాల వైపు చూస్తున్న ఇతర ప్రధాన తయారీ దార్లుకు భారత్ మంచి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. పరిశ్రమలకు స్థాపనకు అన్నివిధాలుగా సహాయాన్ని అందించే ఆంధ్రప్రదేశ్ ప్రధాన తయారీ దార్ల రావాలని ఆయన కోరారు. ఇదేవిధంగా యువనేత రాహుల్ కూడా తన ప్రేమా భిమానాలనకు తన తల్లి, చెల్లి ఇతర కుటుంబ సభ్యులకు పరిమితం చేయకుండా కోట్లాది మంది భారతీయును తన కుటుంబ సభ్యుల మాదిరిగా చూసుకుంటే బావుంటుందని సూచించారు. ప్రజా నాయకుడు ఎవరైనా, ఏజాతీయ, ప్రాంతీయ పార్టీ నాయకుడైనా తనకు కుటుంబం అంటే కేవలం తన భార్యా పిల్లలు, తల్లిదండ్రులు అక్కాచెల్లెళ్లు తదితర్లు మాత్రేమ కాదని, తన పరివారం సమస్త ప్రజానీకం అనిభావిస్తేనే జనం ఆ నాయకుడికి అధికార బాధ్యతలను అప్పగిస్తారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. బహుళ రాజకీయ పక్షాల ఉనికి తప్పనిసరి అయిన పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలో ఆయా పార్టీల నేతలకు ప్రజలే వారి కుటుంబ సభ్యులు, ఈ రాజకీయ స్పృహ ఉన్న నేతలు ప్రజలు సంక్షేమమే తమ మార్గంగా ముందుకు నడుస్తారన్నారు. అదే ప్రజా క్షేత్రంలో నిజమైన పాదయాత్ర ఆయన వ్యాఖ్యానించారు.

# గిరిజన ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దడానికి జగన్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది

7వపేజీ తరువాయి

వాటిపై అవగాహన కల్పించారు.

**నాడు-నేడు:** 27లక్షల రూపాయలతో ఆధునికీరించి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పనులను మంత్రి ప్రారంభించారు. అనంతరం పాఠశాల భవనాన్ని పరిశీలించి విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. పాఠశాల వాతావరణన్ని చూసిన మంత్రి ముత్యాల నాయుడు ఉపాధ్యాయులతో మళ్లీ చదువుకోవాలనిపించేలా పాఠశాల వాతావరణం వుందని ఉపాధ్యాయులకు కితాబు ఇచ్చారు.

**స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి**

గిరిజన గ్రామాలకు ప్రస్తుత మంత్రి గతంలో జెడ్పిటీసీ ఉన్నప్పుడే వారి కష్టాలను కళ్లారా చూసి వారికి రోడ్ల నిర్మాణం త్రాగు నీటి కోసం బోర్లు ఏర్పాటు, సామాజిక భవనాలు, అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు వంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశారని గిరిజనులు ముత్యాలనాయుడుని కొనియాడారు. ప్రతి గడప గడపకు పూలవర్షం కురిపించి పూలపై నడిపించారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అధ్యక్షురాలు కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం, గ్రామ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లకు సంబంధం లేకుండా ధాన్యం సేకరణ

7వపేజీ తరువాయి

షాపులుపైన ఏ క్షణంలోనైనా దాడి చేసి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సిహెచ్.అరుణ్‌కుమార్, పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీరపాండ్యన్, జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా సమీక్షా మండలి మొదటి సమావేశంలో పాల్గొన్న బూడి ముత్యాలనాయుడు

7వపేజీ తరువాయి

వైద్య కేంద్రాల పనితీరు మెరుగవుతుంది. జిల్లా వైద్యాధికారులు విధిగా ప్రాథమిక వైద్యకేంద్రాలను దర్శించాలి, తద్వారా ఆరోగ్య కేంద్రాల పనితీరు మెరుగవుతుంది. జిల్లాలోని జలాశయాలు నీటిమట్టం పెరిగాయి. ప్రజలను అధికారులు అప్రమత్తం చేసి ఎటువంటి ఇబ్బందులు అప్రమత్తం చేసి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం దివ్యాంగులకు సంబంధించిన సదరన్ క్యాంపులను రెండు మండలాలకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు తగు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కోరారు.

# ధాన్యం సేకరణలో రైతులకు లబ్ధి చేకూరాలి

7వపేజీ తరువాయి

ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు చేరువగా ఉండాలన్నారు. వివిధ కారణాల రీత్యా రైస్ కార్డులు కోసం దరఖాస్తులు చేసుకుంటే, ఆ దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలని ఆదేశించారు. రైస్ కార్డులు లబ్ధిదారులకు మంజూరులో ఏమైనా సమస్యలు ఉంటే కారనాలు తెలియచేయాలన్నారు. లీగల్ మెట్రాలజీ అధికారులు మాల్స్, ఎరువుల షాపులు, పెట్రోల్ బంకులు తనిఖీలు చేసి కేసులు నమోదు చేసినట్టు చెబుతూ లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులను మంత్రి అభినందించారు. బంగారం షాపులను కూడా తనిఖీలు చేయనున్నట్లు చెప్పారు. ఫలితంగా ప్రజలకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తరచూ తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశానంతరం మార్పు కనిపించాలని చెప్పారు. పౌర సరఫరాలశాఖ కమిషనర్ హెచ్. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సందర్భంగా వచ్చే ధాన్యం సేకరణపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఏ విధమైన సహకారం అవసరమో తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ ఏ విధంగా చేయాలనే అంశాలపై ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు పేర్కొన్నారు. ఏ విధమైన తప్పిదాలు జరగకుండా ధాన్యం సేకరణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయడంలో అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులదే బాధ్యతన్నారు. సందేహాలు ముందుగానే తెలియజేయాలనిచెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు నష్టం లేకుండా చూడాలని తెలిపారు. మిల్లర్లు రైతులకు కాంటాక్ట్ ఉండరాదన్నారు. అందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందన్నారు. పథకాల అమలులో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పౌర సరఫరాల అధికారులు డిఎం. డిఎస్ఓలు డిఎంలు నెలలో ఎన్ని షాపులు, షాపింగ్ మాల్స్ ఎన్ని చేశారో వివరాలు చెప్పాలని ఆదేశించారు. రైతులకు కావాల్సిన గన్నీ బ్యాగ్స్ అధికారులే సరఫరా చేయాలని చెప్పారు. సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లోనే నిల్వ ఉంచుకోవాలన్నారు. పక్క రాష్ట్రాల రైతుల వద్ద ధాన్యం తక్కువ రేటుకు కొనుగోలు చేసి ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పేర్లపై అమ్మకాలు జరిపే అవకాశాలు ఉన్నాయని కమిషనర్ అరుణ్‌కుమార్‌తెలిపారు. ఈ క్రాప్‌లో నమోదు చేసిన రైతులు వద్దే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. పౌర సరఫరాల సంస్థ ఎండి వీరపాండ్యన్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలలో భాగంగా పౌర సరఫరాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామన్నారు. క్షేత్రస్థాయిలో సరఫరా జరుగుతున్న రేషన్ పంపిణీ, షాపింగ్ మాల్స్, పెట్రోల్ బంకులను రాష్ట్రమంత్రి తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు. ధాన్యం సేకరణ, పౌర సరఫరాలు, ఎఫ్‌పి షాపులు, రైస్ కార్డు సర్వీసులు, పరిశీలనలు తదితర వాటిపై అధికారులతో సమీక్షించారు. ధాన్యం సేకరణలో డిఎం, డిఎస్ఓలు, లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు పాల్గొనాలన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి సిబ్బంది ఏర్పాటు, శిక్షణ, వేబ్రిడ్జిలు ఏర్పాటు, గన్నీ బ్యాగ్స్, తదితర వాటిని పవర్ పాయింట్ ద్వారా వివరించారు. జిల్లాల వారీగా ఆయన సమీక్షించారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కమిటీ ఏర్పాటు తద్వారా శిక్షణ ఇవ్వాలన్నారు. పక్క రాష్ట్రాల నుంచి బిల్లులు లేకుండా ధాన్యం, బియ్యం వచ్చే వాటిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దృష్టి సారించాలని, కమిషనర్ అరుణ్‌కుమార్ ఎస్పీకి సూచించారు. అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం జిల్లాల జాయింట్ కలెక్టర్లలో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కెవి విశ్వనాధన్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ స్వరూపరాణి, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల డిఎస్ఓ, డిఎంలు, లీగల్ మెట్రాలజీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గాడు చిన్నికుమారి లక్ష్మీ

7వపేజీ తరువాయి

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రేసులో కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, ఆడారి కిషోర్‌కుమార్‌తో పాటు గాడు చిన్నికుమారి లక్ష్మీ కూడా వున్నారు. సామాజిక సమీకరణాలు, విద్యాభ్యాసం, పార్టీ అవిర్భావం నుంచి.. పార్టీ బలోపేతానికి ఆ కుటుంబం చేస్తున్న కృషి నేపథ్యంలోనే.. గాడు చిన్నికుమారి లక్ష్మీని ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినట్టు తెలుస్తోంది.

# వర్షాలు తగ్గిన వెంటనే రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి

7వపేజీ తరువాయి

అన్నారు. అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వెళ్లే మార్గం, సుంకరమెట్ట రోడ్డు, చౌలవాడలోని దర్జీ నగర్ తదితర ప్రాంతాల్లో రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నాయని వర్షాలు తగ్గిన వెంటనే వీటి మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖపై చర్చ జరుగుతున్నప్పుడు అమర్నాథ్ మాట్లాడుతూ తాను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్ళినప్పుడు ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని చెబుతున్నారని వెంటనే అధికారులు ఆయా గ్రామాలకు వెళ్ళి అర్హులైన వారందరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని ఆదేశించారు. ఒకవేళ జగనన్న ఇళ్ల కాలనీలో స్థలం వేసుకున్న వారు తమ సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవాలి అనుకుంటే జగనన్న కాలనీ లో ఇచ్చిన పట్టాలు రద్దు చేసి వేరే వారికి ఇవ్వాలని అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖపై చర్చ జరిగినప్పుడు రైతు భరోసా కేంద్రాలు నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇదిలా ఉండగా గడప గడపకు మన ప్రభుత్వానికి కార్యక్రమానికి వెళుతున్న సమయంలో చాలామంది పిల్లలు అంగవైకల్యంతో బాధపడుతూ కనిపించారని ఇటువంటి వారిని ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రవి సుభాష్‌కు మంత్రి అమర్నాథ్ సూచించారు.

# ఆన్‌లైన్‌లో ప్రేమ పేరిట యువతికి గేలం

7వపేజీ తరువాయి

21 ఏళ్ల యువతి డిగ్రీ చదువుతున్న రోజుల్లో ఫేస్‌బుక్‌లో పరిచయం వున్న చెక్క సునీల్ అనే వ్యక్తి నుంచి ఫ్రెండ్ రిక్వెస్ట్ రావడంతో ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడి ప్రేమగా మారింది. కొన్నిరోజుల తర్వాత ఇద్దరి మధ్య అభిప్రాయబేధాలు రావడంతో యువతి చెక్క సునీల్‌ని దూరం పెట్టింది. ఇది నచ్చని చెక్క సునీల్ యువతిపై కక్ష పెంచుకొని ఆమె ఫొటోస్ ప్రొఫైల్ పిక్‌గా పెట్టి యువతి పేరు మీదుగా రెండు ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అక్కౌంట్స్‌ని క్రియేట్ చేశాడు. తర్వాత యువతి న్యూడ్ చిత్రాలను కుటుంబ సభ్యులకు పంపించడమే కాకుండా వాటిని సోషల్ మీడియాలో పెట్టి డబ్బులు డిమాండ్ చేశాడు. దీంతో బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. ఈఎం,రేకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ భవానీ ప్రసాద్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా నిందితుడు చెక్క సునీల్‌ను అదుపులోనికి తీసుకున్న శుక్రవారం రిమాండ్‌కి తరలించారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జీవీఎంసీకి 4వ ర్యాంకు పట్ల సీఎం జగన్ అభినందనలు

7వపేజీ తరువాయి

స్వచ్ఛ సర్వేక్షణ్, పారిశుధ్య నిర్వహణ, ప్లాస్టిక్ నియంత్రణకు చేస్తున్న కృషికి సీఎం జగన్మోహన్‌రెడ్డి అభినందించారని జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు వివరించారు. ఇదే స్ఫూర్తితో అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, అన్ని రకాల స్వచ్ఛంద సంస్థలు, విశాఖ ప్రజలు కలిసి పనిచేస్తే.. వచ్చే సంవత్సరం మొదటి స్థానం దక్కించుకోగలుగుతామని సీఎం జగన్ ఆకాంక్షించినట్టు కమిషనర్ రాజాబాబు పేర్కొన్నారు.

# ఆలయానికి వితరణ



నక్కపల్లి,అక్టోబర్ 7,ప్రభాతవార్త

పట్టణంలోని వీవర్స్ కాలనీ నందు ప్రతిష్టాత్మకంగా నిర్మించ బడుతున్న వినాయకుని ఆలయ నిర్మాణానికి రాజీవ్‌నగర్ కాలనికి చెందిన రావి అప్పారావు(చిన్ని) 20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీంతో దాతను ఆలయకమిటీ సభ్యులు అభినందించారు.

# శిల్ప కళాకారుడికి సత్కారం



నక్కపల్లి, అక్టోబర్ 7,ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండుపురం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారి శిల్ప కళాకారుడు గంధ్రకత్తెర గణేశ్వరావు, లక్ష్మీదం పతులను భవానీ భక్తులు ఘనంగా సత్కరించారు. మంచి కళాకారుడని ఆలయ నిర్వాహకులు కొనియాడారు. పలువురు భవానీ భక్తులు ఉన్నారు.

# రాజగోపాలపురంలో అన్నసమారాధన

పాయకరావుపేట, అక్టోబర్ 7,ప్రభాతవార్త

మండలంలోని రాజగోపాలపురంలో కనకదుర్గమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయం నిర్మించి 26 సంవత్సరాలు అయిన సందర్భంగా వేలాదిమందికి అన్నసమారాధన ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సర్పంచ్ యన్నంరెడ్డి లోవరెడ్డి, రాజబాబు రెడ్డితో పాటు ఆలయకమిటీ సభ్యులు ఉన్నారు.

# వ్యక్తిపై దాడి - ఇరువురిపై కేసు నమోదు

నక్కపల్లి,అక్టోబర్7,ప్రభాతవార్త

ఒక వ్యక్తిపై దాడికి పాల్పడిన ఇరువురిపై నక్కపల్లి పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎస్.ఐ శిరీషా అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నక్కపల్లికి చెందిన సకురు స్వామి తన పొలంలోకి గురువారం వెళ్లాడు. ఆ పొలంలో అప్పటికే ఉపమాక శివారు సారిపల్లివానిపాలెంకు చెందిన మామిడి శ్రీను(బావ) మేకలను మేపుతున్నారు. స్వామి వ్యవసాయం పాడవుతుందని చెప్పగా, ముగ్గురి మధ్య ఘర్షణ జరిగింది. ఆ ఘర్షణలో స్వామిని తీవ్రంగా గాయపరిచినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మేరకు మామిడి శ్రీను, అతడి బావపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ శిరీషా తెలిపారు.

# పేద విద్యార్థుల కోసం ఆస్ట్రేడ్ ఎడ్యుకేషన్ ఫ్యూచర్ స్కిల్స్ కార్యక్రమాలు

అల్లిపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

పేద విద్యార్థుల కోసం ఆస్ట్రేడ్ ఎడ్యుకేషన్ ఫ్యూచర్ స్కిల్స్ కార్యక్రమాలు ఏఐబీఎక్స్ 2022 బిజినెస్ మిషన్‌లో భాగంగా ఆస్ట్రేలియన్ ట్రేడ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ భవిష్యత్ నైపుణ్య కార్యక్రమాలు ఆస్ట్రేలియా-ఇండియా సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్ ఛాలెంజ్‌ను బెంగళూరులో ప్రారంభించింది. ఆస్ట్రేడ్ యొక్క భవిష్యత్ నైపుణ్య కార్యక్రమాలు భారతదేశంలో నైపుణ్య కారక్రమాలు భారతదేశంలో నైపుణ్య సామర్థ్యంనున భారతదేశపు ఉద్యోగులకు అదనపు నైపుణ్యాలను ప్రపంచ శ్రేణి ఆస్ట్రేలియన్ వృత్తివిద్య శిక్షణ, విద్యా కార్యక్రమాల ద్వారా అందిస్తుంది. ఆస్ట్రేడ్ దీని కోసం ఆస్ట్రేలియన్ నైపుణ్య ప్రదాలతో కూడిన డెలిగేషన్‌ను 2023 సంవత్సరంభాలో తీసుకురానుందింది. ఆస్ట్రేడ్ ఇప్పుడు నాస్కామ్ రెండు యూనివర్సిటీ లతో ఆస్ట్రేలియా ఇండియా సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్ ఛాలెంజ్ కోసం భాగస్వామ్యం చేసుకోనుంది.

## మిస్టరీని ఛేదించిన చింతపల్లి సబ్ డివిజన్ పోలీసులు

**ప్రతిభ కనబరిచిన పోలీసులకు అభినందనలు తెలిపిన ఎస్పి, ఏఎస్పిలు, సతీష్ కుమార్, ప్రతాప్ శివ కిషోర్**

**చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 7 ప్రభాతవార్త**



చింతపల్లి మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుడుముసారి పంచాయితీ సంపంగిపుట్టు గ్రామానికి చెందిన చెదల కాంతమ్మకి అదే గ్రామానికి చెందిన వండలం గోపాల్‌తో 2021 సం.లో పెళ్లి సంబంధం చూశారు. అయితే వండలం గోపాల్ జి.మాడుగుల మండలం లువ్వాసింగి పంచాయితీ చిట్టంపుట్టు గ్రామానికి చెందిన కోరాబు లక్ష్మిలు గత ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. చెదల కాంతమ్మను పెళ్లి సంబంధం చూసినప్పటి నుండి వండలం గోపాల్‌తో కాంతమ్మ చనువుగా ఉంటూ లక్ష్మితో కలవడానికి ఆంక్షలు విధించింది. దానితో కోరాబు లక్ష్మి వండలం గోపాల్‌ని నన్ను ప్రేమించి ఆమెతో ఎలా పెళ్లి సంబంధం చూస్తావు, నీ పేరు రాసి నేను చనిపోతానని గోపాల్‌ని బెదిరించి, మన ఇద్దరం కలిసి ఉండాలి అంటే చెదల కాంతమ్మ అడ్డు తొలిగించాలని గోపాల్‌పై లక్ష్మి ఒత్తిడి తెచ్చింది. దాని కోసం వారిద్దరూ గత ఏడాది వినాయక చవితికి ఒక నెల రోజులు ముందు లక్ష్మి ఇంటి వద్ద ఇరువురు కుర్చోని వినాయకచవితి రోజు అయితే రెండు గ్రామాల ప్రజలు మండపాల దగ్గర ఉంటారని, ఆ రోజు లక్ష్మి ఇంటికి చెదల కాంతమ్మని తీసుకొనివచ్చి చంపుటకు పథకం పన్ని వారి పథకం ప్రకారం గత ఏడాది సెప్టెంబర్ 10న వినాయక చవితి రోజున కోరాబు లక్ష్మి, చెదల కాంతమ్మ ఇంటికి వెళ్లి గోపాల్‌ని పెళ్లి చేసుకో, నేను మీ మధ్య ఉండనని కాంతమ్మకు నమ్మబలికిన లక్ష్మి తనను ఇంటివరకు దిగబెట్టమని అడగడంతో కాంతమ్మ లక్ష్మిలు మధ్యాహ్నం ఆ దినం ఒంటి గంటకు కాంతమ్మ ఇంటి దగ్గర బయలుదేరి నడుచుకుంటూ చిట్టంపుట్టులో గల లక్ష్మి ఇంటికి చేరుకొని, ఆ సమయంలో లక్ష్మి తల్లి, చుట్టుపక్కల గృహాలకు చెందిన వారు వినాయక మండపానికి పూజకు వెళ్లడం వలన ఆ చుట్టుపక్కల ఎవరూ లేనందున, సుమారు మధ్యాహ్నం 2.30 గంట లకు లక్ష్మి ఇంటిలో చెదల కాంతమ్మ కూర్చొని ఉండగా, పథకం ప్రకారం లక్ష్మి, గోపాల్‌లు అప్పటికే సిద్ధంగా ఉంచిన ఇనుప గొడ్డలి వెనుక పిడి భాగంతో బలంగా కాంతమ్మ తల వెనుక భాగంలో లక్ష్మి కొట్టగా కాంతమ్మ క్రింద పడి అమ్మా! అని అరిచి గిలగిల కొట్టుకుంటూ ఉం డగా, ఇంతలో ఇంటి బయట కాపలాగా ఉన్న గోపాల్, కాంతమ్మ ఆర్తనాదాలు విని వెంటనే ఇం ట్లోకి వెళ్లి కాంతమ్మ నోరు, ముక్కును ఊపిరి ఆడకుండా చేయడంతో పాటు లక్ష్మి మరలా గొడ్డలితో మరోసారి బలంగా కాంతమ్మ తలపై కొట్టగా ఆ యువతి అక్కడికక్కడే మరణించిం ది. కాంతమ్మ శవం ఎవ్వరికీ దొరకకూడదని, లక్ష్మి ఇంటికి కుడివైపున బూసరి రంగారావు పసుపుదొడ్డిని అనుకోని ఉన్న పనసచెట్లు కిందన దుంపల కోసం తవ్విన గోతిలో గోపాల్, లక్ష్మిలు గుణపంతో మరో కొంచెం లోతు తవ్వి, కాంతమ్మ శవాన్ని రగ్గులో చుట్టి పూడ్చిపెట్టి ఎవరికీ అనుమానం రాకుండా తిరుగుతున్న నేపథ్యంలో కాంతమ్మ కనిపించకపోవడంతో కాం తమ్మ తల్లి నారాయణమ్మ లక్ష్మి మీద అనుమానంతో అన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. లక్ష్మి, గోపాల్‌ల అనుమానస్పద ప్రవర్తనతో గ్రామ పెద్దలలో పంచాయితీ నిర్వహించగా లక్ష్మి, గోపాల్‌లు పొంతనలేని సమాధానాలు చెప్పి తప్పించుకొని గత కొంతకాలంగా రాజమండ్రి దగ్గర ఆలమూరులో చేపల చెరువులో పనిచేస్తున్నారని, వారిద్దరిపై నిఘా ఉంచి సంపంగిపుట్టు, చిట్టంపుట్టు గ్రామాలలో లక్ష్మి, గోపాల్‌ల గురించి విచారణ చేస్తూ, సాంకేతిక పరిజ్ఞానంతో అన్న వరం పోలీసులు వారిద్దరిని చాకచక్యంగా అరెస్ట్ చేసి ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్ కేసుమిస్టరీని చేదించి చంపి పూడ్చిపెట్టిన చెదల కాంతమ్మ మృత దేహాన్ని వెలికి తీశారు. ఈ కేసు మిస్టరీని చేదించడంలో ప్రత్యేక ప్రతిభ కనబరచిన అన్నవరం ఎస్సై పీ సాయి కుమార్, సిబ్బంది జీ.రమణమూర్తి, కన్నారావు, కొండందొర, శంకర్రావు, రాములను అల్లూరి జిల్లా సూప రిండెంట్ ఆఫ్ పోలీస్ సతీష్ కుమార్, చింతపల్లి ఏఎస్ పి ప్రతాప్ శివ కిషోర్‌లు అభినందించారు.

## జీకేవిధి రైతు భరోసా కేంద్ర వద్ద సమీక్ష సమావేశం

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబరు 7 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద రైతు భరోసా కేంద్రలకు ఎంపిక చేసిన వాలంటీర్స్‌కి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసి రైతు భరోసా కేంద్రం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు గురించి ఎంపీపీ, ఎంపిడిఓ అధ్యక్షతన వాలంటీర్స్‌కి దిశా నిర్దేశం చేయడం జరిగింది. రైతు భరోసా కేంద్రాలలో ఏర్పాటు చేసిన వాలంటీర్లు తప్పనిసరిగా రైతు భరోసా కేంద్రం వద్ద ఉండి విధులను నిర్వహించాలని, వ్యవసాయ పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎంపిడిఓ అన్నారు. ప్రస్తుతం ఈ క్రాప్ బుకింగ్ ఈ కేవైసీ ప్రతి రైతు తప్పనిసరిగా చేయించుకోవాలి కావున వాలంటీర్స్ అందరు సహకరించి 10 వ తేదీన లోపు ఈకేవైసి నమోదు కార్యచరణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, పిఓపిఆర్డి వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఉచిత హెూం నర్సింగ్ కోర్స్ శిక్షణ

**చింతపల్లి(నర్సీపట్నం అక్టోబర్ 7 ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గిరిజన మహిళలకు స్వయం ఉపాధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే నిమిత్తం జి.ఎం. ఆర్ సంస్థ నాగావళి వారి సౌజన్యంతో స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (నరిడే) వారి సహకారంతో చింతపల్లి, జి.కె వీధి, పెదబయలు మండలాలకు చెందిన 35 మంది గిరిజన యువతులకు 30 రోజులు పాటు విజయనగరం జిల్లా నరిడే విజిట్ రాజంలో చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్ పి ప్రతాప్ శివ కిషోర్ వారు మాట్లాడుతూ నేటి (శనివారం) ఉదయం 9గం.లకు స్థానిక శిక్షణ కేంద్రం వద్ద టాటా టెక్నాలజీస్ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, అందులో ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన యువతులు పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించబడునని ఆయన తెలిపారు.

## రాజధాని వికేంద్రీకరణతోనే మూడు ప్రాంతాల అభివృద్ధి :జెడ్పిటిసి

**చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబరు 7 ప్రభాతవార్త**



రాజధాని వికేంద్రీకరణతోనే మూడు ప్రాంతాలు ఏకకాలంలో అభివృద్ధి చెందుతాయని జెడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నపుడు అధికారం చేపట్టిన ప్రతి ప్రభుత్వం హైదరాబాద్ అభివృద్ధి తప్ప ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేయలేదన్నారు. నేడు రాష్ట్రం విడిపోయి హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, ఒక్క అమరావతి రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు విశాఖపట్నం, కర్నూలు ప్రాంతాలు కూడా అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అమరావతి ప్రాంత రైతులను రెచ్చగొట్టి పాదయాత్రలు చేయిస్తున్నారని, అంతేకాకుండా ఆ ప్రాంత ప్రజలను వైజాగుకు గెట్టని వారిగా తయారు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రైతులు పాద యాత్రల పేరు చెప్పి ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకోవడం సమంజసం లేదని, వెలనంత త్వరగా పాదయాత్రను నిలిపివేసి వైకాపా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయానికి అనుగుణంగా ఆలోచించి అభివృద్ధికి స్వాగతించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో రెండవ రోజు

**మాధవధార, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా సీతం ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీహరి కోట షార్ కేంద్రం వారు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ రోజు (శుక్రవారం) జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు దాదాపు వెయ్యి మంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 50 ప్రాజెక్టులను సుమారు 250 మంది విద్యార్థులు ప్రదర్శించగా వారి ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అలాగే 6వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలో 250 మందికి పైగా పాల్గొనగా వారిలో తరగతుల వారీగా 10మందికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి ప్రదానం చేసారు. 6, 7వ తరగతి విద్యార్థులకు శాటిలైట్ అప్లికేషన్ ఇన్ డైలీ లైఫ్ అనే అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహించగా 80 మందికి పైగా పాల్గొన్నారు. అలాగే 8, 10వ తరగతి వరకు విద్యా ర్థులకు స్పేస్ అండ్ సస్టైనబిలిటీ అనే అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహించడం జరిగింది. అందరు విద్యార్థులకూ స్ఫూర్తి కలిగించేలా తరగతులవారీగా ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్ వచ్చి ప్రదర్శనను తిలకించారు. కళాశాలలో ఈ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను నిర్వహిస్తున్న షార్ బృందం వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాలన్నీ షార్ బృందం జి.అప్పన్న, వి.ఆర్.కె. ఎస్. ప్రసాద్, బి.సత్యసాయిముధు, గి.కుమారి, ఐ.ఆదినారాయణల పర్యవేక్షణలో నిర్వహించారు.

## 53 మంది వాలంటీర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**పాడేరు, అక్టోబర్ 07, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 53 గ్రామ వాలంటీర్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ 53 ఖాళీలు భర్తీతో అన్ని గ్రామ సచివాలయాలకు గ్రామ వాలంటీర్లు ఉంటారని తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామ వాలంటీర్ల భర్తీకి ఆయా మండల అభివృద్ధి అధికారులు ఈ నెల 7న నోటిఫికేషన్ జారీ చేస్తారని, 10వ తేదీ నుండి 12వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. 13న దరఖాస్తులు పరిశీలించి 14న సెలక్షన్ కమిటీ మౌఖిక పరీక్ష నిర్వహిస్తుందని, ఎంపికైన అభ్యర్థులకు 15న తెలియజేసి 17న ఒక రోజు శిక్షణను ఇచ్చి 18న నియామక ఉత్తర్వులు జారీ చేస్తారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలలో గల ఖాళీలను వెల్లడించారు. చింతూరు మండలంలో 11, జి.మాడుగుల మండలంలో 7, జి.మాడుగుల, అడ్డతీగల మండలాలలో ఐదేసి, గంగవరం, పాడేరు, కొయ్యూరు మండలాలలో నాలుగేసి ఖాళీలు, మారేడుమిల్లి మండలంలో 3, వై. రామవరం, చింతపల్లి, రాజవొమ్మంగి మండలాలలో రెండేసి ఖాళీలు, హుకుంపేట, కూనవరం, రంపచోడవరం, వరరామచంద్రపురం మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున వాలంటీర్ల ఖాళీలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ భవన నిర్మాణాలు వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం**

**పాడేరు, అక్టోబర్ 7ప్రభాతవార్త**



ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లాలోని పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీడీఓలతో కలెక్టర్ కార్యాలయం నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్‌ల పనుల పురోగతిపై ఐటిడిఎల వారీగా అడిగి తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ చేసిన పనుల బిల్లులు వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. బిల్లులు చెల్లించడానికి తగిన చర్యలు చేపడతామని అన్నారు. కాంట్రాక్టర్లు పనులు చేయకపోతే కాంట్రాక్టర్ తొలగించి వేరొకరికి పనులు అప్పగించాలని స్పష్టం చేశారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు భవన నిర్మాణాలపై సమావేశాలు నిర్వహించాలని సూచించారు. నేను మండలాల్లో పర్యటించానని చెప్పారు. క్షేత్ర స్థాయి సమస్యలు తెలుసని అన్నారు. ఎం.పి.డి.వొలు, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆర్.గోపాల కృష్ణ, ఆర్.సి.వరం పి.ఓ సూరజ్ గనోరే, చింతూరు పి.ఓ, రామ శేషు, పంచాయితీ రాజ్ పి.ఐ.యు.ఈ.ఈ.కే. లావణ్య కుమార్, డ్వామా పి.డి. రమేష్ రామన్, ఉపాధి హామీ ఎపిడి జె.గిరిబాబు, ఎంపీడీఓలు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్‌ల అరెస్టులకు ఖండన

**పాడేరు, అక్టోబర్7, ప్రభాతవార్త**

గ్రామ పంచాయితీలకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే పంచాయితీలకు బదిలీ చేయాలని కోరుతూ పంచాయితీ రాజ్ శాఖ అధికారుల వద్దకు వెళ్ళిన సర్పంచ్‌లను అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీల నిధులను మళ్ళించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీలకు కేటాయించిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.7,500 కోట్లు సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యుల అనుమతి లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే బదలాయించుకున్నదని విద్యుత్ బకాయిలు పేరుతో జమ చేసుకోవడానికి జివోలు జారీ చేసిందని ఫలితంగా నిధులు లేక గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయని గ్రామ పంచాయితీలకు న్యాయంగా దక్కాల్సిన నిధులు జమ చేయాలని గత కొంత కాలంగా సర్పంచ్‌లు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని నిధుల అంశంపై పంచాయితీరాజ్ శాఖ అధికారులతో చర్చించడానికి విజయవాడకు వచ్చిన వారితో పంచాయితీరాజ్ శాఖ అధికారులు బెదిరింపు ధోరణిలో మాట్లాడి పోలీసులతో నెట్టివేయించారని వారికి కనీసం మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకుండా సుమారు 100 మంది సర్పంచ్‌లను అరెస్టు చేశారని రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన సర్పంచ్‌లపై దౌర్జన్యం చేయడం గర్హనీయం. కమిషనర్ కార్యాలయానికి రాకుండా ముందస్తు నోటీసులు ఇచ్చారని అర్ధరాత్రి ఇళ్ళకు వెళ్ళి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామిక వైఖరి విడనాడి పంచాయితీల నిధులు వెంటనే జమ చేయాలని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## 9న వికేంద్రీకరణపై రౌండ్ టేబుల్ సమావేశం

**హాజరు కానున్న అల్లూరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఐటి.పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్**

**పాడేరు, అక్టోబర్7,ప్రభాతవార్త**

వైసిపి రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానులు ఏర్పా టు వికేంద్రీకరణపై అన్ని పార్టీల అభిప్రాయాలను, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయుల సంఘాలు, మహిళా సంఘాలు, గిరిజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాలకు చెందిన వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తెలుసుకోవ డం కోసం ఈ నెల 9న పాడేరు కాఫీ హౌస్‌లో రౌండ్ టేబుల్ సమావేశం పాడేరు ఎమ్మెల్యే కొట్టి గుల్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరగనుందని ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింగ రావు శుక్రవారం పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్ర ఐట, పరిశ్రమలశాఖ మంత్రి, అల్లూరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్యఅతిథిగా హాజరు కాను న్నారని అలాగే అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి శుభద్ర, అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి, జిసిసి చైర్పర్సన్ స్వాతి రాణి, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు హాజరుకానున్నారని డా.నరసింగరావు తెలిపారు. కావునా మూడు రాజధానులు ఏర్పాటు, వికేంద్రీకరణపై జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు, మహిళా సంఘాలు గిరిజన సంఘాలు సంఘాల ప్రతి నిధులు విధిగా హాజరై రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం వికేంద్రీకరణ నిర్ణయంపై తమతమ అభిప్రాయం వెల్లడించాలని ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.నరసింగరావు విజ్ఞప్తి చేశారు.

## నిస్వార్థ సేవలతోనే మానవ జన్మకి సార్థకత

**మాధవధార, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



సమాజానికి నిస్వార్థంగా సేవలనందించే వారి మానవ జన్మ సార్ధకమౌతుందని, దానికి తార్కాణమే సంగీత జనకులం అధినేత స్వర్గీయ ఐవిఎల్ శాస్త్రి కర్ణాటక శాస్త్రీయ సంగీత రంగంలో చేసిన కృషి అని జగద్గురు పీఠం గౌరవ అధ్యక్షులు డా.కె.ఎస్.శాస్త్రి పేర్కొన్నారు. తాటిచెట్లపాలెంలోగల మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్ భవనంలో సంగీత జనకులం ఏర్పాటు చేసిన ఉచిత సంగీత శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యాదానం వలన కేవలం ఆత్మ సంతృప్తి మాత్రమే కాకుండా సమాజానికి మేలు జరుగుతుంటుందన్నారు. మాస్టర్ ఇ.కె దగ్గర ఇలాంటి శిక్షణ తాము పొందామని చెప్పారు. తన యావజ్జీవితాన్ని సంగీత సేవకు అంకితం చేసిన ఐ.వి.ఎల్. శాస్త్రి ధన్యాత్ములని ఆయన చెప్పారు. జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ సంస్కృతి సదనంలో మాస్టర్ పార్వతీకుమార్ నేతృత్వంలో జరుగుచున్న సేవా కార్యక్రమాలతో పాటు సంగీత జనకులం ఆధ్వర్యంలో సంగీత పరమైన సేవలనందించడం అభినందనీయమన్నారు. సంగీత జనకులం అధ్యక్షులు ఇంద్రగంటి కాళీప్రసాద్ మాట్లాడుతూ సంగీత జనకులం 1979 సంవత్సరంలో మాస్టర్ ఇ.కె ఆశీస్సులతో నెలకొల్ప బడిందన్నారు. ఇంతవరకు ఇరవై వేలకు పైగా సంగీత జనకులం ద్వారా శిక్షణ ఉచితంగా పొందారని ఆయన వివరించారు. జనకులం అధ్యాపకురాలు ఐ.రమణి శిక్షణా తరగతులను ప్రారంభించారు. డా.కె. ఎస్.శాస్త్రిని కాళీప్రసాద్ దంపతులు సన్మానించారు. భాగంగా సంగీత జనకులం విద్యార్థులు శ్రావ్యంగా ఆలపించిన గోవింద గోవింద యని కొలువరే శరణు శరణు సురేంద్ర సన్నుత, మధుర మధుర మీనాక్షి, శ్రీ సరస్వతి హితే అనే వాగ్గేయకారుల కీర్తనలు ఆహ్లాదాన్ని కలిగించాయి. శారదా సుబ్రహ్మణం, జనకులం కార్యదర్శి కె.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మేభ గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా ముంచగిపుట్టు మండలం మాకవరం గ్రామ పంచాయితీ మేభ గ్రామంలో అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాలు మేరకు మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ జి.రామమూర్తి మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు, బస్సు చార్జీలు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు, పెట్రోల్, డీజీల్, ధరలు పెరగడం వలన సామాన్యుడుకి భారం పడుతున్నది. రాష్ట్రంలో అరాచకా, ఇష్టం రాజ్య పరిపాలన చేస్తున్న వైసీపీ అధినేతకి రాబోయే రోజులలో గుణపాఠం తప్పదు. మండలం పార్టీ అధ్యక్షులు కె.బలరాం రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ జి.రామమూర్తి, జోలాపుట్ మాజీ సర్పంచ్ వి.రామస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కె.జాగత్రాయ్, ఎం.చిన్ని బాబు, రఘుపతి పాడల్, కె.కామరాజు, కె.రామదాసు, బి.గోవర్ధన్, వి.రమేష్ ప్రసాద్, కె.శ్రీను, నర్సింగ్‌మూర్తి, బి.సోనాధర్, సాధురం, జయరాం, నగేష్, ఎ.సింహాచలం, కామేశ్వరరావు, కె.చంద్రశేఖర్, బి.సీతారాం, బి.రామకృష్ణ, కె.రవి, ఎ.లైకోన్, కె.భాస్కర్, ఎ.జగన్నాధ, గ్రామ మహిళలు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది.

## హెచ్.డి.ఎఫ్.సి బ్రాంచ్ ప్రారంభం

**భీమునిపట్నం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



భీమునిపట్నంలో హెచ్.డి.ఎఫ్.సి నూతన బ్రాంచిని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించడం జరిగింది. జీవీఎంసీ పరిధిలో 35వ బ్రాంచి అని హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ఖాతాదారుల సేవలో ముందు ఉంటుందని అభినందించారు. భారతదేశం మెట్టమొదటి ప్రవేటు బ్యాంక్‌లో హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ మొదటి స్థానంలో నిలిచినందుకు శ్రీ పాదవిశ్వనాథని అభినందించారు. బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ భీమునిపట్నం ప్రజలకు ఖాతాదారులకు మంచి సేవలను చెయ్యాలని, భీమునిపట్నం మేనేజర్‌గా రావటం ఆనందంగా ఉందని అన్నారు. క్లస్టర్ హెడ్.సందీప్ పట్నాయక్, నమ్మి రాజేష్, డిప్యూటీ మేనేజర్ కాకర సురేష్, అధికారులు, 1,2,3,4 వార్డుల కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## అలుపెరుగని అవంతి పాదాలకు ఒకటే ఆరాటం

**భీమునిపట్నం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



నిరంతరం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తీర్చాలని, ఈ గుండెకు ఒకటే తపన ప్రజలే ప్రాణంగా ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా పాలన చేయాలని రాజకీయ రథచక్రాధరుడికి ఒకటే ఆలోచనని తనున్న చోట అందరూ సంతోషంగా ఉండాలని వారి సంతోషంలో తాను ఉండాలని అవంతి అంటే ఎంతైనా ఇంటింటికి వాలంటీర్ వ్యవస్థ రానప్పుడే ఎంఎల్ఏగా, ఎంపిగా గడప గడపకు తిరిగిన తొలి రాజకీయ ప్రజాపాలన నాయక తొలి వాలంటీర్ అవంతి అందరివాడు, అందరి కోసం తానుండే వాడు అని ప్రజలు అనుకుంటున్నారు.

## పట్టణంలో వరుణ ప్రతాపం.... అవస్థలు పడ్డ వాహనదారులు

**యలమంచిలి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



పట్టణ మున్సిపాలిటీలో గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. గురువారం, శుక్రవారం నాడు కురిసిన వర్షానికి పట్టణంలోని పలు కాలనీల్లోకి ఉన్న కాలువల్లో చెత్త తియ్యకపోవడంతో ఎప్పుడు వర్షం వచ్చినా కాలువలు నిండిపోయి డ్రైనేజీ నీరు, వరద నీరు ఏకమైపోతున్నాయి. దీనివలన ప్రజలు అవస్థలు పడుతున్నారు. పట్టణ ప్రధాన రహదారిని అనుకుని ఉన్న ఎమ్మార్వో ఆఫీసు రోడ్డు, ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు, ధర్మవరం వీధికి వెళ్లే రోడ్డులలో మోకాళ్ళ మేర లోతు నీరు చేరడంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు నానా అవస్థలు పడ్డారు. ముఖ్యంగా పట్టణ ఫైర్ ఆఫీసు కాలనీ వద్ద గల శేషు గెడ్డ రోడ్డు మీద నుంచి పారడంతో అనకాపల్లి వైపు వెళ్లే వాహనదారులు, కాలనీ వాసులు బిక్కుబిక్కుమంటూ గెడ్డను దాటారు. ఈ విషయంపై స్థానికులు మాట్లాడుతూ 13 సం.లు కావస్తున్నా ఫ్లై ఓవర్ ఎలాగు పూర్తి చేయలేని స్థానిక నాయకులు కనీసం ఈ శేషు గెడ్డ పైనైనా సరే దృష్టి పెట్టాలన్నారు. వర్షం పడిందంటే ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీరుతో శేషు గెడ్డ పొంగి రోడ్డు పైకి వస్తుందని దానితో గెడ్డలో నీటి ప్రవాహం తగ్గేవరకు అటు వాహనదారులు, పక్కనే ఉన్న కాలనీ వాసులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. గెడ్డ విషయమై స్థానిక నాయకులు స్పందించి శేషు గెడ్డ వద్ద బ్రిడ్జ్‌ని నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దీనిపై స్థానిక నాయకులు, అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## యలమంచిలో భారీ వర్షం

**యలమంచిలి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా యలమంచిలి పట్టణంలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొన్ని గంటల వ్యవధిలో అత్యధికంగా 6.76సెం.మీ వర్షం నమోదైంది. మున్సిపాలిటీలో పలు వార్డులలో డ్రైనేజీలు పొంగి పొర్లడంతో నీరు ఎక్కడ ఇళ్లలోకి వచ్చేస్తుందో అని ప్రజలు బిక్కుబిక్కుమన్నారు.

## రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావాలి

**యలమంచిలి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



పట్టణ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం టిడిపి ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్, ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేత టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. యలమంచిలి నియోజకవర్గంలో వైసీపీ ఆగడాలు రోజు రోజుకి ఎక్కువైపోతున్నాయని వాటికి అడ్డుకట్ట వేయాలంటే నియోజకవర్గంలో కార్యకర్తలంతా టిడిపిని అధికారంలోకి తేవడానికి నడుం బిగించి పనిచేయాలన్నారు. మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ పార్టీకి సంబంధించిన ఎటువంటి వదంతులు నమ్మొద్దని, ప్రతీ ఒక్కరూ పార్టీ కోసం పనిచేయాలని ఇప్పటికే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి పదవులు పొందిన వారంతా తమ గ్రామాల్లో సభ్యత్వ నమోదులు చురుగ్గా చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ధూళి రంగనాయకులు, రాజానా రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శులు శ్రీనివాసరావు, కాంద్రకోట చిరంజీవి, సూర్య నాగేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు నానాజీ, రాంబిల్లి పార్టీ అధ్యక్షులు దిన్ బాబు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి దాడి ముసిలి నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడారి రమణ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు అన్నం వెంకట్రావు నాలుగు మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఈకేవైసి తప్పనిసరి : ఏవో సమంత

**యలమంచిలి, అక్టోబర్ 7 ప్రభాతవార్త**



మండలంలో మామిడివాడ, పంచదార్ల ఆర్బికేలను శుక్రవారం వ్యవసాయాధికారి సమంత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాలలో జమ అవ్వడానికి ఈ నెల 10వ తేదీ లోపు ఈకేవైసిని పూర్తి చేసుకోవాలన్నారు. అదే విధంగా పీఎం కిసాన్‌కి అర్హత ఉండి ఇప్పటివరకు ఈకేవైసిని చేయించుకొని వారెవరైనా ఉన్నట్లయితే సమీప ఆర్బికేలలో సంప్రదించి ఈకేవైసినీ చేయించుకొవాలన్నారు. ఎఈఓ ప్రసాద్, ఆర్బికే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటర్ల జాబితాలో పేర్లను నమోదు చేసుకోవాలి

**పద్మనాభం అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మండలంలో అర్హులైన పట్టభద్రులు ఓటర్ల జాబితాలో పేర్లను నమోదు చేసుకోవాలని మండల తహశీల్దార్ ఎం.లోకేశ్వరరావు తెలిపారు. 2019 అక్టోబరు 30 నాటికి పట్టబద్రులైన వారు ఓటరుగా నమోదు చేసుకొనుటకు అర్హులని చెప్పారు. డిగ్రీ ఇంజనీరింగ్ డిగ్రీకి సమానమైన డిప్లమో ఓపెన్ డిగ్రీ ఎంబిబిఎస్ అగ్రికల్చర్ ఆయుర్వేదంలో డిగ్రీ పట్టభద్రులు ఓటు పొందేందుకు అర్హులని ఫారం 18 నింపి తమ కార్యాలయంలో దరఖాస్తు చేయాలని తహశీల్దార్ కోరారు.


## విస్తారంగా కురుస్తున్న వర్షాలు

**పద్మనాభం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

పద్మనాభ మండలంలో అల్పపీడన ప్రభావం వలన నాలుగు రోజుల నుండి విపరీతమైన వర్షాలు పడుతున్నాయి. ఈ వర్షపు నీరు రోడ్లపై చేరుకొని వాహన చోదకులకు ఇబ్బంది కలుగుచున్నదని ప్రజల నిత్యావసర పనులకు కూడా ఈ వర్షాలు ఆటంకాలు కలుస్తానని ప్రజలు రాబోతున్నారు. ఈ నాలుగు రోజుల వర్షాలకు గ్రామాల్లో ఉన్న చెరువులు నిండుతున్నాయి.

## వరద ముంపుకు గురైన స్వయంభు.. దేవునికి తప్పని కష్టాలు

**చోడవరం అక్టోబర్ 7 ప్రభాతవార్త**



మానవులే కాదు దేవుళ్ళుకు కూడా ఈ కలికాలంలో కష్టాలు తప్పలేదు. ఫలితంగా చోడవరంలో వేంచేసి ఉన్న శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి భారీ వర్షాలు సైతం ముంపుకు గురవక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో భక్తులు ఆవేదన కూడా చెప్పనలవి కానిది. చోడవరం స్వయంభు విఘ్నేశ్వరుడు ఉత్తరాంధ్రలోని ప్రసిద్ధి చెందిన దేవుడు. అయితే ఈ ఆలయం చెరువులో నిర్మించుకోవడం చెరువులోనే స్వామి స్వయంభుగా అవతరించడం, స్వామి తొండం చెరువు లోపల గర్భంలో ఎక్కడుందో తెలియక పోవడం వంటి పరిస్థితిలలో ఆది నుంచి కూడా ఈ స్వామివారికి వరద ముంపు తప్పడం లేదు. దీంతో అర్చక బృందం ఎప్పటికప్పుడు ఆ నీటిని తొలగిస్తూ ఉంటారు. కొత్తచెరువు నిండిన ప్పుడు, వరదలు వర్షాలు వచ్చినప్పుడు ఊటనీరు స్వామి కిందికి చేరడం పరిపాటిగా మారిపో యింది. భక్తులకు కూడా ఇది అలవాటుగా మారిపోయింది. అర్చకులు కూడా నీటిని తొలగిస్తూ పూజలు నిర్వహిస్తుంటారు. నీరు గర్భాలయంలోకి ప్రవేశించకుండా మార్గం అంటూ ఏమి కనిపిం చడం లేదు. ఆలయం కూడా రోడ్డుకి దిగువున ఉండడంతో వర్షపు నీరు కూడా ఆలయంలోకి ప్రవేశిస్తుంది. దీంతో మానవునికే కాదు ఆ భగవంతుడికి కూడా వరద కష్టాలు తప్పడం లేదం టూ భక్తులు వ్యాఖ్యానిస్తుంటారు. ఈ సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుందో ఆ గణనాథుడే చెప్పాలంటూ భక్తులు అంటుంటారు.

## పంచాయితీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కవిటి, అక్టోబరు 7ప్రభాతవార్త



పంచాయితీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పంచాయితీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. ఈమేరకు శుక్రవారంనాడు కవిటిపంచాయితీ కార్యాలయంలో ఎన్ఆర్‌జిసి అభివృద్ధి ప్రణాళికలపై గ్రామసభ సర ్పంచ్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భముగా సర్పంచ్ లక్ష్మణరావు మాట్లాడుతూ పంచాయితీలోగల 16పూర్తి స్థా యి మౌళికసౌకర్యాలు కల్పించడానికి కృషిచేస్తున్నట్లు అం దకు తగ్గ ప్రణాళికలు ఏర్పాటు ్ల చేసినట్లు సభా ముఖంగా తెలిపారు. ఆయాయా గ్రామాల్లో ఉన్న సమస్యలపై ఇప్పటికే పూర్తిస్థాయిలో అవగాహన కలిగిందని వాటిని ప్రణాళికబద్ధంగా పరిష ్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపిటిసిలు పూడి నీలాచలం, దుద్ది హేమలత ధర్మారావు, శంకర్‌ప్రధాన్, ఉపసర్పంచ్ కుమారి ధుర్యోధన, ఇఆర్‌డిఒ శివాజి పాణిగ్రహి, ఇఒ వీరభద్రస్వామి, మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్, నేతలు బర్ల నాగభూషణం, పిన్నింటి జైరామ్, బెందాళం రమణమూర్తిలతోపాటు వాలంటీర్లు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పతి ఇంటా సంతోషం జగనన్న లక్ష్యం

కవిటి, అక్టోబరు 7ప్రభాతవార్త



ప్రతి ఇంటా సంతోషం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష ్యం అంటూ మాజీ ఎమ్మెల్యే ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజు అన్నారు. ఈమేరకు శుక్రవారంనాడు గడగడపకు కార్యక్రమములో బాగంగా కపాస్కుద్ది గ్రామములో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా పలువురుతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు అందడానికి రాజకీయాలు లేవని అర్హతే కొలమానం అంటూ ఘంటాపథంగా ప్రజలకు తెలిపారు. అర్హతగల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఇందులో ఎవరు నిర్లక్ష్యం వహించినా వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, సిడాప్ ఛైర్మన్ సాడి శ్యాంప్రసార్‌రెడ్డి, రెడ్డిక కారో ్పరేషన్ ఛైర్మన్ లోకేష్‌రెడ్డి, కపాస్కుద్ది సర్పంచ్ కాయి దమయంతి భీమషేను, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పులకల శ్రీరాములు, ఎంపిటిసి తడక పార్వతి, బీన డిల్లీరావులతోపాటు పలువురు మండలపార్టీ ప్రతినిధులు, డైరెక్టర్లు, మహిళాసంఘాల ప్రతనిధులు పాల్గొన్నారు.

## రోడ్లపై మురికినీరు... అధికారులు పట్టించుకోరా..

పాలకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త



పాలకొండ పట్టణంలో మురికినీరు రహదారులపై సెలయేరులా పారుతోంది. ఇక్కడ డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో డ్రైనీజీలు నిండి చెత్తాచెదారంతో కూడిన మురికినీరు రోడ్లపై ప్రవహించి పలు ఇబ్బందులకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఆంజనేయసెంటర్ కూడలి, స్థానిక మెయిన్‌రోడ్డుపై ఈ మురికినీరు మోకాళ్లలోతులో ప్రవహించి తిరుగాడే వాహనాల కారణంగా పలు అంవాంతరాలు కలిగిస్తున్నాయి. బస్సులు, ఇతర భారీ వాహనాలు తిరుగాడి ప్రజలపై ఈ మురికినీరు పారుతోంది. పట్టణంలోని మెయిన్‌రోడ్డు, ఆంజనేయకాలనీ నుండి వస్తున్న రహదారి మార్గంలో డ్రైనేజీ సదుపాయం లేకపోవడం విశేషం. ఎంతో మంది అధికారులు నిత్యం ఈ రహదారులపై ప్రయాణిస్తున్నా, గత మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తూ రోడ్లపై మురుకునీరు ప్రవహిస్తున్నా పట్టించుకునే నాధులే కరువయ్యారని పలువురు ఆక్షేపిస్తున్నారు. పాలకొండ నగరపంచాయతీ రహదారులకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టకుండా తాత్సారం చేయడంతో ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఈ వర్షాకాలంలో ప్రజలు తీవ్ర జ్వరాలతో బాధపడుతుండడం, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విజృంభిస్తున్న తరుణంలో ఈ మురికి కూపాల కారణంగా దోమలు వృద్ధి చెందే అవకాశం వుందని ప్రస్తుతం మెయిన్‌రోడ్డు నుండి ఆంజనేయకాలనీ, నీలమ్మకాలనీలు దుర్వాసన వెదజల్లుతోందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే ఆంజనేయసెంటర్‌లో వివిధ వ్యాపారస్తులు, షాపింగ్‌మాల్స్ వున్నాయి. పాలకొండ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్‌తో సహా, ఇద్దరు వైస్ చైర్మన్‌లు, 20 మంది కౌన్సిలర్లు వున్నా కనీసం నగరపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెల్లడం లేదని, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి సమస ్యను తీర్చాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న నాగావళి

పాలకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలో అనుసంధానమై ప్రవహిస్తున్న నాగావళి నదీ ప్రవాహం ఉధృతమైంది. గత మూడు రోజులుగా వాతావరణంలో అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో నాగావళి నది పరవళ్లు తొక్కుతోంది. ముఖ్యంగా ఏటొడ్డు ప్రాంతాలు అప్రమత్తంగా వుండాలని కలెక్టర్‌లతో సహా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ముందస్తు హెచ్చరికలు జారీచేసి ఇప్పటికే కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. పాలకొండ మండలం అన్నవరం, అంపిలి, బూర్జ మండలం అల్లెన, ఏటొడ్డుపర్త, కిలంతర తదితర గ్రామాల ప్రజలు జాగ్రత్తగా వుండాలని నదీ ప్రవాహం కారణంగా గ్రామాల్లోకి నీరు ప్రవేశిస్తే వెంటనే తమకు సమాచారం అందివ్వాలని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా నాగావళి నదిలో మత్స్యకారులు ఎటువంటి వేటకు వెల్లరాదని హెచ్చరిస్తున్నారు.

## పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికలకు ఓటర్ల నమోదు ప్రక్రియ

సీతంపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త

పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల నమోదుకు అక్టోబర్ 1 నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఓటర్ల నమోదు అధికారి, ఎంపిడిఒ కె.గీతాంజలి తెలిపారు. శుక్రవారం ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించి జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోందని చెప్పారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి మండల ప్రజాపరిషత్, తహశీల్దార్ కార్యాలయాల్లో ఓటర్ల నమోదు సహాయ కేంద్రాలు ఉన్నాయన్నారు. దీనికి గాను 2022 అక్టోబర్ 30వ తేదీ నాటికి డిగ్రీ పాసైన వారు ఓటుహక్కు పొందడానికి అర్హులన్నారు. అర్హులు ఓటరు నమోదుకు డిగ్రీ ధ్రువీకరణ తోపాటు గుర్తింపుకార్డు ఆధార్‌కార్డు జిరాక్సు కాపీను గెజిటెడ్‌ద్వారా సంతకం చేసి ఒక కలర్ ఫోటోతో సహా అందజేయాలని సూచించారు. ఈనెల 1నుండి నవంబరు 7వరకు ఓటర్లనుండి దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. 23న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేస్తామని, 9వరకు అభ్యంతరాలు స్వీకరించి అదేనెల 30న తుది జాబితాను విడుదల చేస్తామని చెప్పారు.

## వ్యవసాయాధికారి గైర్హాజరుపై మండిపడ్డ సర్వసభ్య సమావేశం

కొత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొత్తూరు ఎంపిపి సవర సావిత్రి అధ్యక్షత వహించారు. స్థానిక ఎంపిడిఓ బి.చిన్నమ్ముడు మాట్లాడుతూ ముందుగా ప్రజాప్రతినిధులందరికీ సమావేశానికి స్వాగతం పలికారు. అనంతరం సభ్యుల ఆమోదం మేరకు అజెండా ప్రాప్తికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ఆయా శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రధానంగా ఐకెపి, ఉపాధిహామీ, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖల పరిధిలో జరిగిన చర్చల్లో సభ్యుల నుంచి కొంత మంది ఆయా శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాల గురించి తమ దృష్టికి తెలియడం లేదని పేర్కొంటూ కొత అసహనాన్ని వ్యక్తం చేశారు. వెలుగు కార్యక్రమాల్లో భాగంగా బ్యాంకు రుణాలు రికవరీ శతశాతం రికవరీ అవుతున్నా ఐకెపి ద్వారా శ్రీనిధి సిఐఎఫ్ లోన్లు ఇస్తున్నా రికవరీ మాత్రం జరగడం లేదని అన్నారు. గ్రామస్థాయిలో పని చేస్తే విఓఎలు వారికి నచ్చిన వారికే అప్పులు ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. వీటిపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి చర్యలు చేపట్టనున్నట్లు ఎపిఎం త్రినాధమ్మ తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కొన్ని కార్యక్రమాల్లో పథక అర్హులు చాలా వరకు ఉన్నారని అయినా సిబ్బంది సరిగా పని చేయడం లేదని వైస్ ఎంపిపి తులసీ వరప్రసాద్ అన్నారు. అలాగే ఉపాధిహామీ పథకంలో 2022-23 సంవత్సరానికి పంచాయతీ స్థాయిలో గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధుల సమన్వయంతో 95 పనులు గుర్తించాలని అధికారుల ఆదేశాలున్నా పనుల గుర్తింపులో అందుకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో గ్రామ సభలు తూతూ మంత్రంగా జరుగుతున్నాయని వైస్ ఎంపిపి తులసీ వరప్రసాద్, ఉపాధి ఎపిఓ ప్రేమలతని గట్టిగానే నిలదీశారు. అలాగే ప్రజాప్రతినిధులకు 95 పనులు జాబితా ఇవ్వాలని సూచించారు. ఉపాధి పనుల్లో వేతనదారులకు కనీస వేతనం అందించాలని ప్రభుత్వం చెబుతున్నా మండలంలో మచ్చుకైనా కనిపించే దాఖలాలు లేవన్నారు. మదనాపురం సర్పంచ్ వెంకటరావు మాట్లాడుతూ 8నెలల క్రితం జరిగిన రోడ్డు నిర్మాణం మట్టి పని పేమెంట్ ఇంత వరకుగిరిజనులకు అందలేదని ఎపిఓ ప్రేమలతపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇదే విషయమై వైస్ ఎంపిపి కలుగ జేసుకుని సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని ఉపాధి ఎపిఓను సూచించారు. ఐసిడిఎస్ ద్వారా పిల్లలకు అందజేస్తున్నగుడ్లు పాడైపోయినవి సరఫరా చేస్తున్నారని గురండి సర్పంచ్‌తో పాటు మరికొంత మంది ఫిర్యాదు చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు స్టాక్ వచ్చేటప్పుడు ముందుగా ప్రజాప్రతినిధులకు సమాచార మివ్వాలని వైస్ ఎంపిపి సిడిపిఓ విమలారాణికి సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై మాట్లాడగా 104 సేవలు కొన్ని గ్రామాలకే పరిమితం అవుతున్నాయని ఆకుల తుంపర సర్పంచ్ ఎన్.అప్పన్న లేవనెత్తగా పిహెచ్‌సి ఈఓ పి.బుజ్జిబాబు వివరణ ఇచ్చారు. ఇదిలా ఉండగా వర్షం కారణంగా కొంత మంది ప్రజాప్రతినిధులు, అధికారులు గైర్హాజరు కావడంతో సర్వసభ్య సమావేశం మధ్యలోనే ముగిసింది. కార్యక్రమంలో ఎంపిపి ఎస్.సావిత్రి, వైస్ ఎంపిపి ఎల్.తులసీ వరప్రసాదరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఎ.ప్రశాంత్, జెడ్పీటిసి కామక భాగ్యవతి, ఎంపిడిఓ బి చిన్నమ్ముడు, తహశీల్దార్ పి.బాల, ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావులతో పాటు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

వంగర, అక్టోబర్ 7 ప్రభాతవార్త



వరల్డ్‌స్పేస్ వీక్ 2022లో భాగంగా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట మరియు సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ సంయుక్తంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంగర విద్యార్థులు 3వ స్థానం కైవసం చేసుకున్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముద్దాడ రమణమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది శుక్రవారం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. హెచ్ఎం రమణమ్మ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు పొందాలని ఆకాంక్షించారు.

## ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చడంపై టీడీపీ నిరసనలు

ఆమదాలవలస, అక్టోబర్ 7 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎన్‌టిఆర్ ఆరోగ్య యూనివర్శిటీ పేరును వైఎస్సార్ యూనివర్శిటీగా మార్చడంపై టీడీపీ నిరసనగా గత ఐదు రోజులుగా ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం జిల్లా టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాలనపై ప్రజలు విరక్తి చెందుతున్నారని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి టీడీపీ కార్యకర్తపై ఉందన్నారు. శుక్రవారం ఎన్‌టిఆర్ యూనివర్శిటీ పేరును వైఎస్సార్ యూనివర్శిటీగా జగన్ ప్రభుత్వం మార్చడంతో ఎన్‌టిఆర్ యూనివర్శిటీ పేరు యధావిధిగా ఉంచాలని కోరుతూ ఐదో రోజులుగా రాష్ట్ర టీడీపీ పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రాలలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

## ఉప్పొంగిన సారధి గెడ్డ

సంతకవిటి, అక్టోబర్ 7 ప్రభాతవార్త

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు విజయనగరం జిల్లా రాజాం, శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలాల మధ్య గల సారధిగెడ్డ శుక్రవారం ఒక్కసారిగా ఉప్పొంగడంతో రెండు జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. హోంజరాం, మల్లయ్యపేట గ్రామాల మధ్య గల సాయిన్న ఛానల్ పొంగి ప్రవహిస్తుండడంతో మండలంలో హోంజరాం, గుజ్జన్నపేట, చిత్తారిపురం, రామరాయపురం, మల్లయ్యపేట, యు.జలారాడపేట, హెచ్.జలరాడపేట తదితర గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. అంతే కాకుండా వందలాది ఎకరాలు నీట ముంపునకు గురయ్యాయి. గోవిందుపురం, మందరాడ, గరికిపాడు, సామన్నపేట, కె.ఎస్.పేట, సంతకవిటి-కొండగూడెం, ఎంఆర్ అగ్రహారం జావా గ్రామాల రహదారులు పాడవ్వడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు.

## దివాళీ షాపోత్సవ్‌ను తన బీ2బీ సభ్యులకు ప్రకటించిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్

అరసవిల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త

భారతదేశంలోని స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బీ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ తన సభ్యుల కోసం అక్టోబర్ 6 నుంచి 24వ తేదీ వరకు దివాళీ షాపోత్సవ్‌ను ప్రారంభించినట్లు ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్.ఎన్.తెలిపారు. షాపింగ్ కా బడా ధమాకా అనే ట్యాగ్‌లైన్‌తో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సేల్ ఈవెంట్ మొత్తం 28 స్టోర్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందన్నారు. ఈ షాపింగ్‌లో ఆఫర్‌లను అందించడంతో పాటు ప్రత్యేకమైన ప్రైజ్‌స్కీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. క్విజ్ పోటీ లావాదేవీల సంఖ్య ఆధారంగా వాహనం, ఐఫోన్, బంగారు నాణేలు, కూపన్‌లతో సహా వంద మంది సభ్యులు ఉత్తేజకరమైన బహుమతులను గెలుచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల ముగిసి దిబిగ్ బిలియన్ డేస్ బీ2బి సభ్యులతో భారీ విజయాన్ని సాధించిదన్నారు. ఈ వేడుకను మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు దివాళీ షాపోత్సవ్ కిరాణా సభ్యులకు పండుగ సీజన్‌లో వినియోగదారులకు సేవలను అందించడం ద్వారా మరింత పొదుపు చేయడానికి వారి లాభాలను పెంచుకోవడానికి మరొక అవకాశాన్ని ఇస్తుందన్నారు.

## 2024 నాటికి ప్రతి ఇంటికి కొళాయి ద్వారా మంచినీటి సరఫరా జలజీవన్ లక్ష్యం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త



జలజీవన్ మిషన్ ద్వారా 2024 నాటికి ప్రతి ఇంటికి కొళాయి ద్వారా మంచినీరు సరఫరా చేయడం లక్ష్యమని జలజీవన్ మిషన్ ఇచ్ఛాపురం సబ్ డివిజన్ టీం లీడర్ జె.వెంకటరమణ అన్నారు. లొద్దపుట్టిలో గ్రామసభ ఏర్పాటు చేశారు. గ్రామీణ నీటి సరఫరా పథకం ద్వారా జలజీవన్ మిషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పంచాయతీ స్థాయిలో నీరు, పారిశుధ్య కమిటీ ద్వారా గ్రామసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికి తాగునీరు లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సర్పంచ్ అధ్యక్షునిగా పంచాయతీ కార్యదర్శి కోశాధికారిగా నీరుపారిశుధ్య కమిటీని నియమించినట్లు చెప్పారు. ఇందుకు గాను బ్యాంకు ఖాతాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆశి సులోచన, ఆశి దాలయ్యరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ దక్కత పితాంబర్‌రెడ్డి, పిట్ట ఆనంద్, ఆశి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం నివేదిక వేగవంతం చేయండి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త



గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలకు నీట మునిగిన వరి పంట నష్టంపై నివేదికను త్వరితగతిన పూర్తి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. ఆయన రత్తకన్న గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. రైతులకు సలహాలు, సూచనలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎడి కె.జగన్మో హన రావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, చిడిపోతు జగన్, చిట్టి బాబు, రాజశేఖర్, వ్యవసాయాధికారి నర్సింహమూర్తి, చాట్ల లోహిదాసురెడ్డి, చక్రవర్తిరెడ్డి, మామయ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లుతో సమావేశం నిర్వహించి రైతుభరోసా కేంద్రాల ద్వారా నిరంతరం సేవలందించాలని వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దక్కత నూకయ్యరెడ్డి కోరారు.

## స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త



ఇటీవల కురిసిన వర్షాలకు మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. కౌన్సిల్ హాలు ఆవరణలో కమిషనర్ ఎన్.రమేష్ అధ్యక్షతన సచివాలయం, శానిటేషన్ కార్యదర్శులు శానిటరీ మేస్త్రీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు రావడం పట్ల అభినందించారు. ప్రతి వార్డులో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరారు. సరైన కారణం లేకుండా సెలవులు తీసుకోకూడదని, విధులకు గైర్హాజరు అయితే చర్యలు తప్పవని చెప్పారు. రోజువారి వివరాలను డైరీలో నమోదు చేయాలని, నీటి సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఉపేంద్ర పాల్గొన్నారు.

**కార్యకర్త కుటుంబానికి పరామర్శ:** స్థానిక 14వ వార్డు నీలకంఠేశ్వరవీధికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తోనంగి శంకరాచారి తండ్రి తోనంగి నర్సింహమూర్తి ఆచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వార్డు కౌన్సిలర్ నీలాపు లక్ష్మి, మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ తదితరులు పరామర్శించారు.

## ఇన్నీసుపేటలో రక్షణ గోడ నిర్మించాలి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త



ఎప్పుడు వరదలు వచ్చినా ముంపునకు గురయ్యే ఇన్నీసుపేట గ్రామంలో రక్షణ గోడ నిర్మించాలని జనసేన నాయకులు దాసరి రాజు కోరారు. ఇటీవల మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నీట మునిగిన ముంపు ప్రాంతాలను పరిశీలించారు. పద్మపురం గెడ్డ సమీపంలో ఇన్నీసుపేట, తులసిగాం, బలరాంపురం, లండపుట్టుగ గ్రామాలకు చెందిన 72 మందికి జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు ఇచ్చారని చెప్పారు. ముంపు ప్రాంతంలో ఇళ్లు ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. నీట మునిగిన వరి పంటకు పరిహారం ఇవ్వాలని, కాలనీ స్థలంలో మట్టి వేసి ఎత్తు చేయాలని, శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో దుంగు భాస్కర్, నగేష్, దుంగు కుమార్, ఇసురు వెంకటేష్, దుంగు ఢిల్లీ, ఇసురు ప్రసాద్, దుంగు రమేష్, ఇసురు రాజు, దుంగు తారకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బికె వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం

మెళియాపుట్టి, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మండలంలో గల 21 రైతు భరోసా కేంద్రాలకు 21 మంది వాలంటీర్లను నియమించడం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం రైతు భరోసా కేంద్రాలకు నియమించిన వాలంటీర్లుకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. పంట నమోదు, విత్తనాలు పంపిణీ, రైతు భరోసా, సున్నావడ్డీ రుణాలు, డాక్టర్ వైఎస్సార్ పంటల బీమా, డ్రోన్ టెక్నాలజీ, వ్యవసాయ యాంత్రీకరణ, ఎన్ఎఫ్ఎస్ఎం, వైఎస్సార్ పొలంబడి, సిసిఆర్‌సి కార్డులు, ధాన్యం కొనుగోలు అన్ని పథకాలు శక్తివంతంగా అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎడిఎ మధుబాబు, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎఓ, ఎంపిపి, జెడ్పీటిసి, అగ్రికల్చర్ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

## కొటక్ మహీంద్రా బిగ్ ఫెస్టివ్ ధమాకా

బలగ, అక్టోబర్ 7 ప్రభాతవార్త

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (కెఎంబిఎల్/కొటక్) నేడు తమ ఎక్స్‌క్లూజివ్ ఖుషీకా సీజన్ (కెకెఎస్) శ్రేణి ఆఫర్లను పండుగ సీజన్‌కు ముందు ప్రకటించింది. కెఎంబిఎల్ ఇప్పుడు 10వేలకు పైగా ఆఫర్లను పలు బ్రాండ్ల వ్యాప్తంగా విభిన్న విభాగాలైనటువంటి డైనింగ్, ట్రావెల్, ఆన్‌లైన్ ఫ్యాషన్, గ్రోసరీ, రిటైల్ స్టోర్లు, జ్యువెలరీ, మాల్స్, ఆన్‌లైన్ డెలివరీ, హెల్త్‌కేర్ గృహసేవలు అందిస్తుందని కొటక్ మహీంద్రబ్యాంక్ గ్రూప్ ప్రెసిడెంట్ విరాట్ దివాన్ అన్నారు. వినియోగదారులు విస్తృతశ్రేణి ఉత్పత్తులపై ఈఎంఐ అవకాశాలు కెఎంబిఎల్ డెబిట్, క్రెడిట్ కార్డులపై అందిస్తున్నామన్నారు. మెగా రాయితీలు క్యాష్‌బ్యాక్ సైతం ఇస్తున్నామని చెప్పారు.

శ్రీకాకుళం వార్త



## ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం

జలుమూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త



స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మార్వో బి.సత్యం అధ్యక్షతన ఓటర్ ఐడికి ఆధార్ అనుసందానం తప్పనిసరి అని తెలిపారు. బిఎల్ఓల సమావేశంలో ఎలక్షన్ డిటి శరత్ మాట్లాడుతూ వలంటీర్లు ఓటర్‌కు ఆధార్ అనుసందానానికి వెళ్లకూడదని సూచించారు. అదే విధంగా ఎమ్మార్వో బి.సత్యం మాట్లాడుతూ మండలంలో 68 శాతం ఓటరు అనుందానం పూర్తి చేసినట్లు తెలిపారు. బిఎల్ఓలుగా సచివాలయ సిబ్బంది పది రోజుల్లో ఇంటింటికి వెళ్లి ఓటరు అనుసందాన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెడిటి శ్రీనివాస్, ఆర్ఐలు సతీస్, శ్రీనివాస్‌లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌బికెల ద్వారా రైతులకు సేవలు

జలుమూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త



స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఎఓ కొంకెన సురేష్ అధ్యక్షతన ఆర్‌బికెల ద్వారా రైతులకు అందజేసిన సేవల గురించి వివరించి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆర్‌బికె పరిధిలో గ్రామ వ్యవసాయ సహాయకులకు సహాయంగా ప్రతి ఆర్‌బికెకు ప్రస్తుతం ఉన్న వాలంటీర్‌లలో ఒక వాలంటీర్‌ని కేటాయించిన వారికి ఒక రోజు శిక్షణ నిమిత్తం విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అందించే సేవలను తెలిపారు. అదే విధంగా విత్తనాలు, ఎరువులు సరఫరా, పొలంబడి, ఈకర్షక్‌లో పంటల నమోదు, సున్నా వడ్డీ, పంట రుణాలు, ఆర్‌బికెలో కియోస్క్ ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్, ఆర్‌బికె వలంటీర్లు పాల్గొన్నారు.

## 108లో ఆడబిడ్డకు జననం

రేగిడి, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని రేగిడి గ్రామానికి చెందిన కురిటి పుష్ప పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం ఇవ్వగా వీరఘట్టం 108 అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుని ఇఎంటి అల్లు ధనుంజయ అంబులెన్స్‌లో తీసుకుని ప్రథమ చికిత్స చేయగా అప్పటికే నొప్పులు ఎక్కువగా రావడంతో అంబులెన్స్‌లో డెలివరీ చేయడంతో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. 108 సిబ్బంది అల్లు ధనుంజయ పైలెట్ సిహెచ్.ధనుంజయలు మాట్లాడుతూ తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని మెరుగైన వైద్యం కోసం రాజాం ప్రభుత్వాసుపత్రికి తరలించామని తెలిపారు.

## లింగూడు పాఠశాలకు కొత్త భవనం మంజూరు చేయండి

సంతబొమ్మాళి, అక్టోబర్ 7 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన స్థాయి సంఘాల సమావేశంలో సంతబొమ్మాళి మండల జెడ్పీటిసి పాల వసంతరెడ్డి పలు అంశాలను సమావేశంలో ప్రస్తావించి తక్షణం పరిష్కరించాలని కోరారు. అలాగే ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారితో లింగూడు పంచాయతీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శిధిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితుల్లో ఉందన్నారు. ఈ పాఠశాలను సందర్శించి వెంటనే ప్రైవేటు భవనంలోకి తరలించామని తెలిపారు. కూలే దశలో ఉన్న ఈ పాఠశాలకి తక్షణం నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన విద్యాశాఖ అధికారులకు కోరారు. సంతబొమ్మాళి పంచాయతీలోని గొల్లవీధిలో చర్చ్ పక్కన రోడ్డు మరియు డ్రైన్ లేక ప్రజలు చాలి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డ్రైనేజీ రోడ్లు మంజూరు చేయాలని తెలిపారు. అలాగే ఇల్లు కట్టుకున్న పేదవాళ్లకి బిల్లులు చాలా వరకు పడలేదని గృహనిర్మాణ శాఖ అధికారుల దృష్టికి తెచ్చారు. వికలాంగుల పెన్షన్ మంజూరు కోసం అర్హత ఉన్న వారికి వికలాంగుల సర్టిఫికేట్ సరిగా రావడం లేదని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు వివరించారు. అలాగే మండల పరిధిలోని సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్స్, బిల్డింగుల బిల్లులను త్వరగా చెల్లించాలని కోరారు.

## బావిలో క్లోరినేషన్

కోటబొమ్మాళి, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని కరణాలవీధి, పొందర వీధి, రెడ్డికవీధి, తదితర వీధుల్లో కొళాయిల ద్వారా బురదనీరు వచ్చే అవకాశం ఉందని మేజర్ పంచాయతీ ఇఓ యోగేశ్వరరావు తెలిపారు. గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న కారణంగా ఈ సమస్య వస్తుందని ఆ కొళాయిల ద్వారా నీరు వచ్చే బావిలో శుక్రవారం క్లోరినేషన్ చేయించామని అది సర్దుకుని స్వచ్ఛమైన నీరు వస్తుందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ కాళ్ల సంజీవరావు దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆయన తెలిపారు.

## ఆరు నెలల లక్ష్య సాధనపై సమీక్ష

కోటబొమ్మాళి, అక్టోబర్ 7 ప్రభాతవార్త



2022-23 సంవత్సరాలకు గాను ఆరు నెలల లక్ష్య సాధనపై కోటబొమ్మాళి, జలుమూరు మండలాలకు చెందిన పశువైద్యులు, పారా సిబ్బంది, పశుసంవర్ధకశాఖ సిబ్బందితో సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎం.కిషోర్‌కుమార్ స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలకు (ఆర్‌బికె) పశుసంవర్ధకశాఖ సహాయకులు (ఎహెచ్ఎఎస్) రోజు తప్పకుండా హాజరు కావాలని సకాలంలో వైద్యం అందించాలని ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5వరకు హాజరవ్వాలని అన్నారు. టీకాలు, నట్టల నివారణ సమయంలో ఆ కార్యక్రమం అనంతరం హాజరు తప్పనిసరి అన్నారు. హెల్త్‌కార్డులు పంచాలని, ప్రతినెలా పశుగణన చేయాలని, సంవత్సర కేలండర్‌లో నిర్వహించిన ప్రకారం టీకాలు, నట్టల నివారణ చేయాలని చేసిన పనిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తదితర విషయాలు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ వి.జయరాజ్, జిల్లా జీవాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పి.సూర్యం, సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాధం, కోటబొమ్మాళి పశువైద్యులు డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, డాక్టర్ ఎం.ప్రజ్ఞ చైతన్య, జలుమూరు పశువైద్యులు డాక్టర్ కె.నారాయణమూర్తి, డాక్టర్ పి.సంతోష్‌కుమార్, రెండు మండలాల సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## మడ్డువలస ఉగ్రరూపం

వంగర, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మడ్డువలస గొర్రెల శ్రీరాములునాయుడు ప్రాజెక్టులో నీటిమట్టం ఉగ్రరూపం దాల్చింది. ప్రాజెక్టు నీటిమట్టం పెరగడంతో మూడు ప్రధాన గేట్లు లేపి నదుల్లోకి 28వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు సంబంధిత ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు కారణంగా సువర్ణముఖి, వేగావతి నదుల నుంచి ఇన్‌ఫ్లో రూపంలో 18300 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నట్లు తెలిపారు. ఇంకను నీటిమట్టం పెరిగే అవకాశాలు ఉన్నట్లు వారు చెబుతున్నారు. శుక్రవారం నాటికి ప్రాజెక్టు నీటిమట్టం 63.30 మీటర్ల లెవెల్‌కు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వర్షాలు విస్తారంగా కురవడంతో నీటిమట్టం పెరిగే కొద్ది మరికొన్ని ప్రధాన గేట్లు లేపి నదుల్లోకి నీటిని విడిచిపెడతామని వారు పేర్కొన్నారు. ప్రాజెక్టు పరిసర గ్రామాలకు పంట పొలాలకు ఎలాంటి నష్టం కష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు తహశీల్దార్ డి.ఐజాక్ ఆదేశించారు. ప్రాజెక్టు పరిస్థితులను స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆయన తెలిపారు.



# ఎన్‌బికె 107 టైటిల్ రిలీజ్ ముచ్చట్లు

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ టాలెంటెడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈచిత్రం దాదాపు షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈచిత్రం వచ్చేఏడాది సంక్రాంతికి భారీగా విడుదల కానుంది.. ఈమేరకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు అనూహ్య స్పందన వచ్చింది.. అయితే బాలయ్య 107 చిత్రంగా రూపొందుతున్న ఈ మూవీ టైటిల్‌ను ఇంకా రివీల్ చేయలేదు.. టైటిల్‌ను ఎప్పుడు ప్రకటిస్తారు అనే దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఈచిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్‌కు బాలయ్య డేట్ ఫిక్స్‌చేసి ఉన్నారని, టైటిల్‌ను అత్యంత గ్రాండ్‌గా ప్రకటిస్తారని తెలిసింది.. థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో బాలయ్యకు జోడీగా శ్రుతిహాసన్ లేడీ ఓరియెంటెడ్ పాత్రలో కన్పించనుంది.



# సింపుల్ లుక్‌లో సూపర్‌స్టార్

సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు వివిధ దేశాల నుంచి అభిమానులు ఎంతోమంది ఉన్నారు.. ఆయనసినిమా విడుదలయ్యిందంటే చాలు థియేటర్లన్నీ ప్రేక్షకులతో కిక్కిరిసిపోతాయి.. అంతటి అభిమానాన్ని ఆయన సొంతం చేసుకున్నారు. ఇటీవల ఆయన నటించిన పెద్దన్న మూవీ మంచి విజయం అందుకుంది.. ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌తో జైలర్ మూవీ చేస్తున్నారు.. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. ఈ మూవీ నుంచి విడుదలైన అనౌన్స్‌మెంట్ టీజ్, పోస్టర్లు మంచి స్పందన రాబట్టాయి.. దీంతో ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. అనిరుధ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈమూవీని సన్‌పిక్చర్స్ నిర్మిస్తోంది. కాగా షూటింగ్‌ల నుంచి ఆయనకు ఖాళీ దొరికినప్పుడు ఎక్కువగా ఫ్యామిలీతో ఆయన గడుపుతారు.. తాజాగా ఎంతో సింపుల్ లుక్‌లోకన్పించారు. తెల్లపంచె, నల్ల లాల్చీ ధరించి ఓ సూపర్ కూల్ లుక్‌లో ఉన్న ఫొటో బయటకు రాగా అది ఇపుడు వైరల్‌అయ్యింది..

# మీ అభిమానం, ఆశీస్సులు మాకు కావాలి

రామాయణ ఇతివృత్తం నేపథ్యంలో ప్రభాస్ హీరోగా నటించిన చిత్రం ఆదిపురుష్. ఈచిత్రం టీజర్ ఇటీవల విడుదలై రికార్డులు తిరగరాస్తుంగా, తాజాగా మీడియా కోసం ఎఎంబి థియేటర్‌లో స్పెషల్ షో ఏర్పాటుచేసింది.. ఈసందర్భంగా హీరో ప్రభాస్ మాట్లాడారు. మొదటిసారి మా టీజర్‌ను 3డిలో చూస్తూ చిన్నపిల్లాడిలా ఫీల్ అయ్యానని అన్నారు. అభిమానుల కోసం60 థియేటర్లలో 3డి టీజర్



వేస్తున్నామన్నారు. ఇది థియేటర్ కోసం తీసిన సినిమా అని, మీ అందరి అభిమానం, ఆశీస్సులు మాకు కావాలి అని అన్నారు. రానున్న 10 రోజుల్లో మరింత మంచి కంటెంట్‌తో మీ ముందుకు వస్తున్నామన్నారు. దర్శకుడు ఓం రౌత్‌మాట్లాడుతూ, 3డిలో టీజర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నట్లు తెలిపారు. దిల్‌రాజుగారు ఇక్కడికి వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, టీజర్ కోసం ఫ్యాన్స్‌లాగా చాలా ఆత్రుతగా ఎదురుచూశానని అన్నారు. టీజర్ చాలా బాగా నచ్చిందన్నారు. ప్రభాస్ ఒక పెద్ద స్టార్ అని, ఈసినిమా జనవరి 12న పెద్ద విజయం సాధిస్తుందని అన్నారు. నిర్మాత భూషణ్ మాట్లాడుతూ, అభిమానుల స్పందనను చాలా ఆనందంగా ఉందన్నారు. చాలా ఇష్టంతో అందరికీ నచ్చేలా చిత్రీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత రాజేష్ నాయర్ తదితరులు మాట్లాడారు.. కృతిసనన్ సీతగా నటిస్తున్న ఈచిత్రంలో సైఫ్ అలీఖాన్ రావణుడిగా, సన్నీ సింగ్ లక్ష్మణుడిగా కీలకపాత్రల్లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో టీసిరీస్, రెట్రో ఫైల్స్ సంస్థలు ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, యువీ క్రియేషన్స్ భాగస్వామ్యంతో వచ్చే ఏడాది జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున విడుదల కానుంది.

# 'సర్దార్' టీజర్‌కు అనూహ్య స్పందన

కార్తి, దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం సర్దార్.. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై లక్ష్మణ్‌కుమార్ నిర్మిస్తున్నారు. కింగ్ నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.. ఈచిత్రంలో రాశిఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. రజిషా



విజయన్, చంకీ పాండే కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.. టీజర్‌లో కార్తి ఆరు విభిన్న గెటప్‌ల్లో కన్పించారు. దీంతో ఈచిత్రం వైవిధ్యభరితంగా ఉంటుందని తెలుస్తోంది.. భారీ నిర్మాణ విలువలతో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.దీపావళి కానుకగా ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.

# 'అహింస' అందమైన ప్రేమకథ...



ప్రముఖ దర్శకుడు తేజ దర్శకత్వంలో అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు తేజ ఈచిత్రాన్ని ఒక అందమైన ప్రేమకథగా తీర్చిదిద్దారు. టీజర్‌ను చూస్తుంటే చిత్రంలో బలమైన సంఘర్షణ ఉందని తెలుస్తోంది. అభిరామ్ పాత్రకు పూర్తిన్యాయం చేయగా, గీతికకు బలమైన పాత్ర లభించింది. ఆర్‌పి పట్నాయక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అదిరిపోయేలా ఉంది. త్వరలో ఈచిత్రం రిలీజ్ కానుంది.

# 'శ్రీసత్యసాయి అవతారం'

శ్రీపుట్టపర్తి సత్యసాయిబాబా గురించి తెలియంది కాదు.. ఆయన్ని భక్తులు కదిలే దైవంగా చూస్తారు. కోట్లాది మంది భక్తులు ఆయనకున్నారు. అలాంటి స్వామి గురించి ఇప్పటి తరానికి , రాబోయే తరానికి కూడ తెలియజేయాలని మంచి సంకల్పంతో శ్రీ సత్యసాయి అవతారం పేరుతో సాయివేదిక్ ఫిలింస్ పతాకంపై ఓచిత్రం తెరకెక్కబోతోంది.. తాజాగా హైదరాబాద్ సారథి స్టూడియోస్‌లో ఈసినిమా షూటింగ్ ప్రారంభమైంది. ముఖ్యఅతిథులతోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రముఖ దర్శకుడు సాయిప్రకాష్ దర్శకత్వంలో రెండు భాగాలుగా తెరకెక్కబోతోంది..ఆయనకు ఇది 100వ సినిమా కావటం విశేషం.. ఈచిత్రాన్ని స్వామి భక్తులు ప్రముఖ



వైద్యులు డాక్టర్ దామోదర్ నిర్మిస్తున్నారు. తొలి సన్నివేశానికి తనికెళ్ల భరణి క్లాప్ ఇచ్చారు. కె.అచ్చిరెడ్డి, తమ్మారెడ్డి భరద్వాజ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఎస్వీకృష్ణారెడ్డి తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. నటుడు సాయికుమార్, సుమన్, బాబూమోహన్‌తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం దర్శకుడు సాయిప్రకాష్ మాట్లాడారు. బాబాగారికి తనతోపాటు 180 దేశాల్లో భక్తులు ఉన్నారని, ఆయనతో సన్నిహితంగా గడిపే అదృష్టం తనకు దక్కిందన్నారు. ఈచిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం రావటం ఆయన దయ అనేది తన అభిప్రాయంగా తెలిపారు. నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. ఇందులో భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చెందిన దాదాపు 400 మంది నటించబోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పృథ్వీ, నటి అన్నపూర్ణ, కోటా శంకర్‌రావు, అశోక్‌కుమార్, నటి శివపార్వతి, కోప్రొడ్యూసర్ గోపీనాథ్‌రెడ్డి మాట్లాడారు.




బ్యూటీ రష్మిక మందన్నా..ఇపుడు పాన్‌ఇండియా భామగా ఎదిగింది. టాలీవుడ్‌లో 'పుష్ప'శ్రీవల్లిగా నటించి దేశవ్యాప్తంగా అభిమానుల అభిమాన్ని చూరగొంది.ఐయామయాలతో సంబంధం లేకుండా వరుసగా ప్రాజెక్టులుచేసుకుంటూ కెరీర్‌లోదూసుకుపోతోంది.. ఈ ఏడాదిలో ఆడవాళ్లు మీకు జోహార్లు, సీతారామంలో నటించింది. ఇపుడు ఆమె చేతిలో చాలా ప్రాజెక్టులు ఉన్నాయి.. అయితే బాలీవుడ్‌లో తొలి సక్సెస్ కోసం ఎదురుచూస్తోంది. బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌తో కలిసి చేసిన చిత్రం గుడ్‌బై రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈచిత్రంపై బాలీవుడ్‌లో తన లక్‌ను పరీక్షించుకోబోతోంది.. ఈచిత్రం బాక్సాఫీసువద్ద సక్సెస్ అందుకుంటే వరుసగా బాలీవుడ్‌లో ఆమెకు అవకాశం మరింత రావటం ఖాయం అంటున్నారు. కాగా పుష్ప2 పార్ట్‌పై కూడా బాలీవుడ్‌లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

# 'తార' చిత్రం షూటింగ్ ప్రారంభం

పదేళ్ల బాలిక సినిమా తార కావాలనే లక్ష్యంతో ఇండస్ట్రీకి వచ్చి ఎన్ని కష్టాలు అనుభవించింది.. చివరకు తన లక్ష్యాన్ని ఎలా నెరవేర్చుకుంది అనే చిత్ర కథాంశంతోరూపొందుతున్న చిత్రం తార. విజిలెన్ క్రియేషన్స్ పతాకంపై పి.పద్మావతి సమర్పణలో కిశోర్ హీరోగా , సత్యకృష్ణ హీరోయిన్‌గా



నిర్మిస్తున్నారు.. ఎంపి మల్లి బాలుని దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు.. వెంకట రమణ పసుపులేటి నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం4 చిత్రమిది.. పూజా కార్యక్రమాలను హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో నిర్వహించారు. దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీ విశ్వనాథ్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. నటుడు, నిర్మాత సాయివెంకట్ కెమెరా స్విచ్చాన్ చేశారు. గూడ రామకృష్ణ ఫస్ట్ డైరెక్షన్ చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, అక్టోబర్ 14 నుంచి ఏపీ, తెలంగాణ లోని పలు పట్టణాల్లో షూటింగ్ జరుగుతుందన్నారు. ప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నిర్మాత పసుపులేటి వెంకటరమణ, కో ప్రొడ్యూసర్ సాయిమల్లి అరుణ్‌రామ్, జగన్, బాక్సాఫీస్ అధినేత, పిఆర్వో వంద రమేష్ మాట్లాడారు.

# మహేంద్ర పిక్చర్స్ కొత్త చిత్రం

మహేంద్ర పిక్చర్స్ పతాకంపై చైతన్య పసుపులేటి , రితిక చక్రవర్తి జంటగా రూపొందుతున్న చిత్రం ఘనంగా ప్రారంభమైంది.. చిన్న వెంకటేష్ దర్శకత్వంలో వి.శ్రీనివాస్ రావు తెలుగు, తమిళ భాషల్లో నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం1 చిత్రం పూజా కార్యక్రమాలను జరుపుకుంది.. హైదరాబాద్‌లోని సత్యసాయి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో యువహీరో ఆకాష్ పూరి ముఖ్యఅతిథిగా



పాల్గొన్నారు. తొలి సన్నివేశానికి ఆయన క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్ రాజ్ కోయపాటి కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, ఈనెల 17 నుంచి రెండులో మొదటి షెడ్యూల్ జరుపుకుని హైదరాబాద్‌లో జరిగేరెండో షెడ్యూల్‌తో సినిమా పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత శ్రీనివాస్‌రావు, హీరో చైతన్య పసుపులేటి,హీరోయిన్ రితిక చక్రవర్తి, సుధాకర్, సంగీత దర్శకుడు స్వరూప్-హర్ష పాల్గొన్నారు.

# మెగాస్టార్‌కు ఫ్యాన్‌బాయ్‌గానే మ్యూజిక్ చేశా:



మెగాస్టార్ చిరంజీవి, సల్మాన్‌ఖాన్ కలిసి నటించిన ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాడ్ ఫాదర్' మోహన్‌రాజా దర్శకత్వం వహించారు. థమన్ సంగీతం అందించారు.. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెలప్రొడక్షన్స్, సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్‌బిచౌదరి, ఎన్వీ ప్రసాద్ నిర్మించారు. దసరా కానుకగా ఈనెల 5న విడుదలైన ఈచిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా సంగీత దర్శకుడు థమన్ మీడియాతో మాట్లాడారు.

**ఈచిత్రంలో విజయం అందుకున్నారు. అదీ మెగాస్టార్ సినిమాతో ఎలా అన్పిస్తోంది?**

చాలా ఆనందంగా ఉంది.. నాకు ఫస్ట్ హీరో హిట్ సెంటిమెంట్ ఉంది.. నేను తొలిసారి కలిసి పనిచేసిన హీరోలందరి సినిమాలు బ్లాక్‌బస్టర్స్ అయ్యాయి.. ఇపుడు మెగాస్టార్ చిరంజీవిగారితో నేను చేసిన తొలిసినిమా గాడ్ ఫాదర్ కూడ బ్లాక్‌బస్టర్ కావటం సెంటిమెంట్ కొనసాగినట్లయింది.. చిరంజీవిగారికి మ్యూజిక్ చేయటం అంత తేలికైన విషయం కాదు.. ఆయనలో చాలా లేయర్స్ ఉంటాయి. అవన్నీ అందుకోవటం అంత ఈజీ కాదు.. నేను దర్శకుడుమోహన్‌రాజా ఏడాదిపాటు చాలా కష్టపడ్డాం.. మ్యూజిక్‌కి స్కోప్ లేని సినిమాలో మ్యూజికల్‌గా హై తీసుకురావటం ఒక పెద్ద సవాల్.. సినిమా చూసిన ప్రేక్షకులు సంగీతం గురించి గొప్పగా మాట్లాడుతుంటుంటే చాలా ఆనందంగా ఉంది.. గాడ్‌ఫాదర్ లో ఒక యూనివర్సల్ బాస్ ఫీలింగ్ సాంగ్ రావాలి.. లండన్‌లో ప్రతిష్టాత్మక అబేయరోడ్ స్టూడియోస్‌లో గాడ్ ఫాదర్ స్కోర్ చేశాం...ఆ స్టూడియో అందరికీ ఇవ్వరు. అక్కడ రికార్డు చేసిన తొలిఇండియా సినిమా గాడ్ ఫాదర్..

**లల వైకుంఠపురములో.. సిత్తరాల సిరపడు పాట ఫైట్‌లోమిక్స్ చేశారు ఇందులో నజభజజజరా పాటకు అదే స్ఫూర్తి ఇచ్చిందా?**

టెంప్లేట్ ఒకటే. కానీ ఇందులో కూల్‌గా ఉంటుంది.. గాడ్‌ఫాదర్‌లో చాలా ఫరోషియస్‌గా ఉంటుంది.. చాలా పవర్‌ఫుల్ ఫైట్ అది. ఆ ఫైట్‌కు పాట చేద్దామనే నా ఆలోచన దర్శకుడు మోహన్ రాజాకి నచ్చింది.. వంద చెట్ల చిరంజీవిగారితో కలిసి పాడితే ఎలా ఉంటుంది.. ఎంత ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. అనే ఆలోచన చేసి ట్యూన్ అది.. అనంత శ్రీరామ్ చాలా లోతుగా ఆ పాటను రాశారు..థియేటర్‌లో ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు.

**చిన్నప్పుడు మీకు బాగా నచ్చిన చిరంజీవి పాట ఏమైనా ఉందా?**

చిన్నపుడు మా అమ్మగారితోకలిసి కోటి గారి రికార్డింగ్‌కి వెళ్లాను. అందం హిందోళం. పాట జరుగుతోంది. అపుడు నాకు ఐదేళ్లు ఉంటాయి.. అపుడే చిరంజీవి గారికి ఫ్యాన్ అయ్యాను.. అప్పటి నుంచి ఒక్క సినిమా కూడ వదిలేవాడిని కాదు. ఇంట్లో ఎపుడూ చిరంజీవిగారి పాటలే వాయిస్తూ ఉండేవాడిని.

**ఆర్ఆర్‌కు ఎంత సమయం పట్టింది?**

నేపథ్య సంగీతం, డాల్బీ మిక్సింగ్ అంతా కలుపుకుని ఈసినిమాను పూర్తిచేయటానికి 40 రోజులు పట్టింది.. ఇది తక్కువ సమయంలో పూర్తిచేసినట్టే లెక్క.. ఈసినిమా కోసం నేను దర్శకుడు మోహన్‌రాజా చాలా హోంవర్క్‌చేశాం.. కాబట్టి త్వరగా పూర్తిచేయగలిగాం.. చిరంజీవి గారు, నయనతార మధ్య వచ్చే బ్రదర్ సెంటిమెంట్‌ను పాట లూసిఫర్‌లో లేదు. గాడ్ ఫాదర్‌లో అది మంచి ప్లేస్‌మెంట్‌లో కుదిరింది.. లూసిఫర్‌లో మ్యూజిక్ ఏమీ గుర్తుండదు.. కానీ గాడ్‌ఫాదర్ లో గుర్తుపెట్టుకునే మ్యూజిక్ చేయటం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ది గ్రేట్ మెగాస్టార్ చిరంజీవిగారు అంత గొప్పగా పెర్ఫార్మ్ చేయటం వలనే ఇంత మంచి పేరు వచ్చింది. దర్శకుడు నాపై పూర్తి విశ్వాసం ఉంచారు. రామ్‌చరణ్, ఎన్వీ ప్రసాద్, ఆర్‌బి చౌదరిగార్లు చాలా ప్రోత్సహించారు. సల్మాన్‌ఖాన్ గారు రెమ్యూనరేషన్ తీసుకోకుండా కేవలం చిరంజీవిగారిపై ఉన్న ప్రేమతో చేశారు.. మేమంతా మా బాస్ చిరంజీవిగారికోసం పనిచేశాం.

**ఈచిత్రంతో మీరు అందుకున్న కాంప్లిమెంట్?**

చిరంజీవిగారు ఇచ్చిన కాంప్లిమెంట్స్ మర్చిపోలేను.. దర్శకుడు శంకర్‌గారు ఫోన్‌చేసి అభినందించారు. మణిశర్మ, కోటిగారు కూడ ఫోన్‌చేశారు. అలాగే చాలా మంది మెగా అభిమానులు ఫోన్‌చేసి చాలా ఎమోషనల్‌గా మాట్లాడారు.. మా మ్యూజిక్ టీం చిరంజీవిగారితో కలిసి ఈసినిమాను చూశాం.. చిరంజీవిగారు నన్ను ఎంతో ప్రేమగా కౌగిలించుకున్నారు. చాలా గ్రేట్‌ఫీలింగ్.. మరో కమర్షియల్ సినిమా చేద్దామని ఆయన్నిఅడిగాను.. తప్పకుండా చేద్దామని మాటిచ్చారు.. (నవ్వుతూ).. మెగాస్టార్‌గారు.. గ్రేట్ లెజెండ్.. ఆయనకు నేను పెద్ద ఫ్యాన్‌ను చాలా ఆనందంగా ఉంది.. గాడ్ ఫాదర్ విజయం నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

# 'స్వాతిముత్యం' విజయోత్సవం

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి రూపొందించిన చిత్రం స్వాతిముత్యం.. సూర్యదేవర నాగవంశీ ఈచిత్రానికి నిర్మాత.. గణేష్,. వర్షబొల్లమ్మ జంటగా నటించారు. అక్టోబర్ 5న విడుదలైన ఈచిత్రం ఘన విజయం అందుకుంది. ఈసందర్భంగా యూనిట్ విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించింది.. దర్శకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ, మా



సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణతో ఆనందంగా ఉందన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులు ఆదరిస్తున్నారని, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ, ఇంత మంచి అవకాశం ఇచ్చిన యూనిట్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. గణేష్, నిర్మాత నాగవంశీ, దివ్య శ్రీపాద, సురేఖావాణి తదితరులు మాట్లాడారు.

# 'జిన్నా' నుంచి సునీల్ క్యారెక్టర్ పోస్టర్



మంచు విష్ణు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జిన్నా.. సూర్య దర్శకత్వం వహిస్తునఈసినిమా. హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రంలో పాయల్ రాజ్‌పుత్, సన్నీలియోన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎవిఎ ఎంటర్‌టైన్‌మెంట్ , 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈచిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించి రిలీజ్ డేట్ దగ్గర పడటంతో ప్రమోషన్స్ వేగాన్ని పెంచారు. తాజాగా యూనిట్ సునీల్ క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో సునీల్ పెంచల దాస్‌గా కన్పించనున్నారు.. ఈపాత్రలో ఆయన అందరినీ మెప్పించనున్నారు.. నరేష్, వెన్నెల కిశోర్, చమ్మక్ చంద్ర ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో అక్టోబర్ 11న భారీస్థాయిలో ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# చెక్కుల పంపిణీ



కొత్తవలస, అక్టోబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేదల కోసం ఎంతైనా ఖర్చు పెట్టే మంచి మనసున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనారోగ్యం పాలై వైద్యం చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని నియోజకవర్గంలో ఉన్న పలు గ్రామాలకు చెందిన పేదలకు ఆసుపత్రి బిల్లుల మేరకు ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహయనిదికి దరఖాస్తు చేసుకున్నవారికి ఈ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, సీనియర్ నాయకులు మేలాస్త్రి వేపాడ మండల పార్టీ అద్యక్షులు ముమ్మూలూరి జగన్నాథం, అప్పారావు, సర్పంచ్‌లు, ఆదిరెడ్డి అర్జున్, జి.ముసలినాయుడు, బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# వంటశాల భవనం మంజూరు

పాచిపెంట, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మద్యాహ్నం భోజన నిర్వాహకుల సమస్యలతోపాటు పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మద్యాహ్నం భోజనం నిమిత్తం వంటలు చేసిన వారికి వంటశాల భవనం మంజూరు చేయాలని సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రం పాచిపెంట జడ్పీహెచ్ఎస్ స్కూల్లోనే ప్రతి రోజు ఐదు వందల నుంచి 600 వందల మంది విద్యార్థులు కోసం మద్యాహ్నం ఆరుబయట వంటల చేయాల్సి వంటలు చేయాల్సి వస్తోందని వర్షకాలంలో తడుస్తూ వేసవికాలంలో ఎండకు ఇబ్బందులు పడుతూ నిర్వాహకులు నానా అవస్థలు పడుతున్నారని తక్షణమే సంబంధిత అధికారులు పాచిపెంట ఉన్నత పాఠశాల ఆవరణలో వంటశాల భవన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు, మాట్లాడుతూ వంటషెడ్ నిర్మాణం చేపట్టాలని ఎన్నిసార్లు అధికారులకు వన్నివించుకున్న పట్టించుకోకపోవడం వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# నాగార్జునకు ఘన సత్కారం

గరివిడి, అక్టోబర్ 7 ప్రభాతవార్త



విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జునకు నియోజకవర్గ బి.సి సెల్ టిడిపి ప్రతినిదులు ఘనంగా సత్కరించారు. చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి బి.సి సెల్ అధ్యక్షులుగా ముల్లు రమణ, ప్రధాన కార్యదర్శిగా మండల అప్పలనాయుడులను నియమించడం పట్ల వారు నాగార్జునకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు నాగార్జునను దుశ్శాలువతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకుని కృతజ్ఞత ప్రదర్శించారు. బి.సిల అభ్యున్నతికి తెలుగుదేశంపార్టీ పాటుపడుతుందని ఈ సందర్భంగా దేశాయిలు స్పష్టీకరించారు. నాగార్జున తమపై ఉంచిన బాధ్యత కృతజ్ఞతలు తెలిపిన మండల ముల్లు తమ బాధ్యతలను నిర్వర్తించడంలో నిబద్ధత అంకిత భావంతో ముందుకు వెళతామని వారు పేర్కొన్నారు. నాగార్జునకు సత్కార కార్యక్రమంలో జిల్లా రైతు అధ్యక్షులు పైల బలరాం, దేశం నాయకులు కిరణ్ సన్యాసినాయుడు, మహంతి రమణమూర్తి, సారేపాక సురేష్, గవిడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులకు టిడిపి అండగా ఉంటుంది

సాలూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త



టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శులు బండ కోటేశ్వరరావు, గుమ్మడి గురుప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి వెంకట పూర్ణచంద్రరావు, అరకు పార్లమెంటు ఇన్‌చార్జి జి.సంధ్యారాణిని మర్యాదపూర్వకంగా ఆమె నివాసం వద్ద కలిశారు. శుక్రవారం ఉదయం ఆమె తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రంలో వ్యాపారం చేసుకున్న ప్రతి ఒక్కరూ అదిక దరలతో చాలా ఇబ్బంది పడుతున్నారని ధరల పెరుగుదల ప్రజల బతుకులపై చూపిస్తోందని, ధరలు పెరగడం వలన ఇంతకు మునుపులా వ్యాపారాలు సజావుగా సాగడం లేదని వాణిజ్య కమిటీ వారి దృష్టికి తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో ఉన్న వ్యాపారస్తులందరకీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంది కాబట్టి రాబోయే ఎన్నికల్లో టిడిపి రాష్ట్ర వ్యాపారస్తులు అందరూ అండగా ఉండి చంద్రబాబునాయుడుని గెలిపించాలని కోరారు. అనంతరం వారికి శాలువాలతో సన్మానం చేశామని తెలియజేశారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, లక్ష్మోజీ, నాగోలు తాతాజీ, మండా చంద్ర, అక్యాన కృష్ణ, ఎస్.అప్పారావు, రమణ, చంద్ర, శ్రీను, సతీష్, నాగరాజు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌కో పనితీరుపై సభ్యుల ధ్వజం



గజపతినగరం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

గజపతినగరం, ట్రాన్స్‌కో అధికారుల పనితీరుపై సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు శుక్రవారం నాటి మండల సర్వసభ్యసమావేశంలో ధ్వజమెత్తారు. ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక అద్యక్షతన మండల సర్వసభ్యసమావేశం శుక్రవారం స్థానిక మండల సమావేశభవనంలో జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య కూడా హాజరయ్యారు. ట్రాన్స్‌కో ఎ.ఇ కృష్ణమూర్తి తమ శాఖ పనితీరును వివరిస్తుండగా, సర్పంచ్ రుంకాన అరుణ, లక్ష్మణ్, ఇజ్జిరోతు పైడిపినాయుడు, ఎంపిటిసిలు అడ్డు తగిలి నిలదీశారు. కొత్తబగ్గాం ఎస్.సి కాలనీకి కొత్త స్తంభం ఏర్పాటు చేయమని ఎన్నిసార్లు అడగాలంటూ ఆగ్రహం చెందగా, ఎం.కొత్తవలస రంగుపురం గ్రామాలకు సంబందించి ఎజి స్విచ్ ఏర్పాటు కోసం ఏడాది నుంచి మొరపట్టుకున్నా ఎందుకు వేయడం మండిపడ్డారు. అలాగే లోవోల్టేజి, విద్యుత్ స్తంబాల ఏర్పాటుపై మరి కొందరు సభ్యులు నిలదీశారు. ప్రైవేటు వ్యక్తుల పనిపట్ల ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై ఎందుకింత నిర్లక్ష్యమంటూ ఆవేశం చెందారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ఈ విషయం ఎ.ఇ కృష్ణమూర్తిపై ఆగ్రహం చెందారు. చిన్న చిన్న సమస్యల పరిష్కారంలో జాప్యమెందుకని ప్రశ్నించారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి మరో నెలరోజులు గడువు కోరారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పలనర్సయ్య వెల్లడించారు. విద్యుత్ సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడారు. వ్యవసాయ, విద్యాశాఖ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఉపాధిహామీ, ఐసిడిఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖలపై సమీక్ష చేపట్టారు. ఈ సమావేశంలో ఎంపిపి జ్ఞానదీపిక, జడ్పీటీసీ గారతవుడు, ఎఎంసి ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ వ్యవసాయ సలహ కమిటీ చైర్మన్ సామంతుల పైడిరాజు, ఎంపిడిఒ కె.కిశోర్‌కుమార్ వివిధశాఖాదికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుల సమస్య పరిష్కారం చేయాలి

పార్వతీపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త



మున్సిపాలిటీ కార్మికుల సమస్య పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా అద్యక్షులు గొర్లె వెంకటరమణ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కమిషనర్ గతంలో అనేకసార్లు వినతిపత్రం ఇచ్చినప్పుడు కూడా సమస్యలు పరిష్కరించే పరిస్థితి అధికారులకు లేదని అన్నారు. ఇలాంటి సందర్భంలో కార్మికులు రాత్రి, పగలు కష్టపడి పని చేసినప్పుడు కూడా తగిన ఫలితం లేదని ఈ వర్షకాలంలో రాత్రనక పగలనక నిద్ర లేకుండా ఇంటి ఇంటికి వెళ్ళి తడిచెత్త పొడి చెత్త సేకరించి పరిస్థితి లేదని అన్నారు. మా డిమాండ్లను పరిష్కరించే దిశగా కమిషనర్ ఆలోచించాలని కోరారు. పట్టణ విస్తరణకు అనుకూలంగా తగినంత కార్మికుల సంఖ్య పెంచాలని కార్మికులందరికీ ఇఎస్ఐ కార్డులు వెంటనే ఇవ్వాలని చనిపోయిన కార్మికుల కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని కనీస వేతనం ఇరవై వేల రూపాయలు ఇవ్వాలనానరు. ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసిన సంక్షేమ పథకాలన్నీ కార్మికులకు వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. లేనిచో భవిష్యత్‌లో ఈ సమస్యలపై పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్. సింహాచలం, పి.వరదరాజు, మామిడి శివ, జె.గాంగేయులు, సత్యరాజు, కార్మికులు పాల్గొన్నారు.

# పెద్దలను అగౌరవ పరచడమే లక్ష్యం

విజయనగరం (ప్రభాతవార్త)



మహారాజులు విద్య, వైద్యం, కళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రజల మన్ననలను పొందారని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. ఆయన చీపురుపల్లిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మహారాజులు జిల్లా ప్రజలకు చేసిన సేవలు నిమిత్తం వారి గౌరవార్ధం స్వతంత్రం రాకముందు నుండి పెట్టిన పేరును ఇప్పుడు తొలగించి వారిని అగౌరవ పరిచేలా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీరు హేయమైన చర్య అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం పేర్లు మార్చడం, రంగులు వేయడం, భవనాలను కూల్చడం తప్ప ఈ ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి చేసే ఆలోచన లేదని ఎద్దేవా చేశారు. మమానుభావులను అగౌరవ పరచడమే ఈ ప్రభుత్వం లక్ష్యమా అని ప్రశ్నించారు. మొన్న ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, ఇప్పుడు విజయనగరం మహారాజ ఆసుపత్రి పేరు మార్చి ఈ ప్రభుత్వం భావితరాలకు ఏమి సందేశం ఇస్తుందని నాగార్జున ప్రశ్నించారు.

# జిల్లా కేంద్రాసుపత్రి పేరు మార్చడం తగదు

## వైసీపీ ప్రభుత్వం తీరు వినాశకాలే విపరీత బుద్ధి అనే ధోరణిలో ఉంది : టీడీపీ




విజయనగరం (ప్రభాతవార్త)

వైసీపీ ప్రభుత్వం తీరు వినాశకాలే విపరీత బుద్ధి అనే ధోరణిలో ఉందని, చారిత్రక నేపథ్యం ఉన్న పేర్లను మార్చడంలో ఔచిత్యం ఏమిటని టిడిపి తీవ్రంగా ప్రశ్నించింది. తాజాగా జిల్లా కేంద్రంలోని మహారాజా జిల్లా కేంద్ర ఆసుపత్రి పేరును ప్రభుత్వ సర్వజనీన ఆసుపత్రిగా పేరు మార్చుతూ చర్యలు తీసుకోవడాన్ని టీడీపీ తీవ్రంగా తప్పుపట్టింది. వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగడుతూ విజయనగరం నియోజకవర్గ టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్ర ఆసుపత్రి వద్ద టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ధరాన్నను ఉద్దేశించి టీడీపీ నగర పార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాదుల ప్రసాద్, పార్లమెంటరీ పార్టీ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల నర్సింగరావు, టీడీపీ తూర్పుకాపు విభాగం నాయకులు కంది మురళీనాయుడులు మాట్లాడుతూ విజయనగరం పేరు వినగానే మహారాజులు ఈ ప్రాంతానికి చేసిన సేవా, అభివృద్ధి గుర్తుకు వస్తుందన్నారు. 1904లో రాణి అప్పలకొండమాంబ మహిళల కోసం ఘోషాసుపత్రి ఏర్పాటు చేశారని, 1911లో విజయనగరం ప్రజల దాహర్తిని తీర్చడం కోసం చంపావతి నదిపై నీటి పథకం నిర్మించారన్నారు. ఎందరో మహానుభావులు మహాకవి గురజాడ అప్పారావు, ఆదిభట్ల నారాయణదాసు, కోడిరామమూర్తి, సర్ విజ్జి ఎంతోమంది ఈ సంస్కృతిని ఇనుమడింపజేశారన్నారు. వేల ఎకరాలు విజయనగరంలోని విద్య, వైద్య సంస్థలకు ధారాదత్తం చేసిన మహనీయులు విజయనగరం మహారాజులని చెప్పుకొచ్చారు. మౌలిక సదుపాయాలకు చర్యలు తీసుకున్నారన్నారు. ఇటీవల వైసీపీ ప్రభుత్వం మహానుభావుల పేర్లను తీసేసి సంస్కృతిని అమలు చేయడం శోచనీయమన్నారు. డా.ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం పేరును మార్చారని, ఇప్పుడు ప్రజలందరికీ మహారాజా జిల్లా కేంద్రాసుపత్రిగా పరిచయమైన పేరును ప్రభుత్వ సర్వజనీన ఆసుపత్రిగా మార్చారన్నారు. ఇలా మార్చుకుంటూ పోవడమేమిటని ప్రశ్నించారు. ప్రజల పేర్లు కూడా మార్చుస్తారేమోనని ఎద్దేవా చేశారు. పాత మహారాజా ఆసుపత్రి స్థానే అన్ని సౌకర్యాలతో జిల్లా కేంద్రాసుపత్రిని నిర్మించారని చెప్పారు. విజయనగరంలో పుట్టి మహారాజా కాలేజీలో చదువుకున్న మంత్రిగానీ, ఎమ్మెల్యేగానీ, జెడ్పీ చైర్‌పర్సన్‌గానీ ఇలా పేర్లు మార్చుతుంటే అభ్యంతరం తెలపకపోవడం విడ్డూరమన్నారు. మాజీ కేంద్రమంత్రి పి.అశోక్ గజపతిరాజు, తెలుగుదేశం పార్టీలో ఉండవచ్చు.. అంతమాత్రం చేత మహారాజాల త్యాగాలు, చరిత్ర భావితరాలకు తెలియకుండా ఉండడం కోసం ఇటువంటి పోకడలకు పోతున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం ఇటువంటి విధానాలను మానుకోవాలని, లేకపోతే చరిత్రలో కలిసిపోతారన్నారు. అధికారంలో ఉండవచ్చు.. మారొచ్చు.. చేసిన అభివృద్ధి, సంక్షేమమే చరిత్రలో నిలుస్తుందని, వాటినే ప్రజలు గుర్తుంచుకుంటారని, పేర్లు మార్చడం వలన ఒరిగేదేమీ లేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంట పోలినాయుడు, టీడీపీ నాయకులు పొగిరి పైడిరాజు, గంటా రవి, కొర్నాన రాజులక్ష్మి, కొండ్రు శ్రీను, సిద్దిక్, రొంగలి రామారావు, మైలపల్లి పైడిరాజు, పాలూరి రాజానాయుడు, కందుల ప్రకాష్, తెలుగు యువత నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఆసుపత్రి పేరు మార్పుపై నిరసన

కురుపాం, అక్టోబర్ 7 ప్రభాతవార్త



విజయనగరం జిల్లాలో గల మహారాజ జిల్లా ఆసుపత్రి పేరును మార్చడం పట్ల తెలుగుదేశం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం కురుపాం బస్టాండ్ వద్ద రోడ్డుపై మోకాళ్లపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మహారాజ ఆసుపత్రి పేరును సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిగా పేరు మార్చటం అన్యాయమన్నారు. తెలుగుదేశం యువత నాయకులు వండక రామకృష్ణ, టి.ఎన్.ఎస్.ఎఫ్ అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు సువ్వాన గోవింద అధ్వర్యంలో కురుపాం టిడిపి నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో బోటు గౌరి, మెరగం మిన్నారావు, పిల్లి సీతారాం, చిలకల మురళి, పవన్‌కుమార్, మురళి, వెంకటరావు, అజిత్, తరుణ్, శివ, తదితరులు పాల్గొన్నారు. ముందుగా అనుమతి లేకుండా రోడ్‌పై బైఠాయించిన ట్రాఫి కకు అంతరాయం కలిగించినందుకు కురుపాం ఎస్.ఐ సి.హెచ్.ప్రసాద్ రోడ్డుకు అంతరాయం లేకుండా చేశారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన



పార్వతీపురం రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని వెంకంపేట గ్రామాన్ని జిల్లా ఇన్‌చార్జి ఇమ్యూనైజేషన్, పోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహన రావు శుక్రవారం సందర్శించారు. స్థానికులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది నిర్వహించిన డ్రైడే కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది. వర్షకాలం కారణంగా ముఖ్యంగా గ్రామస్తులకు జ్వరాలపై అప్రమత్తం చేస్తూ మలేరియా, డెంగ్యూ, తదితర పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, అదేవిధంగా అవసరమైన మందులు కూడా ఉన్నాయని వివరిస్తూ ఎవరికైనా జ్వర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించడం జరిగింది. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, తప్పకుండా మరగబెట్టి, చల్లార్చిన నీటిని తాగాలని చెబుతూ అర్హులందరికీ కోవిడ్ బూస్టర్ డోస్ వేసుకోవాలని ఈ సందర్భంగా సూచనలు చేశారు. హెల్త్‌పెన్షన్లపై సందేహాలడిగిన వారికి వివరంగా తెలిపి వారి రిపోర్టులను కూడా డాక్టర్ జగన్మోహన్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 104 వైద్యాధికారి డాక్టర్ కుసుమ, సూపర్‌వైజర్ జయగౌడ్, నాగమ్మ, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో అద్దెలు వసూలు చేయాలి

శృంగవరపుకోట, అక్టోబర్ 7 ప్రభాతవార్త




స్థానిక సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొని ప్రసంగించారు. పంచాయతీ ఆదాయ వనరులు మెరుగు పరుచుకునేందుకు పన్నులు, షాపుల అద్దెలు సకాలంలో వసూలు చేసి ఆదాయాన్ని పెంచుకునే తదుపరి అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసుకుని ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు దృష్టి సారించాలన్నారు. చెత్త నుంచి తయారు చేసిన సంపదను, గ్రామ సచివాలయాల్లో పనిచేసే వ్యవసాయ సహయకులతో సమన్వం చేసుకుని రైతులకు విక్రయించడానికి వెంటనే తగు చర్యలు చేపట్టాలని కార్యనిర్వాహక అదికారిని ఆదేశించారు. గ్రామ పంచాయతీలోని ప్రతి వార్డునందు వారానికి మూడు రోజులు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించి అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంపైన పంచాయతీ పరిధిలోని ఉన్న ఒకే ఒక రైతుభరోసా కేంద్రం రైతులకు సేవలు అందించటంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలన్నారు. ఈ గ్రామ భలో ఎంపిటిసిలు మజ్జి దేవి, వాకాడ సింహాచలం, పలువురు వార్డు మెంబర్లు, కార్యనిర్వాహక అధికారి పాత్రో, పంచాయతీ సిబ్బంది, గ్రామవలంటీర్లు, అంగన్వాడీ సిబ్బంది పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు భావితరాలకు తెలియజేయడమే లక్ష్యం

బొబ్బిలి, అక్టోబర్ 7 ప్రభాతవార్త



జాతీయ నాయకుల ఆశయాలు భావితరాలకు తెలియజేయడమే లక్ష్యమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖమాత్యులు మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం బాడంగి మండలం హెచ్ పాల్తేరు గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దళిత భహుజన నాయకులు మాజీ ఉప ప్రధాని బాబుజగ్గీవన్ రామ్ నూతన నిర్మించిన విగ్రహాలను ఆవిస్కరించారు.అనంతరం వారు సమావేశంలో మాట్లాడుతూ ముందుగా నియోజకర్గ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను)విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌రావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధన ప్రతీ రాజకీయ నాయకులు ఆయన వ్రాసిన రాజ్యంగాన్నే ఆదర్శంగా తీసుకొంటారు. మన ముఖ్యమంత్రి అంబేద్కర్ ఆశయ సాధనలో బాగంగా ప్రతి దళిత విద్యార్థికి కార్పోరేటు విద్య అబ్యశించేవిధంగా నిరంతరం చర్యలు తీసుకొంటున్నారు. ఇంగ్లీస్ మీడియం చదువులకు అధిక ప్రాదాన్యం ఇస్తున్నారు. అనగారిన వర్గాల అబ్యున్నతికి మన ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ఎల్లవేళల సంక్షేమ పధకాలతో వారి జీవితాలకు వెలుగును నింపుతున్నారని అన్నారు. చిన్న గ్రామమైన ఆశయం గొప్పదని కొనియాడారు. గొప్పనాయకులు విగ్రహాలు పెటాట్టలన్న ఆలోచ మంచిదే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీఇన్‌చార్జి శంబంగి వేణుగోపాలనాయుడు, తెంటు సత్యంనాయుడు, జెడ్పీటీసి సంకిలి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

# కమనీయంగా ఉత్సవ వైభవం

## ముస్తాబవుతున్న పలు వేదికలు - సర్వాంగ సుందరంగా తయారైన నగరం - జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో సిద్ధమవుతున్న యంత్రాంగం

విజయనగరం (ప్రభాతవార్త)



సాంస్కృతిక రాజధానిగా పేరొందిన విజయనగరంలో ఉత్సవాలు అంటేనే ప్రతిఒక్కరి మదిలో ఆనందోత్సాహం నిండిపోతుంది. ఎక్కడ ఉన్న ఈ ఉత్సవాల కోసం భక్తి భావంతో ఆరాటంగా వచ్చి అమ్మవారి ఆశిస్సులతో పాటు మూడు రోజుల ఉత్సవాల వైభవాన్ని ఆద్యంతం తిలకించి పులకించి వెళతారు ఈ జిల్లా వాసులు. శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా నిర్వహిస్తున్న విజయనగరం ఉత్సవాకలు నగరం సర్వాంగ సుందరంగా తాయారయ్యింది. అక్టోబర్ 9, 10, 11 తేదీల్లో మూడు రోజుల పాటు ప్రజలకు అమ్మవారి పండగ సందడితో పాటు వీనుల విందుగా వినోదాన్ని అందించడానికి జిల్లా కలెక్టర్ సూర్యకుమారి పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం సమాయత్తం అవుతోంది. జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నప్పటికీ కలెక్టర్ నేతృత్వంలో ఉత్సవాల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం చురుకుగా పని చేస్తున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ, ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులతో మూడుసార్లు ఏర్పాట్లుపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ప్రజల పండుగ అయినందున ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఎక్కడ అసౌకర్యం లేకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు, శాశ్వత సభ్యులు సమన్వయంగా పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని చెప్పడం జరిగింది. జిల్లాకు చెందిన కళాకారులు, పాఠశాలలు, కళాశాలలు, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులు, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, లాయర్లు, వైద్యులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఇతర సంస్థల నుండి సుమారు 10 వేల మంది సభ్యులతో నిర్వహించే ప్రారంభోత్సవ ర్యాలీ వీనుల విందు చేయనున్నది. ఈ ర్యాలీలో పులివేషాలు, సాము గరిడీలు, తప్పెటగుళ్లు, కోలాటం, కత్తిసాము, జానపద కళా రూపాలు, నృత్య రూపకాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో కదు రమణీయంగా సాగుంది. ర్యాలీ అమ్మవారి గుడి వద్ద 9వ తేదీ ఉదయం 9 గంటలకు జెండా ఊపి ప్రారంభించిన తర్వాత అక్కడి నుండి మూడు లాంతర్లు కూడలి, డిసిసిబి, కోట, సింహాచలం మేడ, ఆనందగజపతి ఆడిటోరియం వద్ద నుండి అయోధ్య మైదానం వెనుక మార్గం ద్వారా మైదానంలోనికి అనుమతిస్తారు. అక్కడి ముఖ్య అతిధుల ప్రసంగం అనంతరం ఆనంద గజపతి ఆడిటోరియంలో ప్రారంభ కార్యక్రమాలు జరుగుతాయి. ర్యాలీ అనంతరం ఆనంద గజపతి ఆడిటోరియంలో ఉదయం 11 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మహారాజ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో కూచిపూడి, భరతనాట్యం, నృత్యాలతో పాటునాదస్వరం, డోలు, గాత్రం, సన్నాయి వంటి సంప్రదాయ సంగీత కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడానికి సిద్ధం అవుతున్నారు. మహారాజ సంగీత కళాశాల ఆధ్వర్యంలో 5 విభాగాల్లో నిర్వహించిన పోటీలకు 6 జిల్లాల నుండి కళాకారులు పాల్గొన్నారు. సెమి ఫైనల్స్, ఫైనల్స్ పోటీలు 9, 10 తేదీల్లో ఆనంద గజపతి ఆడిటోరియంలో నిర్వహిస్తారు. నాటక రంగానికి చెందిన స్థానిక కళాకారులచే నాటకాలు, నాటికలు, పౌరాణిక డ్రామాలోని ఘట్టాలు, ఏక పాత్రాభినయాలు ప్రదర్శనకు గురజాడ కళాక్షేత్రం వేదికగా సిద్ధం అయ్యింది. ప్రముఖ సినీ వర్ధమాన గాయకులచే మెగా మ్యూజికల్ నైట్ కార్యక్రమం 10వ తేదీన సాయంత్రం 5 గంటల నుండి జరుగుతుంది. గణపతి శర్మచే క్లాసికల్ అండ్ సినీ మ్యూజిక్ ఫ్యూజన్ సంప్రదాయ బృందంచే క్లాసికల్ డాన్స్ విత్ వెస్టర్న్ ఫ్యుజన్, ఫోక్ వెస్టర్న్ ఫ్యుజన్ ఉంటుంది. బుల్లితెర యాంకర్ హరితేజ, మిమిక్రి ఆనంద్ కల్పన, ధనుంజయ్, నిహాల్, శ్రణ భార్గవి, బాలాజీ, హరికృష్ణ, సురభి శ్రావణి తదితర సినీ గాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. మహారాజ కోటలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్ ఫేర్, ఫోటో, క్రాఫ్ట్ తదితర ఎక్జిబిషన్లు, స్టాంప్స్, కాయిన్ ప్రదర్శన ఉంటుంది. సుమారు 100 పాఠశాలల నుండి ప్రాజెక్టులు ప్రదర్శనలో చోటు చేసుకుంటున్నట్లు డిఇఒ తెలిపారు. మహారాజా సంగీత నృత్య కళాశాలలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పుష్ప, ఫల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో మెడిసినల్ ప్లాంట్స్, బోన్సాయ్ మొక్కల ప్రదర్శన, కిచెన్ గార్డన్, టెర్రస్ గార్డెన్, నక్షత్ర వనం, సెల్ఫీ పాయింట్స్ విత్ ఫ్లవర్స్, ఫ్లవర్ జ్యువలరీ తదితర 14 రకాల ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు.

# పేర్లు మార్చడమే అభివృద్ధా?

## విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



విజయనగరం (ప్రభాతవార్త)

వైకాపా ప్రభుత్వానికి అభివృద్ధి చేయడం చేతకాక ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి పనులకు పేర్లు మార్చుతుందని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా మహారాజా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిగా ఉన్న పేరును సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిగా మార్చి సాధించినదేమిటని ప్రశ్నించారు. పేర్లు మార్చడంపై పెట్టే శ్రద్ధను అభివృద్ధిపై చూపాలని హితవుపలికారు. పేర్లు మార్చడం మానుకొని యధాపూర్వ పేరును కొనసాగించాల్సిందిగా ఆమె డిమాండ్ చేశారు.

# సిఎంకు పేరు మార్పు పిచ్చి పరాకాష్టకు చేరింది

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి బంగార్రాజు

నెల్లిమర్ల, అక్టోబరు 7 ప్రభాతవార్త



సిఎం జగన్మోహనరెడ్డికి పేర్ల మార్పుపై పిచ్చి పరాకాష్టకు చేరిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు విమర్శించారు. ఇటీవల హెల్త్ యూనివర్శిటీకి పేరు మార్చి రాష్ట్ర ప్రజల అసంతృప్తిని తీవ్ర స్థాయిలో ఎదుర్కొన్న సిఎం తాజాగా జిల్లా కేంద్రం విజయనగరంలోని మహరాజ కేంద్ర ఆసుపత్రి పేరులో మహారాజను తీసి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా పేరు మార్చి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని ఆయన అన్నారు. శుక్రవారం ఆయన నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడారు. పేర్ల మార్పుపై ఉన్న దృష్టి సిఎంకు అభివృద్ధిపై లేదని ఆయన విమర్శించారు. నగరంలోని నడిబొడ్డులో ఉన్న కోట్లాది రూపాయిల విలువైన భూమిని ప్రజా సంక్షేమం కోసం ఉదారంగా వితరణ చేసిన మహా గొప్ప మనిషి పూసపాటి రాజవంశీయులను సిఎం తాజాగా పేరు మార్పు ద్వారా అవమానించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిని పూసపాటి అశోక్‌గజపతిరాజు అత్యాధునిక వసతులతో ఎంతో అభివృద్ధి చేశారని ఈ విషయం జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు తెలుసునని బంగార్రాజు స్పష్టం చేశారు. ఆసుపత్రికి మహరాజ పేరు ను తొలగించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో భోగాపురం మండల క్లష్టర్ ఇన్‌చార్జ్ పిడుగు తోటారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తులను ధ్వంసం చేసిన అధికారులపై చర్యలు చేపట్టాలి

## కొండవెలగాడకు చెందిన బాధితుల డిమాండ్



నెల్లిమర్ల, అక్టోబరు 7 ప్రభాతవార్త

మండలంలోని కొండ వెలగాడ గ్రామంలో తమ ఇంటి ముందు వేలాది రూపాయల సొమ్ముతో నిర్మించుకున్న షెడ్, గోడ, గేట్‌లను అధికారులు రెవెన్యూ, పంచాయతీ అధికారులు దౌర్జన్యం చేసి బలవం తంగా తొలగించారని ఆ గ్రామానికి చెందిన బొంతు సత్యనారాయణ, మంగమ్మ దంపతులు ఆరోపించారు. కొండవెలగాడ – విజయనగరం రోడ్డులో తాము కొత్తగా నిర్మించుకుంటున్న ఇంటి ముందు షెడ్ వేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని, అలాగే గేట్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నామని వారు వివరించారు. అధికారులు, ప్రధానంగా సచివాలయ సిబ్బంది మూకుమ్మడిగా తమ ఇంటి వద్దకు వచ్చి తాము మొరపెట్టుకుంటున్నా నిర్మాణాలను అన్యాయంగా తొలగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎంత చెప్పినా వినకుండా తీరని నష్టం తలపెట్టారని అన్నారు. జిల్లాస్థాయి అధికారులు తమకు జరిగిన అన్యాయంపై విచారణ చేసి తమ ఆస్థులను అక్రమంగా తొలగించిన ఉద్యోగులపై చర్యలు చేపట్టాలని అన్నారు. తమ గ్రామానికి చెందిన వైసిపి నాయకుల వత్తిడితోనే అధికార యంత్రాంగం ఇలా వ్యవహరించారని సత్యనారాయణ, మంగమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తమ నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉన్నాయని బుకాయిస్తున్నారని, గ్రామంలో ప్రభుత్వ స్థలాలపై ఉన్న నిర్మాణాలను అన్నింటినీ ఎందుకు తొలగించడం లేదని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మొయిద సీతంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

8-10Pg10:Layout 1 10/8/22 12:28 AM Page 1



# సంజూశాంసన్‌ను వెంటాడుతున్న కష్టాలు



**లక్నో, అక్టోబరు 7:** టీమిండియా టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సంజూశాంసన్ ప్రస్తుతం చాలా వరస్ట్ సిచువేషన్‌లలో ఉన్నాడు. ఈ స్టార్ ప్లేయర్ లక్నోలో జరిగిన వన్డే మ్యాచ్‌ను సరిగ్గా ఫినిష్ చేయలేక టీమిండియా ఓటమికి కారణమయ్యాడని ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు. ఇండియన్ క్రికెట్ టీమ్‌లో బాగా ఆడగల ఏకైక వికెట్ కీపర్ అయినా కూడా ప్లేయర్ అటు సెలక్టర్ల, ఇటు అభిమానుల ఫేవరెట్లలో ఉండలేకపోవడం అతని దురదృష్టం. ఏ ఆటగాడు కోరుకోని ఈ పరిస్థితిని ఒక్క శాంసన్ మాత్రమే కాదు ఇతరులు కూడా ఎదుర్కొంటున్నారు.

అయితే అతను ఖచ్చితంగా టీమిండియా ఫస్ట్ స్క్వాడ్‌లో రెగ్యులర్‌గా ఉండే అవకాశాన్ని ఎప్పటికీ కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఎందుకంటే అతనికి బదులుగా వేరే ప్లేయర్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. రిషబ్ పంత్, దినేష్‌కార్తిక్ టీ 20 వరల్డ్‌కప్‌లో ప్రధాన జట్టులో సుస్థిరమైన ప్లేస్ సాధించారు. కేరళ బ్యాటర్ శాంసన్, ఇషాన్ కిషన్ మాత్రం వన్డే ఇంటర్నేషనల్‌లో తప్ప ప్రతిష్టాత్మకమైన వరల్డ్ కప్ వంటి టోర్నీలలో ప్లేస్ సంపాదించడం ఎప్పుడూ ఒక ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఆస్ట్రేలియాలో నిర్వహించే 2022 ఐసిసి మెన్స్ టి20 ప్రపంచకప్‌లో కూడా శాంసన్, ఇషాన్ కిషన్ వికెట్ కీపర్‌గా సెలెక్ట్ కాలేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్, విభిన్న దేశీయ టోర్నమెంట్‌లలో మెరుగైన క్రికెటర్లు బయట పడుతున్నారు కానీ వారిలో ఎంపికయ్యేది చాలా తక్కువ. టీమిండియా తరచుగా రెండు, కొన్నిసార్లు మూడు జట్లను రంగంలోకి దించుతుంది. అయితే ఎప్పుడు చూసినా శాంసన్ రెండవ జట్టులోనే ఉంటున్నాడు. మెయిన్ టీమ్‌లో అతని పొజిషన్ అలా మారిపోయింది. ధోనీ వారసుడు ఎవరు? కార్తిక్ సైడ్‌లైన్‌లో ఉన్న సమయంలో, మహేంద్ర సింగ్ ధోనీ తర్వాత వృద్ధిమాన్ సాహా వికెట్ కీపర్‌గా ఉన్నాడు. నిజానికి కార్తిక్ వికెట్ కీపర్‌గా ధోనీ లాగా లేదా సాహాలాగా రాణించలేదు.

కానీ ఫిట్‌నెస్ విషయంలో అతనికి మించిన మరో ప్లేయర్ లేడు. అందుకే కాస్త వయసు పైబడినా అతడు వరల్డ్ కప్‌లో సెలెక్ట్ అయ్యాడు. కార్తిక్ టీమిండియా నుంచి బయటకు వెళ్లే వరకు శాంసన్ వేచి చూడక తప్పదు. అయితే ఇతడు అప్పటికి టీమ్‌లో ఉంటాడనే గ్యారెంటీ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్లేయర్ బాగా అసంతృప్తితో ఉండి విరక్తికి గురవుతున్నాడని తెలుస్తోంది. ఇలాంటి నిరాశతోనే దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి ఒడిఐ ముగిసే సమయానికి బౌలరైన అవేష్ ఖాన్‌కు అతను ఎక్కువ బంతులను వదిలేశాడని తెలుస్తోంది. ఆ బంతులను ఈ ప్లేయర్ ఆడినట్లయితే ఇండియా గెలిచి ఉండేది. కానీఅతడు కావాలనే అత్యంత ముఖ్యమైన బాల్స్‌ను స్ట్రైక్ చేయకుండా విడిచిపెట్టాడనే విమర్శలు ఉన్నాయి. సౌతాఫ్రికా మ్యాచ్‌లో సంజూ శాంసన్ చాలా అద్భుతంగా ఆడాడు. ఈ పర్ఫామెన్స్‌ను బట్టిచూస్తే ఖచ్చితంగా బిగ్ లీగ్‌కు ప్లస్ పాయింట్ అవుతాడు కానీ అతనికిఇప్పట్లో ప్లేస్‌దొరికే అవకాశమే కనిపించట్లేదు.



మహిళల ఆసియాకప్

## పాక్ చేతిలో భారత్ ఓటమి

### హ్యాట్రిక్ విజయాలకు బ్రేక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ఆసియా కప్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లను గెలిచిన భారత మహిళల జట్టు తొలి ఓటమిని మూటగట్టుకొంది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా పరాభవం ఎదుర్కొంది. తొలుత టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకొన్న పాక్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో టీమిండియా 19.4 ఓవర్లలో 124 పరుగులకే ఆలౌటయింది. దీంతో పాక్ 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత లోయర్ ఆర్డర్ బ్యాటర్ రిచా ఘోష్ 26 టాప్ స్కోరర్. మిగతా బ్యాటర్లలో సబ్బినేని మేఘన 15, స్మృతి మంధాన 17, రోడ్రిగ్స్ 2, దయాలన్ హేమలత 20, పూజా వస్త్రాకర్ 5, దీప్తి శర్మ 16, హర్మన్ ప్రీత్‌కౌర్ 12, రాధాయాదవ్ 3, రేణుకాసింగ్ 2 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో నస్రా సంధు 3, సాదియా ఇక్బాల్ 2, నిదా దార్ 2, ఐమన్ అన్వర్, తుబా హసన్ చెరో వికెట్ తీశారు. భారత్ అక్టోబర్ 8న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ విజయంతో పాక్ నాలుగు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఆరు పాయింట్లను సొంతం చేసుకొంది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో పరుగులు సాధించేందుకు పాకిస్థాన్ టాప్ ఆర్డర్ ఇబ్బంది పడింది. పవర్ ప్లే ముగిసేసరికి 33 పరుగులకే మూడు వికెట్లను కోల్పోయింది. అయితే కెప్టెన్ మరూఫ్ 32తో కలిపి నిదాదార్ కీలక భాగస్వామ్యం 76 పరుగులు నిర్మించింది. మరోసారి టీమిండియా బౌలర్లు చెలరేగడంతో స్వల్ప వ్యవధిలో పాక్ వికెట్లను చేజార్చుకొంది. అయితే నిదాదార్ చివరి వరకు క్రీజ్‌లో ఉండి పాక్‌కు పోరాడే స్కోరును అందించింది. మునీబా అలీ 17, అమీన్ 11, అలియా రియాజ్ 7, అయేషా నసీమ్ 9 పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3, పూజా వస్త్రాకర్ 2, రేణుకాసింగ్ ఒక వికెట్ పడగొట్టారు.

## చెలరేగిన డేవిడ్ వార్నర్

### వెస్టిండీస్‌కు తప్పని పరాజయం



**బ్రిస్బేన్, అక్టోబరు 7:** వెస్టిండీస్‌తో సొంతగడ్డపై జరిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా 2,0తో క్లీన్ స్వీప్ చేసింది. శుక్రవారం ఏకపక్షంగా సాగిన రెండో టీ20లో సమష్టిగా చెలరేగిన ఆసీస్ 31 పరుగుల తేడాతో పర్యాటక వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. కీలక టీ20 ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియా సాధించిన ఈ విజయం జట్టు ఆత్మవిశ్వాసాన్ని రెండింతలు చేసింది. ముఖ్యంగా స్టార్ ఓపెనర్, విధ్వంసకర బ్యాటర్ డేవిడ్ వార్నర్ ఫామ్‌లోకి రావడం ఆ జట్టుకు కొండంత బలాన్నిచ్చింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 178 పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ 41 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 75 పరుగులతో రాణించగా టీమ్ డేవిడ్ 20 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌లతో ధాటిగా ఆడాడు. విండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్ మూడు వికెట్లు తీయగా ఓబెడ్ మెక్‌కాయ్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఓడియన్ స్మిత్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం లక్ష్యచేధనకు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 147 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. జాన్సన్ చార్లెస్, అకీల్ హోస్సెన్ టాప్ స్కోరర్లుగా నిలిచారు. కెప్టెన్ నికోలస్ పూరన్ తన పేలవ ఫామ్ కొనసాగించగా ఇతర బ్యాటర్లు కూడా పెద్దగా రాణించలేదు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 4 వికెట్లు తీయగా ప్యాట్ కమిన్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. కామెరూన్ గ్రీన్, ఆడమ్ జంపా తలో వికెట్ తీసారు.

## అండర్-19 అంతరాష్ట్ర క్రికెట్ పోటీల్లో కర్ణాటకపై ఆంధ్ర విజయం

### మచ్చా దత్తారెడ్డి మెరుపు బ్యాటింగ్



**అనంతపురం, అక్టోబరు 7 ప్రభాతవార్త బ్యూరో :** భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బిసిసిఐ ఆధ్వర్యంలో శుక్రవారం కలకత్తాలో జరుగుతున్న అండర్ 19 విను మంకడ్ అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ఆంధ్ర జట్టుబోణి చేసింది. కలకత్తాలో ఆంధ్ర-కర్ణాటక మధ్య పోటీ జరిగింది. ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ మచ్చా దత్త రెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రతిభతో ఆంధ్ర జట్టు కర్ణాటక్టపై ఘన విజయం సాధించింది. మచ్చా దత్తరెడ్డి అద్భుతమైన బ్యాటింగ్ 73 బంతుల్లో 76 పరుగులు సాధించారు. అందులో 8 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టారు. మచ్చ దత్తారెడ్డి బ్యాటింగ్ ఆకట్టుకుంది. మొదటి వికెట్ రేవంత్‌రెడ్డి దత్తారెడ్డి 135 పరుగులు సాధించి విజయానికి పునాదులు వేశారు. ప్రముఖ ఉద్యమనాయకుడు మచ్చా రామ లింగా రెడ్డి కుమారుడే మచ్చ దత్తరెడ్డి. కోల్‌కత్తాలో జరుగుతున్న అంతర్ రాష్ట్ర అండర్ 19 క్రికెట్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటక 222 పరుగులకు ఆల్‌ఔట్ అయ్యారు. అందులో రోషన్ 43, విశాల్ 39, ప్రభాకర్ 29, విజయరాజ్ 27, రాజ్వీర్ 27 పరుగుల చొప్పున చేశారు. ఆంధ్ర బౌలర్‌లు హేమంత్‌కుమార్ నాలుగు వికెట్లు, రాహుల్3 వికెట్లు, మల్లికార్జున ఒక వికెట్ తీశారు. అనంతరం 223 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన ఆంధ్రజట్టు కేవలం మూడు వికెట్లు కోల్పోయి విజయానికి కావాల్సిన పరుగులు సాధించింది. తర్వాత బ్యాటింగ్ దిగిన ఆంధ్ర జట్టు 226 పరుగులు సాధించి విజయ ఢంక మ్రోగించింది.

## గౌతమ్ గంభీర్‌కు ప్రమోషన్

### గ్లోబల్ మెంటార్‌గా నియామకం

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** టీమిండియా మాజీ ఆటగాడు గౌతమ్ గంభీర్‌కు కొత్త బాధ్యతలను అప్పగిస్తూ భారత టీ20 లీగ్ ఫ్రాంచైజీ ఆర్‌పిఎస్‌జి గ్రూప్ నిర్ణయం తీసుకుంది. తమ ఫ్రాంచైజీ క్రికెటింగ్ ఆపరేషన్స్‌కు గ్లోబల్ మెంటార్‌గా నియమించింది. ప్రస్తుతం గంభీర్ లక్నో జట్టుకు మెంటార్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు గ్లోబల్ మెంటార్‌గా నియమించడంతో దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోనూ దర్బన్ సూపర్ జెయింట్స్‌కు మార్గనిర్దేశకుడిగా వ్యవహరిస్తాడు. గతసీజన్‌లో కొత్తగాచేరిన లక్నో ప్లేఆఫ్స్‌కు చేరుకోవడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో గంభీర్ స్పందిస్తూ నా అభిప్రాయం ప్రకారం హోదాలు జట్టుకు సంబంధించి పెద్దగా పాత్ర పోషించవు. టీమ్ సభ్యులకు మార్గనిర్దేశకం చేస్తూ విజయంవైపు నడిపించడంపైనే దృష్టిపెడతా. గ్లోబల్ మెంటార్‌గా అదనపు బాధ్యతలు తీసుకోవడం గర్వంగా ఫీలవుతున్నా. సూపర్ జెయింట్ కుటుంబం నా పట్ల విశ్వాసం ఉంచడం ఆనందంగా ఉంది అని అధికారిక ప్రకటన విడుదల చేశాడు.

## ఆభరణాల అమ్మకాల్లో వృద్ధి

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దేశవ్యాప్తంగా దసరా పండుగ సందర్భంగా బంగారు ఆభరణాల అమ్మకాలు గతేడాది కంటే 30శాతం పెరిగాయని వ్యాపారులు తెలిపారు. రాబోయే దీపావళి, ధన్‌తేరాస్ సమయంలో మరింత మెరుగైన విక్రయాలకు అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ఆర్థికవ్యవస్థ సాధారణ స్థాయికి చేరుకుంటూ ఉండడం, దేశంలో కరోనా ప్రభావం దాదాపుగా లేకపోవడంతో పాటు వినియోగదారుల కొనుగోలు ధోరణి సానుకూలంగా ఉండడం, ఇదే సమయంలో పసిడి ధరలు తగ్గడంతో అమ్మకాలు పెరిగాయని ఆభరణాల వ్యాపారులు చెప్పారు. ప్రస్తుతం ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.50వేల దిగువనే ఉంది. దసరా సమయంలో ఇది రూ.48వేల వద్ద ఉంది. మార్కెట్లో విపరీతమైన డిమాండ్, వినియోగదారులు కూడా బంగారం కోసం ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అందుకే ఈ దసరా పండుగకు తమ స్టోర్లలో 30శాతం ఎక్కువ అమ్మకాలు జరిగాయి. ఇదే సమయంలో ప్రజలు పెట్టుబడుల కోసం నాణెలను కొనడం కూడా గుర్తించామని జోయాలుక్కాస్ మధ్య పండుగ సెంటిమెంట్ ఈ యేడాది బలంగా ఉంది. మరోవైపు మార్కెటింగ్, కమర్షియల్ ప్రమోషన్‌ల కారణంగా అమ్మకాలు గణనీయంగా నమోదయ్యాయని వ్యాపారులు పేర్కొన్నారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్ శుక్రవారం నష్టాల్లో ముగిసింది. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ ఇంట్రాడేలో దాదాపు 370 పాయింట్లు క్షీణించింది. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో మళ్లీ పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లోలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరోవైపు శుక్రవారం అమెరికాలో సెప్టెంబరు నెల ఉద్యోగ నియామక గణాంకాలు వెలువడనున్నాయి. ఈ డేటా నిరాశరిస్తే ఫెడరల్ రిజర్వ్ రేట్ల పెంపును మరింత వేగవంతం చేసే అవకాశం ఉందన్న అంచనాలు ఇన్వెస్టర్లను అప్రమత్తం చేశాయి. గత రెండు రోజుల లాభాల నేపథ్యంలో



ఇన్వెస్టర్లు కీలక కౌంటర్లలో లాభాల స్వీకరణ కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. సెన్సెక్స్ ఉదయం 58,092.56 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 30.81 పాయింట్ల నష్టంతో 58,191.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,287.20 పాయింట్ల ప్రారంభమై, చివరికి 17.15 పాయింట్లు క్షీణించి 17,314.65 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, టిసిఎస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఐటిసి, విప్రో వంటి షేర్లు నష్టపోయాయి. డాలరుతో పోలిస్తే మారకంలో రూపాయి విలువ రూ.82.32 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 82.42 వద్ద జీవితకాల కనిష్టాన్ని నమోదు చేసింది. గురువారం ముగింపుతో పోలిస్తే శుక్రవారం దాదాపు 39 పైసలు క్షీణించింది. వారోక్ ఇంజినీరింగ్ షేరు ఇంట్రాడేలో 9శాతం నష్టాన్ని నమోదు చేసింది. ఐరోపా, అమెరికా ఫోర్ వీలర్ లైటింగ్ వ్యాపారం నుంచి పూర్తిగా నిష్క్రమించినట్లు కంపెనీ తెలపడమే ఇందుకు కారణం. చివరకు షేరు ధర 7.85 శాతం తగ్గి రూ.314.65 వద్ద నిలిచింది. రెండో త్రైమాసికంలో మెరుగైన ఆదాయ వృద్ధి, రానున్న రోజుల్లో భారీ డిమాండ్ అంచనాల నేపథ్యంలో ఆభరణాల విక్రయ సంస్థల షేర్లు శుక్రవారం పుంజుకున్నాయి. కల్యాణ్ జ్యుయెల్లర్స్ ఇంట్రాడేలో నాలుగు శాతం పెరిగి రూ.101.65వద్ద, పిసి జ్యుయెల్లర్స్ 4శాతం పెరిగి రూ.97.50వద్ద యేడాది గరిష్టానికి చేరింది.


## 'ఆ వార్తల్లో వాస్తవం లేదు' : షావోమీ స్పందన

**చైనా, అక్టోబరు 7:** ప్రముఖ చైనా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం షావోమి ఇండియా విభాగం భారత్‌లో ఇడి విచారణ ఎదుర్కొంటుడడం తెలిసిందే. ఇడి ఇప్పటికే షావోమీ నిధులను రూ.5,551 కోట్ల మేర స్తంభింపచేసింది. దాంతోషావోమీ భారత్ నుంచి తమ వ్యాపారాన్ని పాకిస్థాన్‌కు తరలిస్తోందంటూ వార్తలు వస్తున్నాయి. ఈ ప్రచారంపై షావోమి స్పందించింది. ఈ కథనాలు పూర్తిగా నిరాధారమని, వాటిలో నిజం లేదని స్పష్టం చేసింది. బహుశా సంచలనం కోసం ఇలాంటి కథనాలు పుట్టించి ఉండొచ్చని షావోమీ అభిప్రాయపడింది. భారత్‌లో 2014 జులైలో ప్రవేశించామని, ఆ మరుసటి యేడాదే కార్యకలాపాలు ప్రారంభించామని షావోమీ వెల్లడించింది. మేక్ ఇన్ ఇండియా కార్యాచరణలో భాగంగా నేడు 99 శాతం స్మార్ట్‌ఫోన్లు, టెలివిజన్లను భారత్‌లోనే తయారుచేస్తున్నామని స్పష్టం చేసింది. ఇప్పుడు జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొంది. విదేశీ మారకద్రవ్య చెల్లింపుల్లో భాగంగా అక్రమాలు చోటు చేసుకున్నాయని, షావోమీ ఫెమా ఉల్లంఘనలకు పాల్పడిందని ఇడి భావిస్తోంది. భారత్‌లో వ్యాపారం నిర్వహిస్తూ, విదేశాల్లో ఉన్న సంస్థలకు రాయల్టీ చెల్లిస్తున్నట్లు ఇడి గుర్తించింది.



## స్మాల్ సేవింగ్స్‌పై వడ్డీరేట్ల పెంపు

**ముంబై, అక్టోబరు 7:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రజలకు గుడ్ న్యూస్ అందించింది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడులపై వడ్డీరేట్లను పెంచింది. నిర్ణీత కాల వ్యవధి కలిగిన పెట్టుబడులపై 30 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. కొత్త వడ్డీరేట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబరు-డిసెంబర్‌కు వర్తిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇటీవల విపరీతంగా పెరిగిన ద్రవ్యోల్బణం కట్టడికి ఆర్‌బిఐ వరుసగా రెపోరేట్లను పెంచిన విషయం విదితమే. దీంతో బ్యాంకులు కూడా వరుసగా వడ్డీరేట్లను పెంచుతున్నాయి. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని చిన్న మొత్తాలపై వడ్డీరేట్లను పెంచారు. పోస్టాఫీసులో మూడేళ్ల కాల వ్యవధి కలిగిన టైమ్ డిపాజిట్ పథకంపై వడ్డీరేటు 30 బేసిస్ పాయింట్లు పెంచారు. దీంతో ప్రస్తుతం వడ్డీ రేటు 5.8 శాతానికి చేరింది. సీనియర్ సిటిజన్ స్కీమ్‌పై వడ్డీరేటు 7.6శాతంగా ఉంది. ఇంతకు ముందు ఇది 7.4 శాతంగా ఉంది. ఇంకా కిసాన్ వికాస్ పత్ర స్కీమ్‌పై కూడా వడ్డీరేటు 6.9శాతం నుంచి 7శాతానికి చేరింది. సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ మొదలగు ఇతర పథకాలకు మాత్రం వడ్డీరేటు యధావిధిగా ఉంది.



## సింగపూర్‌లో 'అంబానీ' ఫ్యామిలీ ఆఫీస్ !

**ముంబై, అక్టోబరు 7:** ఆసియాలోనే రెండో అత్యంత సంపన్నుడిగా ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ అంతర్జాతీయ విస్తరణపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. తాజాగా సింగపూర్ లో ఫ్యామిలీ ఆఫీస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఇప్పటికే స్థలాన్ని కూడా ఎంపిక చేశారని, సింగపూర్‌లో ఆఫీస్ నిర్వహణ, సిబ్బంది నియామకానికి మేనేజర్‌ను కూడా నియమించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ యేడాది చివరిలోగా సింగపూర్‌లో కార్యకలాపాలను మొదలుపెట్టే అవకాశాలున్నాయని సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించి అన్ని విషయాలను ముఖేష్ సతీమణి నీతా అంబానీ పర్యవేక్షిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపారు. సాధారణంగా అత్యంత సంపన్నులు తమ కుటుంబ సంపద, పెట్టుబడులను నిర్వహించేందుకు విడిగా ఫ్యామిలీ ఆఫీస్‌లను ఏర్పాటు చేస్తారు. ఇది వరకే పలువురు ఇతర దేశాల బిలియనీర్లు ఇలాంటి ఫ్యామిలీ ఆఫీలను ప్రారంభించారు. తక్కువ పన్నులతో పాటు భద్రతాపరమైన కారణాల వల్ల చాలా మంది సింగపూర్‌ను మొదటి ఎంపికగా చూస్తున్నారు. ఇలా గతేడాది నాటికి సింగపూర్‌లో ఫ్యామిలీ ఆఫీసులను 700 మంది వరకు సంపన్నులు ప్రారంభించారని అక్కడి అధికారిక గణాంకాలు తెలిపాయి. అంతకు ముందు 2020 వరకు ఈ సంఖ్య 400 మాత్రమే ఉండేది. ఈ నేపథ్యంలో భారత సంపన్న కుటుంబానికి చెందిన ముఖేష్ అంబానీ సింగపూర్‌లో ఫ్యామిలీ ఆఫీసు తెరవడం అంతర్జాతీయ విస్తరణ ప్రణాళికలో భాగం అవ్వొచ్చని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అందుకే గత కొంతకాలంగా ముఖేష్ అంబానీ భారత్‌కు బయట ఆస్తులను కొనుగోలు చేస్తున్నార న్నారు. గతేడాది ఏప్రిల్‌లో యుకేలో స్టోక్ పార్క్‌ను రూ.650 కోట్ల కంటే ఎక్కువ ధరకు కొన్నారు. ఈ యేడాదిలోనూ మాండరిన్ ఓరియంటల్ న్యూయార్క్‌లో 73.4 శాతం వాటాను, దుబాయ్‌లో విల్లాను కొన్నారు.



# వాణిజ్యం

## మొబైల్ విక్రయాలు భేష్

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దసరా పండుగకు ఇ-కామర్స్ సేల్స్ అదిరిపోయాయి. ముఖ్యంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లో భారీగా అమ్మకాలు జరిగాయి. సెప్టెంబరు 22 నుంచి 30 వరకు దాదాపు రూ.40వేల కోట్ల విలువైన వస్తువులు, బట్టలు విక్రయాలు నమోదు చేశాయని రెడ్‌సీర్ స్ట్రాటెజీ కన్సల్టింగ్ నివేదిక అంచనా వేసింది. ఇ-కామర్స్‌సంస్థలు పండుగ సీజర్ సేల్-1 గతేడాది కంటే ఎక్కువని పేర్కొంది. ఈ మొత్తం సుమారు 27శాతం అధికమని వివరించింది. ముఖ్యంగీ ఈ సేల్‌లో ఫోన్ల అమ్మకాలు ఎక్కువగా జరిగిందని తెలిపింది. స్థూల మర్కెండైజ్ విలువలో మొబైల్‌ఫోన్ల విభాగం వాటా 41శాతం ఉందని చెప్పింది. అంటే గంటకు 56వేల మొబైల్స్ అమ్మకాలు జరిగాయని అంచనా



వేసింది. సెల్‌ఫోన్ల అమ్మకాలు 7 రెట్లు పెరిగాయని వివరించింది. ఎలక్ట్రానిక్ గృహోపకరణాల విక్రయాలు 5రెట్లు, ఇతర విభాగాల అమ్మకాలు 2 రెట్లు పెరిగినట్లు తెలిపింది. ఫ్యాషన్ ఉత్పత్తుల విభాగం వాటా మొత్తం జీఎంవిలో 20 శాతంగా ఉందని పేర్కొంది. యేడాది క్రితంతో పోలిస్తే ఈ విభాగం అమ్మకాలు 48శాతం పెరిగినట్లు రెడ్‌సీర్ స్ట్రాటెజీ కన్సల్టెంట్స్ అసోసియేట్ పార్ట్‌నర్ సంజయ్ కొఠారి చెప్పారు. విక్రయాలు ఎక్కువగా జరగడా నికి పండుగతో పాటు డిస్కౌంట్లు కారణమని రెడ్‌సీర్ స్ట్రాటెజీ కన్సల్టింగ్ నివేదిక పేర్కొంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 122 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 144 |
| విత్ స్కిన్ | (with skin) | 209 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 238 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.